ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

శ్రీకాకుళం

fb.com/vaartha Digital

Published from Srikakulam, Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem,

12-1-2026 సోమవారం సంపుటి: 31 సంచిక: 342 పేజీలు: 16 వెల: 6.50

కివీస్ జట్టుపై భారత్ విజయం 2లో

చేనేతలకు సంక్రాంతి శుభవార్త

## పోలవరం-నల్లమలసాగర్‌పై నేడు 'సుప్రీం'లో విచారణ

### తెలంగాణ పిటిషన్‌పై న్యాయపోరాటానికి ఏపి సిద్ధం

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్.జనవరి11:** పోలవరం-నల్లమల సాగర్ లింక్ ప్రాజెక్టును సవాలు చేస్తూ తెలంగాణ ప్రభుత్వం దాఖలు చేసిన పిటిషన్‌పై సుప్రీంకోర్టులో సోమవారం విచారణ జరగనున్న నేపథ్యంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం న్యాయపోరాటానికి పూర్తిస్థాయిలో సన్నద్ధమైనట్లు సమాచారం. ఈ కేసులో రాష్ట్రం తరఫున బలమైన వాదనలు వినిపించేందుకు సిద్ధం కావాలని జలవనరులశాఖ మంత్రి నిమ్మల రామానాయుడు న్యాయ బృందాన్ని, ఉన్నతాధికారులను ఆదేశించారు. ఆదివారం ఆయన ఈ అంశంపై సీనియర్ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. సుప్రీంకోర్టులో ఆంధ్రప్రదేశ్ తరఫున సీనియర్ న్యాయవాది ముకుల్ రోహత్గీ వాదనలు వినిపించనున్నారు. ఈ సందర్భంగా మంత్రి నిమ్మల మాట్లాడుతూ ఈ కేసుకు సంబంధించిన అన్ని రికార్డులను, కీలకమైన సమాచారాన్ని వెంటనే న్యాయవాదుల బృందానికి అందించాలని అధికారులను ఆదేశించారు. జలవనరుల శాఖ ప్రత్యేక కార్యదర్శి సాయి ప్రసాద్, సలహాదారు వెంకటేశ్వరరావు, ఇంజినీర్ ఇన్‌చీఫ్ నరసింహామూర్తి, అంతర్రాష్ట్ర జలవనరుల శాఖ అధికారులు, న్యాయవాదులు ఈ సమావేశంలో పాల్గొన్నారు. ఏటా గోదావరి నది నుంచి సుమారు 3000 టీఎంసీల నీరు సముద్రంలోకి వృథాగా పోతోందని, అందులో నుంచి కేవలం 200 టీఎంసీల నీటిని మాత్రమే ఈ ప్రాజెక్టు ద్వారా రాయలసీమకు తరలించాలని లక్ష్యంగా పెట్టుకున్నామని మంత్రి వివరించారు. దిగువ రాష్ట్రంగా మిగులు జలాలను వాడుకునే హక్కు గోదావరి జల వివాదాల ట్రిబ్యునల్ (బిజూడీగి) అవార్డు ప్రకారమే ఆంధ్రప్రదేశ్‌కు ఉందని ఆయన స్పష్టం చేశారు. 'మేం స్నేహ హస్తం అందిస్తుంటే, తెలంగాణ ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్‌కు అన్యాయం చేసేలా కోర్టుకు వెళ్లడం విచారకరం' అని మంత్రి నిమ్మల వ్యాఖ్యానించారు. సముద్రంలో కలిసిపోతున్న నీటిని కరవు పీడిత ప్రాంతమైన రాయలసీమను సస్యశ్యామలం చేయడానికి వాడుకోవడంలో తప్పేంటని ఆయన ప్రశ్నించారు. ఈ ప్రాజెక్టు ద్వారా ఇతర రాష్ట్రాల హక్కులకు ఎలాంటి భంగం వాటిల్లదని, కేవలం మిగులు వరద జలాలను మాత్రమే వినియోగించుకుంటామని ఆయన పునరుద్ఘాటించారు. ఇప్పటికే ప్రాజెక్టు సాధ్యాసాధ్యాల నివేదికను కేంద్ర ప్రభుత్వానికి సమర్పించామని, వారి సూచనల మేరకు మార్పులు చేస్తున్నామని తెలిపారు. ప్రస్తుతం డీపీఆర్ కోసం పిలిచిన టెండర్లు కేవలం ప్రాథమిక సన్నాహక చర్యలు మాత్రమేనని, అన్ని చట్టపరమైన అనుమతులు పొందిన తర్వాతే ప్రాజెక్టు పనులను ప్రారంభిస్తామని మంత్రి నిమ్మల స్పష్టం చేశారు.



## శాంతి భద్రతలకు విఘాతం సహించం

### విశాఖ పోలీసుల పనితీరును ప్రశంసించిన సిఎం చంద్రబాబు

### పోలీసుల అదుపులో మహిళపై దాడి కేసు నిందితుడు

**విజయవాడ, జనవరి 11,ప్రభాతవార్తప్రతినిధి:** శాంతి భద్రతల పరిస్థితులకు విఘాతం కలిగిస్తే ఏమాత్రం సహించనని సీఎం చంద్రబాబు స్పష్టం చేసారు. ప్రత్యేకించి మహిళలకు వ్యతిరేకంగా జరిగే నేరాల విషయం కఠినంగా ఉంటామన్నారు. విశాఖపట్నంలో ఓ మహిళపై జరిగిన దాడి వెనుక వాస్తవాలను ఛేదించి, నిందితుడిని అదుపులోకి తీసుకున్న విశాఖ నగర పోలీసులను ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అభినందించారు. రెండు రోజుల క్రితం విశాఖలో విజయదుర్గ అనే మహిళను జగదాంబ సెంటర్‌లో ఓ వ్యక్తిదాడి చేసి, దుర్భాష లాడినట్టు ఆమె సోషల్‌మీడియాలో పోస్ట్ చేసిన అనంతరం పోలీసులకు సమాచారం అందించారు. దీనిపై తక్షణమే స్పందించిన పోలీసులు ఈ ఘటనకు >>2



## నేడు నింగిలోకి 'అన్వేష్'

### ఉదయం గం.10.18కి పిఎస్ఎల్‌వి-సి62 రాకెట్ ప్రయోగం

**సూళ్లూరుపేట, జనవరి 11 ప్రభాతవార్త:** శ్రీహరికోట నుంచి ప్రయోగించనున్న పిఎస్ఎల్‌వి-సి62 రాకెట్ ప్రయోగానికి కౌంట్‌డౌన్ ఆదివారం ప్రారంభమైంది. ఇందుకు సంబంధించి 11 గంటల 48 నిమిషాలకు ప్రారంభమైన కౌంట్‌డౌన్ 22 గంటల 30 నిమిషాలు కొనసాగుతుంది. అనంతరం సోమవారం ఉదయం 10 గంటల 18నిమిషాలకు పిఎస్ఎల్‌వి-సి62 రాకెట్ శ్రీహరికోటలోని మొదటి లాంచ్ ప్యాడ్ నుంచి నింగిలోకి దూసుకెళుతుంది. ఈ రాకెట్ ద్వారా న్యూస్పేస్ ఇండియా రూపొందించిన 9వ వాణిజ్య ఉపగ్రహం ఇఓఎస్-ఎన్1 (అన్వేష్)ను కక్ష్యలోకి ప్రవేశపెడతారు. వీటితో పాటు మరో 15మైక్రో శాటిలైట్లను సూర్యావర్తన కక్ష్యలోకి పంపుతారు. ఇందులో 8 విదేశీ, 7 స్వదేశీ మైక్రో శాటిలైట్లు ఉన్నాయి. 260టన్నుల బరువుగల ఈ రాకెట్ 44.4మీటర్ల ఎత్తు ఉంటుంది. నాలుగు దశల్లో ఈ ప్రయోగం జరుగుతుంది. 600 కిలోమీటర్ల ఎత్తుకు చేరుకుని సూర్యావర్తన కక్ష్యలోకి అన్వేష్ ఉపగ్రహాన్ని ప్రవేశపెడుతుంది. పిఎస్ఎల్‌వి సిరీస్‌లో ఇది 64వ ప్రయోగం. షార్ నుంచి 165వ ప్రయోగం. 1485 కేజీల బరువు గల అన్వేష్ ఉపగ్రహం డిఆర్‌డిఓ సహకారంతో అభివృద్ధి చేసిన ఈ శాటిలైట్ పర్యావరణం, భూపరిశీలన, ప్రకృతి వైపరీత్యాలపై సమగ్ర సమాచారాన్ని అందిస్తుంది. అలాగే దేశ సైనిక అవసరాల నిమిత్తం నిఘా నేత్రంగా పనిచేస్తుంది. భూమికి 600 కిలోమీటర్ల ఎత్తులో ఉంటూ నిరంతరం భూపరిశీలన >>2



ఆదివారం గుజరాత్‌లోని సోమనాథ్ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న ప్రధాని మోడీ

## ఆ జెండా ఆగదు..

### సోమనాథ్ ఆలయంపై ఎగురుతున్నది భారత్ స్ఫూర్తి పతాకం

### చరిత్రను చెరిపేయడానికి యత్నించిన గత ప్రభుత్వాలు

### 1951లో ఆలయ పునరుద్ధరణను వ్యతిరేకించిన శక్తులే నేటికీ ఉన్నాయి

### వాటిని ఓడించి ముందుకు కదులుదాం: సోమనాథ్ స్వాభిమాన్ పర్వ్‌లో ప్రధాని మోడీ

**సోమ్‌నాథ్(గుజరాత్), జనవరి 11:**ప్రసిద్ధ సోమ్‌నాథ్ ఆలయ చరిత్రను తుడిచిపెట్టేందుకు గత ప్రభుత్వాలు ప్రయత్నించాయి, బానిస మనస్తత్వంతో సోమ్‌నాథ్ ఆలయ ప్రాముఖ్యతను విస్మరించారని కాంగ్రెస్ పాలకులను ఉద్దేశించి ప్రధాని మోడీ విమర్శలు గుప్పించారు. స్వాతంత్ర్యానంతరం సర్దార్ పటేల్ చేసిన ఆలయ పునర్నిర్మాణ ప్రయత్నాలను అడ్డుకున్నారని ఆరోపించారు. భారత తొలి రాష్ట్రపతి డాక్టర్ బాబూ రాజేంద్ర ప్రసాద్ ఈ పుణ్యక్షేత్రాన్ని సందర్శించాలని నిర్ణయించుకుంటే నాటి పాలకులు అభ్యంతరాలు వ్యక్తం చేశారని ప్రధాని ధ్వజమెత్తారు. అటువంటి శక్తులు భారతదేశానికి వ్యతిరేకంగా ఇప్పటికీ దుర్మార్గపు పద్ధతులను అవలంబిస్తున్నాయని మండిపడ్డారు. బుజ్జగింపు రాజకీయాల కోసం మతపరమైన దాడులను కప్పిపుచ్చడానికి ప్రయత్నాలు జరిగాయని, ద్వేషం, క్రూరత్వపు చరిత్రను ప్రజల నుండి దాచిపెట్టారని పేర్కొన్నారు. మూడు రోజుల గుజరాత్ పర్యటన సందర్భంగా ప్రధాని మోడీ ఆదివారం సోమనాథ్ ఆలయాన్ని సందర్శించి పూజలు చేశారు. సోమనాథ్‌పై విదేశీ దురాక్రమణదారులు అనేక దండయాత్రలు చేసిన విషయాన్ని గుర్తుచేశారు. సోమ్‌నాథ్ ఆలయం ధైర్యం, త్యాగాలు, దృఢసంకల్పానికి నిదర్శనమని పేర్కొన్నారు. గజనీ మహ్మద్ సైన్యం సోమ్‌నాథ్‌పై దాడిచేసి విధ్వంసం సృష్టించి వెయ్యేళ్లు పూర్తయినా కూడా ఆ ఆలయంపై జెండా ఎగురుతూనే ఉందని, అది భారతదేశ స్ఫూర్తిని ప్రపంచానికి చాటుతోందని ప్రధాని వ్యాఖ్యానించారు. సోమనాథ్ స్వాభిమాన్ పర్వ్ భారతదేశ విశ్వాసానికి ప్రతిబింబమని పేర్కొన్నారు. ఇవాళ తాను స్వాభిమాన్ పర్వ్‌లో పాల్గొనడం ఒక గొప్ప జ్ఞాపకమని చెప్పారు. ఈ జ్ఞాపకాన్ని తాను ఈ జీవితంలో మరిచిపోలేననిఅన్నారు. "ఈ రోజు, యావత్ దేశం, నలుమూలల నుండి విచ్చేసిన లక్షలాది మంది ప్రజలు మనతో చేరారు. వారందరికీ జై సోమనాథ్ అశీస్సులు ఉంటాయి. ఈ సమయం అద్భుతం, ఈ వాతావరణం అద్భుతం, ఈ వేడుక అద్భుతం. ఒక వైపు, మహాదేవుడు, మరోవైపు, సముద్రపు అలలు, సూర్యకిరణాలు, మంత్రాల ప్రతిధ్వని, ఈ విశ్వాసం ఉప్పెన, ఈ దైవిక వాతావరణంలో సోమనాథ్ భక్తుల ఉనికి.. ఈ సందర్భాన్ని గొప్పగా.. దివ్యంగా మారుస్తున్నాయి" అని ప్రధాని మోడీ అన్నారు. సోమనాథ్ చరిత్ర విధ్వంసం, ఓటమికి సంబంధించినది కాదని, అది విజయం, పునర్నిర్మాణానికి సంబంధించినదని అన్నారు. వెయ్యిసంవత్సరాల క్రితం వరకు, ఆ నిరంకుశులు ఆలయాన్ని నాశనం చేశామని భావించారని, కానీ వెయ్యి సంవత్సరాల తర్వాత, సోమనాథ్ ఆలయంపై ఎగురుతున్న జెండా భారతదేశ శక్తిని చూపిస్తుందని ఆయన అన్నారు. మన పూర్వీకులు మహాదేవుడి పట్ల విశ్వాసం కోసం ప్రతిదీ త్యాగం చేశారని ప్రధాని మోడీ గుర్తు చేశారు. ఈ కార్యక్రమం గర్వం, గౌరవ జ్ఞానంతో నిండి ఉందని ఆయన అన్నారు. ఈ గొప్పతనం, ఆధ్యాత్మికత, అనుభవం, ఆనందం, సాన్నిహిత్యం, సర్వోన్నత దేవుడు మహాదేవ్ ఆశీర్వాదాల వారసత్వాన్ని కలిగి ఉందని ఆయన అన్నారు. సోమనాథ్‌ను నాశనం చేయడానికి వచ్చిన మతపరమైన ఉగ్రవాదులు చరిత్రపుటలకు పరిమితమయ్యారని ఆయన అన్నారు. ఘజినీ నుండి ఔరంగజేబు వరకు దండయాత్రదారులు సోమనాథ్‌పై దాడి చేసినప్పుడు, వారి కత్తులు శాశ్వతమైన సోమనాథ్‌ను జయిస్తున్నట్లు భావించారని ప్రధాని మోడీ అన్నారు. మత ఛాందసవాదులు నాశనం చేయాలనుకున్న సోమనాథ్ పేరుకు సోమ్ అంటే అమృతం జతచేయబడిందని అర్థం చేసుకోలేకపోయారు. హాలాహలం తాగిన తర్వాత కూడా అమరత్వం పొంది ఉండాలనే ఆలోచన ఇందులో ఉంది. దానిలో సదాశివ మహాదేవ్ రూపంలో స్పృహ శక్తి నివసిస్తుంది. ఉగ్రమైన తాండవానికి మూలం: శివ: శక్తి. సోమనాథ్‌లో నివసించే మహాదేవుడిని మృత్యుంజయుడు అని కూడా పిలుస్తారు.

## ఇక 'నీటి బడ్జెట్'

### 2026- 27 నీటి సంవత్సరానికి ప్రత్యేక బడ్జెట్ రూపొందిస్తున్న ప్రభుత్వం

### నీటి అవసరాలు, లభ్యత ఆధారంగా కేటాయింపులు, నిధులు మంజూరు

**విజయవాడ,జనవరి 11,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ ప్రభుత్వ కీలక నిర్ణయం తీసుకుంది. 2026- 27 నీటి సంవత్సరానికి రాష్ట్ర నీటి బడ్జెట్ సిద్ధమైంది. సీఎం చంద్రబాబు ఆదేశాలతో జలవనరులశాఖ తొలిసారి ఈ నీటి బడ్జెట్‌ను తయారు చేసింది. ఈ మేరకు వచ్చే నీటి సంవత్సరంలో నీటిలభ్యతను 15 వందల 65 టీఎంసీలుగా, అవసరాలను 14 వందల 90 టీఎంసీలుగా అంచనాలు రూపొందించారు. రైల్వే, వ్యవసాయ రంగాలకు ప్రత్యేక బడ్జెట్ తరహాలో రాష్ట్ర ప్రభుత్వం సరికొత్తగా నీటి బడ్జెట్‌కు శ్రీకారం చుడుతోంది. ఈ ఏడాది జూన్ 1 నుంచి వచ్చే ఏడాది మే 31 వరకు నీటి అవసరాలు, లభ్యత వంటి లెక్కలతో బడ్జెట్ లెక్కలు వేశారు. అసలు నీటిలభ్యతను ఎలా లెక్క కడతారనే సందేహాలు రావడం సహజమే. సాధారణంగా జిల్లాల్లో నీటి అభివృద్ధి మండలి సమావేశాల సమయంలో నదీ బోర్డుల్లో ముందే నీటి అంచనాలు లెక్కిస్తారు. పాత సంవత్సరాల్లో నీటి లభ్యత సరళి ఆధారంగా లెక్కలు కడతారు. ఈ అంచనాలు ఒక్కోసారి సరిపోవచ్చు, తప్పనూవచ్చు. వాతావరణ పరిస్థితులనూ అంచనాలోకి తీసుకుంటారు. ఆ రకంగా లెక్కించి రాష్ట్రంలోని నదుల్లో వచ్చే నీటి సంవత్సరంలో 15 వందల 65 టీఎంసీల నీటి లభ్యత ఉంటుందని లెక్కలు వేశారు. అన్నీ పోనూ 2027 రబీ ముగిసే సమయానికి 75 టీఎంసీల మిగులు జలాలు ఉంటాయనేది జలవనరులశాఖ ప్రస్తుతం లెక్క వేస్తుంది. రాష్ట్రంలో భారీ, >>2

## విద్యతోనే బిసిలు శాసించే స్థాయికి

### వెనుకబడిన తరగతుల సంక్షేమానికి అధిక ప్రాధాన్యం

### ఎన్నికల హామీ మేరకు వడ్డే ఓబన్న జయంతికి శాశ్వత జిఓ జారీ

### రాష్ట్ర బిసి సంక్షేమ శాఖ మంత్రి సవిత స్పష్టీకరణ

**అనంతపురము, జనవరి 11 ప్రభాతవార్త బ్యూరో:** విద్యతోనే బిసిలు ఆశించే స్థాయి నుంచి శాసించే స్థాయికి చేరుకోగలరని రాష్ట్ర బిసి సంక్షేమశాఖ మంత్రి ఎస్. సవితమ్మ స్పష్టం చేశారు. అనంతపురంలో ఆదివారం నిర్వహించిన వడ్డే ఓబన్న రాష్ట్ర స్థాయి జయంత్యోత్సవం సందర్భంగా ఆయన చిత్రపటానికి ఎంపిలు, ఎమ్మెల్యేలు, పలు కార్పొరేషన్ చైర్మన్లు, అధికారులు, వడ్డెర సంఘ నాయకులతో కలసి మంత్రి పూల మాలలు వేసి నివాళి అర్పించారు. బ్రిటిష్ నిరంకుశ పాలనకు ఎదురొడ్డి ప్రజల హక్కుల కోసం పోరాడిన స్వాతంత్ర్య సమరయోధుడు వడ్డే ఓబన్న 219వ జయంతి వేడుకలు ఆదివారం అనంతపురంలోని లలిత కళా పరిషత్ వేదికగా ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మంత్రి ఎస్. సవితమ్మ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రథమ స్వాతంత్ర్య సంగ్రామానికి ముందే బ్రిటీషర్ల దాష్టీకాలకు వ్యతిరేకంగా పోరాటం జరిపిన యోధుడు వడ్డే ఓబన్న అని కొనియాడారు. బిసిలకు గుర్తింపు ఇచ్చిన, అండగా నిలిచిన ఎన్టీఆర్, ముఖ్యమంత్రి చంద్రబాబు అని అన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక బిసిల సంక్షేమం కోసం మొదట సమావేశం నిర్వహించారని, బిసిల పట్ల నిజమైన నిబద్ధత కలిగిన ప్రభుత్వం ఇదే అని అన్నారు. యువ నాయకుడు నారా లోకేష్ యువగళం పాదయాత్రలో వడ్డర్లకు ఇచ్చిన హామీ మేరకు వారికి మేలు చేయాలని నిబద్ధతతో వడ్డే ఓబన్న జయంతిని అధికారికంగా శాశ్వతంగా రాష్ట్ర వేడుకగా జరుపుకోవాలని జి.ఓ వచ్చేలా కృషి చేశారని, ఇందుకు ముఖ్యమంత్రికి ధన్యవాదాలు తెలిపారు. విద్యావంతులుగా అయినపుడే పురోగతి ఉంటుందని తెలుపుతూ, మన రాష్ట్ర ప్రభుత్వం విద్యకు పెద్దపీట వేసిందన్నారు. వడ్డర్లను ఎస్టీ జాబితాలో చేర్చే అంశం ప్రభుత్వం దృష్టిలో ఉందని, బిసిలకు ఎంఎస్ఎమ్ఈ పార్కుల కేటాయింపులో రిజర్వేషన్ కల్పిస్తున్నామన్నారు. క్వారీలలో 15 శాతం వడ్డర్లకు రిజర్వేషన్ కల్పించడం హర్షించదగినదన్నారు. బిసి గురుకుల పాఠశాలల పునరుద్ధరణ పనులు చేపట్టాం, వారికి అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నాం అన్నారు. ఒకపక్క సంక్షేమ పథకాలు అందజేస్తూ, ఒక పక్క రాష్ట్రానికి సంపద సృష్టిస్తూ పరిశ్రమలు తీసుకొస్తు మన బిడ్డలకు ఉపాధి చూపించడానికి ముఖ్యమంత్రి, డిప్యూటీ సిఎం, క్యాబినెట్, ప్రజాప్రతినిధులు అందరూ కృషి చేస్తున్నామని తెలిపారు. ముఖ్యమంత్రి దశా దిశ మేరకు ఏదైతే జనాభా దామాషా ప్రకారం నిధులు విధులు కూడా కార్పొరేషన్ ద్వారా ఏర్పాటు చేస్తున్నామని, అంతే కాకుండా బీసీల రక్షణ చట్టం కొరకు కూడా అడుగులు వేస్తున్నామని తెలిపారు. బిసి కార్పొరేషన్ వీసీ అండ్ ఎండీ మల్లిఖార్జున, జిల్లా ఇన్‌చార్జి కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ, ఎంపి అంబికా లక్ష్మీ ్మ నారాయణ, రాష్ట్ర వడ్డెర కార్పొరేషన్ ఛైర్మన్ మల్లెల ఈశ్వర రావు, అనంతపురం ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్, మడకశిర ఎమ్మెల్యే ఎం.ఎస్ రాజు, ఆర్టీసీ రీజినల్ ఛైర్మన్ పూల నాగరాజు, కార్మిక సంక్షేమ బోర్డు ఛైర్మన్ వెంకటశివుడు ఛైర్మన్, పలువురు వడ్డెర సంఘ ప్రతినిధులు మాట్లాడుతూ తొలి నాటి స్వాతంత్ర్య సమరయోధుడు వడ్డే ఓబన్న ఉయ్యాలవాడ నరసింహారెడ్డి గారి నేతృత్వంలో బ్రిటిష్ వారికి ఎదురొడ్డి రైతుల పక్షాన పోరాడారని వారు ఆదర్శనీయులు అని పేర్కొన్నారు. అనంతరం మంత్రి చేతుల మీదుగా పలువురు వడ్డర్లకు సన్మానం చేయగా, మంత్రిని పలువురు సముచితంగా సత్కరించారు.



ఆదివారం అనంతపురంలో జరిగిన వడ్డే ఓబన్న జయంతి సభలో మాట్లాడుతున్న మంత్రి సవిత

## సిరియాలో అమెరికా హాక్ ఐ దాడులు

**బీరూట్, జనవరి 11:**సిరియాలో వేళ్లూనుకున్న ఇస్లామిక్ స్టేట్ (ఐసిస్) ఉగ్రవాదులపై అమెరికా సైన్యం మెరుపు దాడులు నిర్వహించింది. అమెరికా సెంట్రల్ కమాండ్ ఈ దాడులను ధృవీకరిస్తూ ఆపరేషన్ హాకీ స్ట్రైక్‌లో భాగంగా ఈ చర్యలు చేపట్టినట్లు వెల్లడించింది. 2025 డిసెంబర్‌లో పల్మైరా సమీపంలో జరిగిన ఐసిస్ మెరుపు దాడిలో ఇద్దరు అమెరికన్ సైనికులతో పాటు ఒక పౌర అనువాదకుడు మరణించాడు. ఈ ఘటనపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తీవ్రంగా స్పందించారు. ఉగ్రవాదులకు తగిన బుద్ధి చెబుతామని హెచ్చరించిన క్రమంలోనే అమెరికా గగనతల దళాలు సిరియాలోని పలు ఐసిస్ స్థావరాలపై బాంబుల వర్షం కురిపించాయి. ఈ దాడుల్లో జరిగిన ప్రాణనష్టంపై స్పష్టమైన వివరాలు అందాల్సి ఉంది. 13 ఏళ్ల సుదీర్ఘ అంతర్యుద్ధం తర్వాత 2024 డిసెంబర్‌లో బషర్ అల్‌అస్సాద్ పాలన కూలిపోయింది. ప్రస్తుతం అహ్మద్ అల్‌షరా నేతృత్వంలోని ప్రభుత్వం సిరియాను పాలిస్తోంది. ఒకప్పుడు అల్‌ఖైదాతో సంబంధాలున్న ఈ బృందాలు ఇప్పుడు ఐసిస్ ఉగ్రవాదాన్ని తుదముట్టించేందుకు అమెరికాతో చేతులు కలిపాయి. గతేడాది షరా వైట్ హౌస్‌ను సందర్శించిన సందర్భంగా ఐసిస్ వ్యతిరేక కూటమిలో సిరియా భాగస్వామిగా చేరింది.

## మిగులు నీటిపై హక్కు ఎపికి ఉంది: మంత్రి నిమ్మల



**విజయవాడ.జనవరి11,ప్రభాతవార్తప్రతినిధి:** ఏటా వృథాగా సముద్రంలో కలుస్తున్న 3,000 టీఎంసీలలో 200 టీఎంసీలు మాత్రమే తీసుకునేలా పోలవరం నల్లమలసాగర్ లింక్ ప్రాజెక్టును ప్రతిపాదించామని మంత్రి నిమ్మల రామానాయుడు అన్నారు. ఈ ప్రాజెక్టుపై సోమవారం సుప్రీం కోర్టులో విచారణ >>2

## దూకుతున్న 'పందెం' కోళ్లు

**పశ్చిమగోదావరి జిల్లా బ్యూరో. జనవరి 11 ప్రభాతవార్త:** పల్లెల్లో సంక్రాంతి సందడి మొదలు కానున్న నేపథ్యంలో పశ్చిమగోదావరి జిల్లాలో పలుచోట్ల కోడి పందేల నిమిత్తం భారీ బరులు సిద్ధం చేసారు. భీమవరం సమీపంలోని ఓ గ్రామంలో క్రికెట్ స్టేడియం ను తలపించే భారీ బరి ఇప్పటికే సిద్ధమైంది. ఒక ప్రక్క అధికారులు, ఒకపక్క పోలీసులు హెచ్చరికలు జారీ చేస్తున్నప్పటికీ నిర్వాహకులు బేఖాతరు చేస్తున్నారు. ఈ సందర్భంగా సందట్లో సడేమియా అంటూ బడాబాబులు కొందరు సంప్రదాయం ముసుగులో డబ్బులు దండుకునే ప్రయత్నానికి తెరలేపారు. కోడి పందేల బరులు ఉన్నచోట చట్ట విరుద్ధమైన జూదాలు గుండాట, మూడుముక్కలాటలు

### పోలీసుల హెచ్చరికలు బేఖాతరు

కూడా నిర్వహిస్తారు. ఈ ఏడాది కూడా సంప్రదాయంగా ఆడే కోడిపందేలను జూదంగా మార్చి రూ.లక్షలు వెనకేసుకునేందుకు కొందరు సిద్ధమవుతున్నారు. జిల్లాలోని భీమవరం, ఉండి, ఆకివీడు, కైకలూరు మండలాల్లో ఇప్పటికే పెద్ద మైదాన ప్రాంతాలను చదును చేసి ఇనుప కంచెతో బరులు ఏర్పాటు చేస్తున్నారు. ఆదిలోనే వీటిపై నిఘా పెట్టాల్సిన పోలీసులు చోద్యం చూస్తుండడంపై విమర్శలు తలెత్తున్నాయి. భారీ వసూళ్ల బరులు పేరుతో పలువురు నాయకులు భారీ వసూళ్లకు పాల్పడుతున్నారు. పోలీసులు, ఇతర ఖర్చుల పేరుతో రూ.1.5లక్షల నుంచి రూ. 3లక్షల వరకు ముట్టజెప్పుతున్నట్లు నిర్వాహకులు తెలుపుతున్నారు. జూదాలు వల్ల కలిగే నష్టాలు పందేలు నిర్వహించవద్దంటూ ప్రజలకు అవగాహన కల్పిస్తూ హెచ్చరిస్తున్నామని పోలీసులు హడావుడి చేస్తున్నారు. అయితే అదే గ్రామంలో బరులు ఏర్పాటు జరుగుతున్నా కనీసం అటువైపు కన్నెత్తి చూడడం లేదు. పైగా నిర్వాహకులు, జూదాలు ఆడేవారికి అవగాహన కల్పించకపోగా కేవలం ఖాళీగా బజారుల్లో కూర్చున్న వారిని తీసుకువచ్చి ఫొటో దిగి పంపించేస్తున్నారు.



ఢిల్లీ విమానాశ్రయానికి చేరుకున్న మయన్మార్ నుంచి తిరిగి వచ్చిన తెలుగు యువకులు

# మంత్రి చేయూతతో స్వదేశానికి..

## మయన్మార్‌లో చిక్కుకుని ఎపి, తెలంగాణకు తిరిగి వచ్చిన 27 మంది 'తెలుగు' యువకులు

### ఉద్యోగాల పేరిట మోసం నుంచి బాధితులకు విముక్తి కలిగించిన కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు

**విజయనగరం, జనవరి 11 ప్రభాతవార్త ప్రతినిధి:** కేంద్ర పౌర విమానయాన శాఖామంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు చొరవతో.. మయున్మార్ దేశంలో చిక్కుకున్న భాదితులు తిరిగి భారత దేశానికి చేరుకున్నారు. వివరాల్లోకి వెళితే మంచి ఉద్యోగ హామీతో ఆంధ్రప్రదేశ్, తెలంగాణా రాష్ట్రాలకు చెందిన సుమారు ఇరవై ఏడు మంది యువకులు కొద్ది నెలల క్రితం మయున్మార్ చేరుకున్నారు. అయితే ఇచ్చిన హామీ ఒకటి వారికి అక్కడ అందుతున్న ఉపాధి మరో రకంగా ఉండేది. భాదితులు తెలిపిన వివరాల ప్రకారం వారికి మయున్మార్‌లో తమను బలవంతపు సైబర్ స్కాం, శారీరక దుర్వ్యవహారాలు, ఇతర ఇబ్బందులకు గురి చేసారని తమ కష్టాలను కేంద్ర మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు చెంతకు వీడియో రూపంలో చేర వేశారు. తప్పుడు వాగ్దానంతో తమను మయున్మార్ తీసుకువెళ్ళారని, ఇప్పుడు సరిహద్దులో ట్రాఫికింగ్ అయ్యామని తమ గోడు చెప్పుకున్నారు. వారి పరిస్థితి చూసి కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు చలించిపోయారు. వారికి ఉపశమనం కలిగేలా చర్యలు ప్రారంభించారు. మయున్మార్‌లో చిక్కుకున్న 27 మంది భారతీయులను సురక్షితంగా తిరిగి తీసుకురావాల్సిన ఆవశ్యక తను వివరిస్తూ విదేశాంగశాఖ మంత్రి డాక్టర్ జై శంకర్‌కు లేఖ రాసారు. ఆ తర్వాత విదేశాంగ మంత్రిత్వశాఖ, యాంగోన్‌లోని భారత రాయబారి కార్యాలయం వేగంగా చర్యలు తీసుకుని, శనివారం రోజున భాదితులను సురక్షితంగా తిరిగి భారత్‌కు తీసుకొచ్చారు. శనివారం ఉదయం న్యూఢిల్లీకి చేరుకున్న బాధితులు ఆనందాన్ని వ్యక్తం చేశారు. తమను తిరిగి స్వదేశానికి తీసుకువచ్చేందుకు పూర్తి తోడ్పాటు అందించిన కేంద్ర మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడుకు ధన్యవాదాలు తెలుపారు. కాగా తిరిగి రాష్ట్రానికి రాబడ్డ వ్యక్తులు విజయనగరం, విశాఖపట్నం, అన్నమ్మయ్య, హైదరాబాద్, జగిత్యాల జిల్లాలకు చెందినవారు. వారికీ వారి స్వస్థలాలకు వెళ్ళే ఏర్పాటును ఢిల్లీ నుండి అక్కడి అధికారులు ఏర్పాటు చేశారు. ప్రతీ భారతీయుని భద్రత, గౌరవం, శ్రేయస్సు కాపాడటానికి, కష్టాల్లో ఉన్నవారికి తోడ్పాటును అందిచేందుకు కూటమి సర్కారు ఎప్పుడూ కట్టుబడి ఉంటుందని కేంద్ర మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు స్పష్టం చేశారు. మయన్మార్ బాధితులలో విజయనగరం జిల్లాకు చెందిన ముగ్గురు ఉన్నట్లు విమానయాన శాఖ మంత్రి కార్యాలయ వర్గాలు తెలిపాయి.

## మిగులు నీటిపై హక్కు ఎపికి ఉంది: మంత్రి నిమ్మల

>> నేపథ్యంలో అధికారులతో ఆయన సమీక్ష నిర్వహించారు. గోదావరి జల వివాదాల ట్రైబ్యునల్ (జీడబ్ల్యూడీటీ) అవార్డు ప్రకారం మిగిలిన నీటిని వినియోగించే హక్కు ఏపీకి ఉందని మంత్రి నిమ్మల ఈ సందర్భంగా అన్నారు.పోలవరం నల్లమలసాగర్ లింక్ ప్రాజెక్టుపై సోమవారం సుప్రీం కోర్టులో విచారణ నేపథ్యంలో అధికారులతో జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు సమీక్ష నిర్వహించారు. ఇరిగేషన్ స్పెషల్ సెక్రటరీ సాయిప్రసాద్, సలహాదారు వెంకటేశ్వరరావు, ఈఎన్సీ నరసింహమూర్తి, న్యాయవాదులు, ఇంటర్ స్టేట్ ఇరిగేషన్ ఉన్నతాధికారులు సమావేశానికి హాజరయ్యారు. రాష్ట్ర ప్రభుత్వం తరపున బలమైన వాదనలు వినిపించాలని మంత్రి నిమ్మల లీగల్ టీమ్‌కు సూచించారు. కేసుకు సంబంధించిన అన్ని రికార్డులు లీగల్ టీంకు అందించాలని ఇరిగేషన్ ఉన్నతాధికారులను ఆదేశించారు. ఏటా వృథాగా సముద్రంలో కలుస్తున్న 3వేల టీఎంసీలలో 200 టీఎంసీలు మాత్రమే తీసుకునేలా ఈ ప్రాజెక్టును ప్రతిపాదించామని తెలిపారు. గోదావరి జల వివాదాల ట్రైబ్యునల్ అవార్డు ప్రకారం మిగిలిన నీటిని వినియోగించే హక్కు ఏపీకి ఉందని రామానాయుడు స్పష్టం చేశారు. గోదావరి బేసిన్‌లో ఆంధ్రప్రదేశ్ దిగువ ప్రవాహ రాష్ట్రం కావడంతో ఇతర రాష్ట్రాల హక్కులకు భంగం కలగకుండా మిగిలిన వరద నీటిని వాడుకోవచ్చని వివరించారు. వృథాగా సముద్రంలోకి పోతున్నటువంటి విలువైన నీటిని రాయలసీమ ప్రాంతానికి తరలించి ఆ ప్రాంతాన్ని సస్యశ్యామలం చేయడమే ఈ ప్రాజెక్టు లక్ష్యమని మంత్రి నిమ్మల తేల్చి చెప్పారు. కేంద్రానికి ప్రాజెక్ట్ ఫీజుబులిటీ రిపోర్ట్ సమర్పించాం, వారి సూచనల మేరకే మార్పులు చేస్తున్నట్లు మంత్రి వెల్లడించారు. డీపీఆర్‌కి సంబంధించిన టెండర్లు కేవలం ముందస్తు సన్నాహక చర్యమాత్రమేనని తెలిపారు. చట్ట పరమైన అన్ని అనుమతులు వచ్చాకే పోలవరంనల్లమలసాగర్ ప్రాజెక్టు చేపడతామని స్పష్టం చేశారు.




# ఎపిలో రికార్డు స్థాయిలో జాతీయ రహదారి నిర్మాణం

## బెంగళూరు- కడప - విజయవాడ ఎకనామిక్ కారిడార్ నిర్మాణ పనుల్లో గిన్నిస్ రికార్డులు

### 6 రోజుల్లో 156 లేన్ కిలోమీటర్ల రహదారి నిర్మాణం చేపట్టిన ఎన్‌హెచ్ఎఐ

### బికెవి ఎకనామిక్ కారిడార్ పనుల్లో నాలుగు గిన్నిస్ రికార్డులు

### ఎన్‌హెచ్‌ఎఐ నిర్మాణ సంస్థ రాజ్ పథ్ ఇన్ఫ్రాకాన్‌కు సిఎం చంద్రబాబు అభినందనలు

**విజయవాడ, జనవరి 11 ప్రభాతవార్త ప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో జాతీయ రహదారుల నిర్మాణం సరికొత్త చరిత్రను సృష్టించింది. బెంగళూరు కడప విజయవాడ (తీరేజు) ఎకనామిక్ కారిడార్ పనుల్లో భాగంగా నేషనల్ హైవే అథారిటీ ఆఫ్ ఇండియా (విబీతి) నాలుగు గిన్నిస్ రికార్డులను దక్కించుకుంది. నేషనల్ హైవే అథార్టీ, కాంట్రాక్ట్ సంస్థ రాజ్‌పథ్ ఇన్‌ఫ్రాకాన్ ప్రైవేట్ లిమిటెడ్ సంయుక్తంగా ఒకే హైవే స్ట్రెచ్‌పై ఏకంగా నాలుగు గిన్నిస్ వరల్డ్ రికార్డులను సాధించి రికార్డు నెలకొల్పాయి. ఈ అసాధారణ ఇంజనీరింగ్ ప్రతిభను ప్రశంసిస్తూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఎన్‌హెచ్ఏఐ అధికారులకు, రాష్ట్ర యంత్రాంగానికి, రాజ్‌పథ్ ఇన్ఫ్రాకాన్ సంస్థకు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు.

**ఆరు రోజుల్లో అద్భుతం 156 లేన్ కిలోమీటర్ల నిర్మాణం:** సత్యసాయి జిల్లా పుట్టపర్తి పరిధిలోని వానవోలు వంకరకుంట ఓదులపల్లె సెక్షన్‌లో (ప్యాకేజీ2, 3) ఈ రికార్డు స్థాయి పనులు జరిగాయి. ఈనెల 5వ తేదీ ఉదయం 10:07 గంటల నుండి 11వ తేదీ ఉదయం వరకు, అంటే కేవలం ఆరు రోజుల వ్యవధిలోనే 52 కిలోమీటర్ల మేర (156 లేన్ కిలోమీటర్లు) రోడ్డు నిర్మాణాన్ని రికార్డు స్థాయిలో పూర్తి చేశారు. ఈ ప్రక్రియలో భాగంగా 57,500 మెట్రిక్ టన్నుల బిటుమినస్ కాంక్రీటును నిరంతరాయంగా వేసి ఇంతకుముందున్న 84.4 లేన్ కిలోమీటర్ల నిర్మాణం చేసి ఉన్న రికార్డును బద్దలు కొట్టారు. ఇదే కాకుండా.. జనవరి 6వ తేదీన ఇదే కారిడార్‌లో రెండు గిన్నిస్ రికార్డులు నమోదయ్యాయి. 24 గంటల వ్యవధిలోనే 28.896 లేన్ కిలోమీటర్ల మేర బిటుమినస్ కాంక్రీట్ వేయడం ద్వారా ఒక రికార్డు, అలాగే 10,655 మెట్రిక్ టన్నుల కాంక్రీటును ఉపయోగించి ప్రపంచంలోనే మొట్టమొదటిసారిగా ఈ స్థాయి ఘనతను సాధించి మరో రికార్డును నెలకొల్పారు. తాజా విజయాలతో కలిపి ఈ ఎకనామిక్ కారిడార్‌లో మొత్తం 4 గిన్నిస్ రికార్డులు నమోదైనట్లయింది.

**అత్యాధునిక యంత్రసామగ్రి క్వాలిటీతో నిర్మాణం:** ఈ రికార్డు నెలకొల్పడం కోసం 70 టిప్పర్లు, 5 హాట్ మిక్స్ ప్లాంట్లు, 17 రోలర్లు, అత్యాధునిక సెన్సార్ పేవర్లను వినియోగించారు. నిర్మాణ నాణ్యత విషయంలో ఎక్కడా రాజీ పడకుండా ఐఐటీ బాంబే వంటి ప్రతిష్టాత్మక సంస్థల పర్యవేక్షణలో పనులు చేపట్టారు. ఈ ఎకనామిక్ కారిడార్ పూర్తయితే బెంగళూరు విజయవాడ మధ్య ప్రయాణ దూరం 100 కిలోమీటర్లు, ప్రయాణ సమయం 4 గంటల మేర తగ్గనుంది. ఇదే స్ఫూర్తితో మిగిలిన పనులను కూడా త్వరితగతిన పూర్తి చేసి, కారిడార్‌ను అందుబాటులోకి తీసుకురావాలని ముఖ్యమంత్రి సూచించారు.

## శాంతి భద్రతలకు విఘాతం సహించం

>> కారణమైన వ్యక్తిని వెంటనే అదుపులోకి తీసుకున్నారు. అయితే అతని మానసిక పరిస్థితి బాగోలేదని ప్రాథమిక విచారణలో తేలింది. సంఘటన సమాచారం అందిన వెంటనే పోలీసులు స్పందించి, వ్యక్తిని అదుపులోకి తీసుకోవడం, నిందితుడి గుర్తింపు వివరాలు తెలియకపోయినా, కేసును ఛేదించడంపై బాధిత మహిళ సంతృప్తి వ్యక్తం చేశారు. సమాచారం అందిన వెంటనే పోలీసులు స్పందించారని చెప్పారు. సదరు మహిళ స్వయంగా పోలీస్ స్టేషన్‌కు వచ్చి, ఆ వ్యక్తి మానసిక అనారోగ్యంతో బాధపడుతున్నారని నిర్ధారించుకున్నారు. అతన్ని మానసిక ఆసుపత్రిలో చేర్పించాలని కోరారు. అలాగే నిందితుడిపై చట్టపరమైన చర్యలు తీసుకోవద్దని బాధితురాలు విజ్ఞప్తి చేశారు. విశాఖలో శాంతిభద్రతలు అద్భుతంగా ఉన్నాయనేందుకు ఇది నిదర్శనమని ముఖ్యమంత్రి చంద్రబాబు పోలీసుల పనితీరును ప్రశంసించారు. ఆంధ్రప్రదేశ్ పోలీస్ శాఖ ప్రజల భద్రతకు కట్టుబడి పనిచేస్తోందన్నారు. మహిళలకు రక్షణవిషయంలో దేశంలోనే విశాఖ మొదటి స్థానంలో ఉందని, భవిష్యత్‌లోనూ ఎటువంటి ఘటనలు తలెత్తకుండా అప్రమత్తంగా ఉండాలని పోలీస్ ఉన్నతాధికారులకు సీఎం సూచించారు. ఇదే సమయంలో ఇలాంటి ఘటనలపై రాజకీయం చేస్తూ, ప్రభుత్వంపై బురద జల్లాలని ప్రయత్నించేవారిపై చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. విశాఖ బ్రాండ్ ఇమేజ్ దెబ్బతీస్తే సహించేది లేదని స్పష్టం చేశారు.

## మంత్రులు, సెక్రటరీలతో నేడు సిఎం సమావేశం

### వర్చువల్‌గా హాజరుకానున్న జిల్లా కలెక్టర్లు

**విజయవాడ,జనవరి 11,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్ర మంత్రులు, సెక్రటరీలతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సోమవారం సమావేశంకానున్నారు. ఉదయం 10.30 గంటల నుంచి మధ్యాహ్నం 02.00 గంటలవరకు సచివాలయంలో వారితో సమావేశం అవుతారు. ఈ సమావేశానికి జిల్లా కలెక్టర్లు వర్చువల్‌గా హాజరుకానున్నారు. జీఎస్డీపీ, 2047 విజన్‌లోని 10 సూత్రాలపై సంబంధిత అధికారులు సమావేశంలో ప్రజంటేషన్ ఇస్తారు.

# ఇక 'నీటి బడ్జెట్'

>> మధ్య, చిన్న తరహా, APSIDC కింద నీటి లభ్యత ఉన్న ఆయకట్టు 106 లక్షల 54 వేల ఎకరాలు ఉంది. 202627 ఖరీఫ్ సాగుకు భారీ, మధ్య తరహా కింద ప్రతిపాదన 62 లక్షల 15 వేల ఎకరాలు కాగా, ఖరీఫ్ నీటి డిమాండ్ 760 టీఎంసీలుగా లెక్కలు కట్టారు. రబీ ఆయకట్టు ప్రతిపాదన 26 లక్షల 77 వేల ఎకరాలు కాగా రబీ నీటి అవసరాలు 343 టీఎంసీలుగా అంచనా వేశారు. అటు చిన్న నీటి వనరుల కింద ఆయకట్టు ఖరీఫ్ ప్రతిపాదన 12 లక్షల 50 వేల ఎకరాలుగా, వీటికి నీటి డిమాండ్ 155 టీఎంసీలుగా లెక్క వేశారు. APSIDC పథకాల కింద ఖరీఫ్‌లో ఆయకట్టు ప్రతిపాదన 6లక్షల 77వేల ఎకరాలుగా, నీటి అవసరాలు 47 టీఎంసీలుగా అంచనా కట్టారు. తాగునీటి అవసరాలు 157 టీఎంసీలు, పరిశ్రమలకు 28 టీఎంసీలుగా లెక్కలు వేశారు. మొత్తం నీటి అవసరాలు 14 వందల 90 టీఎంసీలుగా అంచనా వేస్తున్నారు. తాగునీటి అవసరాలు 157 టీఎంసీలు, పరిశ్రమలకు 28 టీఎంసీలుగా లెక్కలు వేశారు. మొత్తం నీటి అవసరాలు 14 వందల 90 టీఎంసీలుగా అంచనా వేస్తున్నారు. గడిచిన ఐదేళ్లలో సగటున రాష్ట్రంలో అన్ని వనరుల నుంచీ కలిపి 2 వేల 308 టీఎంసీల నీటిలభ్యతఉంది. భారీ జలాశయాల్లో 18 వందల 15 టీఎంసీలు, మధ్యతరహా జలాశయాల్లో 493 టీఎంసీల లభ్యతఉంది. ఆ లెక్కన వచ్చే నీటి సంవత్సరంలో 15 వందల 65 టీఎంసీల లభ్యతను జలవనరులశాఖ అంచనా వేసింది. అవసరాలకు సరిపడా నీరు అందుబాటులో ఉండటమే కాకుండామిగులు కూడా ఉంటుందనేది వారిలెక్క. ఆ లెక్కలకు మరిన్ని తుది మెరుగులు దిద్దుతున్నారు.

**జనవరి 1 నాటికి 504 టీఎంసీలు:** ప్రస్తుత నీటి సంవత్సరంలో 2026 జనవరి 1 నాటికి 504 టీఎంసీలు అందుబాటులో ఉన్నాయి. భారీ నీటిపారుదల ప్రాజెక్టుల్లో 475 టీఎంసీలు, మధ్యతరహా ప్రాజెక్టుల్లో 29 టీఎంసీలు ఉన్నాయి. రాష్ట్రంలోని అన్ని జలాశయాల మొత్తం నీటి నిల్వ సామర్థ్యం 11 వందల 6 టీఎంసీలు. ఈ రిజర్వాయర్లలో వినియోగించుకునేందుకు నిల్వ చేయదగ్గ నీరు 846 టీఎంసీలు కాగా మిగిలిన నీళ్లు డెడ్ స్టోరేజీ కింద లెక్క అవుతుంది. ఈ మే నెలాఖరు వరకు రాష్ట్రంలో 412 టీఎంసీల నీటి అవసరాలు ఉంటాయన్నది అధికారుల అంచనా. రబీ సాగుకు 318 టీఎంసీలు, పరిశ్రమలకు 17 టీఎంసీలు, తాగునీటి అవసరాలకు 77 టీఎంసీలు అవసరమవుతాయి. అన్నీ పోను వచ్చే నీటి సంవత్సరం ప్రారంభం నాటికి 133 టీఎంసీలు వినియోగానికి అందుబాటులో ఉంటాయి. పులిచింతలలో ఉన్న 41 టీఎంసీలను కలిపి ఈ లెక్కలు వేశారు. వచ్చే ఖరీఫ్ ముందుగా ప్రారంభించేందుకు వీలవుతుందని అంచనా వేస్తున్నారు.




# కివీస్ జట్టుపై భారత్ విజయం

### నాలుగు వికెట్ల తేడాతో న్యూజిలాండ్ ఓటమి

### అంతర్జాతీయ క్రికెట్‌లో 28 వేల పరుగులు చేసిన కోహ్లీ

### ప్లేయర్ ఆఫ్‌ది మ్యాచ్‌గా నిలిచిన రన్‌మెషీన్

**వదోదర, జనవరి 11:** భారత్ న్యూజిలాండ్‌లమధ్య జరిగిన వన్డే ఇంటర్నేషనల్‌లో న్యూజిలాండ్‌జట్టుపై భారత్ నాలుగు వికెట్ల తేడాతో గెలిచింది. తొలుత బ్యాటింగ్‌చేప్టిన కివీస్ జట్టు ఎనిమిది వికెట్ల నష్టానికి 300 పరుగులుచేయగా తదనంతరం బ్యాటింగ్‌చేసిన భారత్ జట్టు ఆరు వికెట్ల నష్టానికి 306 పరుగులుచేసి విజయం కైవసం చేసుకుంది. ఆరు బంతులు మిగిలి ఉండగానే భారత్ గలిచింది. ప్లేయర్ ఆఫ్‌ది మ్యాచ్‌గా విరాట్‌కోహ్లీ నిలిచారు. 91 బంతుల్లో 93 పరుగులుచేసి తన బ్యాట్‌ను ఝుళిపించాడు. ఆఖరి వరకూ ఉత్కంఠ రేపిన వడోదర వన్డేలో భారత జట్టునే విజయం వరించింది. ఛేదనలో విరాట్ కోహ్లీ(93), శుభ్‌మన్ గిల్(56) అర్ధ శతకాలతో అలవోకగా గెలుస్తుందనుకున్న టీమిండియా కైలీ జేమీసన్ (4-41) తన ఆఖరి స్పెల్‌లో మూడు వికెట్లు తీయడంతో కష్టాల్లో పడింది. శ్రేయస్ అయ్యర్(49) బౌల్డ్ అయ్యాక. కేఎల్ రాహుల్(29 నాటౌట్) ఒత్తిడిలోనూ ఖతర్నాక్ ఇన్నింగ్స్ ఆడాడు. గాయంతో బాధపడుతున్న వాషింగ్టన్ సుందర్(7 నాటౌట్) సాయంతో జట్టును గెలిపించాడు రాహుల్. క్లార్క్ వేసిన 49వ ఓవర్లో వరుసగా రెండు ఫోర్లు, సిక్సర్‌తో టీమిండియాకు థ్రిల్లింగ్ విక్టరీ అందించాడు. దాంతో, మూడు వన్డేల సిరీస్‌లో భారత్ 1-0తో ఆధిక్యంలోకి దూసుకెళ్లింది. ఫామ్‌లేమితో బాధపడుతున్న కెప్టెన్ శుభ్‌మన్ గిల్(56) ఆచితూచి ఆడగా విరాట్ కోహ్లీ(93) ఫోర్ల మీద ఫోర్లు కొడుతూ స్కోర్‌బోర్డును ఉరికించాడు. ఈ క్రమంలోనే అతడు అంతర్జాతీయ క్రికెట్‌లో 28వేల పరుగుల మైలురాయిని అధిగమించాడు. గిల్‌తో కలిసి విరాట్ సెంచరీ భాగస్వామ్యం నెలకొల్పి జట్టును గెలుపు దిశగా నడిపాడు. అర్ధ శతకంత తర్వాత గిల్ ఔటైనా కోహ్లీ మాత్రం క్రీజును వదల్లేదు. శ్రేయాస్ అయ్యర్(49)తో కలిసి కివీస్ బౌలర్లను ఒత్తిడిలో పడేశాడు. సెంచరీకి చేరువైన విరాట్‌ను జేమీసన్ ఔట్ చేసి మ్యాచ్‌ను మలుపు తిప్పాడు. అదే ఓవర్లో జడేజాను వెనక్కి పంపిన అతడు తర్వాత ఓవర్లో అయ్యర్‌ను బౌల్డ్ చేయడంతో ఉత్కంఠ మొదలైంది. అప్పటికీ విజయానికి 53 బంతుల్లో 59 రన్స్ కావాలి. రాహుల్ కూల్‌గా చూస్తుండగానే మూడు బిగ్ వికెట్లు పడడంతో స్టేడియంలోని ప్రేక్షకులంతా స్టన్ అయ్యారు. హర్షిత్ రానా(29) జతగా కేఎల్ రాహుల్(29 నాటౌట్) సమయోచితంగా ఆడాడు. రన్‌రేటు పెరిగిపోతుండడంతో హర్షిత్ దూకుడుగా ఆడాడు. రానా ఔటయ్యాక వాషింగ్టన్ సుందర్(7 నాటౌట్) అండగా రాహుల్ జట్టును విజయతీరాలకు చేర్చాడు. క్లార్క్ వేసిన 49వ ఓవర్లో చివరి మూడు బంతుల్ని 4, 4, 6గా మలిచిన అతడు 4 వికెట్ల విజయాన్ని కట్టబెట్టాడు. మిచెల్, నికోల్స్ మెరవగా టాస్ ఓడిన జట్టుకు కివీస్ ఓపెనర్లు హెన్రీ నికోల్స్(62), డెవాన్ కాన్వే(56)లు అర్ధ శతకాలతో శుభారంభమిచ్చారు. 21 ఓవర్ల వరకూ వికెట్ పడకపోవడంతో అలవోకగా మూడొందలకు పైగా కొడుతుందనిపించింది. కానీ, హర్షిత్ రానా(2-65) ఈ ఇద్దరిని వెనక్కి పంపి పరుగులకు అడ్డుకట్ట వేశాడు. ప్రసిధ్ కృష్ణ(2-60) పొదుపుగా బౌలింగ్ చేయగా మిడిలార్డర్ తోకముడిచింది. ఓవైపు వికెట్లు పడుతున్న డారిల్ మిచెల్ (84) ఒంటరి సైనికుడిలా పోరాడాడు. హాఫ్ సెంచరీ తర్వాత గేర్ మార్చిన అతడిని ప్రసిధ్ వెనక్కి పంపడంతో న్యూజిలాండ్ 300లకే పరిమితమైంది.

## ఢిల్లీపై గుజరాత్ విజయం

**నవీముంబయి, జనవరి 11:** మహిళల ప్రీమియర్‌లీగ్‌లో ఢిల్లీ కేపిటల్స్‌లో జరిగిన మ్యాచ్‌లో గుజరాత్ జెయింట్స్ విక్టరీ నమోదుచేసింది.నాలుగు పరుగుల తేడాతో గెలిచి రెండో విజయం ఖాతాలో వేసుకుంది. 210పరుగుల లక్ష్యంతో దిగిన ఢిల్లీ కేపిటల్స్ ఐదు వికెట్లు కోల్పోఇ 205 పరుగులకుపరిమితం అయింది. ఓపెనర్ లిజెల్లే లీ 54 బంతుల్లో 86 పరుగులు చేసింది. లారా వాల్వర్డ్ 77 పరుగులుచేసి అర్ధశతకాలతో అద్భుత ప్రదర్శనచేసారు. మిగిలిన బ్యాటర్లు తేలిపోవడంతో ఢిల్లీకి ఓటమి తప్పలేదు. గుజరాత్ బౌలర్లలో సోఫీ డివైన్ రాజేశ్వరి చెరో రెండు వికెట్లు తీస్తే కష్వీగౌతమ్ ఒక వికెట్ తీసింది. టాస్ ఓడి బ్యాటింగ్‌చేసిన గుజరాత్ సరిగ్గా 20 ఓవర్లలో 209 పరుగులకు ఆలౌట్ అయింది. సోఫీ డివైన్ 95, ఆష్లే గార్డనర్ 49 మినహా ఎవ్వరూరాణించలేదు. బెత్‌మూనీ 19, అనుష్కశర్మ 13, కష్వీగౌతమ్ 14 రెండంకెల స్కోరుచేసారు. నందినీశర్మ 33పరుగులిచ్చి ఐదు వికెట్లుతీసింది. మిగిలినబౌలర్లలో హెన్రీ రెండు, శ్రీచరణి రెండు, షెఫాలీ వర్మ ఒక వికెట్‌తీసారు.




ఆదివారం వడ్డే ఓబన్న జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి నివాళి అర్పిస్తున్న సిఎం చంద్రబాబు

## ఓబన్న జీవితం ఆదర్శనీయం: సిఎం చంద్రబాబు

**విజయవాడ,జనవరి 11,ప్రభాతవార్తప్రతినిధి:** వడ్డె ఓబన్న జీవితం ఆదర్శనీయమని ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు అన్నారు. వడ్డె ఓబన్న జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నివాళులర్పించారు.ఆయన త్యాగాలను స్ఫూర్తిగా తీసుకోవాలని సీఎం చంద్రబాబు నాయుడు ఈ సందర్భంగా అన్నారు.ఓబన్న పండుగను కూటమి ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తుందన్నారు.

## నేడు నింగిలోకి 'అన్వేష్'

>> చేస్తూ ఉంటుంది. అత్యంత ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో ఈ అన్వేష్ శాటిలైట్ తయారైంది. గత పిఎస్ఎల్‌వి-సి61 ప్రయోగంలో నాలుగో దశలో సాంకేతికపరమైన సమస్యలతో అవరోధాలు ఎదురు కావడంతో ఇస్రో శాస్త్రవేత్తలు వీటన్నింటినీ అధిగమించి ప్రయోగం విజయం కోసం అన్ని జాగ్రత్తలు తీసుకున్నారు. దీంతో ఈ ప్రయోగంపై ఇస్రో వర్గాల్లో ఉత్కంఠ నెలకొని ఉంది.

## సిబిఐ మాజీ జెడి భార్యకే సైబర్‌నేరగాళ్ల టోకరా!

### రూ. 2.5 కోట్లు కాజేసిన వైనం

**హైదరాబాద్, జనవరి 11:** మాజీ ఐపీఎస్ అధికారి భార్య ఒకరు సైబర్ నేరగాళ్ల చేతిలో మోసపోయారన్న వార్త వైరల్ అయిన సంగతి తెలిసిందే. ఆ మాజీ ఐపీఎస్ అధికారి సీబీఐ మాజీ జాయింట్ డైరెక్టర్ వీవీ లక్ష్మీనారాయణ అని, బాధితురాలు ఆయన భార్య ఊర్మిళ అని తెలియడంతో ఈ ఘటన అందరినీ విస్మ యానికి గురిచేస్తోంది. స్టాక్ మార్కెట్‌లో పెట్టుబడుల పేరుతో ఆమె నుంచి సైబర్ కేటుగాళ్లు ఏకంగా రూ.2.58 కోట్లు కాజేశారు. ఊర్మిళ వాట్సప్‌కు సైబర్ నేరగాళ్ల నుంచి ఓ మెసేజ్ వచ్చింది.తాము సూచించిన విధంగా స్టాక్స్‌లో పెట్టుబడి పెడితే అతి తక్కువ సమయంలోనే అత్యధిక లాభాలు వస్తాయని నమ్మబలికారు. అనంతరం ఆమెను స్టాక్ మార్కెట్ ప్రాఫిట్ గైడ్ ఎక్చేంజ్ 20 అనే వాట్సాప్ గ్రూపులో చేర్చారు. ఈ గ్రూప్‌లో దినేష్ సింగ్ అనే వ్యక్తి, తాను చెప్పినట్లు చేస్తే 500 శాతం లాభాలు ఖాయమని, కొన్ని స్క్రీన్‌షాట్లు పంపి నమ్మించాడు. అతనికి సహకరిస్తూ, అదే ముఠాకు చెందిన ప్రియసఖి అనే మహిళ తనకు కూడా లాభాలు వచ్చాయంటూ గ్రూప్‌లో పోస్టులు పెట్టింది. వీరి మాయ మాటలు నమ్మిన ఊర్మిళ, యాపిల్ యాప్ స్టోర్ నుంచి "ఎంకేసీఎం" అనే నకిలీ అప్లికేషన్‌ను డౌన్‌లోడ్ చేసుకున్నారు. అనంతరం డిసెంబర్ 24 నుంచి జనవరి 5 మధ్య కాలంలో పలు దఫాలుగా రూ.2.58 కోట్లను నేరగాళ్లు చెప్పిన ఖాతాలకు బదిలీ చేశారు. ఇందుకోసం తన వద్ద ఉన్న బంగారంతో పాటు, భర్త లక్ష్మీనారాయణకు చెందిన బంగారాన్ని కూడా ఆమె తాకట్టు పెట్టడం గమనార్హం. యాప్‌లో లాభాలు కనిపిస్తున్నా, డబ్బును వెనక్కి తీసుకునే (విత్‌డ్రా) ఆప్షన్ లేకపోవడంతో తాను మోసపోయానని ఆమె గ్రహించారు. వెంటనే బాధితురాలు సైబర్ క్రైమ్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. రంగంలోకి దిగిన పోలీసులు, ఊర్మిళ పంపిన డబ్బును సైబర్ నేరగాళ్లు మ్యూల్ ఖాతాలకు మళ్లించి నట్లు గుర్తించారు.ప్రస్తుతం ఆఖాతాలను గుర్తించి, నిందితు లను పట్టుకునే పనిలో ఉన్నామని పోలీసులు తెలిపారు.

# చేనేతలకు సంక్రాంతి శుభవార్త

### సహకార సంఘాలకు రూ.5 కోట్ల బకాయిల విడుదల

### రేపు సంఘాల ఖాతాల్లో రూ.5 కోట్ల బకాయిల జమ

**విజయవాడ, జనవరి 11 ప్రభాతవార్త ప్రతినిధి:** చేనేత సహకార సంఘాలకు రాష్ట్ర చేనేత, జౌళి శాఖ మంత్రి సవిత సంక్రాంతి ముంగిట శుభవార్త తెలిపారు. ఆప్కో బకాయిల్లో రూ.5 కోట్లు చెల్లించనున్నట్లు వెల్లడించారు. ఈ మేరకు ఆదివారం ఆమె ఒక ప్రకటన విడుదల చేశారు. గతంలో చేనేత సహకార సంఘాల నుంచి చేనేత వస్త్రాల కొనుగోలుకు సంబంధించి మరో విడత బకాయిలు విడుదల చేయనున్నట్లు తెలిపారు. గత నెలలో రూ.2.42 కోట్ల మేర బకాయిలను చేనేత సహకార సంఘాలకు చెల్లించామన్నారు. సంక్రాంతి పండగ దృష్ట్యా మరో రూ.5 కోట్లు చెల్లించాలని ఆప్కో యాజమాన్యాన్ని మంత్రి సవిత ఆదేశించారు. మంత్రి సవిత ఆదేశాల మేరకు సోమవారం చేనేత సహకార సంఘాల బ్యాంకు ఖాతాల్లో బకాయిలు జమ చేయడానికి ఆప్కో సిద్ధమైంది. చేనేత సహకార సంఘాల ఆర్థిక బలోపేతానికి కూటమి ప్రభుత్వం అధిక ప్రాధాన్యమిస్తోందని మంత్రి సవిత తెలిపారు. నేతన్నలకు వ్యక్తిగత లబ్ధి పొందేలా పలు సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామన్నారు.

అదే సమయంలో సామూహికంగా చేనేత సహకార సంఘాల ద్వారా లబ్ధి కలిగేలా మరి కొన్ని పథకాలు వర్తింపజేస్తున్నామన్నారు.

చేనేత సహకార సంఘాలకు చెల్లించాల్సిన బకాయిలు చెల్లించడంతో పాటు నూతన కొనుగోళ్లను సైతం ప్రారంభించినట్లు మంత్రి సవిత తెలిపారు. నేతన్నలు గౌరవప్రదమైన జీవనం సాగించడంతో 365 రోజులూ వారికి ఉపాధి కల్పించాలన్నది సిఎం చంద్రబాబు నాయుడి లక్ష్యమన్నారు. నేతన్నలకు సంక్షేమ పథకాలు అమలు చేస్తూనే మరోవైపు చేనేత ఉత్పత్తులకు మార్కెటింగ్ సౌకర్యం కల్పిస్తున్నామన్నారు.

చేనేత ఉత్పత్తుల విక్రయాల పెంపుదలకు కో ఆప్టెక్స్, టాటా తనేరియా, ఆద్యం బిర్లా గ్రూప్‌తో ఒప్పందాలు చేసుకున్నామన్నారు. ముఖ్యంగా ఈ కామర్స్‌లో దిగ్గజ సంస్థలైన ఫ్లిప్ కార్ట్, అమెజాన్, జియో మార్ట్, ఓఎన్డీసీ ద్వారా ఆన్‌లైన్‌లో చేనేత దుస్తుల అమ్మకాలను ప్రారంభించామన్నారు. నేటి తరం అభిరుచులకు అనుగుణంగా రెడీమేడ్ చేనేత వస్త్రాలను తయారు చేయించి, ఆప్కో షో రూమ్‌లతో పాటు ఆన్‌లైన్‌లోనూ అమ్మకాలు చేస్తున్నామన్నారు నేతన్నలకు రెడీమేడ్ దుస్తుల తయారీపై శిక్షణ సైతం అందజేస్తున్నామన్నారు. కూటమి ప్రభుత్వం అందిస్తున్న సహకారంతో గతంలో ఎన్నడూ లేనివిధంగా చేనేత అమ్మకాలు ఊపందుకున్నాయని మంత్రి సవిత తెలిపారు.

సంక్రాంతి ముంగిట రూ.5 కోట్ల బకాయిల చెల్లింపు చేయడంపై చేనేత సహకార సంఘాల ప్రతినిధులు, నేతన్నలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. సిఎం చంద్రబాబుకు, మంత్రి సవితకు ధన్యవాదాలు తెలియజేశారు.

### వారం - వర్జ్యం

12-01-2026, సోమవారం
శ్రీ విశ్వావసు నామ సంవత్సరం,
పుష్యమాసం, దక్షిణాయణం
హేమంత ఋతువు, కృష్ణపక్షం,ఉత్తరాషాఢ కార్తె
నవమి మ.12.43
స్వాతి రా.9.06
వర్జ్యం : రా.3.24-5.12
దు.మ.12.39-1.24
2) మ.2.54-3.39
రాహుకాలం - ఉ.7.30-9.00

### వార్తాఫలం

**మేషం :** ఆర్థిక విషయాలలో తవపర భేదం ఉండదన్న విషయాన్ని అనుభవపూర్వకంగా తెలుసుకుటారు. శ్రమ అధికం.

**వృషభం:** ఋణాలకు సంబంధించిన అంశాలు కీలకమవుతాయి. సహోదరీ వర్గానికి సహాయసహకారాలను అందిస్తారు.

**మిథునం:** ముఖ్యమైన వ్యవహారాల్లో ఆచితూచి అడుగువేయండి. ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రంగా ఉంటుంది.

**కర్కాటకం:** సన్నిహితులనుండి సహాయ సహకారాలను అందుకుంటారు. నూతన విద్యా, ఉద్యోగావకాశాలు పొందుతారు.

**సింహం:** పెట్టుబడుల విషయాలలో నిదానం అవసరం. పారిశ్రామిక, రాజకీయ రంగాలవారికి కొంత అనుకూలంగా ఉంటుంది.

**కన్య :** మాటల చాతుర్యంతో అందరినీ ఆకట్టుని పనులు చక్కదిద్దుకుంటారు. శుభవార్తలు అందుకుంటారు.

**తుల :** కొత్త విషయాలు తెలుసుకుంటారు. మీ ప్రతిభాపాటవాలు వెలుగులోకి వస్తాయి. వాహనసౌఖ్యం.క్రయ విక్రయాలలో లాభాలు.

**వృశ్చికం:** అనుకోని అతిథులను కలిసి ఆనందంగా గడుపుతారు. ఆస్తి వివాదాలు తీరి లబ్ధిని పొందుతారు.

**ధనుస్సు:** కీలక నిర్ణయాలలో జీవిత భాగస్వామి సలహాలు తీసుకుంటారు. ఖర్చులు అధికంగా ఉంటాయి.

**మకరం:** ఎగుమతి, దిగుమతి వ్యాపారాలలో లాభాలు లభిస్తాయి. పరిస్థితులు అనుకూలంగా ఉన్నట్లుగా మీరు భావిస్తారు.

**కుంభం:** వ్యక్తిగత పురోభివృద్ధికి ఉపకరించే ఏ చిన్నపాటి అంశాన్ని కూడా నిర్లక్ష్యం చేయరు.సంఘంలో ప్రత్యేక గౌరవం పొందుతారు.

**మీనం :** చర్చలు, మంతనాలు, కుటుంబ వ్యవహారాలలో క్షణం తీరక లేకుండా కాలం సమానంగా పరుగులు పెడతారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్



జపనీస్ మార్షల్ ఆర్ట్స్ దుస్తుల్లో పవన్ కళ్యాణ్

# మార్షల్ ఆర్ట్స్‌లో మేటి పవన్ కళ్యాణ్

## పురాతన జపనీస్ కత్తిసాము 'కెంజుట్సు'లో అధికారిక ప్రవేశం పొందిన డిప్యూటీ సీఎం

**విజయవాడ,జనవరి 11,ప్రభాతవార్త:** మార్షల్ ఆర్ట్స్ లోనూ ప్రావీణ్యులైన ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, ఓ అరుదైన ఘనతను ఖాతాలో వేసుకున్నారు. ప్రాచీన జపనీస్ కత్తిసాము కళ అయిన కెంజుట్సులో అధికారికంగా ప్రవేశం పొందడం ద్వారా ఒక గొప్ప అంతర్జాతీయ గౌరవాన్ని సాధించారు. మూడు దశాబ్దాలకు పైగా ఆయన క్రమశిక్షణతో సాగించిన సాధన, పరిశోధన, మార్షల్ ఆర్ట్స్ పట్ల ఉన్న అంకితభావానికి నిదర్శనంగా ఈ అరుదైన ప్రపంచ స్థాయి గుర్తింపు లభించింది. సినిమాలు, రాజకీయాల్లోకి ప్రవేశించకముందే పవన్ కళ్యాణ్ మార్షల్ ఆర్ట్స్ ప్రయాణం ప్రారంభమైంది. కరాటే మరియు సంబంధిత యుద్ధకళల పట్ల అమితమైన ఆసక్తి కలిగిన పవన్ కళ్యాణ్, చెన్నైలో ఉన్న సమయంలో కఠినమైన శిక్షణతో పాటు నిరంతర సాధన చేసి, సాంకేతికంగా మరియు తాత్వికంగా బలమైన పునాది ఏర్పరుచుకున్నారు. కాలక్రమేణా, శారీరక సాధనకే పరిమితం కాకుండా, జపనీస్ సమురాయ్ మార్షల్ సంప్రదాయాలపై లోతైన అధ్యయనం చేసి, పరిశోధించి, అత్యంత నిబద్ధతతో వాటిని అనుసరించారు. మార్షల్ ఆర్ట్స్ పై ఆయన అవగాహన సినిమాల రూపంలోనూ ప్రతిబింబించింది. అక్కడ అమ్మాయి ఇక్కడ అబ్బాయి, తమ్ముడు, ఖుషి, అన్నవరం, ఓజీ వంటి చిత్రాల ద్వారా ఈ మార్షల్ కళలను తెరపై ప్రదర్శిస్తూ, వాటికి విస్తృత గుర్తింపు మరియు ప్రజాదరణ తీసుకొచ్చారు. మార్షల్ ఆర్ట్స్ పట్ల ఆయన చూపిన నిరంతర, దీర్ఘకాలిక అంకితభావాన్ని గుర్తించిన అంతర్జాతీయ సంస్థలు, పవన్ కళ్యాణ్‌కు పలు ప్రతిష్ఠాత్మక గౌరవాలు అందించాయి. జపాన్ సంప్రదాయ యుద్ధకళల్లో అత్యంత గౌరవనీయమైన సంస్థలలో ఒకటైన ఖిసోగో బుడో కన్‌రి కైఖి నుంచి ఆయనకు ఫిఫ్త్ డాన్ (ఐదవ డాన్) పురస్కారం లభించింది. అలాగే, జపాన్ వెలుపల ఖిసోకే మురమత్సు సెన్సై ఖిలోని ఖిటకెడా షింగెన్ క్లాన్‌ఖిలో ప్రవేశం పొందిన తొలి తెలుగు వ్యక్తిగా ఆయన నిలిచారు. ఇది జపాన్ వెలుపల చాలా అరుదుగా లభించే గౌరవం. అంతేకాకుండా, గోల్డెన్ డ్రాగన్స్ సంస్థ ద్వారా ఆయనకు "టైగర్ ఆఫ్ మార్షల్ ఆర్ట్స్" అనే విశిష్ట బిరుదుతో సత్కారం కూడా జరిగింది. అధునాతన శిక్షణలో భాగంగా, భారతదేశంలో జపాన్ యుద్ధకళలలో అగ్రగణ్యులలో ఒకరైన ప్రముఖ బుడో నిపుణుడు హాన్షి ప్రొఫెసర్ డాక్టర్ సిద్దిక్ మహ్మూది వద్ద పవన్ కళ్యాణ్ శిక్షణ పొందారు. ఆయన మార్గదర్శకత్వంలో పవన్ కళ్యాణ్ ఖికెండోఖిలో సమగ్ర శిక్షణ పొంది, ఉన్నత స్థాయి సాంకేతిక నైపుణ్యం మరియు లోతైన తాత్విక అవగాహనను సంపాదించారు. ఈ మైలురాయి ద్వారా సినిమా, శాస్త్రీయ యుద్ధకళలు, యుద్ధ తత్వశాస్త్రం.. ఈ మూడింటినీ అంతర్జాతీయ వేదికపై సమన్వయం చేయగలిగిన అతి కొద్దిమంది భారతీయ ప్రముఖుల్లో ఒకరిగా పవన్ కళ్యాణ్ ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకున్నారు.

## డిప్యూటీ సీఎం పవన్‌కు మంత్రి లోకేశ్ అభినందనలు

**విజయవాడ.జనవరి11,ప్రభాతవార్తప్రతినిధి** డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌ను మంత్రి నారా లోకేష్ అభినందించారు. లోకేశ్ పవన్ కల్యాణ్ నేటి తరానికి ఆదర్శమని కొనియాడిన మంత్రి ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అరుదైన ఘనత సాధించడంపై రాష్ట్ర ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ ప్రశంసలు కురిపించారు. పురాతన జపనీస్ కత్తిసాము కళ ఖికెంజుట్సు ఖిలో పవన్ అధికారికంగా ప్రవేశం పొందారని, ఈ సందర్భంగా ఆయనకు మనఃపూర్వక అభినందనలు తెలియజేస్తు న్నానని లోకేశ్ పేర్కొన్నారు. ఈ మేరకు లోకేశ్ ఓ ప్రకటన విడుదల చేశారు. "పురాతన జపనీస్ కత్తిసాము కళ కెంజుట్సులో అధికారికంగా ప్రవేశం పొందిన పవనన్న జిజ్ఞాస అద్భుతం. తెలుగు వారి అభిమాన కథానాయకుడై సినీ రంగంలో బహుముఖ ప్రతిభతో పవర్ స్టార్ గా ఎదిగారు. రాజకీయాల్లో ప్రజాభిమానం సంపాదించారు. సినిమాల్లో ప్రవేశించక ముందే మార్షల్ ఆర్ట్స్ లో నిష్ణాతులయ్యారు.

ఎంత ఎత్తుకు ఎదిగినా ఒదిగి ఉండే మనస్తత్వం, ఎంత విజ్ఞానం సంపాదించినా ఇంకా కొత్త అంశాలు నేర్చుకోవాలనే పవనన్న తపన నేటి తరానికి స్ఫూర్తి" అని కొనియాడారు.

## యుద్ధ కళల్లో డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌కు అరుదైన అంతర్జాతీయ గుర్తింపు దక్కడంపై మంత్రి కందుల దుర్గేష్ అభినందనలు

**విజయవాడ,జనవరి11,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, జనసేనాని పవన్ కళ్యాణ్ కు మార్షల్ ఆర్ట్స్ (యుద్ధ కళలు) రంగంలో అత్యంత అరుదైన ప్రపంచ స్థాయి గుర్తింపు లభించడం ఆనందంగా ఉందని మంత్రి కందుల దుర్గేష్ హర్షం వ్యక్తం చేశారు. మూడు దశాబ్దాలకు పైగా ఆయన చూపిన క్రమశిక్షణ, సాధన, పరిశోధన, అంకితభావానికి నిదర్శనంగా జపాన్ కు చెందిన గోల్డెన్ డ్రాగెన్ సంస్థ ద్వారా టైగర్ ఆఫ్ మార్షల్ ఆర్ట్స్ బిరుదు దక్కడం పట్ల ప్రత్యేక అభినందనలు తెలిపారు. సినిమాలు, రాజకీయాల్లోకి ప్రవేశించకముందే పవన్ కళ్యాణ్ మార్షల్ ఆర్ట్స్‌పై ప్రత్యేక మక్కువ పెంచుకున్నారని, చెన్నైలో కరాటే, వివిధ యుద్ధ కళలపై ఆయన చేసిన కఠోర సాధన నేడు ఈ అరుదైన ఘనతకు పునాది వేసిందని వివరించారు. పురాతన జపనీస్ కత్తిసాము కళ అయిన ఖికెంజుట్సు ఖిలో జనసేనాని పవన్ కళ్యాణ్ అధికారికంగా ప్రవేశం పొందడం విశేషమని, తమ్ముడు, ఖుషి, అక్కడ అమ్మాయి ఇక్కడ అబ్బాయి, అన్నరం, ఇటీవల విడుదలైన ఓజీ చిత్రాల్లో ఈ తరహా కళలను ప్రదర్శించారని గుర్తుచేశారు. ప్రపంచస్థాయిలో అత్యంత క్లిష్టమైనదిగా భావించే ఈ విద్యలో ఆయన సాధించిన ప్రగతి గర్వకారణమన్నారు. మూడు దశాబ్దాల పాటు ఒక విద్య పట్ల నిలకడగా, అంకితభావంతో సాధన చేయడం ఆయనలోని పట్టుదలకు, క్రమశిక్షణకు నిదర్శనమని మంత్రి దుర్గేష్ కొనియాడారు. రాజకీయాల్లోనూ, సినిమాల్లోనూ బిజీగా ఉంటూనే తనకిష్టమైన యుద్ధ కళల్లో నిరంతరం సాధన చేస్తూ, అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు పొందడం పవన్ కళ్యాణ్ గారి వ్యక్తిత్వానికి నిదర్శనమని ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

## పవన్ కళ్యాణ్ సనాతన ధర్మం,ఆయన రాజకీయంలో భాగం :సిపిఐ నారాయణ



**విజయవాడ,జనవరి 11,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం, జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ఇటీవల కాలంలో సనాతన ధర్మాన్ని ప్రచారం చేయడంపై సీపీఐ అగ్రనేత కె. నారాయణ తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. పవన్ కళ్యాణ్‌కు వ్యక్తిగతంగా సనాతన ధర్మంపై ఎలాంటి నమ్మకం లేదని, కేవలం రాజకీయ ప్రయోజనాల కోసమే ఆయన ఈ నినాదాన్ని భుజానికెత్తుకున్నారని సంచలన ఆరోపణలు చేశారు. కేంద్రంలోని బీజేపీ పెద్దలైన ప్రధాని నరేంద్ర మోదీ, హోంమంత్రి అమిత్ షాల ప్రశంసలు పొందడానికే పవన్ తన వేషభాషలను మార్చుకుని సనాతన ధర్మం గురించి మాట్లాడుతున్నారని నారాయణ విశ్లేషించారు. పవన్ వ్యక్తిగత జీవితాన్ని ప్రస్తావిస్తూ నారాయణ మరింత ఘాటుగా వ్యాఖ్యానించారు. సనాతన ధర్మంలో విడాకులకు స్థానం లేదని చెబుతూ, మూడుసార్లు వివాహం చేసుకున్న పవన్ కళ్యాణ్ ఆ ధర్మం గురించి మాట్లాడటం హాస్యాస్పదంగా ఉందని ఎద్దేవా చేశారు. పవన్ జీవన విధానం సనాతన ధర్మ సూత్రాలకు పూర్తిగా విరుద్ధంగా ఉందని, అలాంటి వ్యక్తి దాని గురించి ప్రచారం చేసే నైతిక అర్హతను కోల్పోయారని అన్నారు. ఆయన విధానాలు, వ్యక్తిగత జీవితం ఆ ధర్మానికి వ్యతిరేకంగా ఉన్నాయని స్పష్టం చేశారు. పవన్ కళ్యాణ్ ఒకప్పుడు తనది కమ్యూనిస్టు భావజాలమని చెప్పేవారని, తనతో తరచూ సమావేశమై రాజకీయ అంశాలు చర్చించేవారని నారాయణ తెలిపారు. కమ్యూనిస్టులతో కలిసి ఎన్నికల్లో పోటీ చేసిన విషయాన్ని కూడా ఆయన ప్రస్తావించారు. రాజకీయాల్లో అవకాశాలను బట్టి సిద్ధాంతాలు మార్చే వ్యక్తిగా పవన్‌ను అభివర్ణించారు. ఒకప్పుడు ప్రగతిశీల భావాలు పలికిన వ్యక్తి, ఇప్పుడు ఉప ముఖ్యమంత్రి హోదాలో ఉండి తిరోగమన భావజాలమైన సనాతన ధర్మాన్ని ప్రోత్సహించడం రాష్ట్ర ప్రజల దురదృష్టమని ఆవేదన వ్యక్తం చేశారు. పవన్ తన వైఖరిని మార్చుకోకపోతే, అభ్యుదయవాదులైన ప్రజలు ఆయనకు తగిన సమయంలో కచ్చితంగా బుద్ధి చెబుతారని నారాయణ హెచ్చరించారు. తన రాజకీయ వ్యూహంలో భాగంగానే పవన్ కమ్యూనిస్టులకు దూరమై, ఇప్పుడు బీజేపీ అజెండాను అమలు చేస్తున్నారని ఆయన ఆరోపించారు.

## రిజిస్ట్రేషన్ ప్రక్రియలో తీసుకొచ్చిన మార్పులు, జాతీయ స్థాయిలో గుర్తింపు : మంత్రి అనగాని

**విజయవాడ,జనవరి11,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్ర ప్రభుత్వ పాలనా సంస్కరణలు, రిజిస్ట్రేషన్ ప్రక్రియలో తీసుకొచ్చిన మార్పులు, జాతీయ స్థాయిలో గుర్తింపును తీసుకొచ్చాయని రాష్ట్ర రెవెన్యూశాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ పేర్కొన్నారు. రాష్ట్రంలో అవలంభిస్తున్న విధానంపై ఉత్తరాఖండ్ ఎన్నికల ప్రధానాధికారి బివిఆర్‌సి పురుషోత్తం ప్రశంసలు అందజేశారు. ఈ మేరకు ఆదివారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. విశాఖ జిల్లా ఆనందపురం సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో తన కుటుంబ ఆస్తి రిజిస్ట్రేషన్ కోసం వచ్చిన ఆయన ఇక్కడి పనితీరును చూసి ఆశ్చర్యపోయారు. కేవలం 10 నిమిషాల్లోనే రిజిస్ట్రేషన్ ప్రక్రియ పూర్తయ్యిందని, ఎక్కడా జాప్యం లేకుండా పనులు జరగడం గర్వకారణమని ఆయన తెలిపారన్నారు. స్లాట్ బుకింగ్ విధానంతో ప్రజల సమయం ఆదా కావడమే కాకుండా , వ్యవస్థలో పారదర్శకత పెరిగిందని, ఇది ఇతర రాష్ట్రాలకు ఆదర్శమని సిఇఓ తెలిపారు.

## నేడు గద్దెకు రానున్న పోలమాంబ



**మక్కువ (పార్వతీపురం మన్యం జిల్లా), జనవరి 11 ప్రభాతవార్త:** శంబర గ్రామంలో ఉన్న ప్రముఖ ఇలవేల్పు, ఉత్తరాంధ్ర గిరిజన ఆరాధ్య దేవత రాష్ట్ర ప్రభుత్వ జాతరగా గుర్తింపు పొందిన పోలమాంబ అమ్మవారి 2026 సంవత్సరం జాతర మహోత్సవంలో భాగంగా పోలమాంబ అమ్మవారిని నేడు సాయంత్రం 7 గంటలకు గ్రామంలోనికి కొని తెచ్చుట కార్యక్రమం అత్యంత వైభవంగా జరుగును. ముందుగా చదురుగుడి పోలమాంబ అమ్మవారి ఆలయంలో ఘటాలకు పూజ జరిపించుకొని గోముఖి నది ఒడ్డున ఉన్న చిన్నమ్మ వారి గద్దె వద్దకు ఆలయ చైర్మన్, కార్య నిర్వహణ అధికారి, గ్రామ ప్రజలు, సేవకులు,భక్తులు,అందరూ గద్దె వద్దకు చేరుకొని, పోలమాంబ అమ్మవారికి పసుపు కుంకుమలు నైవేద్యములు సమర్పించి ప్రత్యేక పూజలు,మొక్కులు చేసిన తరువాత అమ్మవారిని గ్రామములోనికి కొనితెచ్చుట కార్యక్రమం వేదమంత్రాలతో అత్యంత వైభవోపేతంగా అమ్మవారిని గ్రామంలోనికి కొనితెచ్చుట కార్యక్రమం జరుగుతుందన్నారు.

## తొలితరం స్వాతంత్ర్య సమరయోధుడు 'వడ్డే ఓబన్న' జయంతి వేడుకలు

### ఘన నివాళుర్పించిన వడ్డెర సంఘం నాయకులు



**విజయవాడ జనవరి 11 ప్రభాత వార్తప్రతినిధి:ఎన్టీఆర్ జిల్లా** కంచికచర్ల మండల కేంద్రంలోని కంచికచర్ల ఇందిరా కాలనీ లోని స్వాతంత్ర్య సమరయోధుడు వడ్డే ఓబన్న జయంతి ఘనంగా నిర్వహించారు. వద్ద వడ్డెర సంఘం నాయకుల ఆధ్వర్యంలోఆయన విగ్రహానికి పూలమాలలు వేసి, కేక్ కట్ చేసి మిఠాయిలు పంచి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వడ్డెర సంఘ నాయకులు మాట్లాడుతూ... భారత తొలి స్వాతంత్ర్య సంగ్రామానికి పదేళ్ల ముందే బ్రిటిష్ పాలకుల అరాచకాలపై తిరుగుబాటు చేసి, పోరాడిన యోధుడు, వీరుడు, రేనాటి సూర్యుడు వడ్డే ఓబన్న. ఉయ్యాలవాడ నరసింహారెడ్డి సైన్యానికి అధ్యక్షుడి గా ఉన్న వడ్డే ఓబన్న చేసే యుద్ధ వీరత్వానికి బ్రిటిష్ పాలకులు భయ భ్రాంతులకు గురయ్యారు. 1807జనవరి 11 న జన్మించిన ఓబన్న చిన్న వయసు నుండే యుద్ధ విద్యలు నేర్చుకుని గొప్ప యోధుడిగా ఎదిగారు. ఓబన్న నేతృత్వంలోని సైన్యంతో 1846 జూలై 10 న కోవెలకుంట్ల సబ్ ట్రెజరీపై దాడి చేసిన ఉయ్యాలవాడ నరసింహారెడ్డి, ఓబన్న లు ఆ తర్వాత మూడు నెలల పాటు, బ్రిటిష్ పాలకులతో వీరోచిత పోరాటం చేశారు. అందులో ఓబన్న పాత్ర గణనీయం. ఆ పోరాటంలో నల్లమల అడవిని స్థావరంగా చేసుకున్న నరసింహారెడ్డి, ఓబన్న నాయకత్వంలో దాడులకు వ్యూహరచన చేసేవారు. చివరకు సంజామల మండలం, గిద్దలూరు గ్రామ సమీపం లోని జగన్నాథ కొండ వద్ద బ్రిటిష్ పాలకులతో జరిగిన చివరి యుద్ధంలో వీరోచితంగా పోరాడిన వడ్డే ఓబన్న 1846 అక్టోబర్ 6 న వీర మరణం పొందారు. వడ్డే ఓబన్న మొదటి తరం స్వాతంత్ర్య సమర యోధుడిగా ఆయన చేసిన సేవలను గుర్తించి తెలుగు రాష్ట్ర ప్రభుత్వాలు జనవరి 11 వడ్డే ఓబన్న జయంతి అధికారికంగా నిర్వహిస్తున్నందుకు తెలుగు రాష్ట్ర ప్రభుత్వాలకు వడ్డెర సంఘం తరఫున ప్రత్యేక ధన్యవాదాలు, అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ ఒంటిపులి ప్రసాద్, గ్రామపంచాయతీ వార్డు సభ్యులు ఓర్సు నరసింహారావు, మాజీ వార్డు సభ్యులు వల్లెపు శ్రీనివాసరావు, వడ్డెరకుల సంఘ నాయకులు వేముల గురవయ్య, చింతల చంద్రకళ, ఉప్పతల అప్పారావు, ఓర్సు రాజేష్, నాగ రాములు, ఒంటిపులి బాబు, ఓర్స్ వెంకటనారాయణ, వెంకటేశ్వరావు, పల్లపు వేణుగోపాల్, దండగల నాగరాజు, జెరిపిటి గోపి, రాము, దీనకుమారి, శివకుమారి, తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ సమస్యలపై నేడు డయల్ యువర్ ఎస్పీడిసిఎల్ సిఎండి

**తిరుపతి,జనవరి 11ప్రభాతవార్తప్రతినిధి:** తిరుపతి ఎస్‌పిడిసిఎల్ కార్పొరేట్ కార్యాలయం పరిధిలోని తొమ్మిదిజిల్లాల విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కారం కోసం నేటి ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 12:30 వరకు "డయల్ యువర్ ఎస్పీడిసిఎల్ సిఎండి కార్యక్రమం" నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమాన్ని సంస్థ సిఎండి సిఎండి శివశంకర్ లోతేటి స్వయంగా పాల్గొని వినియోగదారుల సమస్యలపై పరిష్కారం చూపుతారు. ప్రతి సోమవారం నిర్వహించే డయల్ యువర్ సిఎండి కార్యక్రమం ద్వారా తిరుపతి, చిత్తూరు, నెల్లూరు, కడప, అన్నమయ్య, కర్నూలు, నంద్యాల, అనంతపురం, శ్రీసత్యసాయి జిల్లాల నుంచి వినియోగదారులు 8977716661కు కాల్ చేసి తమ విద్యుత్ సమస్యలను సిఎండి దృష్టికి తీసుకురావచ్చని తెలిపారు. వినియోగదారులు తమ వద్ద విద్యుత్ సర్వీసు నంబరు అందుబాటులో ఉండేలా చూసుకోవాలని కోరారు. సర్కిల్ స్థాయిలోనూ డయల్ యువర్ ఎస్ఈ సర్కిల్ స్థాయిలో కూడా ప్రతి సోమవారం ఉదయం 8.30 నుండి 9.30 గంటల వరకు నిర్వహించడం జరుగుతుందని సిఎండి తెలిపారు. జిల్లాస్థాయిలో తమ విద్యుత్ సమస్యలను సూపరింటెండింగ్ ఇంజనీర్ దృష్టికి తీసుకువచ్చేందుకు వీలుగా వినియోగదారులు తిరుపతి: 8712652679 చిత్తూరు: 7993147979నెల్లూరు: 08612320 427అన్నమయ్య: 9440817449కడప: 08562 242457కర్నూలు: 7382614308 నంద్యాల: 7382618976 అనంతపురం: 9154790350 శ్రీసత్యసాయి: 9963707847 సదవకాశాన్ని విద్యుత్తు వినియోగదారులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

## బందీగా ఉన్న మత్స్యకార కుటుంబాలకు ప్రభుత్వ ఆర్థిక సాయం



**భోగాపురం (విజయనగరం జిల్లా), జనవరి 11 ప్రభాతవార్త :** విజయనగరం జిల్లా భోగాపురం మండలం కొండ్రాజుపాలెం గ్రామంలో చేపలవేట కోసం సముద్రంలోకి వెళ్లి ప్రమాదవశాత్తు సరిహద్దులు దాటడంతో బంగ్లాదేశ్ ప్రభుత్వానికి చిక్కుకున్న భోగాపురం మండలం మరియు పూసపాటిరేగ మండలానికి చెందిన 9 మంది మత్స్యకారుల కుటుంబాలకు ప్రభుత్వం తరపున చెక్కులను మరియు నిత్యావసర సరుకులను రాష్ట్ర మంత్రి కొండపల్లి శ్రీనివాస్, ఎమ్మెల్యే లోకం నాగ మాధవి మరియు ఏపీ మార్క్‌ఫెడ్ చైర్మన్, నెల్లిమర్ల టిడిపి ఇంచార్జ్ కర్రోతు బంగార్రాజులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ వేట నిమిత్తం సముద్రంలోకి వెళ్లి అనుకోకుండా అంతర్జాతీయ సరిహద్దులు దాటి బంగ్లాదేశ్ ప్రభుత్వానికి చిక్కుకున్న మత్స్యకారుల పరిస్థితి తమను ఎంతో కలచి వేసిందన్నారు. ఇలాంటి క్లిష్ట పరిస్థితుల్లో మత్స్యకారుల కుటుంబాలకు ప్రభుత్వం పూర్తి అండగా నిలుస్తుందని స్పష్టం చేశారు. మత్స్యకారుల విడుదల కోసం రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వంతో సమన్వయం చేసుకుంటూ అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటోందని తెలిపారు. బాధిత కుటుంబాలకు తక్షణ సహాయంగా ఆర్థిక సహాయం, నిత్యావసర సరుకులను అందజేస్తున్నామని అన్నారు. భవిష్యత్తులో కూడా వారి కుటుంబాలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ప్రభుత్వం అన్ని విధాలా సహకరిస్తుందని భరోసా ఇచ్చారు. మత్స్యకారులు సురక్షితంగా స్వదేశానికి చేరుకునే వరకు ప్రభుత్వం నిరంతరం చర్యలు చేపడుతుందని, ఈ విషయంలో ఎవరూ భయపడాల్సి న అవసరం లేదని స్పష్టంగా పేర్కొన్నారు.

## బంగాళాఖాతంలో బలహీనపడిన వాయుగుండం

### ఎపిలో రెండు రోజుల పాటు తేలికపాటి వర్షాలు

**విజయవాడ,జనవరి11,ప్రభాతవార్తప్రతినిధి:** బంగాళాఖాతంలో శ్రీలంక సమీపంలోని వాయుగుండం బలహీనపడింది. సాయంత్రం శ్రీలంకకు ఈశాన్యంగా ముల్లయిట్టివుకు సమీపంలో తీరం దాటినట్లు భారత వాతావరణ విభాగం (ఐఎండీ) పేర్కొంది.ముల్లయిట్టివుకు 30 కిలోమీటర్లు, జాఫ్నా (శ్రీలంక)కు 70 కి.మీ, మన్నార్ (శ్రీలంక)కు 90 కి.మీ, కరైకల్ (పుదుచ్చేరి)కి 190 కి.మీ, చెన్నైకు 400 కి.మీ. దూరంలో కేంద్రీకృతమై ఉంది. ఇది పశ్చిమ దిశగా కదులుతూ ఆదివారం ఉదయంలోగా తీవ్ర అల్పపీడనంగా బలహీనపడే అవకాశం ఉంది. దీని ప్రభావంతో ఆదివారం తమిళనాడులోని కొన్ని ప్రాంతాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని ఐఎండీ పేర్కొంది. దక్షి ణ కోస్తా, రాయలసీమలోని కొన్ని ప్రాంతాల్లో ఆదివారం(నేడు) తేలికపాటి నుంచి ఓ మోస్తరు వర్షాలు కురవొచ్చని అమరావతి వాతావరణ కేంద్రం తెలిపింది. ఇదిలా ఉండగా మరోవైపు నైరుతి బంగాళాఖాతంలో తీవ్ర వాయుగుండం కొనసాగుతోంది. తొలుత ఇది తుపానుగా బలపడుతుందని ఐఎండీ తొలుత అంచనా వేసినా పరిస్థితులు అనుకూలించకపోవడంతో బలపడలేదని వాతావరణ నిపుణులు చెప్పారు. తీవ్ర వాయుగుండం ప్రస్తుతం వాయవ్య దిశగా కదులుతూ శ్రీలంకలో ట్రింకోమలి, జాఫ్నా మధ్యలో శనివారం మధ్యాహ్నానికి తీరం దాటుతుందని ఐఎండీ అంచనా వేసింది. శని, ఆదివారాల్లో తేలికపాటి నుంచి ఓ మోస్తరు వానలు.

# తిరుమల సమాచారం

## 25న గోవిందరాజస్వామి ఆలయంలో సాలకట్ల రథసప్తమి



**తిరుమల,జనవరి 11ప్రభాతవార్తప్రతినిధి:** మాఘమాసం సప్తమితిధి వేళ 25వతేదీ ఆదివారం తిరుపతి గోవిందరాజస్వామి ఆలయంలో సూర్యజయంతి(రథసప్తమి) పర్వదినాన్ని వైభవంగా నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా స్వామివారు ఉభయదేవేరులతో కలసి ఏడువాహనాలపై ఊరేగి భక్తులను కటాక్షించనున్నారు. తెల్లవారుజామున 3గంటల నుండి 5గంటల వరకు చక్రత్తాళ్వార్‌ను ఊరేగింపుగా కపిలేశ్వరస్వామి ఆలయంలోని ఆళ్వారు తీర్థానికి వేంచేపు చేసి చక్రస్నానం నిర్వహిస్తారు. ఆ తరువాత అదేరోజు ఉదయం 5.30గంటల నుండి సూర్యప్రభవాహనంతో మొదలై ఉదయం 9.30గంటలకు హనుమంతవాహనం, ఉదయం 11,30గంటలకు పెద్దశేషవాహనం, మధ్యాహ్నం 1.30గంటలకు ముత్యపుపందిరి వాహనం, సాయంత్రం 3.30గంటలకు సర్వభూపాల వాహనంపై అమ్మవార్లతో కలసి గోవిందరాజస్వామి ఊరేగుతూ భక్తులను అనుగ్రహించనున్నారు. రాత్రి 8గంటలకు గరుడవాహనసేవ నిర్వహిస్తారు. ఒకేరోజు ఏడువాహనాలపై గోవిందరాజస్వామి తిరుపతి ఆలయ మాఢవీధుల్లో ఊరేగనున్నారు. తిరుపతిలో రథసప్తమి పర్వదినం ఏర్పాట్లు, భక్తులకు సౌకర్యాలు, భద్రత అంశాలపై టిటిడి ఇఒ అనిల్‌కుమార్‌సింఘాల్, జెఇఒ వీరబ్రహ్మం, విజిలెన్స్,పోలీసు విభాగాల అధికారులు స్వయంగా పర్యవేక్షిస్తున్నారు.

## దేవుని ఆశీస్సులతో అంతా శుభాలు జరగాలి

### - శ్రీవారిసేవకు తరలివచ్చిన ప్రముఖులు



**తిరుమల,జనవరి 11ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగప్రత్యక్షదైవమ్ శ్రీవేంకటేశ్వరస్వామి ఆశీస్సులతో మనసు అనుభూతి కలుగుతుందని, ప్రజలందరికీ మంచి జరగాలని, అందరూ సంతోషంగా ఉండాలని పలువురు ప్రముఖులు ఆకాంక్షించారు. ఆదివారం తిరుమలకు పలువురు ప్రముఖులు తరలివచ్చారు. ఉదయం వేళ విఐపిల తాకిడితో శ్రీవారి ఆలయం రద్దీగా మారింది. ఆదివారం ఉదయం విఐపి బ్రేక్ దర్శనాల సమయంలో ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి, సిబిఐ డిజి వీరేశ్‌ప్రభు, సిఆర్‌పిఎఫ్ డిజి జ్ఞానేంద్ర ప్రతాప్‌సింగ్, సినీ దర్శకుడు మలినేని గోపీచంద్, నటుడు బాబీసింహ,కొరియోగ్రాఫర్ బాబామాస్టర్, ఛత్తీస్‌ఘడ్‌రాష్ట్ర మంత్రి కేదార్‌నాథ్‌కశ్యప్, సినీనటి అరుణ కుటుంబం, మాజీమంత్రి కొడాలి నాని ఉదయం వేర్వేరుగా ఆలయం మహద్వారం వద్దకు చేరుకున్నారు. టిటిడి ఆలయ అధికారులు స్వాగతం పలికి శ్రీవారి దర్శనం చేయించారు. స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

## నడకమార్గాల్లో భద్రతే ధ్యేయం!

### - అలిపిరి నడకదారిలో భక్తులపై ఆంక్షలు - చిరుతల సంచారంతో టిటిడి అప్రమత్తత

**తిరుమల,జనవరి 11ప్రభాతవార్తప్రతినిధి:** ఏడుకొండలవాడ గోవిందా...గోవింద అంటూ నిత్యం కాలినడకన రెండు మార్గాల్లో తిరుమలకొండకు వస్తున్న భక్తుల భద్రతే ధ్యేయంగా టిటిడి అధికారులు చర్యలు తీసుకున్నారు. అవసరమైన ప్రణాళికలు సిద్ధంచేసి, భక్తులను గుంపుగా పంపుతున్నారు. అలిపిరి నడకమార్గంతోబాటు శ్రీవారిమెట్టు మార్గంలో తరచూ చిరుతపులి సంచరించడం, సిసిటివికెమెరాల్లో గుర్తించడంతో భక్తులను అప్రమత్తం చేస్తూ పూర్తిస్థాయిలో భద్రత కల్పిస్తున్నారు. వేసవికి ముందే చిరుతపులులు నడకమార్గంలో, ఘాట్‌రోడ్లలో సంచరిస్తుండటంతో టిటిడి అధికారులు అటవీ,విజిలెన్స్ సిబ్బంది ముందు జాగ్రత్త చర్యలు తీసుకుంటున్నారు. ఇక ఉదయం 6గంటల నుండి రాత్రి 9గంటల వరకు మాత్రమే ద్విచక్రవాహనదారులను అనుమతిస్తున్నారు. మెట్ల మార్గాల్లో 70మంది వరకు భక్తులను విజిలెన్స్ సిబ్బంది గుంపుగా పంపుతున్నారు. ఇలా చేయడం వల్ల చిరుతలు దారితప్పి వచ్చినా భయంతో జనానికి దగ్గరరావని చెబుతున్నారు. రాత్రి 9.30గంటలకు అలిపిరి కాలినడక మార్గాన్ని మూసివేస్తున్నారు. గత మూడేళ్ళుగా వరుసగా జరిగిన చిరుతల దాడులు, చిన్నారులను హతమార్చడం వంటి ఘటనలు దృష్టిలో ఉంచుకుని టిటిడి ఇప్పుడు మరింత జాగరూకతతో వ్యవహరిస్తోంది. పూర్తిగా అటవీప్రాంతానికి ఆనుకునే ఉన్న అలిపిరి కాలినడక మార్గంలో గాలిగోపురం నుండి 7వ మైలువరకు, మొదటిఘాట్‌రోడ్డు కలిసే లక్ష్మీనరసింహస్వామి ఆలయం వరకు ఇప్పటికే విజిలెన్స్, అటవీశాఖ సిబ్బంది అలర్ట్‌గా ఉంటున్నారు. కాలినడక మార్గంలో,ఆనుకుని ఉన్న అటవీప్రాంతంలో సిసికెమెరాలు నిఘా ఉన్నాయి. శ్రీవారిమెట్టుదారిని కూడా సాయంత్రం 5గంటలకే భక్తులను అనుమతిస్తున్నారు. అలిపిరి నుండి తిరుమలకు కాలినడకన 25వేలమంది వరకు భక్తులు రోజూ వస్తున్నారు. నడకదారిలో ఇప్పటికే 50మంది టిటిడి భద్రత సిబ్బంది, 30మంది అటవీశాఖ సిబ్బంది గస్తీ తిరుగుతున్నారు. ప్రస్తుతం చిరుతల సంచారంతో భద్రత సిబ్బంది మరింత అప్రమత్తమయ్యారు.

## ఇదే స్ఫూర్తితో అర్ధబ్రహ్మోత్సవం నిర్వహిస్తాం

### - వైకుంఠ దర్శనాల విజయవంతంపై అధికారుల్లో ఆనందోత్సాహాలు



**తిరుమల,జనవరి 11ప్రభాతవార్తప్రతినిధి:** ఇటీవల ముగిసిన పదిరోజుల వైకుంఠద్వార దర్శనాలను అన్ని విభాగాలు, అందరు అధికారులు తారతమ్యబేధం లేకుండా సమష్టిగా, సమన్వయంతో సేవలందించ డంతో విజయవంతంగా ముగించామని తిరుపతి జిల్లా కలెక్టర్ డాక్టర్ సలిజామల వెంకటేశ్వర్, టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి,తిరుపతి జిల్లా ఎస్పీ లంకెల సుబ్బరాయుడు, సివిఎస్ఒ కెవి మురళీకృష్ణ అభిప్రాయం వ్యక్తం చేశారు. అందరి సహకారంతోనే అంతా సవ్యంగా ప్రశాంతంగా ముగిసిందని సంతృప్తి వెలిబుచ్చారు. పదిరోజులపాటు సుమారు 7.83 లక్షలమంది భక్తులకు ఎక్కడి చిన్నపాటి అసౌకర్యం కలగకుండా చక్కగా నిర్వహించడంలో అనుసరించిన వ్యూహం సామాన్యభక్తుల నుండి అభినందనలు అందుకునే రీతిలో ఉండటం శుభపరిణామమన్నారు. పదిరోజుల వైకుంఠద్వార దర్శనాలు విజయవంతంగా,ప్రశాంతంగా ముగించడం వెనుక అందరి సహాయ సహకారాలు,ఎప్పటికప్పుడు భక్తులకు సూచనలు,సలహాలు, సమాచారం అందించడంలో అధికారులకు మీడియాప్రతినిధుల పాత్ర అభినందనీయమన్నారు. ఆదివారం తిరుమలలో జిల్లాయంత్రాంగం ఉన్నతాధికారులు, టిటిడి ఉన్నతాధికారులు కలసి మీడియాప్రతినిదులతో సమావేశమయ్యారు. పదిరోజుల వైకుంఠద్వార దర్శనాల్లో అత్యంత ప్రధానమైన డిసెంబర్ 30 వైకుంఠ ఏకాదశి, 31న వైకుంఠద్వాదశి, జనవరి 1 నూతన ఆంగ్ల సంవత్సరంతోబాటు వైకుంఠ ద్వార దర్శనాలు ఉండటంతో అత్యంత చాకచక్యంగా, ప్రణాళికలతో వ్యూహాత్మకంగా వ్యవహరించామన్నారు. తొలిమూడురోజులు ఆన్‌లైన్‌లో ఇ డిప్ టోకెన్లు ఉన్న భక్తులకే స్వామివారి దర్శనం చేయించేలా చూడటం మాత్రం కొంతవరకు టోకెన్ లేని భక్తులను నియంత్రించడం క్లిష్టంగా మారినా పోలీసు అధికారులు సంయమనంతో వ్యవహరించి భక్తులకు తెలియజేయడంలో విజయవంతమయ్యారన్నారు. ఆ రెండురోజులు భారీగా ప్రముఖులు వచ్చినా ఎక్కడా లోటుపాట్లు, ట్రాఫిక్‌కు అంతరాయం లేకుండా చూడటంతోనే ఆశించిన ఫలితాలు వచ్చాయని అధికారులు హర్షం వ్యక్తం చేశారు. మిగిలిన వారం రోజులు జనవరి 2నుండి 8వరకు ఎటువంటి దర్శన టోకెన్‌లు, టిక్కెట్‌లేని భక్తులను సర్వదర్శనంలో క్యూలైన్లలో క్రమబద్ధీకరణ చేస్తూ అనుమతించడంలో ప్రశాంతంగా నిర్వహణలో అందరూ శ్రమించారన్నారు. గతంలో కంటే అదనంగా భక్తులకు సౌకర్యాలు కల్పించి,భక్తుల పరవశం వెనుక కృషిచేసిన పోలీసు,టిటిడి,విజిలెన్స్,శ్రీవారిసేవకులు, ఆలయం ఉద్యోగుల పనితీరును జిల్లా కలెక్టర్ డాక్టర్ సలిజామల వెంకటేశ్వర్, టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి,తిరుపతి జిల్లా ఎస్పీ లంకెల సుబ్బరాయుడు, సివిఎస్ఒ కెవి మురళీకృష్ణ ప్రత్యేకంగా అభినందించారు. ఎవరూ ఊహించని రీతిలో ఈ ఏడాది పూర్తి ప్రశాంతంగా పదిరోజుల వైకుంఠ ద్వార దర్శనాలు చేయించడంలో అందరూ సమష్టి కృషితో ,బాధ్యతగా సేవలందించడమే తమవంతు సేవగా అభిప్రాయపడ్డారు. చిన్నపాటి అవాంఛనీయ ఘటనలు తలెత్తకుండా ,పూరి స్థాయిలో భద్రత, అన్నప్రసాదాల పంపిణీ తదితర సేవలందించి భక్తుల మన్ననలు అందుకున్నామన్నారు. ఇదేరీతిలో ,ఇదేస్ఫూర్తితో 25న జరగనున్న ఒకరోజు బ్రహ్మోత్సవం ఏడువాహనసేవల వీక్షణకు వచ్చే భక్తులకు మెరుగైన సేవలందిద్దామని అధికారులు తెలిపారు. ఈ సమావేశంలో టిటిడి జెఇఒ వీరబ్రహ్మం, తిరుమల అదనపు ఎస్పీ ఐ.రామకృష్ణ, తిరుమల డిఎస్పీ కె.విజయశేఖర్, తిరుపతి ఎస్‌బి డిఎస్పీ జె,వెంకటనారాయణ, టిటిడి విజిలెన్స్ అధికారులు, పోలీసు అధికారులు,శ్రీవారి ఆలయ అధికారులు పాల్గొన్నారు.

12-1 pg4.qxd:12-1 pg4.qxd 1/1/02 6:25 AM Page 1



వార్త

పుస్తకాలను మాత్రమే చదవకు. మనుషులను కూడా చదువు. ముఖ్యంగా నిన్ను నీవు చదువుకో!

- ఆస్కార్ వైల్డ్

# ప్రజాస్వామ్యంలో ఇది తగునా?

అధికార విపక్షాల మధ్య పొత్తు పొసగనప్పుడు, స్నేహపూర్వక సంబంధాలు నెరపుకోలేనప్పుడు విపక్షాల మీద ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్, దాడులు చేస్తుందన్నది మామూలే. ఇడికి అజమాయిషీ సంస్థ కేంద్రమే కనుక ఎక్కడ ఇడిదాడులు జరిపినా అవి కేంద్రప్రభుత్వం తరపున జరిగినట్లుగానే అందరూ భావిస్తారు. రాజకీయ కక్ష సాధింపుల్లో భాగంగానే ఇడి విపక్షాల నేతలు, వారి సంబంధీకుల మీద దాడులకు సమాయత్తమౌతోందని సకల భారత జనులకు వచ్చే అనుమానమే. ప్రజాస్వామ్యదేశంలో రాజకీయ కక్షలు, వేధింపులు ఏమాత్రం సమ్మతం కావు. అయినా కేంద్ర దర్యాప్తు సంస్థలు సిబిఐ, ఇడి దృష్టిపెట్టే కేసులన్నీ అధికార పక్షాన్ని సంతృప్తిపరచడానికేనన్నట్లు భావిస్తుండటం సర్వసాధారణం. పశ్చిమ బెంగాల్‌లో గురువారం ఇడి అధికారులు చేపట్టిన దాడులు మళ్లీ ఆ కోవకే చెందినవన్న అనుమానాలు లేకపోలేదు. దాడులు జరిపింది రాజకీయ కన్సల్టెన్సీ సంస్థ ఐప్యాక్ డైరెక్టర్ ప్రతీక్ జైన్ నివాసంలో ఇడి చెప్తున్న కారణం చూస్తే బొగ్గు అక్రమ రవాణాకు సంబంధించి మనీ లాండరింగ్ కేసులో ఆధారాల కోసం ఆయనింట్లో సోదాలు జరిపినట్లుచెబుతోంది. ఐప్యాక్ డైరెక్టర్‌గా ప్రతీక్ జైన్ విధులు పార్టీ అభివృద్ధి, జరుగుతున్న రాజకీయ వ్యవహారాలకు, వ్యూహ ప్రతి వ్యూహాలను ప్రతిపాదించడం వరకే. కానీ ఆయనకు మనీ లాండరింగ్‌తో ఏం సబంధముంటుంది కానీ ఆయనమీద వచ్చిన ఆరోపణ తన విధి నిర్వహణలోది కాదు. అందుకే ప్రతీక్ జైన్ ఇల్లు, కార్యాలయంలో ఇడి సోదాలు ఒక హైడ్రామా నడిచాయి. పార్టీ ఆఫీసులో పార్టీ కార్యక్రమాలను చక్కబెట్టి సర్వేలకు సమయం వెచ్చించే ఐప్యాక్ డైరెక్టర్ వద్ద పార్టీ వ్యవహారాల నివేదికలు ఆయా నియోజకవర్గాలపై సర్వే నివేదికలు తప్ప వేరొకటి ఉంటాయని అనుకునే అవకాశం ఉండదు. 'తుంటి మీద కొడితే పళ్లు రాలాయన్నట్లు' మనీలాండరింగ్‌తో ప్రతీక్ జైన్‌కేమి పని అనుకుంటూ పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ వ్యాఖ్యానం. అంతేకాదు విషయం తెలిసి ఆ తరుణంలోనే మమతా బెనర్జీ అక్కడికి చేరుకోగానే ఉద్రిక్త పరిస్థితులు ఏర్పడ్డాయి. సిఎం కోల్‌కత్తా పోలీసు కమిషనర్ మనోజ్ వర్మతో అక్కడికి చేరుకున్నారు. దాంతో కార్యకర్తల్లో అలజడి బయలుదేరింది. ఐప్యాక్ కార్యాలయంలో ఇడి దాడి చేయడం రాజ్యాంగ విరుద్ధమని ఆమె విమర్శించింది. కేంద్ర దర్యాప్తు సంస్థల విధులకు ఆటంకం కలిగించడంలో ఆమె చిచ్చరపిడుగై కలయతిరిగారు. జనం భయభ్రాంతులయ్యారు. సిఎం ప్రత్యేక చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవాలని దర్యాప్తు సంస్థలను భారతీయ జనతాపార్టీ కోరింది. పైగా మమతా ఈ సందర్భంగా దర్యాప్తు సంస్థలు పరిశీలనకు ముందే వారి వద్దనున్న తమ పార్టీకి సంబంధించిన కొన్ని పత్రాలతో పాటు హార్డ్ డిస్క్‌లను తీసుకెళ్లి పోయారని ఆరోపణలు ఎదుర్కొంటోంది. 2020లో నమోదైన బొగ్గు అక్రమ రవాణా కేసులో బెంగాల్‌లో ఆరు చోట్ల, ఢిల్లీలో 4చోట్ల తనిఖీలు చేసింది. ఈకేసులో నిందితుడైన హవాలా నిర్వాహకుడొకరుఐప్యాక్‌తో కోట్లాది రూపాయల మేరకు నగదు లావాదేవీలు జరిగినట్లు ఆధారాలున్నందునే సోదాలు నిర్వహించినట్లు ఇడి వెల్లడించింది. మమతా బెనర్జీ, కోల్‌కత్తా పోలీస్ కమిషనర్‌లు తమ దర్యాప్తునకు ఆటంకం కలిగించారని కూడా పేర్కొంది. ఈఆరోపణలపై పిటిషన్ దాఖలు చేసేందుకు అనుమతి ఇవ్వాలంటూ ఇడి కోల్‌కత్తా హైకోర్టును ఆశ్రయించింది. బెంగాల్‌లోని ఈస్టర్న్ కోల్‌ఫీల్డ్ మైన్స్‌లోవందల కోట్లరూపాయల విలువైన బొగ్గు దొంగతనానికి గురైనట్లు 2020లో సిబిఐ ఎఫ్‌ఐఆర్‌లో పేర్కొన్న విషయాలపై విచారించింది. అందులో నగదు అక్రమ చెలామణీ జరిగినట్లు తేల్చారు. స్థానికవ్యాపారి అనూప్ మాంఝీ నుంచినగదు లావాదేవీలు, హవాలా వ్యవహారాలు ప్రతీక్ జైన్ ద్వారానే జరిగినట్లు రికార్డులు చెబుతున్నాయి. ఇదిలా ఉండగా ఐప్యాక్ కార్యాలయంలో ఉదయం 6 గంటల నుంచే సోదాలు ప్రారంభించి తమ పార్టీరాజకీయ వ్యూహాలకు సంబంధించిన వివరాలన్నీ వారి కంప్యూటర్లలోకి ట్రాన్స్‌ఫర్ చేసుకున్నారని తృణమూల్ కాంగ్రెస్‌నేత ఆరోపించారు. రాజకీయ పార్టీ సమాచారాన్ని సేకరించడమే ఇడి పనిగా పెట్టుకుందని మమతా ఆరోపించారు. తమ పార్టీ ఎన్నికలకమిషన్ వద్ద నమోదైన క్రమం తప్పకుండా ఆదాయం పన్ను చెల్లిస్తున్నట్లు ఆమె చెప్పిన విషయాలు కాదనలేం. కానీ బిజెపికి వ్యతిరేకంగా పనిచేస్తున్న తృణమూల్ కాంగ్రెస్‌ను ఎలాగైనాతొక్కేయాలన్న మిషతో ఇడి చేతదాడులు చేయిస్తోందని ఆరోపణలున్నాయి. తమపార్టీ ఎన్నికల వ్యూహరచన చేసి నివేదికలు రూపొందించి ఐప్యాక్ కార్యాలయంపై బిజెపి దాడులు చేయిస్తుండగా తాముకూడా బిజెపి కార్యాలయంపై దాడులు చేస్తే ఎలా ఉంటుందన్న విమర్శను కూడా మమతా బెనర్జీ జనం ముందుంచారు. అంతేకాదుప్రజాస్వామ్యంలో ఏ పార్టీకి ఆపార్టీ తమఎన్నికల వ్యూహాలు జరుపుకుంటుండగా వాటికి సంబంధించిన వివరాలనుతస్కరించేందుకేనన్నట్లు ఇడి దాడులు జరపడం సబబు కాదని ఆమె వివరణ. ఇడిదాడుల సమయంలో సిఎం తమ అనుచరులతో వచ్చిన సందర్భంగా మరికొన్ని ఉదంతాలు జరిగాయి. సమాచారంమేరకు ఇడిఅధికారులు సోదాల అనంతరం జైన్‌భార్య తమఇంట్లో అత్యవసరమైన పత్రాలను ఇడి చోరీచేసిందని పోలీసులకు ఫిర్యాదు చేశారు. బెంగాల్ లో తనను రాజకీయంగా ఎదుర్కోవాలంటే ఇడిని ప్రయోగించడం కరెక్టు కాదని ముఖ్యమంత్రి అన్నారు. ఈవిధమైన డ్రామాలురాజకీయంగా ఏ మేరకు రక్తికడతాయో వేచి చూడాల్సిందే.



గొప్పవారి గొప్పతనం వారు చిన్నవాళ్ల పట్ల ప్రవర్తించే తీరును బట్టి తెలుస్తుంది.

ఐ.జాన్సన్



జీవితంలో విజయం సాధించాలంటే మెట్లవైపు చూస్తూ ఉండక, వాటివైపు పయనం సాగించాలి.

బైరన్

# ప్రజావాక్కు



## మారుతున్న విలువలు

ఇటీవలి కాలంలో పట్టణప్రాంతాల్లో 'లివింగ్ రిలేషన్‌షిప్' అనే ధోరణి వేగంగావిస్తరిస్తోంది. వివాహం చేసుకోకుండానే ప్రేమజంట కలిసి జీవించడం అనే ఈ విధానం పాశ్చాత్య ప్రభావంతో మన సమాజంలో స్థిరపడుతోంది. కొందరు దీన్ని స్వేచ్ఛాజీవనానికి ప్రతీకగాచూస్తే, మరికొందరు సాంప్రదాయ విలువలకు వ్యతిరేకంగా భావిస్తున్నారు. యువతలో ఈ ధోరణి పెరగడానికి వ్యక్తిగత స్వాతంత్య్రం, పరస్పర అర్థన, వివాహానికి ముందు అనుకూలత పరీక్షించుకోవాలనే ఆలోచన ప్రధాన కారణాలు. సోషల్ మీడియా ప్రభావంకూడా దీనినిమరింత ప్రోత్సహిస్తోంది. చట్టపరంగా లివింగ్ రిలేషన్‌షిప్‌కి కొంత రక్షణ ఉన్నప్పటికీ, సామాజిక అంగీకారం ఇంకా పూర్తిగా లభించలేదు. గ్రామీణప్రాంతాల్లో దీనినిప్రతికూలంగాచూడటంసహజం.

- టి. శ్రీనివాస్, చొప్పదండి

## నిబంధనలను పాటించాలి

వైద్యుల ప్రెస్క్రిప్షన్ చీటీ లేకుండా మందులు కొనడం, అమ్మడం రెండూనేరమే కానీ, తెలంగాణలో అన్ని జిల్లాల్లో మెడికల్ షాప్స్ ఈనిబంధనలను యథేచ్ఛగా ఉల్లంఘిస్తున్నాయి. ధనార్జనే ధ్యేయంగా ప్రజల ఆరోగ్యంతో చెలగాటమాడుతున్నాయి. వైద్యుడి ప్రిస్క్రిప్షన్ లేకుండానే మందులు అమ్మి సొమ్ము చేసుకొంటున్నారు. ఒక్కొక్క మందుల షాప్‌లో ఫార్మాసిస్ట్ లేదు. పర్యవేక్షణ లేదు. నిబంధనల ప్రకారం ప్రతి మందుల దుకాణంలో అర్హత పొందిన ఫార్మాసిస్ట్ తప్పనిసరిగా ఉండాలి. యాంటీబయాటిక్ మందుల అమ్మకాలకు సంబంధించిన హెచ్1 రిజిస్టర్‌ను చాలా దుకాణాలు నిర్వహించడం లేదు.

- పి. జగదీశ్వర్, కరీంనగర్ జిల్లా

## పుర ప్రణాళిక అవసరం

గ్రామీణ ఆత్మను పోగొట్టకుండా పట్టణ స్థాయిలో ఉండే ప్రయోజనాలు సౌకర్యాలు గ్రామీణప్రాంతాలలో కల్పించడమే వీటి ప్రధాన ఉద్దేశం. అయితే ఉమ్మడి పాలన లో కేవలం అభివృద్ధి హైదరాబాద్ చుట్టూనే తిరిగింది. ఇప్పుడు దానిని వికేంద్రీకరణ చేయవలసి ఉంది. అందుకే కోచ్ ఫ్యాక్టరీ లాంటివి వరంగల్ రావడం కూడా అదే మోడల్ లో భాగం. కోచ్ మైంటెనెన్సు ఫ్యాక్టరీ కాజీపేటలో పెడితే యువతకు ఉద్యోగాలు లభిస్తాయి.

-భారత అవినాష్, జనగామ

## నిధుల కొరత

వాతావరణ మార్పులు గ్లోబల్ పాలనను పునర్నిర్వచిస్తున్న ఈ దశలో, కాప్30లో భారత్ ప్రకటించిన వైఖరి ఒక ప్రతిస్పందన మాత్రమేకాదు, అది వాతావరణ న్యాయం, సమానత్వం, చారిత్రక బాధ్యతలపై ఆధారపడిన ఒక సుస్థిర దృక్కోణం. ప్యారిస్ ఒప్పందానికి పునాది అయిన సాధారణ కానీ విభిన్న బాధ్యతలు సూత్రం, సర్వదేశాలకు ఒకేరకం బాధ్యతలను పెట్టడం అసంబద్ధమని స్పష్టంగా చెబుతుంది. భారత్ ఈ నిర్మాణాన్ని రక్షించడానికి ప్రయత్నించడం వెనుకఉన్న తర్కం చరిత్ర పరమైన కర్బన ఋణాన్ని గుర్తించాలనే డిమాండ్. పారిశ్రామికీ కరణ ద్వారా శతాబ్దాలుగా అధిక ఉద్గారాలు విడుదల చేసిన అభివృద్ధి చెందిన దేశాలు తమ పాత్రను సక్రమంగా నిర్వర్తించకపోవడం, కానీ అదేసమయంలో అభివృద్ధి చెందుతున్న దేశాలపై కఠిన బాధ్యతలను మోపాలని కోరుకోవడం, వాతావరణ చర్చల్లో ఏర్పడుతున్న అసమతౌల్యాన్ని బహిర్గతం చేస్తుంది. ఈ నేపథ్యంలో భారత్ విమర్శ సమానత్వం లేకుండా వాతావరణ చర్యలు న్యాయం సాధించలేవు అనేది సరళమైన వ్యాఖ్య కాదు. ఒక నిర్మాణాత్మక విశ్లేషణ.

- సి.హెచ్.ప్రతాప్, శ్రీకాకుళం

## వికలాంగులకు తగిన వసతి కల్పించాలి

మేడారం జాతరకు వచ్చే వికలాంగులకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆర్టీసీద్వారా తగినన్నిఅనుకూలమైన బస్సులను ఏర్పాటు చేయాలి. మేడారం జాతరలో వికలాంగుల కోసం ప్రత్యేకమైన ఏర్పాట్లు చేయాలి. చలి, దుమ్ము ధూళి, వైద్య సదుపాయాలు కల్పించాలి, దేవాదాయ శాఖ, రెవెన్యూశాఖ, వైద్యశాఖ, పోలీస్ శాఖ మేడారంకు వచ్చే వికలాంగులకు తగిన వసతి కల్పించాలి.

- ఈదునూరి వెంకటేశ్వర్లు, నెక్కొండ

## కల్తీ నూనె విక్రయాల జోరు

వంట నూనెల ధరలు విపరీతంగా పెరిగిపోతుండటంతో రాష్ట్ర వ్యాప్తంగా అన్నిజిల్లాలలో కల్తీనూనె విక్రయాలు జోరుగా సాగుతున్నాయనే ఆరోపణలు వినవస్తున్నాయి. కొంతమంది వ్యాపారులు కల్తీనూనె విక్రయిస్తున్నారు. అధికారులు మొక్కుబడిగా తనిఖీలు నిర్వహించి వెళ్తున్నారే తప్ప కల్తీ నూనె విక్రయాలను అరికట్టలేకపోతున్నారనే విమర్శలు ఉన్నాయి. హైదరాబాద్, వరంగల్, కరీంనగర్, వివిధప్రాంతాల నుంచి డ్రమ్ములు, క్యాన్లలో నూనెను వివిధ ప్రాంతాలకు తరలించి విక్రయిస్తున్నారు.

-కె. సతీశ్ రెడ్డి, భూపాలపల్లి జిల్లా

మన వి

ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు e-mail: editpage@vaartha.com

# యువతే భవిష్యత్ నిర్మాతలు

**ఏ దేశభవిష్యత్తైనా అక్కడి యువశక్తి నైపుణ్యాలు, విలువలపైనే ఆధారపడి ఉంటుంది. పాలకులు వస్తారు పోతారు. కానీ స్వేచ్ఛాస్ఫూర్తి, జాతీయ భావం, సమసమాజనిర్మాణం యువత చేతుల్లోనే ఉంది. ప్రపంచంలో ప్రస్తుతం ఉన్న పరిస్థితులను అనివార్యమని భావించకండి. మేమేం చేయలేం అన్న అపోహను విడిచిపెట్టండి. యువత ఏకమైతే ప్రపంచాన్ని తప్పకుండా మార్చగలదు. అందరికీ మెరుగైన భవిష్యత్తును అందించగలదు. ఇలా యువతరం జీవితాన్ని కొత్త సంకల్పంతో రీస్టార్ట్ చేసుకునే క్షణం. రేపు మనదవ్వాలంటే? భవిష్యత్తును చూసి భయపడటంకాదు, దాన్ని ఎదుర్కొనే ధైర్యం పెంచుకోవాలి. సంసిద్ధతే మన కవచం, మన ఆయుధం. కాలం అమూల్యం అనిచెప్పడమే కాదుదాన్ని గౌరవించాలి. కాలాన్ని వృథాచేయడం అంటే మనల్ని మనం మోసం చేసుకోవడమే. కాలం పిరికివారిని వెనక్కి నెట్టివేస్తుంది. ధైర్యవంతులను మాత్రం ముందుకు తోస్తుంది. యువతరం చిత్తశుద్ధితో చేసే ప్రయత్నాలు ఫలించాలని ఆశిద్దాం.**



మేకిరి దామోదర్

ప్రపంచంలోనే మన దేశంలో యువజనాభా అధికంగా ఉంది. ఈ సంఖ్య గర్వకారణమే కాదు, అది ఒక గొప్ప బాధ్యత కూడా. యువశక్తి సద్వినియోగమైతే దేశం ఉన్నత శిఖరాలను అధిరోహిస్తుంది. అదే శక్తి దారి తప్పితే సమాజం అనేక సమస్యల్లో చిక్కుకుంటుంది. యువత అంటే ఉత్సాహం, వేగం, సంకల్ప బలం, కలలు. కానీ అదే సమయంలో సంయమనం, నియంత్రణ, బాధ్యత కూడా ఉండాలి. భావోద్వేగాలు మనిషి ఆధీనంలో ఉంటే మహనీయుడిగా నిలబెడతాయి, కాని భావోద్వేగాలే నిర్ణయాధిపతులైతే జీవితం అదుపు తప్పుతుంది. నేడు యువతరం ఎదుర్కొంటున్న అసలైన సవాలు బయటి పరిస్థితులు కాదు, అంతర్గత అస్థిరత. క్రమశిక్షణ, అంకితభావం, మనోనిగ్రహం లేకుండా ఎవరూ మన జీవితాన్ని బాగుచేయలేరు. మార్పు కావాలంటే గతాన్ని నిందించడం కాదు, రేపటి నుంచి మన ప్రవర్తనను మార్చుకోవడమే అసలైన మార్గం. అంతేకాదు? కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఇన్నాళ్ల ప్రజాస్వామ్య పాలనలో కూడా నిరుద్యోగం, పేదరికం, అవినీతిని నిర్మూలించలేకపోవడం పాలన విధానాల వైఫల్యంగా చూడాల్సి వస్తోంది. సేవ పేరుతో పాలకులైన వారు ఈ సామాజిక రుగ్మతులను సమూలంగా నిర్మూలించాలి. యువతకు ఉద్యోగ, ఉపాధి కల్పనకు'స్వామి వివేకానందుడి జయంతిన జాతీయ యువజన దినోత్సవ స్ఫూర్తితో పాలన వైఫల్యాలు సమీక్షించుకొని సంపన్నులపై ప్రత్యేక అదనపు పన్నుతో యువతరం ఆశయాలు నెరవేర్చాల్సి ఉంది. ప్రశ్నిస్తూ పాలనాపగ్గాలు చేపట్టేలా యువత మారితే, భారత్ మారుతుంది. మన కులం, మతం, ప్రాంతం, రాజకీయ గుర్తింపు ఇవేవీ మన భవిష్యత్తును నిర్మించవు. నాయకులు, సినిమా హీరోలు, పారిశ్రామికవేత్తలు ప్రేరణ ఇవ్వవచ్చు గానీ, మన జీవితానికి దిశానిర్దేశం మనమే చేసుకోవాలి.

ఎవరైనా వచ్చి నన్ను బాగు చేస్తారు అన్న భావన యువతను బలహీనులను చేస్తుంది. నేనే నా భవిష్యత్తు శిల్పిని అన్న ఆలోచన యువతను శక్తివంతులను చేస్తుంది. నిరుద్యోగం, తీవ్రమైన పోటీ, కుటుంబ ఒత్తిళ్ల ఇవన్నీ వాస్తవాలు. కానీ వాటిని సాకులుగా మార్చుకోవాలా? సాధనగా మలచుకోవాలా? అన్నది యువత నిర్ణయించుకోవాలి. కుటుంబ భవిష్యత్తు కూడా యువత విజయంపై ఆధారపడి ఉంటుంది. అందుకే యువత సమయాన్ని అత్యంత విలువైన సంపదగా భావించాలి. టైమ్ మేనేజ్‌మెంట్ గురించి చాలా మంది మాట్లాడతారు. కానీ దాని కంటే ముఖ్యమైనది సెల్ఫ్ మేనేజ్‌మెంట్. మనం నిర్ణయించిన గడువులో పని పూర్తికాకపోతే?, ఎక్కడో కాలం వృథా



అవుతోందన్న మాట. కుళాయి పైపులో చిల్లులు పడితే నీళ్ల నేలపాలవుతాయి. అది పైపు తప్పు కాదు, లోపాన్ని గుర్తించని మన నిర్లక్ష్యం. మన జీవితాల్లోనూ కాలం అలా జారిపోతూనే ఉంటుంది. నిపుణులు చెబుతున్న సత్యం ఒక్కటే. 'ఈ ప్రపంచంలో నిరుపేదలంటూ ఎవరూ లేరుప్రతి ఒక్కరూ టైం బిలియనీర్లే'. రోజుకు ఇరవై నాలుగు గంటలు కూలీకి అయినా, కుబేరుడికి అయినా ఒకటే. తేడా ఏమి టంటే? ఎవరు ఆ కాలాన్ని ఎలావినియోగిస్తున్నారు అన్నదే. అరవై ఏళ్ల కోటీశ్వరుడితో పోలిస్తే, పాతికేళ్ల పేద యువకుడే నిజమైన 'కాలసంపన్నుడు'. చిత్తశుద్ధితో ప్రయత్నిస్తే, ఎంచుకున్నరంగంలో అగ్రస్థానానికి చేరుకోవడం సుసాధ్యమే. విజయం అంటే సంపద మాత్రమే కాదు. సంపద విజయానికి ఒక రూపం మాత్రమే. మంచి ఆరోగ్యం, శక్తి, ఉత్సాహం, ఇతరులతో సత్సంబంధాలు, స్వేచ్ఛ, మానసిక స్థిరత్వం, ప్రశాంతత ఇవన్నీ విజయానికి విభిన్న రూపాలు. కానీ యువత ఈ సత్యాన్ని ఆలస్యంగా గ్రహిస్తోంది. యువత ఎదుర్కొంటున్న మరో పెద్ద సమస్య దురలవాట్లు, వ్యసనాలు. వ్యసనాలు ఆరోగ్యాన్ని కుప్ప కూలుస్తాయి. ఆర్థికంగా నష్టపరుస్తాయి. ఆత్మీయులను దూరం చేస్తాయి. సమాజం ముందు దోషిగా నిలబెడతాయి. దురలవాట్లను వదిలించుకోవాలన్న ఆలోచన మంచిదే. కానీ అది అనుకున్నంత సులువు కాదు. దానికి ప్రణాళిక అవసరం. మన చుట్టూ ఉన్నపరిస్థితులను మార్చుకోకుండా ఏ చిన్న వ్యసనాన్నైనా దూరం చేయలేం. ప్రతి దురలవాటు పది మంచి అలవాట్లను మింగేస్తుంది. అందుకే చిన్న వ్యసనాన్ని కూడా తేలిగ్గా తీసుకోకూడదు. ఆరోగ్యం కావాలంటే మంచి అలవాట్లపై పెట్టుబడి పెట్టాలి. చేతినిండా డబ్బు కావాలంటే కాలాన్ని సద్వినియోగం చేసుకోవాలి. మెరుగైన జీవితం కావాలంటేఆలోచనలు, మాటలు, ప్రవర్తన మూడింటిపైనా నియంత్రణ అవసరం. జీవితం మెరుగ్గా ఉండాలంటే ఒంటరిగా ఉన్నప్పుడు ఆలోచనలను అదుపులో ఉంచాలి, స్నేహితులతో ఉన్నప్పుడు నాలుకను నియంత్రించాలి, సమూహంలో ఉన్నప్పుడు ప్రవర్తన సంస్కారంగా ఉండాలి. సమస్యల్లో ఉన్నప్పుడు భావోద్వేగాలను కట్టడి చేయాలి. పరిస్థితులు అనుకూలంగా ఉన్నప్పుడు అహంకారం దరిచేరనివ్వకూడదు. స్వామి వివేకానంద స్ఫూర్తితో 'యువతే దేశ నిర్మాత స్వామి వివేకానందుడు యువతను ఉద్దేశించి' చెప్పిన మాటలు నేటికీ మార్గదర్శకాలు. స్ఫూర్తి, పట్టుదల, సద్భావనతో యువత ముందుకు సాగితే ఈ దేశ భవిష్యత్తు భద్రమైన చేతుల్లో ఉన్నట్లే. ఏ దేశభవిష్యత్తైనా అక్కడి యువశక్తి నైపుణ్యాలు, విలువల పైనే ఆధారపడి ఉంటుంది. పాలకులు వస్తారు పోతారు. కానీ స్వేచ్ఛాస్ఫూర్తి, జాతీయ భావం, సమసమాజనిర్మాణం యువత చేతుల్లోనే ఉంది. ప్రపంచంలో ప్రస్తుతం ఉన్న పరిస్థితులను అనివార్యమని భావించకండి. మేమేం చేయలేం అన్న అపోహను విడిచిపెట్టండి. యువత ఏకమైతే ప్రపంచాన్ని తప్పకుండా మార్చగలదు. అందరికీ మెరుగైన భవిష్యత్తును అందించగలదు. ఇలా యువతరం జీవితాన్ని కొత్త సంకల్పంతో రీస్టార్ట్ చేసుకునే క్షణం. రేపు మనదవ్వాలంటే? భవిష్యత్తును చూసి భయపడటంకాదు, దాన్ని ఎదుర్కొనే ధైర్యం పెంచుకోవాలి. సంసిద్ధతే మన కవచం, మన ఆయుధం. కాలం అమూల్యం అనిచెప్పడమే కాదుదాన్ని గౌరవించాలి. కాలాన్ని వృథాచేయడం అంటేమనల్ని మనం మోసం చేసుకోవడమే. కాలం పిరికివారిని వెనక్కి నెట్టివేస్తుంది.

# పుతిన్ నివాసంపై దాడితో ఉక్రెయిన్ తప్పు చేసిందా?

జి.సత్యనారాయణరాజు

ఉక్రెయిన్ దూకుడు మీద ఉంది. ఒకవైపు యుద్ధ విరమణకు ప్రయత్నాలు జరుగుతున్న వేళ ఉక్రెయిన్ దుందుడుకు స్వభావం చర్చనీయాంశంగా మారింది. పలు దేశాలు ఈఘటనను ఖండిస్తున్న నేపథ్యంలో దాడి నిజమేనని నిరూపించుకునే పనిలో పడింది రష్యా. ఇందులో భాగంగా దాడికి సంబంధించి లభ్యమైన కొన్ని ఆధారాలను అమెరికాకు అందజేసింది. దాడికి ఉపయోగించిన మానవ రహిత విమానం శకలాలను కనుగొన్నారు. ఉక్రెయిన్ తమపై దాడి చేసిందంటూ రష్యా చేస్తున్న ఆరోపణలను ఆ దేశం ఖండించింది. నాటో దేశాలు కూడా మాస్కోకు మద్దతి వ్వకపోవడం చర్చకి దారితీస్తోంది. మరోవైపు కీవ్ దాడికి యత్నించినట్లు ఎలాంటి ఆధారాలు లేవని యూఎస్ ఇంటెలిజెన్స్ ఏజెన్సీ కూడా వెల్లడించినట్లు మీడియాలో కథనాలు వెలువడ్డాయి. రష్యా ఉక్రెయిన్ యుద్ధం దాదాపు నాలుగున్నరేళ్లుగా ప్రపంచాన్ని ప్రభావితం చేస్తోంది. ఈ సంఘర్షణకు ముగింపు పలకడానికి అంతర్జాతీయ సమాజం ఎదురుచూస్తున్న తరుణంలో, అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ జోక్యం చేసుకున్నారు. ఎన్నికల ప్రచారంలో 24 గంటల్లో యుద్ధాన్ని ఆపుతానని ప్రకటించిన ట్రంప్, తన రెండవసారి అధ్యక్ష బాధ్యతలు చేపట్టినప్పటి నుంచి శాంతి చర్చల కోసం విస్తృతంగా కృషి చేస్తున్నారు. పుతిన్, జెలెన్స్కీలతో వరుస సమావేశాలు నిర్వహించి శాంతి ప్రణాళికను రూపొందించారు. ఇటీవల ఫ్లోరిడాలోని తన ఎస్టేట్‌లో జెలెన్స్కీతో సమావేశమైన తర్వాత, శాంతి ప్రణాళిక 95 శాతం పూర్తయిందని జెలెన్స్కీ ప్రకటించారు. పుతిన్ కూడా ట్రంప్‌తో ఫోన్‌లో మాట్లాడగా, యుద్ధ పరిష్కారానికి ఇరుపక్షాలు ఎన్నడూ లేనంతగా దగ్గరయ్యాయని ట్రంప్ వెల్లడించారు. అయితే, ఈ సానుకూల పరిణామాల మధ్య ఒక సంచలనాత్మక ఘటన వెలుగులోకి వచ్చింది. డిసెంబర్ 28, 29 తేదీల్లో రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ మాస్కో సమీపంలోని నోవ్‌గోరోడ్ ప్రాంతంలో గల తన వ్యక్తిగత నివాసం వాల్డాయిలోని ఉజిన్ కాంప్లెక్స్‌పై డ్రోన్ దాడి జరిగిందని రష్యా ఆరోపించింది. ఈ దాడిలో 91 లాంగ్ రేంజ్ డ్రోన్లను ఉక్రెయిన్ ఉపయోగించిందని రష్యా విదేశాంగ మంత్రి సెర్గీ లావ్రోవ్ పేర్కొన్నారు. రష్యన్ వైమానిక రక్షణ దళాలు ఈ డ్రోన్లను సమర్థవంతంగా తిప్పికొట్టాయని, ఎలాంటి ప్రాణనష్టం జరగలేదని రష్యా తెలిపింది. ఈ దాడిని ఉగ్రవాద చర్యగా



రష్యా అభివర్ణించి, దీనికి గట్టి ప్రతీకారం తీర్చుకుంటామని హెచ్చరించింది. రష్యా ఆరోపణలను ఉక్రెయిన్ తీవ్రంగా ఖండించింది. పుతిన్ నివాసంపై దాడులకు సంబంధించి రష్యా ఎలాంటి ఆధారాలనూ చూపలేదని, ఇవి కేవలం నిరాధార ఆరోపణలని కొట్టిపారేసింది. శాంతి చర్చలను దెబ్బతీసేందుకు రష్యా డ్రామాలు చేస్తోందని ఉక్రెయిన్ విమర్శించింది. ఈ ఘటనపై డోనాల్డ్ ట్రంప్ తీవ్రంగా స్పందించారు. రష్యా, ఉక్రెయిన్ యుద్ధాన్ని ఆపడం తనకు రాజకీయంగా, వ్యక్తిగతంగా కీలకమైనదని పేర్కొంటూ, పుతిన్ స్వయంగా ఫోన్ చేసి దాడి జరిగిందని చెప్పినట్లు తెలిపారు. యుద్ధంలో దాడులు సహజమే అయినప్పటికీ, అధ్యక్షుడి నివాసాన్ని లక్ష్యంగా చేసుకోవడం సరైన పద్ధతి కాదని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. అయితే, దాడి జరగకపోవడానికి కూడా కారణం ఉండవచ్చని, ఇంటెలిజెన్స్ నివేదికల కోసం ఎదురుచూస్తున్నానని ట్రంప్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఈ ఘటనపై ప్రపంచవ్యాప్తంగా చర్చ జరిగింది. యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ ఈ దాడిని 'నీచమైనది' గా ఖండిస్తూ, ప్రాంతీయ భద్రతకు ముప్పుగా మారే ఇలాంటి ఘటనలను నివారించాలని పిలుపునిచ్చింది. భారత ప్రధాని నరేంద్ర మోడీ సైతం పుతిన్ ఇంటిపై దాడి ఆందోళన కలిగించిందని పేర్కొన్నారు. రష్యా ఉక్రెయిన్‌ల మధ్య ప్రస్తుతం జరుగుతున్న దౌత్య ప్రయత్నాలు శత్రుత్వాలను అంతం చేయడానికి, శాంతిని సాధించడానికి మంచి మార్గాన్ని అందిస్తాయని, వాటిని దెబ్బతీసే చర్యలను నివారించాలని సూచించారు. పుతిన్ వ్యక్తిగత నివాసమైన వాల్డాయిలోని ఉజిన్ కాంప్లెక్స్ చుట్టూ అత్యంత పటిష్టమైన వైమానిక రక్షణ వ్యవస్థలు ఉన్నాయని ఉపగ్రహ చిత్రాల ద్వారా వెల్లడైంది. ఇందులో 12 పాంట్సీర్‌ఎస్1 ఎయిర్ డిఫెన్స్ మిస్సైల్ సిస్టమ్స్ ఉన్నట్లు నిపుణులు పేర్కొన్నారు. ఇవి చిన్న డ్రోన్లు, క్షిపణులను కూల్చేసే సామర్థ్యం కలిగి ఉంటాయి. గాల్లోని చిన్న కదలికనైనా వెంటనే గుర్తించేలా ఈ వ్యవస్థ రూపొందించబడింది. ఇంతటి పటిష్టమైన భద్రత ఉన్నప్పటికీ డ్రోన్లు లక్ష్యాన్ని ఛేదించాయన్న రష్యా వాదనపై అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఇదివరకు మే నెలలో మాస్కో సమీపంలోని నోవోఒగరియోవోలోని పుతిన్ మరో నివాసంపై కూడా డ్రోన్ దాడి జరిగిందని గుర్తు చేశారు. ఈ డ్రోన్ దాడి ఘటన రష్యా ఉక్రెయిన్ యుద్ధాన్ని కొత్త మలుపు తిప్పడం ఖాయంగా కనిపిస్తోంది. శాంతి చర్చలు మళ్లీ పక్కకు వెళ్లే అవకాశం ఉందని, యుద్ధం మరికొన్నేళ్లు కొనసాగే అవకాశాలు లేకపోలేదని విశ్లేషకులు భావిస్తున్నారు. రష్యా కీవ్‌తో పాటు ఇతర ఉక్రెయిన్

# ఆహార చిత్రపటంలో మహోన్నత శక్తి భారత్



డా. చిట్యాల రవీందర్

భారతదేశం నేడు ప్రపంచ ఆహార చిత్రపటంలో ఒక మహోన్నత శక్తిగా విరాజిల్లుతోంది. ముఖ్యంగా వరి పండించడంలో మనం సాధించిన ప్రగతి అద్వితీయం. ప్రపంచవ్యాప్తంగా అత్యధిక జనాభా కలిగిన దేశాల్లో ఒకటైన భారత్, తన కోట్లాది మంది ప్రజల ఆకలిని తీర్చడమేకాకుండా, ప్రపంచానికే అన్నం పెట్టే అన్నపూర్ణగా అవతరించింది. తాజా గణాంకాల ప్రకారం భారత దేశం 157.5 మిలియన్ టన్నుల బియ్యం ఉత్పత్తిని సాధించి, పొరుగు దేశమైన చైనాను వెనక్కి నెట్టి అగ్రస్థానానికి చేరుకుంది. చైనా ఉత్పత్తి సుమారు 145.5 మిలియన్ టన్నుల వద్ద నిలవగా, భారత్ తన వ్యవసాయ రంగంలో విప్లవాత్మక మార్పులు తీసుకురావడం ద్వారా ఈ అద్భుతాన్ని ఆవిష్కరించింది. ఇది కేవలం విత్తనాలు, ఎరువుల కలయిక మాత్రమే కాదు, కోట్ల మంది రైతుల శ్రమశక్తి, శాస్త్రవేత్తల మేధోసంపత్తి కలయిక అని అర్థమవుతుంది. భారతదేశంలో హరిత విప్లవం తర్వాత వ్యవసాయ రంగం అనేక మలుపులు తిరిగింది. ఒకప్పుడు విదేశాల నుండి గోధుమలు, బియ్యం దిగుమతి చేసుకున్న మనం, నేడు 150 మిలియన్ టన్నుల మార్కును దాటి అంతర్జాతీయ మార్కెట్‌ను శాసిస్తున్నాం. భారతీయ వాతావరణం, విభిన్నమైన నేలలు, నదుల అనుసంధానం సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణం ఈ విజయానికి పునాది వేశాయి. ముఖ్యంగా గంగా, కృష్ణ, గోదావరి నదీ పరివాహక ప్రాంతాల్లో వరి సాగు అత్యంత విస్తారంగా జరుగుతోంది. పంజాబ్, హర్యానా, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, పశ్చిమ బెంగాల్ వంటి రాష్ట్రాలు దేశ ఆహార భాండాగారాలుగా నిలుస్తున్నాయి. ఆహార భద్రత అనేది ఒక దేశ సార్వభౌమాధికారానికి ప్రతీక. ప్రజలకు పోషక విలువలతో కూడిన ఆహారాన్ని సరసమైన ధరలకు అందించడమే దీని ప్రధాన ఉద్దేశం. భారత ప్రభుత్వం అమలు చేస్తున్న జాతీయ ఆహార భద్రతా చట్టం ప్రపంచంలోనే అతిపెద్ద సామాజిక భద్రతా పథకాల్లో ఒకటి. దీని ద్వారా సుమారు 80 కోట్ల మంది ప్రజలకు అతి తక్కువ ధరకే రేషన్ బియ్యం అందుతోంది. 155 మిలియన్ టన్నుల రికార్డు స్థాయి ఉత్పత్తి వల్ల దేశంలో బఫర్ స్టాక్ లేదా అత్యవసర నిల్వలు పుష్కలంగా ఉన్నాయి. ఇది యుద్ధాలు, కరువులు లేదా కరోనా వంటి మహమ్మారుల సమయంలో దేశాన్ని ఆకలి నుండి కాపాడింది. చైనాతో పోల్చినప్పుడు భారత్ కేవలం ఉత్పత్తిలోనే కాకుండా, వైవిధ్యంలో కూడా ముందంజలో ఉంది. మన దగ్గర దాదాపు వందల రకాల వరి వంగడాలు ఉన్నా



యి. సువాసన వెదజల్లే బాస్మతి నుండి పౌష్టిక విలువలున్న చిట్టిముత్యాలు, నల్ల బియ్యం (బ్లాక్ రైస్) వరకు అనేక రకాలు ఇక్కడ పండుతాయి. అంతర్జాతీయ మార్కెట్‌లో భారతీయ బాస్మతి బియ్యానికి విపరీతమైన గిరాకీ ఉంది. మధ్య ప్రాచ్య దేశాలు, యూరప్, అమెరికా దేశాలకు భారత్ ప్రతి ఏటా వేలకోట్ల రూపాయల విలువైన బియ్యాన్ని ఎగుమతి చేస్తోంది. ఎగుమతుల విషయంలో భారత్ వాటా ప్రపంచ మార్కెట్‌లో సుమారు 40 శాతంగా ఉంది. అంటే ప్రపంచవ్యాప్తంగా ఎగుమతి అయ్యే ప్రతి ఐదుకిలోల బియ్యంలో రెండు కిలోలు భారతదేశానికి చెందినవే. ఇది మన ఆర్థిక వ్యవస్థకు పెద్ద ఎత్తున విదేశీ మారక ద్రవ్యాన్ని తెచ్చిపెడుతోంది. సాంకేతికత వినియోగం కూడా ఈ వృద్ధిలో కీలక పాత్ర పోషించింది. డ్రోన్ల ద్వారా ఎరువుల జల్లడం, భూసార పరీక్షలు, నాణ్యమైన విత్తనాల సరఫరా, సూక్ష్మ సేద్యం (మైక్రో ఇరిగేషన్) వంటి పద్ధతులు దిగుబడిని పెంచాయి. గతంలో ఒక ఎకరాకు పండే దానికంటే ఇప్పుడు రెట్టింపు దిగుబడి వస్తోంది. అయితే ఈ ప్రస్థానంలో కొన్ని సవాళ్లు కూడా ఉన్నాయి. వరి పండించడానికి విపరీతమైన నీరు అవసరమవుతుంది. దీనివల్ల భూగర్భ జలాలు తగ్గిపోయే ప్రమాదం ఉంది. అందుకే ఇప్పుడు 'డైరెక్ట్ సీడెడ్ రైస్' లేదా తక్కువ నీటితో పండే రకాలను శాస్త్రవేత్తలు ప్రోత్సహిస్తున్నారు. అలాగే వాతావరణ మార్పుల వల్ల వచ్చే అకాల వర్షాలు, తుఫానులు పంటను దెబ్బతీస్తున్నాయి. వీటిని తట్టుకోవడానికి ఉప్పునీటిలో కూడా పండే రకాలను, గాలివానలకు పడిపోని గట్టి రకాలను రైతులకు పరిచయం చేస్తున్నారు. చైనా తన సాగు భూమిని పారిశ్రామిక అవసరాలకు మళ్లిస్తుండటం, అక్కడి జనాభా వృద్ధాప్యం వైపు మళ్లడం వల్ల వారి ఉత్పత్తి తగ్గుముఖం పట్టి ఉండవచ్చు. కానీ భారత్ తన యువశక్తిని, వ్యవసాయ అనుబంధ పరిశ్రమలను బలోపేతం చేస్తూ ముందుకు వెళుతోంది. ఆహార శుద్ధి పరిశ్రమలు పెరగడం వల్ల రైతులు పండించిన ధాన్యానికి మంచి ధర లభిస్తోంది. బియ్యం నుండి తీసే నూనె (రైస్ బ్రాన్ ఆయిల్) వంటి ఉప ఉత్పత్తులకు కూడా మంచి మార్కెట్ ఏర్పడింది. ముగింపులో చెప్పాలంటే, 155 మిలియన్ టన్నుల బియ్యం ఉత్పత్తి అనేది కేవలం ఒక గణాంకం కాదు, అది భారత్ సాధించిన ఆత్మనిర్భరతకు సంకేతం. చైనా వంటి అగ్రరాజ్యాన్నిఉత్పత్తిలో మించిపోవడం ద్వారా భారత్ తన సత్తాను చాటింది. రాబోయే కాలంలో మరింత ఆధునిక పద్ధతులను అవలంబిస్తూ, ప్రకృతిని కాపాడుకుంటూ వ్యవసాయం చేస్తే భారత్ ప్రపంచానికి తిరుగులేని ఆహార సరఫరాదారుగా నిలుస్తుంది. ఆకలి లేని భారతదేశాన్ని నిర్మించడంలో రైతన్నల పాత్ర చిరస్మరణీయం. ఈ ఆహార భద్రత భవిష్యత్తులో దేశాన్ని ఆర్థికంగా మరింత ఉన్నత స్థానానికి చేరుస్తుంది. కేవలం బియ్యమే కాకుండా పప్పు ధాన్యాలు, నూనె గింజల ఉత్పత్తిలో కూడా మనం ఇదే తరహా వృద్ధిని సాధించాల్సిన అవసరం ఉంది. అప్పుడే సంపూర్ణ ఆహార భద్రత సాధ్యమవుతుంది.

# రష్యాపై సైనిక చర్య ఆలోచన లేదు

## వెనెజులాలో చమురు కంపెనీలకు రక్షణ : ట్రంప్



**వాషింగ్టన్, జనవరి 11:** వెనిజులాలో రష్యా, చైనాల ఉనికిని తాము ఏమాత్రం సహించబోమని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ స్పష్టం చేశారు. వెనిజులా నేత మదురో మాదిరిగానే రష్యా అధ్యక్షుడు పుతిన్‌ను కూడా భవిష్యత్తులో బంధించేందుకు అమెరికా సైనిక చర్యలకు దిగుతుందా? అని విలేకరులు ప్రశ్నించగా ఎన్నో యేళ్లుగా తనకు పుతిన్‌తో మంచి స్నేహ సంబంధాలు ఉన్నాయని తెలిపారు. పుతిన్‌ను బంధించేందుకు లేదా రష్యాపై సైనిక చర్యలకు దిగే ఆలోచన తనకు లేదని తేల్చి చెప్పారు. అయితే ఉక్రెయిన్‌తో యుద్ధం ముగింపు దిశగా రష్యాపై రాజకీయ, దౌత్యపరమైన ఒత్తిడి మాత్రం కొనసాగిస్తామని స్పష్టం చేశారు. నోబెల్ శాంతి పురస్కారం అందుకునేందుకు తనకంటే అర్హుడు చరిత్రలోనే ఎవరూ లేదని ట్రంప్ వ్యాఖ్యాంచారు. మాజీ అధ్యక్షుడు బరాక్ ఒబామా ఏమీ చేయలేకపోయినా ఆ గౌరవం దక్కిందని అసహనం వ్యక్తం చేశారు. వెనిజులాలో చమురు నిల్వల ప్రణాళికలపై చర్చించేందుకు చమురు, సహజవాయువు సంస్థలకు చెందిన ప్రతినిధులతో శ్వేతసౌధంలో ట్రంప్ శుక్రవారం భేటీ అయ్యారు. వెనిజులా ప్రతిపక్ష నేత మరియా కొరినా మచాడో అమెరికాలో పర్యటించనున్న నేపథ్యంలో నోబెల్‌పై ట్రంప్ మరోసారి ప్రస్తావించారు. వెనిజులాలో పెట్టుబడులు పెట్టే చమురు కంపెనీలకు పూర్తి రక్షణ కల్పిస్తామని ట్రంప్ హామీ ఇచ్చారు. 'మీరు ఇప్పుడు నేరుగా అమెరికాతో లావాదేవీలు జరుపుతున్నారు. వెనిజులాతో కాదు. మీకు అక్కడ పూర్తి రక్షణ, భద్రత ఉంటుంది. మీరు వెనిజులాతో సంబంధం కలిగి ఉండాలని మేం కోరుకోవడం లేదు' అని పేర్కొన్నారు.

## డొనాల్డ్ ట్రంప్ హింట్‌తో ఇజ్రాయెల్ హైఅలర్ట్

### సమావేశమైన ఇరాన్ పార్లమెంట్

**టెహరాన్, జనవరి 11:** ఇరాన్‌లో కొన్ని రోజులుగా జరుగుతోన్న నిరసనలు హింసాత్మకంగా మారాయి. ఈ నేపథ్యంలో అమెరికా అధ్యక్షుడు చేసిన పోస్టుపై ఇరాన్ ఆగ్రహం వ్యక్తం చేసింది. తమపై అమెరికా దాడిచేస్తే.. ఆ దేశంతోపాటు ఇజ్రాయెల్ తమ లక్ష్యాలుగా మారతాయని హెచ్చరించింది. ఈ పరిణామాల వేళ ఇజ్రాయెల్ ప్రభుత్వం అత్యంత అప్రమత్తతో వ్యవహరిస్తోంది. ఇరాన్ కరెన్సీ రియాల్ విలువ దారుణంగా పడిపోవడం, జీవన వ్యయాలు పెరగడం వంటి సమస్యలతో డిసెంబరు 28 నుంచి ప్రజలు వీధుల్లోకి వచ్చి నిరసనలు తెలియజేస్తున్నారు. ఇంటర్నెట్ సేవలపై నిషేధం కొనసాగుతోంది. ఈ క్రమంలో ట్రంప్.. 'ఇంతకు ముందు ఎన్నడూ లేని విధంగా ఇరాన్ స్వేచ్ఛ కోసం ఎదురుచూస్తోంది. వారికి సహాయం చేయడానికి అమెరికా సిద్ధంగా ఉంది' అని నిరసన కారులకు మద్దతుగా పోస్టు పెట్టి కలకలం రేపారు. తాజా పరిణామాల వేళ ఇరాన్ పార్లమెంట్ సమావేశమైంది. ప్రస్తుతం దేశంలో నెలకొన్న పరిస్థితులపై చట్టసభ సభ్యులు చర్చించారు. ఈ క్రమంలోనే ఇరాన్ పార్లమెంట్ స్పీకర్.. అమెరికా, ఇజ్రాయెల్‌కు హెచ్చరికలు చేశారు. సభలో పలువురు అమెరికాకు వ్యతిరేకంగా, తమ సుప్రీం లీడర్ ఖమేనీకి అనుకూలంగా నినాదాలు చేశారు. మరోవైపు ట్రంప్ పోస్టు నేపథ్యంలో.. ఇజ్రాయెల్ అప్రమత్తమైంది.

ఇరాన్ మద్దతు ఉన్న హమాస్ మిలిటెంట్లు 2023లో ఈ దేశంపై దాడులకు తెగబడ్డారు, అలాగే మరో గ్రూప్ హెచ్‌బొల్లాతోనూ పోరాడిన సంగతి తెలిసిందే.

## నిరసనకారులంతా దేవుని శత్రువులే!

### కఠిన చర్యలకు ఉపక్రమించిన ఇరాన్

**టెహ్రాన్, జనవరి 11:** ఇరాన్‌లో ఇస్లామిక్ పాలనకు వ్యతిరేకంగా కొనసాగుతున్న నిరసనలు తీవ్రరూపం దాల్చాయి. ఇంటర్నెట్ షట్‌డౌన్, కఠినమైన అణచివేత చర్యలు ఉన్నప్పటికీ ఆందోళనకారులు వెనక్కి తగ్గడం లేదు. ఇరాన్ ప్రభుత్వం నిరసనకారులపై యుద్ధం ప్రకటించినట్లయింది. నిరసనకారులను ఏమాత్రం ఉపేక్షించవద్దని, వారిపై కఠినమైన అభియోగాలు మోపాలని ఇరాన్ అటార్నీ జనరల్ మహ్మద్ మొవాహెదీ ఆజాద్ ప్రాసిక్యూటర్లను ఆదేశించారు. నిరసనల్లో పాల్గొన్న వారే కాకుండా, వారికి సహాయం చేసే వారిని కూడా మొహారెబ్ (దేవుడి శత్రువులు) గా పరిగణిస్తామని, దీనికి ఇరాన్ చట్టాల ప్రకారం మరణశిక్ష పడే అవకాశం ఉందని ఆయన హెచ్చరించారు. మరోవైపు, సుప్రీం లీడర్ అయతుల్లా అలీ ఖమేనీ కూడా నిరసనలను విదేశీ కుట్రగా అభివర్ణిస్తూ అణచివేతకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. నిరసనల నేపథ్యంలో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తీవ్రంగా స్పందించారు. అమెరికా పరిస్థితిని నిశితంగా గమనిస్తోంది. శాంతియుత నిరసనకారులను చంపితే తీవ్ర పరిణామాలు ఉంటాచని ట్రంప్ హెచ్చరించారు. మరోవైపు బహిష్కృత యువరాజు రెజా పహ్లవి కూడా శని, ఆదివారాల్లో పెద్ద ఎత్తున వీధుల్లోకి రావాలని, ప్రభుత్వ ఆర్థిక మూలాలను దెబ్బతీయడానికి సమ్మెలు చేపట్టాలని ఇరాన్ ప్రజలకు పిలుపునిచ్చారు. ప్రస్తుతం ఇరాన్ ప్రపంచంతో సంబంధాలు లేకుండా డిజిటల్ చీకట్లో ఉంది. గురువారం నుంచే ఇంటర్నెట్, ఫోన్ సౌకర్యాలను ప్రభుత్వం నిలిపివేసింది. ఈ ముసుగులో భద్రతా దళాలు భారీగా హింసకు పాల్పడే అవకాశం ఉందని మానవ హక్కుల సంఘాలు ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. ఇప్పటికే ఆస్ట్రియన్, టర్కిష్ వంటి విదేశీ విమాన సంస్థలు ఇరాన్‌కు తమ విమాన సర్వీసులను రద్దు చేసుకున్నాయి.

## సామూహిక తిరుగుబాటు చేయండి!

### ఇరాన్ ప్రవాస యువరాజు రెజా పహ్లవీ పిలుపు

**టెహ్రాన్, జనవరి 11:** దేశవ్యాప్తంగా సామూహిక తిరుగుబాటు చేయాలని ఇరాన్ ప్రవాస యువరాజు రెజా పహ్లవీ ఇరాన్ ప్రజలకు పిలుపునిచ్చారు. సిటీ సెంటర్లను ముట్టడించాలని, ఆర్థిక వ్యవస్థలోని కీలక రంగాల్లో సమ్మెలు చేయాలని కోరారు. ఇస్లామిక్ రిపబ్లిక్‌ను పతనం చేయడానికి వీధుల్లో నిరసనలు చేపట్టాలన్నారు. 'ద్రోహి, క్రిమినల్ అయిన ఇస్లామిక్ రిపబ్లిక్ నేత బెదిరింపులకు దీటైన సమాధానం మీరంతా వీధుల్లోకి పెద్ద ఎత్తున రావడమే అని వారి నిరసనలను ప్రశంసించారు. ఈ నిరసనలు చూసిన తర్వాత సుప్రీం లీడర్ అయతొల్లా అలీ ఖమేనీ భయంతో వణికిపోతున్నారన్నారు. ఇకపై నిరసనలు మరింత సునిశిత లక్ష్యంతో, విధ్వంసకరంగా జరగాలన్నారు. రవాణా, చమురు, గ్యాస్, ఎనర్జీ సహా ముఖ్యమైన రంగాల్లోని ఉద్యోగులు, కార్మికులు దేశవ్యాప్తంగా సమ్మెను ప్రారంభించాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వ ఆర్థిక వ్యవస్థను దెబ్బ తీయడం వల్ల అసమ్మతిని అణచివేసే సామర్థ్యాన్ని ప్రభుత్వం కోల్పోతుందని చెప్పారు. వారాంతంలో మళ్లీ నిరసనలు చేపట్టాలని కోరారు. తాను కూడా స్వస్థలానికి తిరిగి రావడానికి సిద్ధమవుతున్నట్లు తెలిపారు. జాతీయ విప్లవ విజయోత్సవ సమయానికి మీ పక్కనే ఉండే విధంగా వస్తానన్నారు. ఇరాన్‌లో రెండు వారాల నుంచి నిరసనలు జరుగుతున్న నేపథ్యంలో పహ్లవీ ఈ వ్యాఖ్యలు చేయడం గమనార్హం. ఇరాన్ సంక్షోభంపై పహ్లవీ అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ జోక్యాన్ని కోరారు. ఇరాన్‌లో రాజకీయ, ఆర్థిక మార్పుల డిమాండ్‌తో జరుగుతున్న నిరసనలు హింసాత్మకంగా మారుతున్నాయి. దేశాధినేత అయతొల్లా ఖమేనీకి వ్యతిరేకంగా జరుగుతున్న ఈ నిరసనల్లో వందలాది మంది ప్రాణాలు కోల్పోతున్నారు. టెహ్రాన్‌లోని ఆరు దవాఖానల్లో దాదాపు 217 మంది మరణించారని ఓ వైద్యుడు తెలిపారు. ఉత్తర టెహ్రాన్ పోలీస్ స్టేషన్ వెలుపల నిరసనకారులపై భద్రతా దళాల కాల్పుల్లో 40 మంది మరణించినట్లు ఆయన తెలిపారు. ఇరాన్‌లో ప్రజల ఉద్యమాల ప్రభావం భారత దేశం నుంచి ఎగుమతి అవుతున్న బాస్మతి బియ్యంపై పడింది. ఇరాన్‌కు ఎగుమతి చేయాల్సిన సుమారు రూ.2 వేలకోట్ల విలువైన ప్రీమియం బాస్మతి బియ్యం భారత గోదాముల్లో నిలిచిపోయాయి. ఇరాన్ స్పష్టమైన హామీ ఇస్తేనే వీటిని ఎగుమతి చేస్తారు. మన దేశంలో పంజాబ్, హర్యానా రాష్ట్రాల్లో బాస్మతి బియ్యం ఎక్కువగా పండుతాయి. డాలర్‌తో ఇరాన్ కరెన్సీ రియాల్ విలువ తీవ్రంగా పతనమైంది. మన దేశం నుంచి బాస్మతి బియ్యాన్ని అత్యధికంగా దిగుమతి చేసుకునే దేశం ఇరాన్. ఏటా దాదాపు 12 లక్షల టన్నుల బియ్యాన్ని ఇరాన్ దిగుమతి చేసుకుంటుంది. వీటి విలువ సుమారు రూ.12,000 కోట్లు. ఇరాన్ ప్రభుత్వంపై ఉద్యమిస్తున్న నిరసనకారులు వినూత్న రీతుల్లో తమ నిరసనను తెలియజేస్తున్నారు. మహిళలు సిగరెట్లు తాగుతూ, ఇరాన్ అధినేత అయతొల్లా ఖమేనీ ఫొటోలను కాల్చేస్తున్నారు. ఈ ఫొటోలు, వీడియోలను సామాజిక మాధ్యమాల్లో షేర్ చేస్తున్నారు. ఇరాన్‌లో 1989 నుంచి కొనసాగుతున్న ఖమేనీ పాలనలో మహిళలపై తీవ్రమైన ఆంక్షలను అమలు చేశారు. సంప్రదాయాలను పాటించని మహిళలను నిర్బంధించి, హింసించారు. దీంతో ప్రజలు గత పాలకుడు షా వారసుడు రెజా పహ్లవీ తిరిగి ప్రభుత్వాన్ని ఏర్పా టు చేయాలని కోరుకుంటున్నారు.

# అభివృద్ధిలో భారత్ పరుగులు



అదుపులోనే ద్రవ్యోల్బణం

రికార్డు స్థాయిలో వ్యవసాయ ఉత్పత్తులు

పాల ఉత్పత్తిలో మొదటి స్థానం

వైబ్రంట్ గుజరాత్ సదస్సులో ప్రధాని మోడీ

**రాజ్‌కోట్, జనవరి 11:** భారత్‌లో అభివృద్ధి పరుగులు పెడుతోందని ప్రధానమంత్రి నరేంద్రమోడీ పేర్కొన్నారు. భారత ఆర్థిక వ్యవస్థ మూడవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా వేగంగా అభివృద్ధి చెందుతోందని, దేశంలో ద్రవ్యోల్బణం నియంత్రణలో ఉందన్నారు. రాజ్‌కోట్‌లో వైబ్రంట్ గుజరాత్ సదస్సు ను ప్రధాని మోడీ ప్రారంభించి, ప్రసంగించారు. భారతదేశ వృద్ధి సంస్కరణ, పనితీరు, పరివర్తన అనే మంత్రం విజయగాథను ప్రతిబింబిస్తుందని అన్నారు. మౌలిక సదుపాయాలతో పాటు పరిశ్రమలకు సిద్ధంగా ఉన్న శ్రామిక శక్తి అతిపెద్ద అవసరమని కూడా ఆయన నొక్కి చెప్పారు. "వైబ్రంట్ గుజరాత్ సమ్మిట్‌కు వేదిక సిద్ధమైనప్పుడల్లా, నేను దానిని మరొక శిఖరాగ్ర సమావేశంగా చూడను. ఆధునిక 21వ శతాబ్దపు భారతదేశం ప్రయాణాన్ని చూస్తున్నాను, ఇది ఒక కలతో ప్రారంభమై నేడు అచంచలమైన విశ్వాసం దశకు చేరుకుంది" అని ఆయన అన్నారు. "భారతదేశం ప్రపంచంలోనే అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న పెద్ద ఆర్థిక వ్యవస్థ, ద్రవ్యోల్బణం నియంత్రణలో ఉంది. భారతదేశంలో వ్యవసాయ ఉత్పత్తి కొత్త రికార్డులను సృష్టిస్తోంది. పాల ఉత్పత్తిలో దేశం మొదటి స్థానంలో ఉంది. భారతదేశం ప్రపంచంలోనే అతిపెద్ద వ్యాక్సిన్ల ఉత్పత్తిదారు కూడా. గత 11 సంవత్సరాలుగా, భారతదేశం ప్రపంచంలోనే అతిపెద్ద మొబైల్ డేటాను వినియోగించే దేశంగా మారింది" అని ఆయన అన్నారు. కేంద్రంలోని తన ప్రభుత్వాన్ని ప్రశంసిస్తూ, బంగ్లాదేశ్, నేపాల్, శ్రీ లంకలో ఇటీవలి రాజకీయ గందర గో ళాన్ని ప్రస్తా విస్తూ, ప్రపంచ దేశాల అనిశ్చితి మధ్య భారతదేశం అపూర్వమైన నిశ్చయతను చూస్తోందని ప్రధానమంత్రి అన్నారు.

**దేశానికి అజేయమైన రక్షణ ప్రధాని మోడీ: ముఖేష్ అంబానీ**

రిలయన్స్ ఇండస్ట్రీస్ చైర్మన్, ఎండి ముఖేశ్ అంబానీ ప్రధాని నరేంద్రమోడీపై ప్రశంసలు కురిం చారు. ప్రపంచవ్యాప్తంగా పెరుగు తున్న అనిశ్చిత పరిస్థితుల నేపథ్యంలో భారత్ రక్షించబడిందని, దీనికి కారణం 'నరేంద్రమోడీ అనే అజేయమైన రక్షణ గోడ' ఉందని అన్నారు. గుజరాత్‌లోని రాజ్‌కోట్‌లో జరిగిన వైబ్రంట్ గుజరాత్ ప్రాంతీయ సమావేశంలో ప్రసంగించిన అంబానీ.. 'ప్రపచ వ్యాప్తంగా అనిశ్చిత పరిస్థితులు ఉన్నప్పటికీ, వాటి ప్రభావం భారతీయులపై పడలేదని, భారతదేశానికి నరేంద్రమోడీ అజేయమైన రక్షణ గోడ ఉంది' అని అన్నారు. ఈ దశాబ్దం భారత దేశ భవిష్యత్తును నిర్వచిస్తుందని ముఖేశ్ అన్నారు. 2036 ఒలింపిక్స్ ను అహ్మదాబాద్‌కు తీసుకురావాలనే ప్రధానమంత్రి దార్శనికతకు రిలయన్స్ ఫౌండేషన్ మద్దతు ఇస్తుందని, నరస్‌పూరాలోని వీర్‌సావర్కర్ మల్టీస్పోర్ట్స్ కాంప్లెక్స్ ను



నిర్వహించడానికి, దానిని జాతీయ-అంతర్జాతీయ క్రీడా కార్యక్రమాలు, అథ్లెట్ శిక్షణ కు కేంద్రంగా మార్చ దానికి రిలయన్స్ రాష్ట్ర ప్రభుత్వం తో భాగ స్వామ్యం కలిగి ఉంటుందని ఆయన అన్నారు. రిలయన్స్ గత ఐదేళ్లలో రూ. 3.5 లక్షల కోట్లకుపైగా పెట్టుబడుల్ని పెట్టిందని చెప్పారు. ఎఐని అందుబాటులోకి తీసుకువచ్చే లక్ష్యంతో భారత్‌లోనే అతిపెద్ద ఎఐ-రెడీ డేటా సెంటర్‌ను నిర్మించే ప్రణాళికలు ఉన్నట్లు చెప్పారు. జియో భారతదేశం, ప్రపంచం కోసం భారతదేశంలో నిర్మించబడిన 'పీపుల్-ఫస్ట్ ఇంటెలిజెన్స్ ప్లాట్‌ఫామ్‌ను ప్రారంభిస్తుందని, ప్రజల రోజువారీ ఉత్పాదకతలను మెరుగుపరచడానికి వారి స్వంత భాషలో, వారి స్వంత పరికరాల్లో ఎఐ సేవలను యాక్సెస్ చేయడానికి వీలుకల్పిస్తుందని ముఖేశ్ అంబానీ ప్రకటించారు.

## ప్రముఖ సింగర్, ఇండియన్ ఐడల్ ప్రశాంత్ తమాంగ్ కన్నుమూత



**న్యూఢిల్లీ, జనవరి 11:** ప్రముఖ సింగర్, ఇండియన్ ఐడల్ మూడవ ఎడిషన్ విజేత ప్రశాంత్ తమాంగ్ కన్నుమూశారు. గుండెపోటుతో ఆయన మరణించినట్లు తెలుస్తోంది. ప్రశాంత్ మరణాన్ని ఆయన స్నేహితుడు, ఇండియన్ ఐడల్ కో కంటెస్టెంట్ భవేన్ ధనాక్ ధ్రువీకరించారు. ఆకస్మాత్తుగా ప్రశాంత్ ఈ లోకాన్ని వీడటం తమనుషాక్‌కు గురి చేసిందని చెప్పారు. గుండెపోటుతో ప్రశాంత్ మరణించినట్లు అనుకుంటున్నామని చెప్పారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉందని అన్నారు. ప్రశాంత్ కొంతకాలంగా ఢిల్లీలో ఉంటున్నారని ఆయన చెప్పారు. ఇండియన్ ఐడల్ సమయంలో తాము రూమ్‌మేట్స్ గా ఉండేవాళ్లమని కూడా వివరించారు. ఇండియన్ ఐడల్ ద్వారా పాపులర్ కాకమునుపు ప్రశాంత్ పశ్చిమ బెంగాల్ పోలీసు శాఖలో కానిస్టేబుల్‌గా పని చేశారు. ఆయనకు భార్య, ఒక కూతురు ఉన్నారు. ఇక ప్రశాంత్ మృతిపై పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ ఎక్స్ వేదికగా విచారం వ్యక్తం చేశారు.

# 'సుప్రీం'కు మమత - ఇడి వివాదం

## కోల్‌కతా హైకోర్టులో రభసపై సుప్రీంకు అప్పీలు చేసిన ఇడి



**న్యూఢిల్లీ, జనవరి 11:** పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ, ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) మధ్య తలెత్తిన వివాదం కలకత్తా హైకోర్టులో రసాభాసగా మారిన నేపథ్యంలో ఇరుపక్షాలూ సుప్రీంకోర్టును ఆశ్రయించాయి. ఈ కేసు విచారణను హైకోర్టు ఈ నెల 14వ తేదీకి వాయిదా వేసిన క్రమంలో ఈడీ సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేసింది. బొగ్గు స్కామ్ దర్యాప్తులో భాగంగా చేపట్టిన సోదాలు, ఆధారాల సేకరణను సీఎం మమతా బెనర్జీ మద్దతుతో రాష్ట్ర ప్రభుత్వ అధికారులు అడ్డుకున్నారని ఈడీ తన పిటిషన్‌లో ఆరోపించింది. మరో నాలుగు నెలల్లో పశ్చిమ బెంగాల్‌లో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో అధికార టీఎంసీ పార్టీ ఎన్నికల వ్యూహాల కోసం పనిచేస్తున్న ఐప్యాక్ సంస్థ కార్యాలయం, ఆ సంస్థ డైరెక్టర్ ప్రతీక్ జైన్ ఇంట్లో ఈడీ సోదాలు నిర్వహించడం తీవ్ర కలకలాన్ని రేపింది. అయితే తమ ఎన్నికల వ్యూహాలను దోచుకునేందుకే ఈడీ ఈ దాడులు చేపట్టిందని టీఎంసీ ఆరోపించింది. ఈడీ చర్యలకు నిరసనగా మమతా బెనర్జీ భారీ ప్రదర్శన కూడా నిర్వహించారు. సోదాల సమయంలో జరిగిన వరుస ఘటనలను ఈడీ తన పిటిషన్‌లో వివరించింది. రాష్ట్ర ప్రభుత్వ చర్యలను బలప్రదర్శనగా అభివర్ణిస్తూ, పోలీసులు సహా రాష్ట్ర అధికారులు జోక్యం చేసుకోవడం వల్ల బొగ్గు స్మగ్లింగ్ కేసు దర్యాప్తు సమగ్రత దెబ్బతిన్నట్టేనని పేర్కొంది. స్వేచ్ఛాయుతంగా, స్వతంత్రంగా దర్యాప్తు జరిపే తమ హక్కును రాష్ట్ర యంత్రాంగం హరించిందని ఆక్షేపించింది. ఈ ఘటనలపై సీబీఐ దర్యాప్తునకు ఆదేశించాలని సుప్రీంకోర్టును కోరింది. బొగ్గు స్కామ్‌కు సంబంధించిన రూ.20 కోట్లను హవాలా మార్గాల ద్వారా ఐ ప్యాక్‌కు మళ్లించినట్టు కీలక ఆధారాలు లభించాయని ఈడీ తెలిపింది. అయితే సోదాల సమయంలో ప్రతీక్ జైన్ ఇంట్లోకి మమత ప్రవేశించి కీలక పత్రాలు, డిజిటల్ పరికరాలను లాక్కెళ్లారని ఆరోపించింది. మనీలాండరింగ్ నిరోధక చట్టం (పీఎంఎల్‌ఏ) కింద జరుగుతున్న సోదాల్లో జోక్యం చేసుకోవద్దని కోరినప్పటికీ, మమత పోలీసుల సాయంతో బలవంతంగా ఆధారాలను తీసుకెళ్లారని పేర్కొంది. ఐదుగురు సాక్షులను కూడా 'సమర్థవంతంగా హైజాక్' చేశారని ఆరోపించింది. స్వాధీనం చేసుకున్న పత్రాలు, డిజిటల్ పరికరాలను వినియోగించ 'కుండా, తొలగించకుండా లేదా మార్పుచేర్పులు చేయకుండా మధ్యంతర ఆదేశాలు ఇవ్వాలని ఈడీ కోరింది. ఇదే సమయంలో, తమ వాదన వినకుండా ఎలాంటి ఆదేశాలూ జారీ చేయవద్దని కోరుతూ ప్రభుత్వం కెవియెట్ దాఖలు చేసింది.

## యుపిఎస్‌సి పరీక్షలకు ముఖ గుర్తింపు తప్పనిసరి!

**న్యూఢిల్లీ, జనవరి 11:** యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (యూపీఎస్సీ) తమ పరీక్షల నిర్వహణలో మార్పులుచేసింది. పరీక్షల్లో పారదర్శకతను పెంచి, అక్రమాలకు అడ్డుకట్ట వేసేందుకు ఇకపై యూపీఎస్సీ నిర్వహించే అన్ని ప్రవేశ పరీక్షలకు హాజరయ్యే అభ్యర్థులకు ఫేస్ అథెంటికేషన్ (ముఖ గుర్తింపు) తప్పనిసరి చేసింది. యూపీఎస్సీ పరీక్షలకు హాజరయ్యే ప్రతీ అభ్యర్థికి పరీక్షా కేంద్రంలో ఫేస్ అథెంటికేషన్ నిర్వహిస్తాం" అని ప్రకటనలో స్పష్టం చేసింది. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) ఆధారిత ఫేషియల్ అథెంటికేషన్ టెక్నాలజీని యూపీఎస్సీ ఇప్పటికే ప్రయోగాత్మకంగా పరీక్షించింది. 2025 సెప్టెంబర్ 14న జరిగిన ఎన్‌డీఏ (నేషనల్ డిఫెన్స్ అకాడమీ), ఎన్ఏ (నావల్ అకాడమీ) , సీడీఎస్ (కంబైన్డ్ డిఫెన్స్ సర్వీసెస్) పరీక్షల్లో ఈ పైలట్ ప్రోగ్రాంను విజయవంతంగా నిర్వహించింది. గురుగ్రామ్‌లోని ఎంపిక చేసిన కేంద్రాల్లో అభ్యర్థుల ముఖాలను డిజిటల్‌గా స్కాన్ చేసి, వారి దరఖాస్తు ఫారాల్లోని ఫొటోలతో సరిపోల్చారు. ఈ కొత్త విధానంపై యూపీఎస్సీ ఛైర్మన్ అజయ్ కుమార్ మాట్లాడుతూ, దీనివల్ల ఒక్కో అభ్యర్థి వెరిఫికేషన్ సమయం సగటున 8 నుంచి 10 సెకన్లకు తగ్గిందని తెలిపారు. ఇది సమయం ఆదా చేయడంతో పాటు పరీక్షలకు అదనపు భద్రతను అందిస్తుందని వివరించారు. దేశంలో ఐఏఎస్, ఐపీఎస్, ఐఎఫ్ఎస్ వంటి ఉన్నత స్థాయి ప్రభుత్వ ఉద్యోగాల భర్తీకి యూపీఎస్సీ సివిల్ సర్వీసెస్ సహా పలు నియామక పరీక్షలను నిర్వహిస్తున్న విషయం తెలిసిందే.

## ఫోన్, ఇంటర్నెట్ కూడా వాడని ఎన్ఎస్ఏ అజిత్‌దోవల్!



**న్యూఢిల్లీ, జనవరి 11:** ఇండియన్ జేమ్స్‌బాండ్‌గా పేరు పడిన జాతీయ భద్రతా సలహాదారు అజిత్ దోవల్ ఫోన్, ఇంటర్నెట్ అస్సలు వాడనే వాడరని తేలింది. వికసిత్ భారత్ యంగ్ లీడర్స్ డైలాగ్‌లో అజిత్ దోవల్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన ఆసక్తిక వ్యాఖ్యలు చేశారు. ఆయన మాట్లాడిన వీడియో క్లిప్స్ సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. కాగా, తాను ఇంటర్నెట్ ఉపయోగించననే మాట నిజమే అని అజిత్ దోవల్ వెల్లడించారు. ఫోన్ కూడా వాడనని చెప్పారు. తన కుటుంబ సభ్యులు, ఇతర దేశాల్లోని ప్రజలతో మాట్లాడేందుకు కొన్ని సందర్భాల్లో మాత్రమే ఉపయోగిస్తాని చెప్పారు. అది కూడా అవసరం అనుకుంటేనే వాడతానని చెప్పారు. ప్రతిరోజు ఈ రెండు లేకుండా తన పనులు చేసుకునేలా నిర్వర్తించేలా ప్రణాళిక వేసుకుంటానని భారత జాతీయ భద్రతా సలహాదారు అజిత్ దోవల్ అన్నారు. అయితే కమ్యూనికేషన్ కోసం చాలా మార్గాలు ఉన్నాయని అందులో ప్రజలకు తెలియనివి చాలా ఉన్నాయని దోవల్ అన్నారు. ఉత్తరాఖండ్‌లో 1945లో జన్మించిన అజిత్ దోవల్ 1968లో ఐపీఎస్‌లో చేరారు. విధుల్లో చూపిన ధైర్యసాహసాలకుగానూ కీర్తిచక్ర అందుకున్న అతి పిన్న పోలీస్ అధికారిగా నిలిచారు అజిత్ దోవల్. మిజోరం, పంజాబ్, ఈశాన్య ప్రాంతాల్లో చోటుచేసుకున్న తిరుగుబాటు వ్యతిరేక ఆపరేషన్లలో కీలకంగా వ్యవహరించారు ఈ భారత గుఢచారి. కేరళ క్యాడర్‌కు చెందిన అజిత్ దోవల్ నిఘా, అంతర్గత భద్రతా విభాగాల్లో ఎక్కువకాలం పనిచేశారు. జాతీయ భద్రతా నిర్ణయాల్లో కీలక పాత్ర పోషించారు. 1999లో కాందహార్ ఐసి814 ప్లేన్ హైజాక్ సందర్భంగా చర్చల్లో పాల్గొన్న వారిలో దోవల్ ఒకరు.

## సంక్షిప్తంగా..

### నన్నుచూసి భారత్ భయపడుతోంది:సైఫుల్లా కసూరి



**కరాచి, జనవరి 11:** తన ఉనికి చూసి భారతదేశం భయపడుతోందని లష్కరే తోయిబా టాప్ లీడర్, పహల్గామ్ ఉగ్రదాడి మాస్టర్‌మైండ్ సైఫుల్లా కసూరి రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేశాడు. పాకిస్థాన్‌లోని పంజాబ్ ప్రావిన్స్‌లో జరిగిన ఒక కార్యక్రమంలో విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ కశ్మీర్ మిషన్ నుంచి తాము ఎట్టి పరిస్థితుల్లోనూ వెనక్కి తగ్గే ప్రసక్తి లేదని ప్రగల్భాలు పలికాడు. అంతర్జాతీయ సమాజం ముందు ఉగ్రవాదంపై పోరాడుతున్నామని చెబుతున్న పాకిస్థాన్ ముసుగును కసూరి ఈ సందర్భంగా తొలగించాడు. కేవలం ఉగ్రవాద స్థావరాలను మాత్రమే లక్ష్యంగా చేసుకోవడం భారత్ చేసిన పొరపాటని, తమ పోరాటం కొనసాగుతుందని వివాదాస్పద వ్యాఖ్యలు చేశాడు. పహల్గామ్ దాడి తర్వాత తన పేరు ప్రపంచవ్యాప్తంగా మారుమోగిపోతోందని కసూరి పేర్కొన్నాడు.

### గోవులను తరలిస్తున్నారని జార్ఖండ్‌లో ముస్లిం వ్యక్తి హత్య

**గొడ్డా(జార్ఖండ్), జనవరి 11:** జార్ఖండ్‌లోని గొడ్డా జిల్లాలో పశువుల దొంగతనం అనుమానంతో 45 ఏళ్ల పప్పు అన్సారీ అనే వ్యక్తిని అల్లరి మూక దారుణంగా కొట్టి చంపింది. మూడు రోజుల క్రితం జరిగిన ఈ ఘటన రాష్ట్ర సరిహద్దు ప్రాంతంలో కలకలం రేపింది. రాణిపూర్ గ్రామానికి చెందిన పప్పు అన్సారీ పశువుల రవాణా వ్యాపారం చేస్తుంటాడు. బీహార్‌లోని శ్యామ్ బజార్ పశువుల సంత నుంచి తిరిగి వస్తుండగా 2025 మంది వ్యక్తులు అతడి వాహనాన్ని ఆపి దాడికి దిగారు. బాధితుడి సోదరుడు నసీమ్ కథనం ప్రకారం నిందితులు పప్పు అన్సారీని వివస్త్రను చేసి, అతడు ముస్లిం అని తెలుసుకున్న తర్వాతే గొడ్డళ్లు, బాణాలతో దాడి చేశారు. నా సోదరుడిని ముస్లిం అని తిడుతూ, గొడ్డలితో తల పగలగొట్టి చంపారు. ముస్లిం కావడం ఈ దేశంలో నేరమా అని నసీమ్ కన్నీటిపర్యంతమయ్యాడు.

### అత్యాచార ఆరోపణలపై కేరళ ఎమ్మెల్యే అరెస్ట్



**తిరువనంతపురం, జనవరి 11:** అత్యాచార ఆరోపణలు ఎదుర్కొంటున్న కేరళ ఎమ్మెల్యే రాహుల్ మామ్‌కుటత్తిల్‌ను ఆదివారం పోలీసులు అరెస్టు చేశారు. పాలక్కాడ్‌లోని ఒక హోటల్ నుంచి కస్టడీలోకి తీసుకున్నారు. ఇటీవల ఓ యువతి అతడిపై అత్యాచార ఆరోపణలు చేసిన నేపథ్యంలో ఈ అరెస్టు చోటు చేసుకుంది. రాహుల్ మామ్‌కుటత్తిల్ తమను లైంగికంగా వేధిస్తున్నట్లు గతంలో ఓ నటి, మరో యువతి అతడి ఫిర్యాదు చేశారు. దాంతో అత్యాచార కేసులు నమోదయ్యాయి. వాటిల్లో ముందస్తు బెయిల్ పొందారు. ఇటీవల మరో యువతి కూడా అతడిపై ఆరోపణలు చేసింది. ఎమ్మెల్యేపై రేప్‌కేసులు నమోదు కావడంతో తాను కూడా ఫిర్యాదు చేసినట్లు తెలిపింది. ఇక అప్పటి నుంచి పరారీలో ఉన్న అతడిని పాలక్కాడ్‌లో తాజాగా అరెస్టు చేశారు. వరుస లైంగిక వేధింపుల ఆరోపణల నేపథ్యంలో ఇప్పటికే కాంగ్రెస్ పార్టీ అతడిని బహిష్కరించింది.

### 'గ్రోక్ ' అసభ్య కంటెంట్ వ్యవహారం: 600 ఖాతాలు డిలిట్

**న్యూఢిల్లీ, జనవరి 11:** ఎక్స్‌లోని ఎఐ ప్లాట్‌ఫామ్ గ్రోక్‌ను వాడి కొందరు అసభ్య, అశ్లీల, చట్టవిరుద్ధ కంటెంట్‌ను సృష్టిస్తున్నారంటూ తీవ్ర ఆందోళన వ్యక్తమైన సంగతి తెలిసిందే. ఆ కంటెంట్‌ను తక్షణమే తొలగించాలని కేంద్రం ఆదేశాలు ఇచ్చిన నేపథ్యంలో ఎక్స్ చర్యలు చేపట్టింది. 3500 పోస్టులను బ్లాక్ చేయడంతో పాటు 600 ఖాతాలను డిలీట్ చేసింది. ఈ మేరకు కేంద్ర ప్రభుత్వ వర్గాలు వెల్లడించాయి. అలాగే తమ వేదికపై అసభ్యతకు తావివ్వబోమని, ప్రభుత్వ నిబంధనలను పాటిస్తామని హామీ ఇచ్చిందని పేర్కొన్నాయి. మస్క్‌కు చెందిన సామాజిక మాధ్యమం ఎక్స్ అనుసంధానంగా ఉన్న గ్రోక్ సాయంతో ఇటీవల కొందరు అసభ్యకర చిత్రాలు సృష్టించారు. మహిళల ఫొటోలను ఇబ్బందికరంగా మార్ఫింగ్ చేసి పోస్ట్ చేయడం వివాదాస్పదమైంది. దీనిపై ప్రపంచవ్యాప్తంగా విమర్శలు వెల్లువెత్తాయి.

### అమెరికాలో కాల్పులు, ఆరుగురి మృతి

**అలబామా, జనవరి 11:** అమెరికాలోని ఈస్టర్న్ మిసిసిపీలో శుక్రవారం రాత్రి జరిగిన వరుస కాల్పుల ఘటనల్లో ఆరుగురు మృతి చెందారు. నిందితుడు ప్రస్తుతం పోలీసుల కస్టడీలో ఉన్నాడు. అలబామా సరిహద్దుకు సమీపంలోని వెస్ట్ పాయింట్ పట్టణంలో ఈ దాడులు జరిగాయి. మొత్తం మూడు చోట్ల నిందితుడు కాల్పులు జరిపినట్లు స్థానిక వార్తా సంస్థలు పేర్కొన్నాయి. "హింస కారణంగా పలువురు అమాయకులు ప్రాణాలు కోల్పోయారు" అని పోలీసులు తెలిపారు. ప్రస్తుతం నిందితుడు పోలీసుల కస్టడీలో ఉన్నాడని, ప్రజలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని స్పష్టం చేశారు. దాదాపు 20 వేల జనాభా కలిగిన క్లే కౌంటీలో ఈ దారుణం చోటుచేసుకుంది.

## కేరళ, బెంగాల్‌లో బిజెపి అధికారం తథ్యం - శబరిమల కేసు తటస్థ ఏజెన్సీకి అప్పగించాలి

### కేరళ పర్యటనలో పినరై సర్కార్‌పై అమిత్ షా ధ్వజం



**తిరువనంత పురం, జనవరి 11:** శబరిమల బంగారం చోరీ వ్యవహారంలో కేరళ ముఖ్యమంత్రి పినరయి విజయన్ సారథ్యంలోని లెఫ్ట్ డెమొక్రటిక్ ఫ్రంట్ ప్రభుత్వం బంగారం మాయం చేసినవారి కొమ్ముకాస్తోందని కేంద్ర హోంమంత్రి అమిత్‌షా ఆరోపించారు. ఈ కేసును స్వతంత్ర, తటస్థ విచారణ ఏజెన్సీకి అప్పగించాలని డిమాండ్ చేశారు. పినరయి విజయన్ ప్రభుత్వం హయాంలో నిజం బయటకు రాదన్నారు. బీజేపీ సారథ్యంలోని ఎన్డీయే ఇటీవల జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో తిరువనంతపురం కార్పొరేషన్‌ను గెలుచుకుంది. ఈ విజయం అనంతరం తిరువనంతపురంలో అమిత్‌షా తొలిసారి పర్యటించారు. కొత్తగా ఎన్నికైన బీజేపీ ప్రతినిధులను ఉద్దేశించి మాట్లాడటంతో పాటు పార్టీ మిషన్2026 ప్రచారానికి శ్రీకారం చుట్టారు. ఈ ఏడాది కేరళ అసెంబ్లీ ఎన్నికలు జరుగనున్న నేపథ్యంలో అమిత్‌షా పర్యటన ప్రాధాన్యత సంతరించుకుంది. శబరిమల అంశాన్ని ప్రస్తావిస్తూ, ఈ ఘటన కేవలం కేరళకే పరిమితం కాదని, దేశవ్యాప్తంగా ఉన్న భక్తులతో ముడిపడిన అంశమని చెప్పారు. కీలకమైన పుణ్యక్షేత్రంలోని విలువైన వస్తువులను కాపాడటంలో విఫలమైన ప్రభుత్వం ప్రజల మత విశ్వాసాలను ఎలా కాపాడుతుందని ప్రశ్నించారు. ఈ కేసులో నిందితులకు అనుకూలంగా ఎఫ్ఐఆర్ రూపొందించినట్టు కనిపిస్తోందన్నారు.

ఎల్‌డీఎఫ్‌తో సంబంధం ఉన్న ఇద్దరు అనుమానితుల్లో ఉన్నారని, ఇలాంటి పరిస్థితుల్లో నిష్పాక్షిక విచారణ ప్రశ్నార్థకమేనని అన్నారు. శబరిమల బంగారం చోరీపై విచారణను తటస్థ విచారణ ఏజెన్సీకి అప్పగించాలని అమిత్‌షా డిమాండ్ చేశారు. ఈ విషయమై బీజేపీ ఇంటింటికి వెళ్లి ప్రచారం సాగిస్తుందని, ప్రజల్లో చైతన్యం కలిగిస్తుందని చెప్పారు.



## నెల్లూరుకు ఔటర్ రింగ్ రోడ్డు అవసరం లేదు

నెల్లూరు, జనవరి 11 ప్రభాతవార్త-వెడ్డం: ప్రస్తుతానికి నెల్లూరుకు ఔటర్ రింగ్ రోడ్డు అవసరం లేదని మంత్రి పొంగూరు నారాయణ స్పష్టం చేశారు. ఔటర్ రింగ్ రోడ్ వేయాలన్న సుడా చైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి ఉద్దేశం సరైనదేనన్నారు. ఐతే ఆర్థిక పరిస్థితుల దృష్ట్యా ఔటర్ రింగ్ రోడ్డు నిర్మాణం సాధ్యం కాదన్నారు. గతంలో ట్రాఫిక్ అంతా ట్రంక్ రోడ్డు మీద హైవే వెళ్లేదని, రోడ్డును రెండుగా డివైడ్ చేసేవాన్నారు. ట్రాఫిక్ ఇబ్బందులు ఉండేవన్నారు. మినీ బైపాస్ ఏర్పాటు తర్వాత ట్రంక్ రోడ్డుల్లో ట్రాఫిక్ తగ్గిందన్నారు. త్వరలో నాలుగు లైన్ల బైపాస్‌ను ఆరు లైన్లు చేస్తున్నామని, రూరల్, సిటీలో హైవే పై రెండు అండర్ పాస్‌లు రాబోతున్నాయన్నారు. ఔటర్ రింగ్ రోడ్ కి రూ.2 వేల కోట్లకు పైగా నిధులు కావాలన్నారు. రోడ్డు డిజైన్, భూ సమీకరణకు ఎక్కువ నిధులు అవసరం అవుతాయన్నారు. ప్రస్తుత ఆర్థిక స్థితిలో అంత కేటాయించే పరిస్థితి లేదన్నారు. తమ అజెండాలో ఔటర్ రింగ్ రోడ్డు ప్రస్తావన లేదన్నారు. పెద్దగా పెరిగి ఇబ్బందులు వస్తే ఓ ఆర్ ఆర్ గురించి ఆలోచిస్తామని ప్రజలకు అవసరమైన మౌలిక వసతులు కల్పించటమే ఎన్డీఏ ప్రభుత్వ ప్రధాన అజెండాగా మంత్రి నారాయణ స్పష్టం చేశారు.



ఆత్మకూరు బస్టాండ్ ఫ్లైఓవర్‌ను ప్రారంభించిన మంత్రి నారాయణ

## నెల్లూరు స్మార్ట్ సిటీ నా సంకల్పం

నెల్లూరు, జనవరి 11 ప్రభాతవార్త-వెడ్డం: నెల్లూరు స్మార్ట్ సిటీ చేయాలనేదే నా సంకల్పం అని రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖ మంత్రి నారాయణ తెలిపారు. మరమ్మత్తు పూర్తయిన ఆత్మకూరు బస్టాండ్ పై ఓవర్‌ను మంత్రి నారాయణ ప్రారంభించారు. అనంతరం పై ఓవర్ పై మంత్రి నారాయణ బైక్ నడిపారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడారు. గత ప్రభుత్వ అవకతవకల వల్ల అభివృద్ధి కుంటుపడింది. మా ప్రభుత్వం వచ్చాక వైస్సార్సీపీ ఆపేసిన అభివృద్ధి పనులు పునఃప్రారంభించాం అన్నారు. 1995లో ఆత్మకూరు బస్టాండ్ పై ఓవర్‌కు అప్పటి సీఎం చంద్రబాబు శ్రీకారం చుట్టారన్నారు. ఫ్లైఓవర్ పై మరమ్మతుల పనులు కోసం రాకపోకలు ఆపామని, 45 రోజుల్లో పనులు పూర్తి చేసి ఈ రోజు ప్రారంభించామన్నారు. 2017లో నెల్లూరు ముంపుకు గురైందని, సీఎం చంద్రబాబు నెల్లూరులోనే 4 రోజులు ఉండి పరిస్థితిని సమీక్షించారన్నారు. ముంపు ముప్పును తప్పించేందుకు కాలువల ఆధునీకరణ పనులు చేస్తున్నామన్నారు. ఆక్రమణదారులు సహకరించాలన్నారు.

## ఒకే తల్లి బిడ్డలే... చివరకు రక్తపాతం

గోపవరం, జనవరి 11 ప్రభాతవార్త: గోపవరం మండలం శ్రీనివాసపురం సత్య టౌన్‌షిప్ దగ్గర ఒకే తల్లి బిడ్డలే... చివరకు రక్తపాతం... చిన్న గురవయ్య మృతి. డబ్బుల వివాదం ఒకరి ప్రాణాలు తీసింది. మరొకరి పరిస్థితి విషమం. కడప జిల్లా గోపవరం మండలంలో దారుణ ఘటన చోటుచేసుకుంది. ఒకే తల్లి బిడ్డలైన అన్నదమ్ముల మధ్య జరిగిన ఘర్షణలో ఒకరు మృతి చెందగా, మరొకరి పరిస్థితి విషమంగా ఉంది. బంధువులు తెలిపిన వివరాల మేరకు కడప జిల్లా కలసపాడు మండలం రామాపురం గ్రామానికి చెందిన మాదే తిరుమలయ్య, గుర్రమ్మ దంపతులకు నలుగురు కుమారులు. పెద్ద గురవయ్య, మూడవ గురవయ్య, రెండవ చిన్న గురవయ్య, చివరి గురవయ్య. వీరిలో పెద్ద గురవయ్య, చివరి గురవయ్య వ్యవసాయ శాఖలో కాంట్రాక్ట్ పద్ధతిలో పనిచేస్తూ జీవనం సాగిస్తున్నారు. చిన్న గురవయ్య తన అన్న నడిపి గురవయ్యకు, మరో అన్నకు సుమారు రూ.15 లక్షల వరకు డబ్బులు ఇచ్చినట్లు సమాచారం. ఆ డబ్బులు తిరిగి ఇవ్వాలని అడిగిన నేపథ్యంలో వివాదం తలెత్తింది. ఈ నేపథ్యంలో ఆదివారం డబ్బుల విషయమై మాట్లాడుకుందామని గోపవరం మండలంలోని సత్య టౌన్‌షిప్ సమీపానికి రమ్మని పిలిచారు. అక్కడ మాటామాటా పెరిగి ఘర్షణకు దారితీయడంతో పెద్ద గురవయ్య, నడిపి గురవయ్య కలిసి చిన్న గురవయ్యపై దాడి చేసినట్లు తెలుస్తోంది. ఈ దాడిలో చిన్న గురవయ్య అక్కడికక్కడే మృతి చెందాడు. పెద్ద గురవయ్యకు తీవ్ర గాయాలు కావడంతో అక్కడే కుప్పకూలిపోయాడు. అటుగా వెళ్తున్న ఓ వ్యక్తి ఈ ఘటనను గమనించి పోలీసులకు సమాచారం అందించాడు. పెద్ద గురవయ్యకు ప్రథమ చికిత్స అందించి, మెరుగైన వైద్యం కోసం కడపకు తరలించారు. మృతుడి భార్య, కుటుంబీకులు సంఘటనా స్థలానికి చేరుకుని భర్త మృతదేహాన్ని చూసి విలపించడం హృదయ విదారకంగా మారింది. మృతుడికి ఇద్దరు పిల్లలు ఉన్నారు. ఈ ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలు ఇంకా తెలియాల్సి ఉంది.

సమాచారం అందుకున్న డీఎస్పీ ఆధ్వర్యంలో పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని అన్ని కోణాల్లో పరిశీలించారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు కొనసాగిస్తున్నారు.

# 'మత్తు' వదిలించేదెప్పుడు!?

**• అలిపిరి తనిఖీ కేంద్రంలో ఊసేలేని బ్రీత్ ఎనలైజర్ల ఉనికి**



తిరుమల, జనవరి 11 ప్రభాతవార్త ప్రతినిధి: ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన హిందూ పుణ్యక్షేత్రం తిరుమలకు మద్యం సేవించి మత్తులో వస్తున్న వారిని, కంపుకొడుతున్న వారిని పట్టుకునేందుకు టిటిడి అందించిన బ్రీత్ ఎనలైజర్ల వినియోగం అలిపిరి తనిఖీ కేంద్రంలో ఊసేలేకపోవడం విశేషం. కొందరు యాత్రికులు, స్థానికులు చివరకు ఏజెన్సీ, కాంట్రాక్టు విధానంలో పనిచేసే కార్మికులు మద్యం సేవించి నిర్భయంగా కొండకు వస్తున్నారంటే ఏమాత్రం అతిశయోక్తిలేదు. తిరుమలకు వచ్చే ఆర్టీసి బస్సుల్లో మందుబాబులు నుండి దుర్వాసన వస్తున్నా పట్టించుకునే వారే లేరంటే కొస మెరుపు. తిరుపతి నుండి తిరుమలకు వచ్చే ఆర్టీసి బస్సుల్లో మందుబాబుల కంపు విష యాలపై పలువురు భక్తులు టిటిడి అధికారులకు ఫిర్యాదుచేసిన సందర్భాలు ఉన్నాయి. ఈనేపథ్యంలో గతనెలలో టిటిడి సహకారంతో తొలివిడతలో 20 బ్రీత్‌ఎనలైజర్లు పోలీస్‌శాఖకు అందజేశారు. వీటిల్లో రెండింటిని అలిపిరి తనిఖీ కేంద్రం వద్ద ఉంచి ట్రాఫిక్ పోలీసులు పరీక్షించాల్సి ఉండగా ఇప్పటివరకు అటువంటి చర్యలు తీసుకోకపోవడం విచారకరమని భక్తులు వాపోతున్నారు. మరీ శుక్ర, ఆదివారాల్లో మందుకొట్టి తిరుమలకు చేరుకుంటున్న కార్మికులు ఉండటం భక్తులను ఆవేదనకు గురిచేస్తోంది. తిరుమలను మరింత పవిత్రంగా, భక్తుల్లో భక్తిభావం చాటేలా కార్యక్రమాలు ఉండాలనేది అందరి ఆకాంక్ష. టిటిడికి మందుబాబులపై అందిన ఫిర్యాదులతో యాత్రికుల నేగాక కార్మికులను అలిపిరి తనిఖీ కేంద్రంలో నిశితంగా తనిఖీ చేసేందుకు బ్రీత్ ఎనలైజర్లు వినియోగించాలి. అయితే ఇక్కడ తనిఖీ చేయడం లేదు. మందు కొట్టి కొండెక్కాలంటే భయపడే రోజులు రావాలని యాత్రికులు అభిప్రాయ పడుతున్నారు. ఇప్పటికే తిరుమలలో మద్యం సీసాలు, ఖాళీసీసాలు వంటి ఘటనలు కూడా వెలుగు చూసిన రోజులు ఉన్నాయి. ప్రతి రోజూ 60వేలమంది వరకు యాత్రికులు, రెండువేల మంది వరకు కార్మికులు, స్థానికంగా దుకాణాల్లో పనిచేసే కార్మికులు కొండకు చేరుతున్నారు. కొందరు అదేపనిగా మద్యం సేవించి వస్తుండటం మాత్రం విచారకరమే. చాలాసందర్భాల్లో కార్మికులు, స్థానికులు, యాత్రికులు కూడా మద్యం సేవించి మత్తులో కొండకు ఆర్టీసి బస్సుల్లో, ట్యాక్సీల్లో వచ్చేస్తున్నారనేది పోలీసులు గుర్తించారు. యాత్రికులను తొలి ప్రవేశద్వారం అలిపిరి తనిఖీ కేంద్రంలోనే నిశితంగా తనిఖీ చేయడం వల్ల మందుబాబులను అటే వెనక్కుపంపే అవకాశం కలుగుతుంది. మరీ అరకొర తప్పించుకున్నా తిరుమల జిఎన్‌సి టోల్‌గేట్‌లో తనిఖీ చేసేందుకు బ్రీత్ ఎనలైజర్లు పరికరాలు వినియోగిస్తే యాత్రికుల్లో భయం కలుగుతుంది.

ఘాట్‌రోడ్లలో ప్రమాదాల నివారణ, భక్తుల భద్రత లక్ష్యంగా చర్యలకు ఉపక్రమిస్తే కొంతవరకు సత్ఫలితాలు వస్తాయనేది పోలీసు, విజిలెన్స్ వర్గాల అభిప్రాయం కూడా.

# గుడిపాలలో ఏనుగులు బీభత్సం

**• 60కి పైగా కొబ్బరి చెట్లను ధ్వంసం • భారీగా పంటల నష్టం... రైతుల గగ్గోలు**



గుడిపాల, జనవరి 11 ప్రభాతవార్త: చిత్తూరు జిల్లా గుడిపాల మండలంలో ఏనుగుల గుంపు పంట పొలాలపై దాడులకు పూనుకున్నాయి. గుడిపాల మండల సరిహద్దు ప్రాంతాల్లోని అటవీ ప్రాంతం నుండి గ్రామాల్లోకి చొరబడ్డ ఏనుగుల గుంపు శనివారం అర్ధరాత్రి నుండి పరిసర ప్రాంతాల్లో వున్న పంట పొలాలను పెద్ద ఎత్తున ధ్వంసం చేశాయి. గుడిపాల మండలం గుడిపాల పంచాయతీ విఎన్ కండ్రిగ, బట్టువాండ్లవూరు గ్రామాల్లోని పంట పొలాలపై ఏనుగుల గుంపు దాడి చేసి అపార నష్టం కల్గించాయి. తుమ్మల యోగానందం నాయుడు, రామకృష్ణనాయుడు రైతులకు సంబంధించి సుమారు 60కి పైగా కొబ్బరి చెట్లను ఏనుగుల గుంపు ధ్వంసం చేశాయి. అలాగే పరిసరాల్లోని పంట పొలాలపై ఏనుగుల గుంపు విచ్చలవిడిగా దాడులు చేసి సాగు చేసిన పంటలను నాశనం చేశాయి. మండల పరిధిలోని గ్రామాల్లోని ఏనుగుల గుంపు ప్రవేశించిందని విస్తృతంగా ప్రచారం జరుగడంతో మండలంలోని ప్రజలు ఒక్కసారిగా ఉలిక్కిపడ్డారు. ఏ క్షణంలో ఏ వైపు నుండి ఏనుగులు వచ్చి తమ పంట పొలాల్లోని పంటలు ధ్వంసం చేస్తాయోనని అటవీ సరిహద్దు గ్రామాల్లో వున్న రైతులు ఆందోళన చెందుతున్నారు. శనివారం అర్ధరాత్రి అటవీ సరిహద్దు గ్రామాల్లోకి చొరబడి పంటలను ధ్వంసం చేసిన ఏనుగుల గుంపు ఆపై మాయం అయ్యింది. ఈ సమాచారం తెలిసిన అటవీశాఖ అధికారులు అప్రమత్తం అయ్యారు. ఏనుగుల గుంపు ఎక్కడ వుందనే విషయం తెలుసుకోవడానికి అటవీశాఖ అధికారులు అష్టకష్టాలు పడ్డారు. అటవీశాఖ ఎఫ్ఆర్ఓ పట్టాభి, బీట్ ఆఫీసర్ కుసుమ, సిబ్బంది ఏనుగుల గుంపు కదలికలను గుర్తించడానికి డ్రోన్ సహాయంతో స్థానిక అటవీ ప్రాంతంలో గాలింపులు చర్యలు చేపట్టారు. ఏనుగుల గుంపు చిత్తపార అడవి వైపు వెళ్ళి వుండవచ్చునని అటవీశాఖ అధికారులు ప్రాథమికంగా అంచనాకు వచ్చారు. మండల పరిధిలో ఏనుగుల గుంపు సంచరిస్తుండటంతో ఈ ఏనుగుల గుంపు మండలం నుండి తిరిగి వెళ్ళే వరకు ప్రజలు అందరు అప్రమత్తంగా వుండాలని అటవీశాఖ అధికారులు హెచ్చరించారు. రాత్రి సమయాల్లో పంట పొలాల వద్దకు రైతులు ఎవ్వరు వెళ్ళకుండా జాగ్రత్త పడాలని అధికారులు రైతులకు సూచించారు. ఏనుగుల గుంపు దాడుల్లో నష్టపోయిన పంటలకు నష్టపరిహారం చెల్లించేలా ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్ నాయుడు దృష్టికి తీసుకెళ్ళి చర్యలు తీసుకుంటామని తెలుగు మహిళ అధికార ప్రతినిధి లలిత పేర్కొన్నారు.

# కాణిపాకంలో అయ్యప్ప భక్తుల రద్దీ

**• పార్కింగ్ స్థలాల్లో వాహనాల కిటకిట**

**• క్యూకాంప్లెక్స్ నిండి ఆలయ బయట బారులు**



కాణిపాకం, జనవరి 11 ప్రభాతవార్త: కాణిపాకం శ్రీవరసిద్ది వినాయక స్వామి అలయం ఆదివారం పోటెత్తిన అయ్యప్ప భక్తుల రద్ధీతో శబరిమలను తలపిస్తోంది. కాణిపాకం ఆలయంలోనే కాదు ఆలయ పరసరాలన్ని అయ్యప్ప భక్తులతో కిటకిటలాడాయి. వాహన పార్కింగ్ స్థలాలన్ని అయ్యప్ప భక్తుల వాహనాలతో కిటకిటలాడాయి. ఈనెల 14న శబరిమలైలో జ్యోతి దర్శనం సందర్భంగా వివిధ ప్రాంతాలకు చెందిన అయ్యప్ప దీక్ష భక్తులు శబరిమల దర్శనం కోసం పెద్దఎత్తున తరలివెళుతున్నారు. శబరిమల దర్శనంకు వెళ్ళే అయ్యప్పభక్తులు ముందుగా విఘ్ననాయకుడైన కాణిపాకం వినాయకునికి దర్శించుకోవడం ఆనవాయితీ. ఈమేరకు ఉభయ తెలుగు రాష్ట్రాల నుండే కాకుండా పొరుగు రాష్ట్రాల నుండి కూడా అయ్యప్ప భక్తులు కాణిపాకం స్వామిదర్శనం కోసం భారీగా తరలివచ్చారు. అలాగే సాధారణ భక్తులు కూడా ఆదివారం సెలవు రోజు కావడం వివిధ ప్రాంతాల నుండి భారీగా తరలివచ్చారు. సాధారణ భక్తులతో పాటు అయ్యప్ప భక్తులు తరలిరావడంతో ఆలయంలో విపరీతమైన రద్దీ నెలకొంది. వేకువజామున నుండి ఆలయంలోని క్యూలైన్లన్ని అయ్యప్ప భక్తులతో కిటకిటలాడాయి. అయ్యప్ప భక్తులు వేకువజామున నుండి స్వామి దర్శనంకోసం క్యూలైన్లలో బారులు తీరి నిలబడ్డారు. ఆలయ క్యూకాంప్లెక్స్, క్యూలైన్లు పూర్తిగా నిండిపోవడంతో ఆలయం వెలుపల భక్తులు గంటల తరబడి స్వామి దర్శనం కోసం బారులు తీరి వేచి వుండాల్సిన పరిస్థితి నెలకొంది. 100 రూపాయల శీఘ్రదర్శనం, 150 రూపాయల అతిశీఘ్రదర్శనం టిక్కెట్లు తీసుకున్న భక్తులు సైతం క్యూకాంప్లెక్స్, క్యూలైన్లులో గంటల తరబడి వేచివుండడం గమనార్హం. అలాగే అయ్యప్పభక్తులు వచ్చిన వివిధ రకాల వాహనాలతో కాణిపాకం పార్కింగ్ స్థలాలు, పరిసరాలన్ని నిండిపోయాయి. అంచనాలకు మించి భక్తులు ఆలయ దర్శనార్థం తరలిరావడంతో వారికి త్వరితగతిన స్వామివారి దర్శనం కల్పించడం దేవస్థానం అధికారులకు తలకుమించిన భారంగా తయారైంది. ఆదివారం ఉదయం నుండి రాత్రి వరకు సుమారు 30 వేల మందికి పైగా భక్తులు స్వామివారిని దర్శించుకున్నట్లు తెలస్తోంది. భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలుగకుండా భక్తులందరికి త్వరితగిన స్వామి దర్శనం కల్పించేందుకు ఆలయ అధికారులు ఏర్పాట్లు చేపట్టారు.



సమావేశంలో మాట్లాడుతున్న స్వరూపానందగిరి స్వామి

## దేశ సేవ చేసేందుకే ఆర్ఎస్ఎస్

వెంకటగిరి, జనవరి 11 ప్రభాతవార్త: దేశ సేవ చేసేందుకే ఆర్ఎస్ఎస్ ఆవిర్భవించిందని శ్రీనివాస మంగాపురం పీఠాధిపతులు శ్రీశ్రీశ్రీ స్వరూపానంద స్వాములు తెలిపారు. వెంకటగిరిలోని ఎస్ఆర్ గార్డెన్స్‌లో ఆర్ఎస్ఎస్ ఆవిర్భవించి 100 సంవత్సరాలు అయిన సందర్భంగా హిందూ సమ్మేళన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ వ్యాప్తంగా 40 లక్షలు మంది ఆర్ఎస్ఎస్ కార్యకర్తలు ఉన్నారని కోటి మంది కావాలని తెలిపారు. హిందువులందరూ సమైక్యంగా ఉండి హిందూ ధర్మాన్ని కాపాడుకోవాలని తెలిపారు. ఇతర మతస్తుల ప్రమేయం ఎక్కువైందని హిందువులను వారి మతాల్లో చేర్చుకుంటున్నట్లు తెలిపారు. ఒక హిందూ వేరే మతంలో చేరితే హిందూ శత్రువుగా పెరిగినట్లు అవుతారని చెప్పారు. హిందూ మతాన్ని విస్తృతంగా ప్రచారం చేయాలని తెలిపారు. హిందూ అనే గర్వంగా అందరూ చెప్పుకోవాలని తెలిపారు. కులాల పేరుతో కార్తీకమాస వనభోజనాలు నిర్వహించరాదని, హిందువుల వనభోజనాలని పెట్టుకోవాలని, అందరూ హిందూ అనే విధంగా దుస్తులు ధరించి బొట్లు పెట్టుకోవాలని తెలిపారు. వెంకటగిరి రాజ వంశస్థులు యువరాజు సర్వజ్ఞ కుమార యాచేంద్ర మాట్లాడుతూ ఎంతమంది దేశాన్ని ఇబ్బంది పెట్టిన హిందువులు వారి ఉనికి కోల్పోలేదని తెలిపారు. మన దేశాన్ని ఆక్రమించి ఇతర మతస్తుల ప్రాధాన్యత పెంచేందుకు చేసిన ప్రయత్నాలు కూడా విఫలం చేశారని తెలిపారు. హిందువులందరూ ఐక్యంగా ఉండాలని తెలిపారు. సమా వేశంలో చిన్మయ గీత ఆశ్రమానికి చెందిన పవిత్రానంద మాతాజీ, రాష్ట్రీయ సేవా సమితి తిరుపతి విభాగం వారు మధు కుమారి, ఆర్ఎస్ఎస్‌కు చెందిన గిద్దలూరు విశ్వేశ్వరరావు, బిజెపి నియోజకవర్గ ఇన్‌చార్జి ఎస్ఎస్ఆర్ నాయుడు, సీనియర్ న్యాయవాది ఎల్ కోటేశ్వరరావు, నిర్వాహకులు పాల్గొన్నారు.

## నీటి సమస్యలపై సమష్టిగా పోరాటం

అనంతపురం, జనవరి 11 ప్రభాతవార్త బ్యూరో: రాయలసీమకు చట్టపరంగా రావాల్సిన నీటి వాటా కోసం సమిష్టిగా పోరాడుదామని పలువురు వక్తలు పిలుపునిచ్చారు. నగరంలోని ప్రెస్‌క్లబ్‌లో రాయలసీమ జిల్లాలపై రాయలసీమ జనసంఘం కార్యదర్శి రామాంజినేయులు రౌండ్ టేబుల్ సమావేశాన్ని నిర్వహించారు. శైలజానాథ్ మాట్లాడుతూ నీరు లేకపోతే ఈ ప్రాంతం నాశనం అవుతుందన్నారు. ఇలాంటి పరిస్థితుల్లో రాయలసీమ ఇరిగేషన్ ప్రాజెక్టు ఆపితే ఈ ప్రాంత రైతుల జీవితాలు నాశనం అవుతాయన్నారు. సీమ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు పూర్తి చేయాలని, ఇందుకోసం పార్టీలకతీతంగా కలిసి పోరాడుదామని ఆయన పిలుపునిచ్చారు. కొత్తపల్లి సురేష్ మాట్లాడుతూ ఉద్యమాన్ని చేపట్టి రాయలసీమ నీటి కోసం పోరాడుదామని పిలుపునిచ్చారు. వెంకటేష్ మాట్లాడుతూ రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టును వెంటనే పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. న్యూ డెమోక్రసీ పార్టీ జిల్లా అధ్యక్షులు కృష్ణ మాట్లాడుతూ కరువు కష్టాలు తీరాలంటే నీటి ఆవస్యకత ఎంతో ఉందన్నారు. ఎస్‌యుసిఐ పార్టీ అధ్యక్షులు ఆంజినేయులు, కాంగ్రెస్ పార్టీ నేత దాదాగాంధీ, ప్రముఖ వైద్యులు వీరభద్రయ్య, వేమన వేదిక నాయకులు అప్పిరెడ్డి హరినాథరెడ్డి, ఉమాపతి, పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## ట్రంప్ వ్యాఖ్యలు ఆత్మగౌరవానికి దెబ్బ

**• సిపిఎం పొలిట్‌బ్యూరో సభ్యులు బివి రాఘవులు**



విజయవాడ, జనవరి 11 ప్రభాతవార్త ప్రతినిధి: భారత దేశ సార్వభౌమత్వాన్ని, ఆత్మగౌరవాన్ని దెబ్బతీసే విధంగా ట్రంప్ పదేపదే వ్యాఖ్యలు చేస్తున్నా ప్రధాని మోడీ నోరెత్తకపోవడం సిగ్గుచేటని సిపిఎం పొలిట్‌బ్యూరో సభ్యులు బివి.రాఘవులు అన్నారు. పాకిస్తాన్, భారత్ లాంటి రెండు అణ్వాయుధ దేశాల మధ్య యుద్ధాన్ని ఆపానని ట్రంప్ చెబుతుంటే పాకిస్తాన్‌పై అఖండ విజయం సాధించామని మోడీ చెబుతున్నారని ఈ రెండింటిలో ఏది నిజమో, యుద్ధాన్ని ఎవరు ఆపారో మోడీ తేల్చాలన్నారు. విజయవాడలోని బాలోత్సవ భవనంలో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పార్టీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు వై.వెంకటేశ్వరరావుతో కలిసి రాఘవులు మాట్లాడారు. రాజధాని అమరావతి అంశాన్ని వివాదాస్పదం చేయడం అర్థరహితమని, జగన్ అటువంటి పద్ధతిని వదిలేసి అమరావతిని అంగీకరించి అభివృద్ధికి అవసరమైన సూచనలు ఇవ్వాలని రాఘవులు సూచించారు. 15 ఏళ్లుగా రాజధాని లేదని, ఇప్పుడు జరుగుతున్న పనుల్లో లోపాలు ఉంటే వాటిపై విమర్శలు చేయవచ్చు తప్ప స్థలాన్నే వివాదాస్పదం చేయడం అర్థరహితమని చెప్పారు. ల్యాండ్ పూలింగ్‌ను తాము తొలి నుండి వ్యతిరేకిస్తున్నామని, పరిపాలనా కేంద్రం నిర్మించుకునేందుకు అవసరమైన భూమిని తీసుకు నేందుకు అభ్యంతరం లేదని అన్నారు. రెండోదశ పూలింగ్ అవసరం కోసం కాదని, వ్యాపారం కోసం రియల్ ఎస్టేట్ భూమ్ కోసమని అన్నారు. రెండోదశ పూలింగ్ అర్థం లేనిది అన్యాయమైనదని తెలిపారు.

# గండికోట ఉత్సవాల సందడి షురూ!



జమ్మలమడుగు, జనవరి 11, ప్రభాతవార్త: గండికోట ఉత్సవాలు-2026 భాగంగా ఆదివారం ఉదయం 10 గంటల నుంచే గండికోట పర్యాటక క్షేత్రంలో ఉత్సవాల సందడి నెలకొంది. ఉత్సవాల ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ డా.శ్రీధర్ చెరుకూరి, ప్రభుత్వ విప్, జమ్మలమడుగు ఎమ్మెల్యే ఆదినారాయణరెడ్డి పరిశీలించారు. వివిధ రాష్ట్రాల నుంచి వివిధ ప్రాంతాల నుంచి జిల్లా యాత్ర పర్యాటకులు స్థానిక ప్రజలతో గండికోట పరిసర ప్రాంతాలు కన్నుల పండువగా ఆహ్లాదకరంగా మారింది. ఉత్సవాల ప్రారంభం మొదటి రోజు కావడంతో ఆసక్తిగా ఏర్పాట్లను పరిశీలించారు. అన్ని ప్రాంతాల్లో కలియతిరుగుతూ సందర్శకులు ఆనందశోభితమయ్యారు. సాయంత్రం వరకు శోభాయాత్రతో ఉత్సవాలు ప్రారంభం కావడంతో పర్యాటక క్షేత్రం ఆహ్లాదకరంగా మారింది. వివిధ రకాల కళా బృందాలు, పర్యాటకులతో కిటకిటలాడుతున్న ఫుడ్ స్టాళ్లు, ఎగ్జిబిషన్ స్టాళ్లు, ఔట్‌డోర్ గాడ్జ్, కోట పరిసరాలు చూడ ముచ్చటగొలిపాయి. ఉత్సవాలకు హాజరవుతున్న సందర్శకులకు ఎలాంటి ఇబ్బందులు, కొరత లేకుండా జిల్లా యంత్రాంగం అన్ని ఏర్పాట్లు చేసింది. పర్యాటకులకు, సందర్శకులకు పూర్తిస్థాయి భద్రతను కల్పించే విషయంలో పోలీసు యంత్రాంగం కట్టుదిట్టమైన ఏర్పాటు చేయడం జరిగింది.



## అమెరికాలో హరికృష్ణ రెడ్డి ఆచూకీకై ప్రభుత్వాలు చర్యలు

అద్దంకి, జనవరి 11 ప్రభాతవార్త: అమెరికాలో అదృశ్యమైన కారసాని హరికృష్ణ రెడ్డి ఆర్థిక, వ్యక్తిగత పరిస్థితులను గుర్తించేందుకు ప్రభుత్వ స్థాయిలో అన్ని చర్యలు తీసుకోవడం జరుగుతున్నట్టు మంత్రి రవికుమార్ తెలిపారు. ఈ నేపథ్యంలో వార్తా దినపత్రిక మెయిన్ పేజీలో ప్రచురితమైన అమెరికాలో హరికృష్ణ రెడ్డి ఆచూకీ ఎక్కడ?" అనే కథనంపై మంత్రి స్పందించారు. హరికృష్ణ కుటుంబ సభ్యులతో చర్చించిన మంత్రి రవికుమార్, సంతమాగులూరు టీడీపీ అధ్యక్షులు చేవూరి వాసురెడ్డితో చర్చించారు. అమెరికాలో హరికృష్ణ ఆచూకీ కోసం విదేశీ వ్యవహారాల అధికారులతో సంప్రదించి చర్యలు తీసుకుంటానని, కుటుంబ సభ్యులకు పూర్తి సమాచారం అందిస్తామని మంత్రి పేర్కొన్నారు.

## వైద్య సిబ్బందిలో జవాబుదారీతనం మరింత పెరగాలి: మంత్రి పార్థసారధి

ఏలూరు, జనవరి 11 ప్రభాతవార్త బ్యూరో: వైద్యుల్లో జవాబుదారీతనం పెరగాలని రాష్ట్ర సమాచార శాఖ మంత్రి కొలుసు పార్థసారధి అన్నారు రోగులను గౌరవంగా చూస్తూ వారిలో ధైర్యాన్ని పెంచాలన్నారు. ఈ మేరకు ఆదివారం నూజివీడు ఏరియా ఆసుపత్రిలోని వార్డులను మంత్రి పార్థసారధి పరిశీలించారు. పేదల ఆరోగ్య రక్షణకు ప్రభుత్వ ఏటా వేలాది కోట్ల రూపాయలు ఖర్చు చేస్తున్నదని అందుకు తగిన విధంగా ప్రజలకు అందించే సేవలలో ఫలితాలు రావాలని మంత్రి పార్థసారధి చెప్పారు. మంత్రి స్వయంగా వైద్య సేవలను గురించి రోగులను అడిగి తెలుసుకున్నారు. వార్డులలో, ఆవరణలో పరిశుభ్రత పరిశీలించారు. ఆసుపత్రిలో భద్రతా ఏర్పాట్లను కూడా మంత్రి పరిశీలించారు. అనంతరం జిల్లా ఆసుపత్రి అభివృద్ధి కమిటీలో మంత్రి పార్థసారధి మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చిన ప్రతి రోగి ఆసుపత్రిలో సేవలతో సంతృప్తిగా ఇంటికి వెళ్లగలిగే పరిస్థితి తప్పనిసరిగా రావాలన్నదే ప్రభుత్వ ఆశయమన్నారు. అందుకు అనుగుణంగా వైద్యులు, సిబ్బంది పనిచేయాలన్నారు.

# గ్రామీణ ప్రాంతాల నుంచే జాతీయ స్థాయికి క్రీడాకారులు



పులివెందుల, జనవరి 11 ప్రభాతవార్త: గ్రామీణ ప్రాంతాల నుంచే జాతీయ స్థాయికి క్రీడాకారులు ఎదుగుతున్నారని ఇది మన దేశానికి క్రీడారంగానికి శుభ సూచ్కమని శాసనమండలి సభ్యులు భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి అన్నారు. ఆదివారం పులివెందుల జేఎన్టీయూ కళాశాల లో సైకిల్ పోలో ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న 26వ సీనియర్ (బాలికల) జాతీయ సైకిల్ పోలో ఛాంపియన్‌షిప్ పోటీలు పులివెందులలో ఘనంగా కొనసాగుతున్నాయి. ఈ పోటీలలో భాగంగా జేఎన్‌టీయూ పులివెందుల కళాశాల క్రీడా మైదానంలో జరిగిన ఛత్తీస్‌గఢ్- బెంగాల్ జట్ల మధ్య క్వార్టర్ ఫైనల్ మ్యాచ్‌ను శాసనమండలి సభ్యులు భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి ప్రారంభించారు. మ్యాచ్ ప్రారంభానికి ముందు శాసనమండలి సభ్యులు ఇరు జట్ల క్రీడాకారులను పరిచయం చేసుకుని, వారితో మాట్లాడి ఉత్సాహం నింపారు. అనంతరం మ్యాచ్‌ను ప్రత్యక్షంగా వీక్షిస్తూ, క్రీడాకారుల ప్రతిభను ప్రశంసించారు. మహిళా క్రీడాకారులు జాతీయ స్థాయిలో తమ ప్రతిభను ప్రదర్శించడంపై ఆయన హర్షం వ్యక్తం చేశారు. ఇలాంటి జాతీయ పోటీలు గ్రామీణ ప్రాంతాల్లో నిర్వహించడం ద్వారా యువతకు క్రీడలపై ఆసక్తి పెరిగి, రాష్ట్రానికి, దేశానికి మంచి క్రీడాకారులు రూపుదిద్దుకుంటారని పేర్కొన్నారు.

### సైకిల్ పోలో ర్యాలీలో ఎమ్మెల్సీ

పులివెందులలో జరుగుతున్న జాతీయ స్థాయి సైకిల్ పోలో క్రీడ పై ప్రజలకు అవగాహన ఏర్పడేలాగా పులివెందుల పట్టణంలో వివిధ రాష్ట్రాల నుంచి వచ్చిన క్రీడాకారులచే సైకిల్ తొక్కుకుంటూ పట్టణ పురవీధుల గుండా ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీ నందు శాసనమండలి సభ్యులు భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి, భాజపా రాష్ట్ర అధికార ప్రతినిధి వంగల శశి భూషణ్ రెడ్డి, గ్రంథాలయ చైర్మన్ దాసరి భాను ప్రకాష్, విశ్రాంత వ్యాయామ ఉపాధ్యాయులు డివి కొండారెడ్డి, సైకిల్ పోలో ఫెడరేషన్ ఆఫ్ ఇండియా సెక్రటరీ దినేష్,ఇండియా టెక్నికల్ కమిటీ చైర్మన్ జి. చందర్ రావు, ఇండియన్ సెలెక్షన్ కమిటీ చైర్మన్ ఎమ్. నాయక్, ఏపీ స్టేట్ ప్రెసిడెంట్ రామకృష్ణ రావు, టోర్నమెంట్ ఆర్గనైజర్ డి. రేవంత్‌తో పాటు వివిధ రాష్ట్రాల నుంచి వచ్చిన క్రీడా సంఘాల ప్రతినిధులు, కోచ్‌లు, రిఫరీలు, క్రీడాకారులు, క్రీడాభిమానులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# డీఈఓ అప్పారావు నాయుడు అవినీతిపై సీఎంవోకు ఫిర్యాదు



**నర్సీపట్నం, జనవరి 11, ప్రభాతవార్త**

నర్సీపట్నం విద్యాశాఖలో జరుగుతున్న అక్రమాలు, అధికారుల నిర్లక్ష్యంపై ముఖ్యమంత్రి కార్యాలయానికి (సీఎంఓ) ఫిర్యాదు అందింది. నర్సీపట్నం ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్న భోజన పథకం అమలులో తీవ్రమైన లోపాలు ఉన్నాయని, వీటిపై జిల్లా విద్యాశాఖాధికారి (డి ఈ ఓ) అప్పారావు నాయుడుకు పలుమార్లు ఫిర్యాదు చేసినా పట్టించుకోలేదన్న ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. గత మూడు నెలలుగా మధ్యాహ్న భోజన పథకం నిర్వహణపై స్థానికులు, విద్యార్థుల తల్లిదండ్రులు మొరపెట్టుకుంటున్నా అధికారులు స్పందించలేదు. ఇటీవల ఈ వ్యవహారం పత్రికల్లో రావడంతో, ఉన్నతాధికారుల నుండి ఒత్తిడి పెరుగుతుందన్న భయంతో ఇప్పుడు విచారణ పేరుతో అధికారులు హడావుడి చేస్తున్నట్లు విమర్శలు వస్తున్నాయి. తమకేమీ తెలియనట్లు నటిస్తూ కాలయాపన చేస్తున్నారని బాధితులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈ వ్యవహారంలో స్థానిక మండల విద్యాశాఖాధికారి (ఎం ఈ ఓ) పాత్రపై కూడా ఫిర్యాదులో పేర్కొన్నారు. సదరు ఎంఈఓ గత ఎనిమిదేళ్లుగా ఇదే ప్రాంతంలో పాతుకుపోయారని, ఆయన ఒక రాజకీయ పార్టీకి అనుబంధంగా వ్యవహరిస్తున్నారని సమాచారం. గత ఎన్నికల్లో ఆయన సతీమణి వైఎస్సార్‌సీపీ తరఫున పోటీ చేసిన విషయాన్ని కూడా ఫిర్యాదులో ప్రస్తావించినట్లు తెలుస్తోంది. రాజకీయ అండదండలతోనే నిబంధనలకు విరుద్ధంగా ఇక్కడే కొనసాగుతున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. సమస్యను పరిష్కరించమని అడిగితే డీఈఓ అప్పారావు నాయుడు బాధ్యతారహితంగా సమాధానం ఇస్తున్నారని ఫిర్యాదుదారులు పేర్కొన్నారు. మీకు కావాలంటే నన్ను బదిలీ చేయించుకోండి" అంటూ ఆయన చేసిన వ్యాఖ్యలు అధికారుల అహంకారానికి నిదర్శనమని ప్రజలు మండిపడుతున్నారు. ఉన్నతాధికారుల అండ చూసుకునే ఆయన ఇటువంటి వ్యాఖ్యలు చేస్తున్నారని భావిస్తూ, సమగ్ర విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని సీఎంవోను కోరినట్లు తెలుస్తుంది.



విశాఖపట్నం
అనకాపల్లి
అల్లూరి సీతారామరాజు
వార్త 26

## గుజరాత్ స్టీల్ ప్లాంట్‌ను సందర్శించిన అధికారులు, ప్రజా ప్రతినిధులు బృందం

**నక్కపల్లి, ప్రభాతవార్త**






మండలంలోని మన ప్రాంతంలో ఆర్సిఎల్ మిట్టల్ స్టీల్ ప్లాంట్ నిర్మిస్తున్న నేపథ్యంలో ప్లాంట్ కి సంబంధించిన పలువురు ఇంజనీర్ల పర్యవేక్షణలో మండలానికి చెందిన కొంతమంది ప్రజా ప్రతినిధులు జిల్లాకు సంబంధించిన పలువురు అధికారులను గుజరాత్‌లో ఉన్న స్టీల్ ప్లాంట్ పరిశీలనకు వెళ్లారు. హోం మంత్రి వంగలపూడి అనిత, జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్ సారథ్యంలో గుజరాత్ స్టీల్ ప్లాంట్ ను సందర్శించారు. అక్కడున్న ఇంజనీర్లు స్టీల్ ప్లాంట్ లో ఉన్న వివిధ విభాగాలను అక్కడికి వెళ్లిన స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ అనిత, తహసీల్దార్ ఆర్. నరసింహమూర్తి ల పర్యవేక్షణలో టిడిపి మండల అధ్యక్షులు గింజల లక్ష్మణరావు, సర్పంచులు కాళ్ల శ్రీనివాస్, తల్లా భార్గవ్ ,తల్లా రోహిణి, శంకర్రావు ,సురకాసు పెద్ద గోవిందరావులు క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ సందర్భంగా లక్ష్మణరావు మాట్లాడుతూ రాష్ట్ర హోంమంత్రి అనిత ముందు చూపుతో ఇటువంటి అవకాశాలు కల్పించడం ఎంతో సంతోషం కలిగించిందని సంతోషం వ్యక్తం చేశారు.

## విశాఖ పోలీసుల పనితీరును ప్రశంసించిన సీఎం చంద్రబాబు

- *పోలీసుల అదుపులో మహిళపై దాడి కేసు నిందితుడు*
- *మానసిక స్థితి సరిగ్గా లేదని ప్రాథమికంగా నిర్ధారస్పష్టమైన ఆధారాలు లేకున్నా కేసు ఛేదించిన పోలీసులు*
- *విశాఖ బ్రాండ్ ఇమేజ్ దెబ్బతీస్తే సహించేది లేదన్న సీఎం*

**విశాఖ క్రైమ్, ప్రభాతవార్త**




విశాఖపట్నంలో ఓ మహిళపై జరిగిన దాడి వెనుక వాస్తవాలను ఛేదించి, నిందితుణ్ని అదుపులోకి తీసుకున్న విశాఖ నగర పోలీసులను ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అభినందించారు. రెండు రోజుల క్రితం విశాఖలో విజయదుర్గ అనే మహిళను జగదాంబ సెంటర్‌లో ఓ వ్యక్తి దాడి చేసి, దుర్భాషలాడినట్టు ఆమె సోషల్ మీడియాలో పోస్ట్ చేసిన అనంతరం పోలీసులకు సమాచారం అందించారు. దీనిపై తక్షణమే స్పందించిన పోలీసులు... ఈ ఘటనకు కారణమైన వ్యక్తిని వెంటనే అదుపులోకి తీసుకున్నారు. అయితే అతని మానసిక పరిస్థితి బాగోలేదని ప్రాథమిక విచారణలో తేలింది. సంఘటన సమాచారం అందిన వెంటనే పోలీసులు స్పందించి, వ్యక్తిని అదుపులోకి తీసుకోవడం, నిందితుడి గుర్తింపు వివరాలు తెలియకపోయినా, కేసును ఛేదించడంపై బాధిత మహిళ సంతృప్తి వ్యక్తం చేశారు. సమాచారం అందిన వెంటనే పోలీసులు స్పందించారని చెప్పారు. సదరు మహిళ స్వయంగా పోలీస్ స్టేషన్‌కు వచ్చి, ఆ వ్యక్తి మానసిక అనారోగ్యంతో బాధపడుతున్నారని నిర్ధారించుకున్నారు. అతన్ని మానసిక ఆసుపత్రిలో చేర్పించాలని కోరారు. అలాగే నిందితుడిపై చట్టపరమైన చర్యలు తీసుకోవద్దని బాధితురాలు విజ్ఞప్తి చేశారు. విశాఖలో శాంతిభద్రతలు అద్భుతంగా ఉన్నాయనేందుకు ఇది నిదర్శనమని ముఖ్యమంత్రి చంద్రబాబు పోలీసుల పనితీరును ప్రశంసించారు. ఆంధ్రప్రదేశ్ పోలీస్ శాఖ ప్రజల భద్రతకు కట్టుబడి పనిచేస్తోందన్నారు. మహిళలకు రక్షణ విషయంలో దేశంలోనే విశాఖ మొదటి స్థానంలో ఉందని, భవిష్యత్‌లోనూ ఎటువంటి ఘటనలు తలెత్తకుండా అప్రమత్తంగా ఉండాలని పోలీస్ ఉన్నతాధికారులకు సీఎం సూచించారు. ఇదే సమయంలో ఇలాంటి ఘటనలపై రాజకీయం చేస్తూ, ప్రభుత్వంపై బురద జల్లాలని ప్రయత్నించేవారిపై చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. విశాఖ బ్రాండ్ ఇమేజ్ దెబ్బతీస్తే సహించేది లేదని స్పష్టం చేశారు.

## పేకాట స్థావరంపై టాస్క్ ఫోర్స్ దాడి

*- పది మంది అరెస్ట్ - రూ.1.35 లక్షల నగదు స్వాధీనం*

**విశాఖ క్రైమ్, ప్రభాతవార్త**



ఫోర్త్ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని రైల్వే న్యూ కాలనీ ప్రాంతంలో ఓ ఇంట్లో పేకాట నిర్వహిస్తున్నారనే సమాచారం మేరకు టాస్క్ ఫోర్స్ పోలీసులు ఆదివారం రాత్రి దాడి నిర్వహించారు. టాస్క్ ఫోర్స్ సీఐ భాస్కరరావు నేతృత్వంలోని బృందం ఆ ఇంటిపై ఆకస్మికంగా దాడి చేయగా, అక్కడ పేకాట ఆడుతున్న పది మంది పేకాటరాయుళ్లను అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుంచి రూ.1,35,850 నగదును పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. అనంతరం నిందితులను, స్వాధీనం చేసుకున్న నగదును తదుపరి విచారణ నిమిత్తం ఫోర్త్ టౌన్ పోలీసులకు అప్పగించారు. ఈ ఘటనపై ఫోర్త్ టౌన్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.





# సంక్రాంతి వేళ.. ఊరెలా వెళ్లాలి..?

**- కిక్కిరిసిన బస్సులు, రైళ్లుకిటకిటలాడుతున్న రైల్వే స్టేషన్, ఆర్టీసీ బస్ కాంప్లెక్స్**

**ప్రభాతవార్త, విశాఖపట్నం**

సంక్రాంతి పండగ వేళ బస్సులు, రైళ్ల కిక్కిరిసిపోతున్నాయి. పట్నం నుంచి పల్లెకు పోవాలనుకున్నా.. బస్సులు, రైళ్లకు టికెట్లు దొరక్క నానా తిప్పులు పడుతున్నారు. రైల్వే స్టేషన్లోనూ, బస్సు స్టేషన్లోనూ.. చూస్తే.. ఇబ్బందులు ఎంత అధికంగా ఉన్నాయో స్పష్టం అవుతుంది. ఖిజరగండి.. జరగండి.. అంటూ ఒకరు.. నా సీటెక్కెడ.. నాకు రిజర్వేషన్ ఉంది అంటూ మరొకరు.. అయితే ఏంటి.. నాది లోవర్ బెర్త్. మరి అలాంటప్పుడు ముందుగా రావచ్చు కదా.. అనే వారు మరొకరు. ఇలా.. రైల్వే స్టేషన్లోనూ.. బస్సు స్టేషన్ లోనూ దర్శనమిస్తున్నాయి. ఇదీ రెండ్రోజులు ఆర్టీసీ బస్సులు, రైల్వే స్టేషన్లో వినిపిస్తున్న మాటలు. పెద్ద పండగకు ఊరెళ్లామని పిల్లా, పాపలతో బయల్దేరితే ఏవీ ఖాళీ లేవే. రద్దీ పుణ్యమా అని ప్రైవేట్ ట్రావెల్స్ అందినకాడికి దోచుకుంటున్నాయి. హైదరాబాద్ నుంచి వైజాగ్కు కనీసం రూ.3వేల టిక్కెట్. అదీ ముందస్తు రిజర్వేషన్తో. విమాన ధరలు ఆకాశాన్నంటుతున్నాయి. ఒక్కో టిక్కెట్ మినిమం రూ.7వేల వరకు ఉంటోంది. మరి అలాంటప్పుడు ప్రజా రవాణా వ్యవస్థే మేలనకుంటూ సొంతూళ్లకు వెళ్తున్నారు. మొత్తానికి సంక్రాంతి పుణ్యమా అని అటు బస్సులు, ఇటు రైళ్లూ రెండూ ఖాళీల్లేవు. దీంతో చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. రెచ్చిపోతున్న దొంగలు.. సంక్రాంతి వేళ.. కిక్కిరిసిపోతున్న బస్సులు, రైళ్లతో దొంగలు రెచ్చిపోతున్నారు. ఒక మహిళ మెడలో ఏడు తులాల బంగారం దోచుకుపోయారు. మరో మహిళ హ్యాండ్ బ్యాగ్ తస్కరించేశారు. బాధితులు పోలీసుల్ని ఆశ్రయించారు. టూటౌన్ పోలీసులు రంగంలోకి దిగి దర్యాప్తు చేపట్టారు. ఇదిలా ఉంటే ఉచిత బస్సు ప్రయాణం కారణంగా మహిళా మణులు బస్సుల కోసం వేచి చూస్తున్నారు. ఫ్రీ టిక్కెట్ కావడంతో ఆర్టీసీ అధికారులు కూడా ఆ బస్సులు తగ్గించేసి ప్రత్యేక బస్సుల్ని వేసేశారు. అంతేకాకుండా తెల్లారి నుంచి 9వరకు అధికంగా అల్ట్రా డీలక్స్ బస్సుల్ని రంగంలోకి దించారు. ఆ బస్సుల్లో ఫ్రీ టిక్కెట్ ఉండదు. మరో వైపు ఆర్టీసీ సిబ్బందిపైనా దాడులకు తెగబడుతున్నారు.

# సేవ కోసం శాశ్వత నిధి..

- ***పేదల కోసరవంద మందికి నెలకు రెండు వేల్లు***
- ***స్పీకర్ అయ్యన్నఅనవసర ఖర్చులు తగ్గించుకుని సేవా కార్యక్రమాలకు వినియోగిద్దాం***
- ***నాలాంటి వంద మందితో కమిటీ వేస్తే, నేనూ సభ్యుడిగా ఉంటా..***



**నర్సీపట్నం, జనవరి 11, ప్రభాతవార్త:**

పుట్టినరోజులు, ఇతర వేడుకల పేరిట లక్షల రూపాయలు వృథాగా ఖర్చు చేసే బదులు, అదే మొత్తంతో పేదలకు అండగా నిలిచేలా ఒక శాశ్వత నిధిని ఏర్పాటు చేయాలని ఏపీ అసెంబ్లీ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు పిలుపునిచ్చారు. నర్సీపట్నంలో వినాయక గ్రూప్స్ ఫ్యామిలీస్ ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన సంక్రాంతి సేవా కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. వికలాంగులు, నిరుపేదలకు నిత్యావసర సరుకుల కిట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా స్పీకర్ అయ్యన్నపాత్రుడు మాట్లాడుతూ వినాయక గ్రూప్స్ సభ్యులు గత నాలుగేళ్లుగా సంక్రాంతి పర్వదినాన వికలాంగులకు సహాయం చేయడం అభినందనీయమన్నారు. కేవలం 50 మందితో మొదలైన ఈ యజ్ఞం, నేడు 250 కుటుంబాలకు ఆసరాగా నిలవడం గొప్ప విషయమని కొనియాడారు. కరోనా కష్టకాలంలోనూ వీరు చేసిన సేవలను ఆయన గుర్తుచేశారు. సేవా కార్యక్రమాలను మరింత విస్తృతం చేసేందుకు స్పీకర్ ఒక కీలక ప్రతిపాదనను తెరపైకి తెచ్చారు. "పట్టణంలో సేవా దృక్పథం ఉన్న ఒక వంద మందితో ఒక కమిటీని ఏర్పాటు చేయండి. అందులో నేను కూడా ఒక సభ్యుడిగా ఉంటాను. ఒక్కో సభ్యుడు నెలకు రూ. 2,000 చొప్పున విరాళం ఇద్దాం. నెలకు రూ. 2 లక్షలు, ఏడాదికి రూ. 24 లక్షల నిధి సమకూరుతుంది. ఈ నిధి ద్వారా పేద విద్యార్థుల చదువులకు, ఆపదలో ఉన్నవారికి వైద్య ఖర్చులకు, ఆసుపత్రి అవసరాలకు సహాయం చేయవచ్చు" అని అయ్యన్నపాత్రుడు సూచించారు. బలవంతం లేకుండా, స్వచ్ఛందంగా ముందుకొచ్చే దాతలతో ఈ బృహత్తర కార్యక్రమాన్ని చేపట్టాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సుమారు 250 మంది వికలాంగులు, వృద్ధులకు 25 రకాల వస్తువులతో కూడిన నిత్యావసరాల కిట్లను స్పీకర్ చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ గవిరెడ్డి వెంకటరమణ, కోపరేటివ్ బ్యాంక్ చైర్మన్ కృష్ణ, దుర్గమ్మ గుడి చైర్మన్ జంపన నాగేంద్ర రాజు, బంగారు రాజు,సంపత్ వినాయక గుడి ధర్మకర్తలు మామిడి రామకృష్ణ, మామిడి వెంకటరమణ, మామిడి భాస్కర్ రావు, మామిడి తాతాజీ ధంగేటీసత్యనారాయణమూర్తి దంగేటి వెంకటేశ్వరరావు, రాజ్ కుమార్, ఆర్యవైశ్య సంఘం ప్రముఖులు, టిడిపి నాయకులు, జనసేన నాయకులు, వినాయక గ్రూప్ సభ్యులు, ఇతర దాతలు పాల్గొన్నారు.








**దక్షిణంలో ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ ఆధ్వర్యంలో**

# అంబరాన్నంటిన సంక్రాంతి సంబరాలు

- *ముగ్గులు పోటీల్లో ఉత్సాహంగా పాల్గొన్న మహిళలు*
- *ముగ్గుల పోటీలకు తరలివచ్చిన మహిళలు*
- *విజేతలకు బహుమతులు అందజేసిన విశాఖ సీపీ శంఖబ్రత బాగ్చి*

**ప్రభాతవార్త విశాఖపట్నం**

సంక్రాంతి సంబరాల్లో భాగంగా శ్రీదేవి ఛారిటబుల్ ట్రస్ట్ , దక్షిణ నియోజకవర్గం శాసనసభ్యులు వంశీ కృష్ణ శ్రీనివాస్ సంయుక్త ఆధ్వర్యంలో వన్ టౌన్, టౌన్ కొత్తరోడ్డులో ఆదివారం నిర్వహించిన ముగ్గులు పోటీకి విశేష స్పందన లభించింది. పెద్ద ఎత్తున మహిళలు ఈ ముగ్గులు పోటీలో పాల్గొనడంతో ఈ ప్రాంతం పండగ వాతావరణం తలపించింది. టౌన్ కొత్త రోడ్ నుంచి వన్ టౌన్ వరకు సందడి వాతావరణం లో మహిళలు ఉత్సాహంగా ముగ్గుల పోటీలో పాల్గొని, రకరకాల ముగ్గులు వేస్తూ.. రంగులు పల్లె వాతావరణం తలపించారు. మధ్యాహ్నం నుంచి ఈ ప్రాంతమంతా కళకళలాడుతూ సందడిగా కనిపించింది. దాదాపు 700 మంది మహిళలు పాల్గొన్న ఈ ముగ్గులు పోటీలో ఆదివారం మధ్యాహ్నం నుంచి మహిళలు పెద్ద ఎత్తున వేదిక వద్దకు చేరుకున్నారు. దక్షిణ నియోజక వర్గం ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్, ముగ్గులపోటీని ప్రారంభించి అందరికీ సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ పోటీల్లో విజేతలకు విజేతలకు నగర పోలీసు కమిషనర్ బాగ్చీ నగదు బహుమతులు ప్రకటించి, అందజేశారు. మొదటి బహుమతి 50,000, రెండవ బహుమతి 30,000, మూడవ బహుమతి 20,000, నాల్గో బహుమతి 10,000, ఐదో బహుమతి 5.000 చొప్పున అందజేశారు. ముగ్గుల పోటీలో పాల్గొన్న ప్రతి ఆడపడుచుకి వంశీకృష్ణ చేతుల మీదుగా వస్త్రాలు అంద జేశారు. సాంస్కృతిక కార్యక్రమాలు,డూడూ బసవన్న, వివిధ పల్లె నృత్యాలు, కోలాటం, హరిదాసు కీర్తనలు అలరించాయి. కార్యక్రమంలో వివిధ నియోజకవర్గాల ఇంచార్జిలు, స్టేట్ డైరెక్టర్ లు, కార్పొరేటర్‌లు, వివిధ హోదాల్లో ఉన్న కూటమి శ్రేణులు, వార్డు అధ్యక్షులు,వీరమహిళలు పాల్గొన్నారు.

ong-8_ong-8.qxd 1/12/2026 12:32 AM Page 1



## భారతదేశ అభివృద్ధికి గుడిలోవ విజ్ఞాన విహార లాంటి పాఠశాలలు దోహదపడతాయి

- రాష్ట్ర మంత్రి కొండపల్లి శ్రీనివాస్

**ఆనందపురం, జనవరి 11, ప్రభాతవార్త:**



భారతదేశ అభివృద్ధికి విజ్ఞాన్ విహార్ లాంటి పాఠశాలలు ఎంతగానో దోహద పడతాయని రాష్ట్ర మంత్రి కొండపల్లి శ్రీనివాస్ చెప్పారు. ఆదివారం పాఠశాల వార్షికోత్సవ సభకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతదేశానికి భవిష్యత్తు నాయకులను అందించే దిశగా ఇక్కడ బోధన జరుగుతోందని అభినందించారు. పాఠశాల విద్యార్థుల ధైర్య సాహసాలు వారిలో సంపూర్ణ వికాసం కలిగించి భవిష్యత్తుకు దిక్సూచిగా కనిపిస్తున్నాయన్నారు. ప్రపంచ దేశాలలో భారతదేశాన్ని ప్రథమ స్థానంలో నిలపడానికి ప్రధానమంత్రి మోదీ, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కృషి చేస్తున్నారని అలాంటి వారికి మంచి పౌరులను అందించే దిశగా పాఠశాలలో విద్యాబోధన ఉండాలన్నారు. గుడిలోవ విజ్ఞాన విహార్ లో తొమ్మిదో తరగతిలో చేరడానికి ప్రయత్నించగా సీటు లభించలేదన్నారు. అయితే తన సోదరుడు విజ్ఞాన విహార్ లోనే చదివి మంచి వైద్యుడిగా ఉన్నత స్థాయిలో ఉన్నారని గుర్తు చేశారు. ఇక్కడ చదివిన విద్యార్థులు దేశంలో అన్ని రంగాలలోనూ రాణిస్తున్నారని మంచి నాయకత్వ లక్షణాలతో రాణిస్తున్నారు అంటే వారికి పాఠశాలలో లభించిన ఉత్తమ శిక్షణ ద్వారేనని చెప్పారు. పాఠశాల పూర్వ విద్యార్థి భువనేశ్వర్ సిజిఎస్టి జాయింట్ కమిషనర్ డి కళ్యాణ చక్రవర్తి మాట్లాడుతూ ఇక్కడ నేర్చుకున్న మంచి విద్యాబుద్ధుల వలనే ఈ రోజు తాను ఉన్నత స్థాయికి చేరుకోగలిగానని చెప్పారు. ఈ కార్యక్రమంలో విద్యా భారతి స్టేట్ ఆర్గనైజింగ్ సెక్రటరీ కన్నా భాస్కర్, పూర్వ విద్యార్థుల సంఘం ప్రతినిధి నితీష్, ప్రిన్సిపాల్ ఎన్ సాయి బ్రహ్మాజీ, పూర్వ విద్యార్థుల సంఘం కార్యదర్శి రవికుమార్ పాల్గొన్నారు.

## ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శిగా జీటీవీ సుదర్శన్ పట్నాయక్

**ఆనందపురం, జనవరి 11, ప్రభాతవార్త:**



ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శిగా జీటీవీ సుదర్శన్ పట్నాయక్ ఎన్నికయ్యారు. ఈయన స్వగ్రామం ఆనందపురం కాగా ప్రస్తుతం కొమ్మాది పాఠశాలలో హెచ్ఎం గా పనిచేస్తున్నారు. సంఘం రాష్ట్ర అధ్యక్షులు సవనన్నగారి బాలాజీ ఈ మేరకు నియామక పత్రాన్ని ఆదివారం అందజేశారు. జిల్లా అధ్యక్షులు అవనాపు అరుణ్ కుమార్ అధ్యక్షతన జరిగిన ఉమ్మడి జిల్లా సమావేశంలో ప్రధాన కార్యదర్శిగా సుదర్శన్ పట్నాయక్ ను ఏకగ్రీవంగా ఎన్నుకొన్నారు. ఆయనను రాష్ట్ర అదనపు ప్రధాన కార్యదర్శి చిన్న చిరంజీవి పర్యవేక్ష కార్యదర్శి ఎం పి శ్రీనివాస్ గోపినాథ్ కరుణ కుమార్ శంకర్ అప్పారావు అప్పలరాజు గుప్తా ఫణికుమార్ అభినందించారు.

## భాజపాలో కష్టానికి గుర్తింపు - కేఎన్ఆర్

**గాజువాక,జనవరి 11,ప్రభాతవార్త**



భారతీయ జనతా పార్టీలో నిబద్ధతతో పనిచేసే వారికి తప్పకుండా గుర్తింపు లభిస్తుందని రాష్ట్ర మీడియా ప్యానలిస్ట్, గాజువాక బీజేపీ కన్వీనర్ కరణంరెడ్డి నరసింగరావు (కేఎన్ఆర్) అన్నారు. గాజువాక పాతకర్నవానిపాలెంలోని భాజపా కార్యాలయంలో మహిళా మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు జలకర్ల భువనేశ్వరి ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన అభినందన సభలో ఇటీవల విశాఖ జీవీఎంసీ జిల్లా విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యురాలిగా నామినేషన్ పొందిన భాజపా ఉత్తరాంధ్ర ఇంచార్జి కట్టా పద్మను సాలువాతో సత్కరించి పూలమాలలు వేసి అభినందించారు. ఈ సందర్భంగా కేఎన్ఆర్ మాట్లాడుతూ ఈ బాధ్యత ద్వారా కట్టా పద్మ మరింత మంది ప్రజలకు సేవ చేయాలని ఆకాంక్షించారు. కట్టా పద్మ మాట్లాడుతూ తనకు నామినేటెడ్ పదవి కల్పించిన రాష్ట్ర అధ్యక్షులు పీవీఎన్ మాధవ్‌కు, జిల్లా అధ్యక్షుడు పరశురాం రాజుకు, నియోజకవర్గ ఇంచార్జి కేఎన్ఆర్ కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు భాజపా నాయకులు, మహిళా మోర్చా నేతలు పాల్గొన్నారు.

## గుడ్ న్యూస్ చర్చ్ సిల్వర్ జూబ్లీ వేడుకల్లో ఎమ్మెల్యే గణబాబు

**గాజువాక,జనవరి 11,ప్రభాతవార్త**



జీవీఎంసీ 60వ వార్డు ఇందిరా కాలనీలోని గుడ్ న్యూస్ చర్చ్ 25వ వార్షికోత్సవ సిల్వర్ జూబ్లీ వేడుకలు ఆదివారం ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర ప్రభుత్వ విప్, పశ్చిమ శాసనసభ్యులు గణబాబు హాజరై వేడుకలను జ్యోతి ప్రజ్వలనతో ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సేవా భావంతో సమాజ అభివృద్ధికి కృషి చేసే సంస్థలు ప్రశంసనీయం అని అన్నారు. మత సామరస్యాన్ని కాపాడుతూ ప్రజల సంక్షేమానికి ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో చర్చ్ నిర్వాహకులు, స్థానిక నాయకులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఆకట్టుకున్న శ్రీకృష్ణ అర్పణం నాట్యప్రదర్శన

**ఆనందపురం, జనవరి 11, ప్రభాతవార్త:**



గంభీరంలోని హరే కృష్ణ వైకుంఠం మందిరంలో ఆదివారం నిర్వహించిన శ్రీకృష్ణ అర్పణం నాట్యప్రదర్శన ఆకట్టుకుంది. హరే కృష్ణ మూవ్ మెంట్ ఆధ్వర్యంలో హరే కృష్ణ వైకుంఠంలో శ్రీ శ్రీ రాధా మదన మోహన్ మందిరంలో ఆదివారం చిన్నారులు అద్భుతమైన నాట్య ప్రదర్శన చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న కళాకారులను హరేకృష్ణ మూవ్ మెంట్ అధ్యక్షుడు డాక్టర్ నిమ్మించిన భక్త దాస అభినందించారు. శ్రీ కృష్ణ అర్పణ అనే ఈ ప్రత్యేక కార్యక్రమం ద్వారా భక్తి కళాకారుల కళ సంగీతం, నృత్యం లేదా సాంప్రదాయ కళారూపాలను శ్రీ కృష్ణుడికి హృదయపూర్వక సమర్పించుకోవడానికి ఒక వేదిక అని చెప్పారు. భక్తిలో పాతుకుపోయిన సాంస్కృతిక వ్యక్తీకరణ ద్వారా భారతదేశ ఆధ్యాత్మిక వారసత్వాన్ని ప్రోత్సహించడానికి ఇది రూపొందించబడిందన్నారు. భక్తి ఎక్కడ వేడుకగా మారుతుందో – కళ ద్వారా భక్తి యొక్క సాంస్కృతిక సమర్పణకు కలిగిన కళాకారులు శ్రీ కృష్ణ భగవానుని సేవించడానికి 9542511108 ఫోన్ నంబర్లో సంప్రదించాలని కోరారు.

## వెల్లంకిలో స్వామి వివేకానంద జయంతి వేడుక

**ఆనందపురం, జనవరి 11, ప్రభాతవార్త:**



ఆనందపురం మండలంలోని వెల్లంకిలోని బిజెపి కార్యాలయంలో స్వామి వివేకానంద 163వ జయంతిని నిర్వహించారు. మండల అధ్యక్షులు పిల్లా విజయ, బిజెపి రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ ఉప్పాడ అప్పారావు, బిజెపి కిసాన్ మోర్చా మాజీ జిల్లా అధ్యక్షులు పి.వి.వి. ప్రసాదరావు పట్నాయక్, మాజీ మండల అధ్యక్షులు మీసాల రాము నాయుడు వివేకానంద చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు నూతనంగా నియమకమైన జిల్లా పదాధికారులు ఓబీసీజిల్లా ఉపాధ్యక్షుడు పల్లి పిల్లి వెంకట్ (వర్షం వెంకట్), కిసాన్ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి, డి.పి.జె.వెంకట రత్నం, కిసాన్ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు రెడ్డి గోవిందరావు, మహిళా మోర్చా జిల్లా ట్రెజర్ మాదబత్తుల బుజ్జిని ఘనంగా సత్కరించారు.

## క్రీడల్లో రాణిస్తే ఉజ్వల భవిష్యత్తు సీఐ సిహెచ్ వాసు నాయుడు

**ఆనందపురం, జనవరి 11, ప్రభాతవార్త:**



క్రీడల్లో రాణిస్తే ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని సీఐ సిహెచ్ వాసు నాయుడు అన్నారు. ఆదివారం మండలంలోని గొట్టిపల్లి శ్రీ సీతారామ తీర్థ మహోత్సవాన్ని పురస్కరించుకొని ఏర్పాటు చేసిన క్రికెట్ టోర్నమెంట్ ను ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యతో పాటు క్రీడల్లో రాణించిన వారికి ఉద్యోగ అవకాశాలు మెండుగా ఉంటాయన్నారు. క్రీడల వలన మానసిక ఉల్లాసంతో పాటు శారీర దారుఢ్యం మెరుగుపడుతుందని చెప్పారు. యువత చెడు వ్యసనాలకు లోనవకుండా సన్మార్గంలో నడవాలి అన్నారు. యువత ఒక లక్ష్యాన్ని ఏర్పరచుకొని సాధనకు నిరంతరం శ్రమించాలన్నారు. అనంతరం ఆయన బ్యాటింగ్ చేసి క్రీడలను ప్రారంభించారు. ఈకార్యక్రమంలో జిపిఎల్ ఫౌండర్ ఎద్దు వీరస్వామి మాజీ సర్పంచ్ కోరాడ వెంకట నరసింహానాయుడు ( వెంకట్రావు ), శ్రీ సత్యసాయి ఆదర్శ గ్రామం కోఆర్డినేటర్ డబ్బీరు విజయ్ కుమార్, ఫిజికల్ డైరెక్టర్లు బుత్తల సత్యం, బుత్తలరాము, కంది సత్తిబాబు, కేశ నాగేశ్వరరావు పాల్గొన్నారు.

## తునివలస గ్రామంలో నిరుపయోగంగా ఉన్న పంచాయతీ భవనం

**పద్మనాభం, జనవరి 11, ప్రభాతవార్త**



మండలంలో తునివలస గ్రామంలో లక్షలాది రూపాయలతో నిర్మించిన పంచాయతీ భవనం ఆలనా పాలనా లేక నిరుపయోగంగా పడిఉంది. సుమారు పది సంవత్సరాల క్రితం నిర్మించిన ఈ పంచాయతీ భవనం చెక్కుచెదరలేదు. అయితే గత ప్రభుత్వం ఈ భవనం ముందు బాగంన గ్రామ సచివాలయంను నిర్మించడంతో పాత పంచాయతీ భవనంను పట్టించుకొనే నాధులే కరవయ్యారు. దీంతో ఈ భవనం లక్ష్యం నెరవేరలేదు. ఈ భవనంను అధికారులు, పాలకులు మర్చిపోయారని గ్రామ ప్రజలు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా జిల్లా ఉన్నత అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి ఈ పాత పంచాయతీ భవనంను వినియోగంలోకి తీసుకురావాలని ప్రజలు కోరుతున్నారు.

## కుంతీమాధవస్వామి ఆలయంలో ఘనంగా కూడారి ఉత్సవం

**పద్మనాభం, జనవరి 11, ప్రభాతవార్త**



అనంతుని గిరి దిగువన వేంచేసియున్న కుంతీమాధవస్వామి ఆలయంలో ధనుర్మాస ఉత్సవాలలో భాగంగా ఆదివారం భక్తుల సహకారంతో కూడారి ఉత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారి, అమ్మవారి బేడా ఉత్సవంను నిర్వహించారు. అనంతరం గోదాదేవి అమ్మవారికి అర్చకులు సీతారామాంజనేయస్వామి, పవనకుమార్ అభిషేకాలు నిర్వహించారు. ఈనెల 14 వతేదీన జరగనున్న గోదాదేవి,రంగనాయికస్వామి కళ్యాణంలో భాగంగా అమ్మవారికి బుగ్గపై పెళ్లిచుక్క పెట్టి పెళ్లి కూతురిని చేసారు. అనంతరం మట్టిపాత్రలలో పరమన్నం వండి అమ్మవారికి ప్రసాదం నివేదించారు. అలాగే అదే ప్రసాదంను మట్టిపాత్రలలో భక్తులకు అందజేసారు. ఈ కార్యక్రమంలో నాయకులు పాల్గొన్నారు.

## విజయవంతంగా బ్రాండిక్స్ వారి 146వ ఉచిత కంటి వైద్య శిబిరం

**విశాఖపట్నం, ప్రభాతవార్త**



చిన్నారులతో సహా అందరికీ కంటి చూపు సమస్యలపై అవగాహన గ్రామీణ ప్రజలు కంటి చూపు సమస్యలను అధిగమించాలనే లక్ష్యంతో బ్రాండిక్స్ ఇండియా అపెరల్ సిటీ కార్పొరేట్ సామాజిక బాధ్యతా కార్యక్రమాల్లో భాగంగా ఇప్పటి వరకూ నిర్వహించిన 146 ఉచిత కంటి వైద్య శిబిరాల ద్వారా వేలాది మంది కంటి చూపు సమస్యలను అధిగమించగలిగారు. 146వ ఉచిత కంటి వైద్య శిబిరానికి 300 మందికి శంకర్ ఫౌండేషన్ ఆసుపత్రి వైద్యులు కంటి పరీక్షలు చేసారు. పరీక్షల అనంతరం కంటి అద్దాలు అవసరమైన 260 మందికి శిబిరం వద్ద కంటి అద్దాలు తయారు చేయించి అదే రోజున పంపిణీ చేసారు. 103మందికి కంటి సంరక్షణ కోసం మందులు ఇచ్చారు. శిబిరానికి హాజరైన చిన్నారులతో సహా అందరికి నిపుణులచే కంటి సమస్యలు, తీసుకోవలసిన జాగ్రత్తలపై అవగాహన కలిగించడం జరిగింది. శిబిరంలో నిర్వహించిన పరీక్షల్లో గుర్తించిన 30మందిని కేటరాక్ట్ ఇతర ఆపరేషన్లు కోసం బస్సుల్లో విశాఖలోని శంకర్ న్యూ ఫౌండేషన్ ఆసుపత్రికి తీసుకెళ్ళి శస్త్ర చికిత్సలు చేయించడం జరిగింది. శిబిరానికి వచ్చిన వారందరికీ మజ్జిగ, ఫలహారాలు, భోజనం సదుపాయం కల్పించడం జరిగింది.

## జర్నలిస్టులకు సంక్రాంతి కానుకలు కొత్త బెల్లం...

**అక్కయ్యపాలెం, జనవరి 11, ప్రభాతవార్త**



సంక్రాంతి పర్వదినాన్ని జర్నలిస్టులంతా ఆనందమయంగా జరుపుకోవాలని జాతీయ జర్నలిస్టుల సంఘం కార్యదర్శి, ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్టుల ఫెడరేషన్ రాష్ట్ర నాయకులు, డాక్ యార్డ్ కేటీబీ అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు గంట్ల శ్రీనుబాబు ఆకాంక్షించారు. పెద్ద పండుగ సందర్భంగా ఆదివారం అక్కయ్యపాలెంలోని ఒక ప్రయివేటు కార్యాలయంలో జర్నలిస్టులకు గంట్ల శ్రీనుబాబు చేతులు మీదుగా కానుకలు అందజేశారు. ప్రతీ ఏటా మాదిరిగానే ఈ ఏడాది కూడా ఒక్కొక్కరికి మూడు కేజీలు కొత్తబెల్లం, సింహాచలం అప్పన్న అలంకరణలతో కూడిన 2026 క్యాలెండర్, అలాగే ప్రత్యేక బహుమతులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా గంట్ల శ్రీనుబాబు మాట్లాడుతూ గత కొన్నేళ్లుగా తన సొంత నిధులతోనే ఆయా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. రసాయనాలు మిలితం కాని 1500 కేజీల బెల్లం పూజాది కార్యక్రమాలకు వినియోగించుకునే విధంగా జర్నలిస్టులకు అందజేస్తున్నామన్నారు. అలాగే సింహాద్రినాధుడు అలంకరణలతో కూడిన క్యాలెండర్ అందజేశామన్నారు. ,జర్నలిస్టుల సంక్షేమానికి కృషి జర్నలిస్టుల సంక్షేమానికి తమ వంతు కృషి చేయడం జరుగుతుందని గంట్ల శ్రీనుబాబు చెప్పారు.. జర్నలిస్టులకు అక్రిడేషన్లు.. ఇళ్ల స్థలాలు.. పెన్షన్ అమలుతో పాటు 11 డిమాండ్లతో ఇప్పటికే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు. ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ మంత్రి నారా లోకేష్ లకు వినతి పత్రాలు సమర్పించడం జరిగిందన్నారు.. అలాగే సంక్రాంతి తర్వాత మరోసారి ముఖ్యమంత్రిని కలిసి జర్నలిస్టు సమస్యలపై తమ యూనియన్ ద్వారా విన్నవించడం జరుగుతుందన్నారు.. పలు సమస్యలు పరిష్కారానికి తమ వంతు ప్రయత్నం చేస్తామన్నారు

## ఉత్సాహంగా సంక్రాంతి ముగ్గుల పోటీలు

**విశాఖపట్నం దక్షిణ, జనవరి 11, ప్రభాతవార్త**



విశాఖ దక్షిణ నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి, ఎన్టీఆర్ వైద్య సేవ చైర్మన్. సీతంరాజు సుధాకర్ ఆదివారం స్థానిక ఇందిరా ప్రియదర్శిని మున్సిపల్ స్టేడియంలో సంక్రాంతి సందర్భంగా నిర్వహించిన ముగ్గుల పోటీల కార్యక్రమంకు ముఖ్యఅతిదిగా హాజరయ్యారు. విశాఖ దక్షిణ నియోజకవర్గం మాజీ మహిళా అధ్యక్షురాలు కేదారి లక్ష్మీ దక్షిణ నియోజవర్గ తెలుగుదేశం పార్టీ మహిళా అధ్యక్షురాలు బహరా వెంకటరత్నం ఆధ్వర్యంలో ప్రతిష్టాత్మకంగా, ఉత్సాహంగా జరిగిన సంక్రాంతి సంబరాలు అంబరాన్నాంటాయి. 35 వ వార్డులోని మున్సిపల్ స్టేడియంలో సంక్రాంతి ముగ్గులు భోగి భోగభాగ్యములతో సంక్రాంతి ముగ్గులు, సాము గరిడి, కోలాటం ఆటలు వినోదాత్మకంగా జరిగాయి. సుమారు 200 మంది ఈ ముగ్గుల పోటీలో పాల్గొన్నారు. ప్రతి ఒక్కరికి సీతంరాజు సుధాకర్ ప్రోత్సాహక బహుమతులు అందజేశారు. మొదటి బహుమతి కింద 15000 రెండోవ బహుమతి గా 10000 మూడవ బహుమతి 5000 ప్రైస్ నాలుగవ బహుమతి బహుమతి 5000 ఐదవ బహుమతి 5000 రూపాయలు సీతంరాజు సుధాకర్ విజేతలకు అందజేశారు. ఈ కార్యక్రమంలో 35వ వార్డు కార్పొరేటర్ విల్లూరి భాస్కరరావు 35వ వార్డు టీడీపీ అధ్యక్షులు బుచ్చరామురెడ్డి, కార్పొరేటర్లు వీరారావు, నరసింహాచారి, కొండమ్మ, 29వ వార్డు టీడీపీ అధ్యక్షులు సతీష్, ఇతర నేతలు ఈ ముగ్గుల పోటీల్లో పాల్గొన్నారు.

## న్యాయం కోసం జిల్లా కలెక్టర్‌కు బాధితురాలు దేముడమ్మ వినతి

**గాజువాక,జనవరి 11,ప్రభాతవార్త**



ఆంధ్రప్రదేశ్ కూటమి ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా అమలుచేస్తున్న రైతు వారి పట్టా పాస్ పుస్తకాలు పంపిణీ రాష్ట్ర వ్యాప్తంగా ప్రతి గ్రామలలో కనుల పండగగా సాగుతుంది. ఇలాంటి కార్యక్రమంలో ప్రభుత్వానికి మచ్చ తెచ్చేలా కె కోటపాడు మండల అధికారి నిర్లక్ష్యం వెలుగులోకి వచ్చింది. వివరాల్లోకి వెళ్తే అనకాపల్లి జిల్లా కె కోటపాడు మండలం ఆనందపురం తాలూకా పొతనవలస అగ్రహారం ప్రాంతానికి చెందిన రొంగలి దేముడమ్మ భర్త (లేటు) అర్జున యొక్క పట్టాదారు పాస్ పుస్తకం పై సర్వే నెం. 64/3 లో 9 సెంట్లు గాను గత పట్టాదారు పాస్ పుస్తకంలో ఉన్నది, నేడు కొత్త కూటమి ప్రభుత్వంలో నూతన పట్టాదారు పాసుపుస్తకం పంపిణీ కార్యక్రమంలో తన యొక్క ఖాతా నెం. 370 లో ఆ భూమి యొక్క సర్వే నెం. 64/3 లో తనకు ఉన్న 9 సెంట్లు నమోదు కాలేదు. ఈ విషయం పై స్థానిక సచివాలయం, వి ఆర్ ఓ, మండల ఆర్ ఐ, మండల సర్వేర్, కె కోటపాడు మండల అధికారుల అడిగిన న్యాయం జరగలేదని ఈ విషయంపై జిల్లా కలెక్టర్ వెంటనే స్పందించి తనకు తగిన న్యాయం చేయవలసిందిగా జిల్లా కలెక్టర్ ను బాధితురాలు దేవుడమ్మ వేడుకుంది.

## సంక్రాంతి సందర్భంగా క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం

**గాజువాక,జనవరి 11,ప్రభాతవార్త**




జీవీఎంసీ 87 వార్డు పరిధిలో గల కణితి కళింగ యూత్ ఆధ్వర్యం లో సంక్రాంతి సందర్భంగా క్రికెట్ టోర్నమెంట్ ఏర్పాటు చేశారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వార్డు వైఎస్ఆర్సిపి నాయకులు పాల్గొని ఎస్ పి ఎల్ ప్రీమెన్ లీగ్ క్రికెట్ టోర్నమెంట్ ని ప్రారంభించారు. సుమారుగా 8 క్రికెట్ జట్టులు పాల్గొన్నాయి. ఈ కార్యక్రమంలో 87 వ వార్డు వైకాపా అధ్యక్షులు బొడ్డ గోవింద్, గ్రామ కమిటీ చైర్మన్ ప్రగడ శ్రీనివాస్, ముద్దపు దామోదర్, బొడ్డ సన్యాసి రావు దుగ్గపు దానప్పలు, బొడ్డ వెంకట సూరి, పూడి శ్రీనివాస్రావు, కె వి నారాయణ, గున్న రామారావు, బోండా గోవిందా రాజులు. తదితరులు పాల్గొన్నారు.

## బడ్జెట్ రెడీభారీగా గణాంకాలువచ్చే ఏడాది ఆదాయం రూ.1749.68 కోట్లు మూలధనపు జమలు రూ.2064.73 కోట్లు

**విశాఖపట్నం, ప్రభాతవార్త**

విశాఖపట్నం మహావిశాఖ నగరపాలక సంస్థ 202627 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన బడ్జెట్ సిద్ధం చేశారు. గతానికి బిన్నంగా వాస్తవ ఆదాయంతో ఈ బడ్జెట్ను రూపకల్పన చేశామని గతం కంటే కొన్ని పద్దులు తగ్గించామని అధికారులు చెబుతున్నారు. కాని జీవీఎంసీకి వివిధ విభాగాల నుంచి వచ్చే ఆదాయాన్ని రెట్టింపుగా చూపించారు. గతంలో ఎప్పుడూ కూడా రూ. 1749 కోట్లు ఆదాయం జీవీఎంసీకి లభించింది లేదు. 2007 నుంచి పరిశీలన జరిపితే గతంలో అన్ని విభాగాల ద్వారా సుమారు రూ.500 కోట్లు ఆదాయం లభించేది. క్రమేపీ ఇప్పుడు ఆ మొత్తం రూ.1200 కోట్లు వరకు చేరింది. అయితే జీవీఎంసీకి వివిధ విభాగాల ద్వారా లభించే ఆదాయంతో పాటు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుంచి అధిక మొత్తంలో గ్రాంట్లు ద్వారా నిధులు సమకూరు తాయని అంచనా వేశారు. సుమారు 13 పద్దుల కింద రూ.2064.73 కోట్లు ఆదాయం లభిస్తుందని అంచనా వేశారు. అలాగే జీవీఎంసీకి సొంతంగా అన్ని విభాగాల ద్వారా రూ. .1749.68 కోట్లు ఆదాయం లభిస్తుందని బడ్జెట్ పద్దులో చూపించారు.

## కేంద్ర మంత్రి హీరో సురేష్ గోపికి ఘన స్వాగతం



కేంద్ర పెట్రోలియం, పర్యాటక శాఖ మంత్రి మరియు మలయాళ సినీ సూపర్ స్టార్ సురేష్ గోపి శనివారం మధ్యాహ్నం మధ్యాహ్నం విశాఖపట్నం విమానాశ్రయానికి చేరుకున్నారు. ఆయనకు బిజేపి మాజీ యంపి జీవీఎల్ నరసింహారావు ఘణంగా స్వాగతం పలికారు. గాజువాక నుండి బిజేపి రాష్ట్ర మీడియా పేనలిస్ట్ డాక్టర్ కరణంరెడ్డి నరసింగరావు కూడా పాల్గొని కండువాతో సత్కరించారు. అనంతరం ఆయన రోడ్డు మార్గంలో విశాఖ బీచ్ రోడ్డులో జరిగిన లైట్ హౌస్ పెస్టివల్ కి, అనంతరం ఆంధ్రా యూనివర్సిటీ గ్రౌండ్స్ లో జీవీఎల్ నరసింహారావు ఆధ్వర్యంలో జరుగుతున్న ఆత్మనిర్భర్ భారత్ మహా సంక్రాంతి వేడుకల్లో పాల్గొన్నారని నరసింగరావు తెలిపారు.

## మాధవధార జర్నలిస్ట్ వెల్ఫేర్ అసోసియేషన్ క్యాలెండర్ ఆవిష్కరణ

**మాధవధార, జనవరి 11, ప్రభాతవార్త**



మాధవధార జర్నలిస్ట్ వెల్ఫేర్ అసోసియేషన్ క్యాలెండర్ ను బీజేపీ బీసీ నేత మూల వెంకట్రావు ఆదివారం ఆయన కార్యాలయంలో ఆవిష్కరించారు. ఇందులో భాగంగా మాధవధార జర్నలిస్ట్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు జర్నలిస్టుల సంక్షేమ కార్యక్రమాలను గురించి వివరించారు. స్థానికంగా ఉంటూ విలువలతో కూడిన జర్నలిజం చేస్తూ, ప్రజా సమస్యలను ప్రభుత్వ అధికారుల దృష్టికి తీసుకెళ్లడంలో మాధవధార జర్నలిస్టులు కీలక పాత్ర పోసిస్తున్నారని కొనియాడారు. పత్రికలు సమాజానికి అద్దం పడతాయని సమాజంలో జరిగే ప్రతి విషయాన్ని నిష్పక్షపాతంగా ప్రచురించి ప్రజలకు సమాచారం చేరావేయాలని సూచించారు. ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య వారధి పత్రికలని, ప్రభుత్వం ప్రవేశపెట్టే సంక్షేమ, అభివృద్ధి పథకాలు ప్రజలకు చేరవేయడంలో పత్రికల పాత్ర కీలకమని పేర్కొన్నారు. అనంతరం ఈస్ట్ కోస్ట్ రైల్వే శ్రామిక్ కాంగ్రెస్ యూనియన్ నాయకులు మూల మహేశ్వరరావు, టీడీపీ నాయకులు మూల రాము, క్రీడా సంఘాల నాయకులు కంచరాన సూర్యనారాయణ చేతులు మీదుగా అసోసియేషన్ సభ్యులు క్యాలెండరు ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా జర్నలిస్టు మిత్రులకు నూతన సంవత్సర, సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు.

## ఆర్టీసీ కాంప్లెక్స్‌లో చెలరేగిపోయిన దొంగలు

- బంగారు ఆభరణాలు, పుస్తెలతాడు చోరీ

**విశాఖ క్రైమ్ ప్రభాతవార్త**



నగరంలోని ఆర్టీసీ కాంప్లెక్స్ లో దొంగలు రెచ్చిపోయారు. సంక్రాంతి పండుగ నేపథ్యంలో ఊర్లకు వెళ్లే ప్రయాణికులే లక్ష్యంగా చేసుకొని చోరీలకు పాల్పడ్డారు. ఓ మహిళ వద్ద ఎనిమిది తులాల బంగారు ఆభరణాలు, మరో మహిళ వద్ద రెండు తులాల పుస్తెలతాడును ఎత్తుకెళ్లారు. విషయం తెలుసుకున్న టూటౌన్ క్రైం, సీసీఎస్ పోలీసులు రంగంలోకి దిగి సీసీ కెమెరాలు పరిశీలించడంతో పాటు, నిందితుల కోసం గాలిస్తున్నారు. వివరాల్లోకి వెళితే హైదరాబాద్ నగరానికి చెందిన మల్లికార్జునరావు ధనలక్ష్మి దంపతులు హైదరాబాదు నుంచి ఆదివారం ఉదయం విశాఖ రైల్వే స్టేషన్ కు చేరుకున్నారు. ఇక్కడ నుంచి శ్రీకాకుళం వెళ్ళుటకు ఆర్టీసీ కాంప్లెక్స్ కి వెళ్లారు. బస్సు ప్లాట్ఫారం వద్ద వెనుక నుంచి గుర్తుతెలియని వ్యక్తి వచ్చి ధనలక్ష్మి హ్యాండ్ బ్యాగులోని ఉన్న సుమారు 8 తులాలు బంగారు ఆభరణాలను ఎత్తుకెళ్లాడు. కాసేపటికి బస్సులోకి ప్రవేశించిన ఆమె హ్యాండ్ బ్యాగ్ జిప్పు తీసివుండాన్ని గమనించింది. అందులోని బంగారు ఆభరణాలు కనిపించకపోవడంతో హుటా హుటిన పోలీసులకు ఫిర్యాదు చేసింది. అలాగే సీతంపేట ప్రాంతానికి చెందిన కళావతి అనే మహిళ టెక్కలి వెళ్ళుటకు ఆర్టీసీ కాంప్లెక్స్ చేరుకుంది. టెక్కలి బస్సు ఎక్కిన ఆమె మద్దిలపాలెం చేరుకునేసరికి తన దగ్గర ఉండాల్సిన రెండు తులాల పుస్తెలతాడు కనిపించకపోవడంతో తిరిగి విశాఖ ఆర్టీసీ కాంప్లెక్స్ చేరుకొని పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఈ రెండు ఫిర్యాదులపై క్రైం పోలీసులు ప్రస్తుతం దర్యాప్తు చేస్తున్నారు.

## ప్రజల హక్కుల కోసం నిరంతరం పోరాడిన మహనీయుడు వడ్డే ఓబన్న

- నగర పోలీసు కమీషనర్ డా.శంఖబ్రత బాగ్చి
- వడ్డే ఓబన్న జయంతి సందర్భంగా ఘన నివాళులు

**విశాఖ క్రైమ్ ప్రభాతవార్త**



స్వాతంత్ర్య సమరయోధుడు, ధైర్య సాహసాలకు ప్రతీక అయిన వడ్డే ఓబన్న జయంతి సందర్భంగా నగర పోలీసు కమీషనర్ డా.శంఖబ్రత బాగ్చి పోలీస్ కమిషనరేట్ ఆవరణలో వడ్డే ఓబన్న చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా పోలీసు కమిషనర్ వడ్డే ఓబన్న ని స్మరించుకుంటూ వడ్డే ఓబన్న సామాజిక న్యాయం, స్వాతంత్ర్య స్ఫూర్తితో ప్రజల హక్కుల కోసం నిరంతరం పోరాడిన మహనీయుడని, ఆయన ధైర్యం, త్యాగం నేటి తరాలకు ఆదర్శప్రాయమని తెలిపారు. సామాజిక సమానత్వం, న్యాయం కోసం వారు చేసిన పోరాటం ప్రతి ఒక్కరినీ ప్రేరేపించేదిగా ఉందని అన్నారు. వడ్డే ఓబన్న ఆశయాలు, సిద్ధాంతాలను ప్రతి ఒక్కరూ తమ జీవితాల్లో ఆచరణలో పెట్టాలని పిలుపునిచ్చారు.

## గగుర్బాటు కలిగించిన విద్యార్థుల శారీరక విన్యాసాలు

**ఆనందపురం, జనవరి 11, ప్రభాతవార్త**







మండలంలోని గుడిలోవ విజ్ఞాన విహారం వార్షికోత్సవ సందర్భంగా ఆదివారం విద్యార్థులు ప్రదర్శించిన శారీరక విన్యాసాలు గగుర్బాటు కలిగించాయి. బాలురుతో పాటు బాలికలు కూడా సాహస విన్యాసాలు చేయడం ప్రత్యేకతను సంతరించుకుంది. ధైర్యమే ఊపిరిగా విద్యార్థులు చేసిన సాహసాలు ఆహుతలను విశేషంగా అలరించాయి. సుమారు 60 నిమిషాల పాటు సాగిన ప్రదర్శనలో బైక్ పై నుంచి చేసిన విన్యాసాలు అందరిని ఆశ్చర్యపరిచాయి. బైక్ తో నిప్పుచక్రంలో నుంచి దూకడం, ట్యూబులైట్లు నుండి దూసుకుని వెళ్లి వాటిని పగలగొట్టడం, బైక్ తో గాలిలో ఎగురుతూ చేసిన విన్యాసాలు అలాగే మండుతున్న గోళంలో నుంచి మోటార్ బైక్ తో దూకడం వంటి సాహోసోపేతమైన విన్యాసాలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. మల్ల కంబపై విద్యార్థులు శరీరాన్ని రబ్బరు ట్యూబ్ లాగా తిప్పుతూ చేసిన విన్యాసాలు ఆకట్టుకున్నాయి. తాడుతో 40 మీటర్లు ఎత్తు వరకు పాకుతూ తాడు సాయంతో ప్రదర్శించిన వివిధ రకాల యోగాసనాలు, మల్లకంబ విన్యాసాలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. భారతీయ సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతీకగా అబ్బాయిల ప్రదర్శించిన చెక్కభజనలు, అమ్మాయిలు ప్రదర్శించిన కోలాటం కార్యక్రమానికి హైలైట్ గా నిలిచాయి. కనురెప్ప పాటులో మారిపోయే విధంగా 60 నిమిషాలలో 63 ప్రదర్శనలను ప్రదర్శించిన విద్యార్థులు చదువుతోపాటు అన్ని రంగాలలో కూడా రాణించగలమని నిరూపించారు. విద్యార్థుల శారీరక విన్యాసాలను ఒడిస్సా ప్రభుత్వం సిజిఎస్టి జాయింట్ కమిషనర్ డి కళ్యాణ చక్రవర్తి ప్రారంభించగా రాష్ట్ర మంత్రి కొండపల్లి శ్రీనివాస్, విద్యా భారతి రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ కన్నా భాస్కర్, ఆల్ ఇండియా వైస్ ప్రెసిడెంట్ దూసి రామకృష్ణ, విజ్ఞాన్ విహార్ చైర్మన్ పివి నారాయణ పాల్గొన్నారు.

ong-6_ong-6.qxd 1/12/2026 12:33 AM Page 1






## జి.కొత్తపల్లిలో భగవాన్ శ్రీసత్యసాయి త్రాగునీటి పథకం ప్రారంభం

**రాజవొమ్మంగి, జనవరి 11, ప్రభాతవార్త**



ఆదివారం వంచంగి పంచాయతీ జి.కొత్తపల్లి గ్రామంలో భగవాన్ శ్రీ సత్యసాయి త్రాగునీటి పథకాన్ని (కొళాయిలు) పాడేరు సత్య సాయి సేవాదళ్ సభ్యులు మూర్తి సాయిరాం ఆధ్వర్యంలో పెద్దాపురం సభ్యులు చిట్టిబాబు, కుమారిలు ప్రారంభించారు. గ్రామానికి సత్య సాయి సేవాదళ్ సభ్యులను గిరిజన సాంప్రదాయ నృత్యాలైన దింసాతో స్వాగతం పలికి పూలమాలలను వేసి ఆహ్వానించారు. ఈసందర్భంగా సాయిరామ్ మాట్లాడుతూ 6 వేల లీటర్ల త్రాగునీటి సామర్థ్యం గల ఈ త్రాగునీటి పథకం తో బాటు 6 కొళాయిలు నుండి నిత్యం సురక్షిత త్రాగునీటిని పొందవచ్చునని అన్నారు. ఇదే తరహాలో పై రామవరం మండలం దారగడ్డ పంచాయతీ గుర్రెలబంద, లంబసింగి సమీపంలో చిన్నయ్యపాలెం, గుమ్మడి పాలెం, గ్రామాల్లో త్రాగునీటి పథకాలను భగవాన్ శ్రీ సత్యసాయి ద్వారా కార్యక్రమాలను చేసామని సాయిరాం అన్నారు. అల్లూరి జిల్లాలో గల 22 మండలాల్లో సత్య సాయి సేవా సంస్థల ద్వారా 500 గ్రామాల్లో త్రాగునీటి సమస్యను తీర్చడం జరిగిందని సేవాదళ్ సభ్యులు సాయిరాం వివరించారు. ఈకార్యక్రమంలో సర్పంచ్ కొర్రాబు పద్మావతి, సత్యసాయి సేవాదళ్ సభ్యులు పెద్దాపురం చిట్టిబాబు, కుమారి, ఏలేశ్వరం సుబ్బారావు, వడ్డమూరి సమతి శ్రీనివాసు, అడ్డతీగల ప్రసాద్ జి. కొత్తపల్లి గ్రామ పెద్దలు కొర్రాబు సత్యనారాయణ రెడ్డి, పీసా కమిటీ కొర్రాబు శ్రీనివాసరెడ్డి, వేట్ల వెంకట లక్ష్మీ, జర్తా సత్తిబాబు, ఆశ వర్కర్ సూరకర్తం, గ్రామస్తులు పాల్గొన్నారు.

## రూ.2 కోట్లు వ్యయంతో
## జిల్లాలో విద్యుత్ సమస్యలు పరిష్కారం: ఇఇ వెంకటరమణ

**రాజవొమ్మంగి, జనవరి 11, ప్రభాతవార్త**



పోలవరం నూతన జిల్లాలో సుమారు రూ. 2 కోట్లు వ్యయంతో విద్యుత్ సమస్యలను పరిష్కరించడం జరిగిందని ఇఇ వెంకటరమణ తెలిపారు. రంపచోడవరం లోటెన్షన్ సమస్య రాకుండా విద్యుత్ సేవలకు మెరుగుదలకు ప్రత్యేక చర్యలు చేపడుతున్నామన్నారు. జిల్లాలో గల 11మండలాల్లో 99 వేల విద్యుత్ సర్వీసులు ఉన్నాయన్నారు. పి. యం. జగా లో 1,245 కుటుంబాలకు విద్యుత్ సేవల్లో 1,050 కుటుంబాలకు విద్యుత్ కల్పించడం జరిగిందన్నారు. దీని నిమిత్తం రూ. 1 కోటి 63 లక్షలు నిధులు ఖర్చు అవుతున్నట్లు వెల్లడించారు. సోలార్ విద్యుత్ సౌకర్యంలో 163 కుటుంబాలకు సేవల్లో భాగంగా రూ. 79 లక్షలు 87 వేల వ్యయంతో విద్యుత్ సమస్యను తీర్చామన్నారు. 11 మండలాల్లో పాడయిన 192 విద్యుత్ స్తంభాలు, వైర్లు ఏర్పాటుకురూ 42 లక్షలు ఖర్చు అయ్యిందన్నారు. 11 మండలాల్లో 70 శాతం విద్యుత్ పిర్యాదులు రాకుండా సేవలను తమ సిబ్బంది నిరంతరం పని చేస్తున్నారని తెలిపారు. విద్యుత్ సమస్యలపై పోలవరం జిల్లా కేంద్రంలో సెల్ ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు.

## నేడు ఎమ్మెల్యేచే ఉజ్వల
## ఉచిత గ్యాస్ పంపిణీ.. డి. యం. విజయలక్ష్మీ

**రాజవొమ్మంగి, జనవరి 11, ప్రభాతవార్త**



రాజవొమ్మంగి జి. సి. సి గ్యాస్ గోడౌన్ వద్ద సోమవారం రంపచోడవరం నియోజకవర్గ ఎమ్మెల్యే మిరియాల శిరీషాదేవి చేతుల మీదుగా 155 మంది లబ్ధిదారులకు ప్రధానమంత్రి ఉజ్వల ఉచిత గ్యాస్ పంపిణీ జరుగుతుందని జి. సి. సి. డివిజనల్ మేనేజర్ విజయలక్ష్మీ తెలిపారు. గిరిజన కార్పొరేషన్ వారి ఆధ్వర్యంలో నడుస్తున్న భారత్ గ్యాస్ ద్వారా కార్యక్రమం జరుగుతుందని అన్నారు. ఇప్పటివరకూ ఏవిధమైన గ్యాస్ సౌకర్యం లేని వారికి మాత్రమే ఉచిత గ్యాస్ అని విజయ లక్ష్మీ వెల్లడించారు. గ్యాస్ గ్రామాలు వారీగా మంజూరు వివరాలు ఇలా ఉన్నాయి. రాజవొమ్మంగి.. 36, జడ్డంగి.. 19, బడదనాంపల్లి.. 8,.దూసరపాము 7, లోదొడ్డి.. 7, చెరుకుంపాలెం.. 6, చిన్నయ్యపాలెం 6, దోనేలపాలెం 6, చికిలింత. 5, రేవటిపాలెం.. 5, వెంగలపాలెం.. 5, అమ్మిరేఖల 4, జి. శరభవరం.. 3, కిమ్మలగడ్డ.. 3, మర్రిపాలెం.. 3, తంటికోండ 3, అమినాబాద్.. 2, బలిజపాడు.. 2, బోయపాడు.. 2, గడుతుర్తి.. 2, కింద్ర.. 2 వంతున వచ్చాయన్నారు. గ్రామానికి ఒకరి వంతున బొరుగుపల్లి, బూసులపాలెం, గొబ్బిలమడుగు, జమ్మి దావిడి, కేశవరం, కొమరాపురం, కొండపల్లి, లబ్బర్తి గ్రామాలవారికి ఉచిత గ్యాస్ ను ఎమ్మెల్యే ఇస్తారని డి. యం.విజయలక్ష్మీ వెల్లడించారు.

## నేడు చీడిపాలెంలో 104 వైద్య శిబిరం

**రాజవొమ్మంగి, జనవరి 11, ప్రభాతవార్త**

లాగరాయి ప్రభుత్వ ఆసుపత్రి పరిధిలో గల గడుతుర్తి పంచాయితీ చీడిపాలెం, బూసులపాలెం గ్రామాల్లో సోమవారం 104 సంచార వైద్య శిబిరం జరుగుతుందని డి. ఇ. ఓ శ్రీనివాస్ తెలిపారు. అనారోగ్య సమస్యలుతో ఉన్న వారు వైద్య శిబిరం వద్దకు వచ్చి వైద్య సేవలను పొందాలన్నారు.

## 19 నుండి పెద బిడ్డ పంచాయతీలో
## మెగా క్రికెట్ టోర్నమెంట్

**అరకులోయ, జనవరి 11, ప్రభాతవార్త**



సంక్రాంతి పండగ సందర్భంగా అనంతగిరి మండలం పెద బిడ్డ పంచాయతీ పరిధిలో మెగా క్రికెట్ టోర్నమెంట్ జరగనుంది. ఆదివాసీ పరిరక్షణ సమితి అధ్యక్షులు చట్టు మోహన్ నేతృత్వం లో ఆదివాసీ పరిరక్షణ సమితి అనంతగిరి మండల అధ్యక్షులు సోమేల స్వామి ఆధ్వర్యంలో సంక్రాంతి పండగ సందర్భంగా మెగా క్రికెట్ టోర్నమెంట్ ను నిర్వహిస్తున్నారు. అనంతగిరి మండలంలోని 24 గ్రామ పంచాయతీలకు చెందిన గ్రామాల క్రికెట్ జట్లు మెగా టోర్నమెంట్ లో పాల్గొంటున్నాయి. క్రికెట్ టోర్నమెంట్ లో పాల్గొనే జట్లు ఉత్తమ ప్రతిభను కనబరచి పాల్గొనాలని విజయవంతం చేయాలని ఈ సందర్భంగా సోమేల స్వామి పిలుపు నిచ్చారు. ఆసక్తి కలిగిన జట్లు సోమేల స్వామి 93472 83005, సోమేల కృష్ణ ప్రసాద్ 630 0184836, సోమేల సురేష్ గోపి 9391055257 ఫోన్ నెంబర్లను సంప్రదించాలని కోరారు.

## అమ్మవారి ఆలయంలో వారం రోజులు
## అన్న సమారాధన నిలుపుదల - ఆలయ కమిటీ

**పాడేరు,జనవరి11, ప్రభాతవార్త**

గిరిజన ఆరాధ్య దైవం పాడేరు శ్రీ శ్రీ మోద కొండమ్మ వారి ఆలయంలో ఆలయ కమిటీ ఛైర్మన్, పాడేరు శాసనసభ్యులు మత్స్యరాస విశ్వేశ్వర రాజు ఆదేశాల మేరకు ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అన్న సమారాధన కార్యక్రమం ఆదివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మాజీ జడ్పిటిసి రొబ్బ ఉషారాణి, ఆలయ కమిటీ ప్రధాన కార్యదర్శి కోట బాబు నాయుడు, ఆలయ కమిటీ సభ్యులు చల్ల రామకృష్ణ, ఒకే రత్నాలు,కిల్లు వంద్రమోహన్ కుమార్ నాయుడు,కారం దేవుడు, వలసి రమణమ్మ ,మోద స్వరూప ,ఆలయ కమిటీ గుమస్తాలు గూడపు సూర్య ప్రకాష్, వి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు వారం రోజులు అన్న సమారాధన నిలుపుదల: సంక్రాంతి పండగ సందర్భంగా ఈనెల 23 వ తేదీ(మంగళవారం) జరగనున్న అన్న సమారాధన కార్యక్రమం మళ్లీ మంగళవారం వరకు నిలుపుదల చేస్తున్నామని భక్తులు గమనించి సహకరించాలని ఆలయ ప్రధాన కార్యదర్శి కోటి బాబు కోరారు. మళ్లీ శుక్రవారం నుంచి యధావిధిగా అన్న సమారాధన కార్యక్రమం ఆలయంలో నిర్వహించనున్నామని ఆయన తెలిపారు.

## పట్టాసి చలపతిరావుకు ఉపాధ్యాయ రత్న జాతీయ స్థాయి పురస్కారం

**అరకులోయ, జనవరి 11, ప్రభాతవార్త**




అరకులోయ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ పట్టాసి చలపతి రావు కి ఉపాధ్యాయ రత్న జాతీయ స్థాయి అవార్డు పురస్కారం లభించింది. అరకులోయ మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ పట్టాసి చలపతి రావు కి సావిత్రిబాయి పూలే మెమోరియల్ ఆర్గనైజేషన్ ద్వారా ఉపాధ్యాయ రత్న జాతీయ అవార్డు ను విశాఖపట్నం ప్రెస్ క్లబ్ లో ట్రస్ట్ ఫౌండర్ ప్రెసిడెంట్ కె కృష్ణమూర్తి అందజేశారు. అవార్డు తో పాటుగా సన్మానపత్రం ప్రదానం చేశారు. మహిళా విద్య పై ప్రత్యేక శ్రద్ధ పెట్టి కళాశాలను అభివృద్ధి పథంలో కొనసాగించడం ద్వారా విద్యార్థినులకు మెరుగైన విద్య అందిస్తున్నారని ఈ సందర్భంగా ఆయన కొనియాడారు. ఈ కార్యక్రమంలో అవార్డు గ్రహీత పట్టాసి చలపతి రావు మాట్లాడుతూ అందరి సహకారంతో కళాశాల అభివృద్ధికి కృషి చేస్తున్నామని తెలిపారు. పలువురు ప్రముఖుల సమక్షంలో ఈ అవార్డు కార్యక్రమంలో పాల్గొనటం ఆనందంగా ఉందన్నారు. ఈ సందర్భంగా కన్న తల్లి తండ్రులకు విద్యాబుద్ధులు నేర్పిన గురువులు, కుటుంబ పెద్దలు అందరికి కృతజ్ఞతలు తెలిపారు.

## పేసా చట్టంపై అవగహన అవసరం

**పాడేరు,జనవరి12,. ప్రభాతవార్త**



బి వి బి గ్రాన్ జి పథకం పై అవగహన కలిగి ఉండాలని పాడేరు పేసా చట్టం అధ్యక్షులు సల్ల రామకృష్ణ పిలుపు నిచ్చారు. బాపు వికసిత్ భారత్ గ్యారంటీ ఫర్ రోజగర్ అండ్ అజీవిక మిషన్ గ్రామీణ గత ఏంజిఎన్ఆర్జీఎ పథకం పేరు మార్చడం వలన ప్రతియొక్క పేసా చట్టం ప్రతినిధులు అవగాహన కల్గివుండలి,,, పని కార్డ్ ఉన్నవాళ్లు వంద రోజులు (100 )నుండి నూట ఇర్వ్ 120 రోజులు పని దినాలు మార్చిడం జరిగింది, మన ర్నాష్ట 6040 కేంద్ర రాష్ట ప్రభుత్వం నిధులు కేటాయింపు, ప్రాధాన్యత రంగాలు నీటి భద్రత. ప్రధాన గ్రామీణ మోలిక సదుపాయలు, జీవనోపాధి మోలిక సదుపాయలు వాతావరణ మితిమి, గ్రామ ముఖ్యమైన అవసరాలు, పనిచేసిన వ్యక్తి ఒక పార్గదర్శనకోసం డిజిటల్ పేమెంట్, బయోమెట్రిక్, పనిచేసే భూమి జెయోటేకింగ్, రియల్ టైం మానిటరింగ్ ఆర్టిఫిషల్ ఇంట్లేజెన్స్ సహాకరముతో మోసం నివారణ. పంచాయతీ ప్రణాళిక వికసిత్ గ్రామ పంచాయతీ ప్లాన్స్ స్దనిక అవసరాలకు అనుగుణంగా పనులు నిర్ణయించబడతాయన్నారు. పైన తెలిపిన అంశాలు పై ప్రతి యొక్క పేసా చట్టం ప్రతినిధులు అవగహన కల్గి ప్రజలకు తెలియజేయాలని పాడేరు పేసా చట్టం అధ్యక్షులు సల్ల రామకృష్ణ పేర్కొన్నారు.

## కోడి పందాలు నిర్వహిస్తే కఠిన చర్యలు

**- సి ఐ,గోపాల కృష్ణ యస్. ఐ.రమేష్**

**చింతూరు జనవరి 11 ప్రభాతవార్త**





పోలవరం జిల్లా చింతూరు మండలంలో కోడి పందాలు నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని చింతూరు సిఐ గోపాల కృష్ణ, ఎస్సై రమేష్ ఒక ప్రకటనలో తెలిపారు. హైకోర్టు ఉత్తర్వులు మేరకు సంక్రాంతి పండగకు కోడి పందేలు నిర్వహిస్తే జంతుహింస నిరోధక చట్టం 1960, ఎపి జూద నిరోధక చట్టం1974 కింద చర్యలు తీసుకోవాలని జిల్లాల కలెక్టర్లు, ఎస్.పిలను హైకోర్టు ఆదేశించిందని, ఈ మేరకు పోలవరం జిల్లా ఎస్పీ అమిత్ బర్ధార్, చింతూరు ఎ యస్ పి బొడ్డు హేమంత్ కుమార్ ఆదేశాల మేరకు చింతూరు మండలంలో కోడిపందాలు నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకొని కేసులు పెడతామని తెలిపారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు మండల వ్యాప్తంగా దాడులు నిర్వహించగా బొడ్రాయి గూడెం సమీపంలో కోడిపందాలు నిర్వహిస్తున్న నలుగురు వ్యక్తులను అదుపులోనికి తీసుకుని వారి వద్ద రెండు కోడిపుంజులు రెండు కత్తులు 520 రూపాయలు సీజ్ చేసి, కేసు నమోదు చేయినట్టు తెలిపారు.ఇప్పటివరకు 23 మంది జూదారులను మండల ఎగ్జిక్యూటివ్ మెజిస్ట్రేట్ వద్ద బైండోవర్ చేయడం జరిగింది అని చింతూరు ఎస్ఐ పి. రమేష్ తెలిపారు.

## ఓఎస్డి ఎదుట లొంగిపోయిన మావోయిస్టు దళ సభ్యురాలు

**చింతూరు జనవరి 11 ప్రభాతవార్త**




సిపిఐ (మావోయిస్టు) పార్టీకి చెందిన దళ సభ్యురాలు మడివి మూడే ఆదివారం ఏ ట పాకలో ఓఎస్డి పంకజ్ కుమార్ మీనా ఎదుటి లొంగిపోయింది. ఎటపాక పోలీస్ స్టేషన్ లో ఆదివారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఓఎస్డి పంకజ్ కుమార్ మీనా మాట్లాడుతూ, గత ఐదు సంవత్సరాల క్రితం మడకం ముడే కుంట ఏరియా కమిటీ దళ నాయకుడు వెట్టి మంగుడు ఆధ్వర్యంలో దళంలో చేరిందని, కుంట ఏరియా కమిటీలో కొంతకాలం పనిచేసిన తర్వాత ఆమెకి పదోన్నతి కల్పించి మాడ్ డివిజన్ కు బదిలీ చేశారని, ఇంద్రావతి నది పరివాహక ప్రాంతాల్లో ఉన్న మాడ్ డివిజన్లోని 32వ ప్లాటు సప్లై కంపెనీలో ఈమే దళ సభ్యురాలుగా పనిచేస్తున్నట్టు ఆయన తెలిపారు. కుంట పోలీస్ స్టేషన్ లో పరిధిలోని కిందలపాడు గ్రామానికి చెందిన ఈమె అనేక ఎదురుకాల్పులు ఘటనలో పాల్గొన్నట్లు ఆయన తెలిపారు, 2021జీరాగూడ ఎదురు కాల్పుల ఘటనలో పాల్గొన్నాట్టు తెలిపారు. మావోయిస్టు దళ సభ్యులు ఎవరైనా లొంగి పోవాలంటే నేరుగా పోలీసులు సంప్రదించి లొంగిపోవచ్చుని, లొంగిపోయిన వారికి జనజీవన స్రవంతిలో ప్రశాంత జీవితం గడపటానికి ప్రభుత్వం ప్రోత్సాహకాలను అందజేస్తుందని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. ఈ విలేకరుల సమావేశంలో చింతూరు ఏఎస్పి బొడ్డు హేమంత్, ఎటపాక సీఐ, ఎటపాక ఎస్సై పాల్గొన్నారు

## గొండెలి గ్రామంలో బారేజం వేడుకలు

**పాడేరు,జనవరి 11, ప్రభాతవార్త**

సంక్రాంతి సంబరాలు పురస్కరించుకుని పాడేరు మండలం గొండెలి గ్రామంలో బారేజం ఈ నెల 17 వ తేదీన నిర్వహించనున్నామని నిర్వాహకులు కిముడు విశ్వ ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.బరేజం రోజున వేషధారణ పోటీలు నిర్వహించి వాటిలో వారికి బహుమతులు అందజేయనున్నామని విశ్వ తెలిపారు.అలాగే 17న కింగ్ ఈవెంట్స్ డ్యాన్స్ బేబీ డ్యాన్స్ పాలు కార్యక్రమాలు ఏర్పాటు. చేస్తున్నట్టు బారేజం నిర్వాహకులు కిముడు విశ్వ,దళపతి,ఈశ్వర్, బాబు,పలాసీ మాణిక్యం తెలిపారు.

## పేటలో 14 రెవెన్యూ గ్రామాల్లో
## 92 శాతం పట్టాదారీ పాస్ పుస్తకాల పంపిణీ పూర్తి

**- తహసిల్దార్ ఎస్ఏ మహేశ్వరరావు సత్యవరంలో**

**రైతులకు పట్టాదారి పాస్ పుస్తకాలను పంపిణీ చేసిన రెవెన్యూ అధికారులు**

**పాయకరావుపేట, జనవరి 11, ప్రభాతవార్త:**



ప్రభుత్వంఈ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భూముల రీ సర్వే కార్యక్రమంలో భాగంగా 14 రెవెన్యూ గ్రామాల్లో 92 శాతం మంది రైతులకు పట్టాదారీ పుస్తకాల పంపిణీ ప్రక్రియ పూర్తయినట్లు స్థానిక తహసిల్దార్ ఎస్ఏ మహేశ్వరరావు తెలిపారు. ఆదివారం ఆయన రెవెన్యూ సిబ్బందితో కలిసి మండలంలోని సత్యవరం గ్రామంలోని రైతులకు పట్టాదారి పాస్ పుస్తకాలను అందజేశారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మహేశ్వరరావు స్థానిక విలేకరులతో మాట్లాడుతూ మండలంలోని 19 రెవెన్యూ గ్రామాలకు గాను 14 గ్రామాలలో లోని 11967 ఎకరాలలో రీ సర్వే పనులు పూర్తికాగా 8990 మంది రైతులకు రాజముద్రతో కూడిన పట్టాదారీ పాస్ పుస్తకాలు మంజూరైనట్లు తెలిపారు.ఇప్పటి వరకు మండల కేంద్రం పాయకరావుపేట సహా సత్యవరం,గుంటపల్లి, మంగవరం గోపాలపట్నం, పెంటకోట, మాసాహెబు పేట, సత్యవరం,పెద్దరామభద్ర పురం, ఎస్.నరసాపురం,కేశవరం,రాజవరం, కందిపూడి రెవెన్యూ గ్రామాలలో సర్వే పనులు పూర్తికాగా 92 శాతం అంటే 8270 మంది రైతులకు పట్టాదారి పాస్ పుస్తకాలను అందజేసినట్లు తహసిల్దార్ మహేశ్వరరావు తెలిపారు. మిగతా 8 శాతం అంటే 720 మంది రైతులకు సంబంధించిన పాస్ పుస్తకాలు మంజూరైనప్పటికీ సంబంధిత రైతులు వలసలు సహా మరి కొంతమంది మృతి చెందిన కారణంగా వాటి పంపిణీకి వీలు కుదరలేదన్నారు.వీటికి సంబంధించి పాస్ పుస్తకాల పంపిణీ విషయమై మిగిలిపోయిన రైతులకు సమాచారం అందించడం జరిగిందని, మండలంలోని మరో ఐదు రెవెన్యూ గ్రామాల్లో సర్వే పనులు పూర్తయినప్పటికీ ఇంకా నామవరం, పాల్తేరు, శ్రీరామపురం, ఈదటం, కుమారపురం గ్రామాలకు పాస్ పుస్తకాలు రావలసి ఉన్నందున మంజూరైన వెంటనే ఆ గ్రామాల్లో కూడా రైతులకు పట్టాదారి పాస్ పుస్తకాలను అందజేయనున్నట్లు తహసిల్దార్ ఎస్ఏ మహేశ్వర తెలిపారు.

## అనారోగ్యానికి గురైన పేదలకు సీఎం సహాయ నిధి ఒక వరం

**అనకాపల్లి, జనవరి 11, ప్రభాతవార్త**



అనారోగ్యానికి గురైన పేదలకు సీఎం సహాయనిధి ఒక వరం లాంటిదని అనకాపల్లి జనసేన నియోజకవర్గం భీమరిశెట్టి రామ్ కి అన్నారు. సీఎం చంద్రబాబునాయుడు, ఉపముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ చొరవతో పేదల ఆరోగ్యానికి కల్పిస్తూ ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ సూచనల మేరకు అనకాపల్లి మండలం, శంకరం, తుమ్మపాల, వెంకుపాలెం గ్రామాల అనారోగ్యానికి గురైన 9 మంది లబ్ధిదారులకు గాను 4,20,000/ రూపాయిల సీఎం సహాయ నిధి చెక్కును భీమరశెట్టి రామ్కి ఆదివారం లబ్ధిదారు కుటుంబం ఇంటి వద్దకు వెళ్లి స్వయంగా అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎంతో మంది ఆపరేషన్లు చేయించుకోలేని నిరుపేదలకు, ఖరీదైన వైద్యం పొందలేని రోగులకు కొండంత అండగా, అనారోగ్యంతో ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్న పేదలను ఆదుకోవడం కోసమే సీఎం సహాయ నిధి అని అన్నారు. ఈ 18 నెలలకాలంలో అనకాపల్లి నియోజకవర్గంలో వందల మందికి సహాయ నిధి చెక్కులు పంపిణీ చేసినట్లు తెలిపారు. భవిష్యత్తులో కూడా ఈ సహాయం కొనసాగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అనకాపల్లి మండల కూటమి నాయకులు పాల్గొన్నారు.

## యువత క్రీడల పట్ల ఆసక్తి పెంచుకోవాలి

**గొలుగొండ జనవరి 11 ప్రభాతవార్త**




గ్రామీణ ప్రాంతాల్లో యువత క్రీడల పట్ల ఆసక్తి పెంచుకోవాలని ఎస్ ఐ పి రామారావు అన్నారు. చీడిగుమ్మల పంచాయతీ శివారు గ్రామమైన ఎరకంపేటలో సంక్రాంతి సంబరాల్లో భాగంగా ఏర్పాటు చేసిన క్రికెట్ టోర్నమెంట్ను వైపీఎల్ ను ఎస్ ఐ ప్రారంభించారు. గ్రామాల్లో యుక్తవయసునుండే ఆసక్తి కలిగిన క్రీడను ఎంచుకొని రాణించేందుకు కృషి చేయాలి అన్నారు. ప్రస్తుతం బాలబాలికల్లో క్రికెట్ పైన ఎక్కువ మక్కువ పెంచుకుంటున్నారని అవకాశాలు కూడా అందుకు తగినట్టుగా ఉన్నాయని అన్నారు. టిడిపి గ్రామ పార్టీ అధ్యక్షుడు కామరెడ్డి గోవింద, శెట్టిపల్లి హైస్కూల్ హె ఏం రాజుగోపాల్ ప్రత్యేక అతిథిగా పాల్గొని య పి ల్ (ఎరంపేట ) క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించడంపై అభినందనలు తెలిపారు

## హరి నారాయణ స్మరణతో యస్ రాయవరం గ్రామంలో మేలుకొలుపులు

**ఎస్ రాయవరం జనవరి 11 ప్రభాతవార్త**



మార్గశిర సంక్రమాణం నెల రోజులుపాటు భక్తులు వేకువ జామున గ్రామం లో ఉన్న ఆలయల్లో మేలుకొలుపులు మోదలు పెట్టి పూర వీధిలో పాటలు పాడి దేవుని భక్తి పాటలు తో స్వామి వారిని మేలుకొలుపుచూ గ్రామాల్లో నగర సంకీర్తనగా గడపగడపకు హరినామ సంకీర్తన చెప్పుకుంటూ ప్రజల్ని మేలుకొల్పడం. ఈ కార్యక్రమాలు నెల రోజులు పాటు జరుగుతాయని. శ్రీ సత్య సాయి. వీరబ్రహ్మేంద్ర స్వామి సంఘం సభ్యులు తెలియజేసారు.

## వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ
## విద్యార్థి విభాగం అధ్యక్షుడిగా" ఎలమంచిలి"

**నక్కపల్లి, ప్రభాతవార్త**



వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ విద్యార్థి విభాగానికి సంబంధించిన నియోజకవర్గ అధ్యక్షుడిగా ఎలమంచిలి చంద్రావుని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఎంపిక చేశారు. ఈ మేరకు రాష్ట పార్టీ కార్యదర్శి వీసం రామకృష్ణ నాయకత్వంలో జిల్లా పార్టీ అధ్యక్షులు, మాజీ మంత్రి గుడివాడ అమర్నాథ్ సారధ్యంలో ఎంపిక చేస్తూ నియామక పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా ఎలమంచిలి చంద్రావును వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట కార్యదర్శి వీసం రామకృష్ణ అభినందించారు. ఆయనతోపాటు మండల పరిషత్ ఉపాధ్యక్షులు వీసం నానాజీ, ఉప సర్పంచ్ అచ్చిరాజు(రాజు), వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు గొడుగుల బంగార్రాజు, ఎల్లేటి సత్యనారాయణ, దేశెట్టి గంగా నాగేశ్వరరావు ,ముద్దా శ్రీనివాసరావు, అల్లాడ కొండబాబు లు చంద్రబాబును అభినందించారు వారితోపాటు విద్యార్థి విభాగానికి చెందిన కే. దుర్గాప్రసాద్ ,వై. నాగేశ్వరరావు, కే. అఖిల్, కె .అరుణకుమార్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పాయకరావుపేట నియోజకవర్గం లో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ బలోపేతం చేసేందుకు విద్యార్థులు సమస్యల పైన రాష్ట ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లేటట్లు కృషి చేస్తానని చెప్పారు తనకు విద్యార్థి విభాగంలో బాధ్యతలు అప్పజెప్పినందుకు మాజీ ఎమ్మెల్యే, నియోజకవర్గ పరిశీలకులు కంబాల జోగులు, మాజీ మంత్రి ,జిల్లా పార్టీ అధ్యక్షులు గుడివాడ అమర్నాథ్, రాష్ట పార్టీ పెద్దలు ,మాజీ ఉప ముఖ్యమంత్రి బూడి ముత్యాల నాయుడు, శోభ హైమావతి కరణం ధర్మశ్రీ ,బొడ్డేడ ప్రసాద్ తో పాటు నియోజకవర్గ పార్టీ నాయకులకు ధన్యవాదాలు తెలిపారు.



## పేకాట శిబిరంపై పోలీసుల దాడి

**రాంబిల్లి జనవరి 11 ప్రభాతవార్త**



రాంబిల్లి మండలం పంచదార్లలో నిర్వహిస్తున్న పేకాట శిబిరంపై దాడి చేసి ఎనిమిది మంది జూదరులను అరెస్టు చేశామని స్థానిక సీఐ సీహెచ్. నర్సింగరావు తెలిపారు, ముందుగా అందిన సమాచారం మేరకు ఆదివారం ఎస్సై బి. నాగేంద్ర సిబ్బందితో వెళ్లి పేకాడుతున్న వారిని పట్టుకొని అదుపులోకి తీసుకున్నారని చెప్పారు, నిందితుల నుండి 15 వేల రూపాయలు స్వాధీనం చేసుకుని అరెస్టు చేశామని ఆయన అన్నారు, పండగ సందర్భంగా చట్టవిరుద్ధమైన కార్యక్రమాలపై అవగాహన కల్పించారు రాంబిల్లి మండలం లో ఉన్న పలు గ్రామాల్లో ఆదివారం సీఐ నరసింగరావు ఆధ్వర్యంలో చట్టవిరుద్ధమైన కార్యక్రమాలపై అవగాహన కల్పించారు, పండగ సందర్భంగా గ్రామాల్లో కోడిపందాలు, పేకాటలు, గుండ్లాటలు, ఇతర చట్టవిరుద్ధమైన కార్యకలాపాలు చేయకూడదని ఆయన అన్నారు, కొన్ని గ్రామాలలో ఎస్సై బి.నాగేంద్ర మరియు సిబ్బంది కలిసి సంక్రాంతి పండగ ముద్దు కోడిపందాలు వద్దు అను పోస్టర్లతో మరియు నినాదంతో అవగాహన కల్పించారు, శాంతిభద్రతలకు విఘాతం కలిగించే కార్యక్రమాలు చేయవద్దని అన్నారు, పండుగను కుటుంబ సభ్యులతో ఆనందంగా ఉల్లాసంగా జరుపుకోవాలని సీఐ సిహెచ్. నర్సింగరావు అన్నారు.

## మా ఊరికి ఎటు వెళ్లాలి

**రాంబిల్లి జనవరి 11 ప్రభాతవార్త**



గమ్యం చేరేందుకు మార్గం చూపే దిక్సూచి నేల కూలడంతో ప్రయాణికులకు తికమక పడటం తప్పడం లేదు, రాంబిల్లి ప్రధాన మార్గంలో అప్పన్నపాలెం కాలనీ సమీపంగా లాలం కోడూరు కూ డలిలో ఏర్పాటుచేసిన దిక్సూచి కిందపడిపోయింది, దీంతో ముఖ్యంగా పరిశ్రమలకు వెళ్లే కొత్త వ్యక్తులు ఇబ్బందులు పడుతున్నారు, అచ్యుతాపురం మండల కేంద్రంలో ఫ్లై ఓవర్ నిర్మాణ పనులతో సెజ్ పరిశ్రమలకు వెళ్లే వాహనాలను సెజ్ పునరావాసం కాలనీ మీదుగా పంపిస్తున్నారు, ఈ క్రమంలో కొందరు వాహన దారులు సెజ్ కాలనీ దాటిపోయి రాంబిల్లి వరకు వచ్చేస్తున్నారు, ఇక్కడి నుంచి లాలంకోడూరు మీదుగా సెజ్ పరిశ్రమలకు వెళ్లేందుకు దగ్గరగా ఉంటుంది, అయితే ఈ మార్గం సూచించే దిక్సూచి కింద పడిపోయి ఉండటంతో కొత్త వ్యక్తులకు ఇబ్బందులు తప్పడం లేదు, దిక్సూచిని పునరుద్ధరించాలని పలువురు కోరుతున్నారు,

## గోదా దేవి అలంకరణలో చిన్నారి

**ఎస్ రాయవరం జనవరి 11 ప్రభాతవార్త**



కొడార్తె( గోదాదేవి) అలంకరణలో అమ్మవారిగా చిన్నారులు కన్నులువిందగా కనబడ్డారు. ఈ రోజు కొడార్తె పాసురం లో భాగంగా ప్రత్యేక కుంకుమ పూజలు స్వామివారికి అభిషేకములు సమర్పించారు. కొడార్తె అమ్మవారు ప్రత్యేక చక్రపొంగలతో స్వామివారికి సమర్పిస్తారు.ఈ నైవేద్యాలు వెండి గిన్నెలో అమ్మవారు అయ్యవారు సమర్పిస్తారు ఈ కార్యక్రమం అంగరంగ వైభవంగా జరిగింది. సోమవారం గోదాదేవి శ్రీ రంగనాయకులకు కళ్యాణానికి పసుపురాటేస్తారని అర్చకులు చక్రవర్తి తెలియజేశారు.

vsp - 11_vsp - 11.qxd 1/12/2026 12:33 AM Page 1






## అందుబాటులోకి త్వరలో అన్న క్యాంటీన్

**చోడవరం, జనవరి 11, (ప్రభాతవార్త**



పేదవారికి మూడు పూటలా ఆకలి తీర్చేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్న అన్న క్యాంటీన్ త్వరలో చోడవరంలో అందుబాటులోకి వస్తుంది అని స్థానిక ఎమ్మెల్యే కేఎస్ఎన్ రాజు చెప్పారు. ఆదివారం చోడవరంలో నిర్మిస్తున్న అన్నా క్యాంటీన్ భవన నిర్మాణ పనుల్లో భాగంగా స్లాబ్ నిర్మాణానికి ముహుర్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు త్వరలో ఈ క్యాంటీన్ కూడా అందుబాటులోకి వస్తుందని పేద ప్రజలకు మూడు పూటలా నామమాత్రపు రుసుముతో ఆకలి తీరనుందన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు తెలుగు రైతు రాష్ట్ర ఉపాధ్యక్షుడు మల్లు నాయుడు, బిజెపి అనకాపల్లి జిల్లా ఉపాధ్యక్షులు కంచర్ల రమణమూర్తి, టిడిపి పట్టణ అధ్యక్షులు చిన్న, హాస్పిటల్ కమిటీ చైర్మన్ దేవరపల్లి వెంకట అప్పారావు, ఎస్సీ సెల్ అధ్యక్షులు ఎలకా మల్లిబాబు, ఎంపీటీసీ రూపా దేవి చిన్న, హాస్పిటల్ కమిటీ డైరెక్టర్ బాబీ బోయిన పార్వతీదేముడు, దివ్య శేషు, పట్నాల సంతోష్, ముఖ్య నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్యే పివి రమణ విగ్రహం ఏర్పాటుకు చర్యలు

- మరోసారి స్పష్టం చేసిన ఎమ్మెల్యే కొణతాల

**అనకాపల్లి, జనవరి 11, (ప్రభాతవార్త**



నీతి నిజాయితీ లతో రాజకీయ ప్రస్థానం సాగించిన మునగపాక కు చెందిన దివంగత మాజీ ఎమ్మెల్యే పి వి రమణ విగ్రహాన్ని అనకాపల్లి బైపాస్ జాతీయ రహదారి జంక్షన్ లో ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నట్లు మాజీ మంత్రి ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ ప్రకటించారు. ఆదివారం స్థానికంగా జరిగిన దివంగత మాజీ ఎం పి ఎస్ ఆర్ ఏ ఎస్ అప్పలనాయుడు శతజయంతి ఉత్సవాల సభలో ఆయన మాట్లాడుతూ స్వాతంత్ర్య సమరయోధుడు దివంగత ఎమ్మెల్యే బీశెట్టి అప్పారావు, దివంగత రాజ్యసభ సభ్యులు వివి రమణ, ఆర్ ఇ సి ఎస్ వ్యవస్థాపకునిగా దివంగత మాజీ ఎమ్మెల్యే పి వి రమణ ప్రజలకు ఉన్నతమైన సేవలు అందించి గవర జాతికి మంచి పేరు తీసుకు వచ్చారని కొనియాడారు. పి వి రమణ సేవలకు గుర్తింపుగా బైపాస్ జంక్షన్ లో ఆయన విగ్రహం ఏర్పాటుకు పరిపాలనాపరమైన అనుమతుల కొరకు కృసి చేస్తున్నామన్నారు. గత అక్టోబర్ 20 న మునగపాకలో జరిగిన పి వి రమణ జయంతి సభకు ప్రధాన అతిదిగా విచ్చేసిన ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ తన ప్రసంగంలో రమణ విగ్రహాన్ని అనకాపల్లి బైపాస్ జంక్షన్ లో ఏర్పాటు చేస్తామని ప్రకటించిన విషయం విదితమే.

## గ్రంధాలయంలో చదవడం మాకిష్టం కార్యక్రమం

**నర్సీపట్నం,జనవరి 11,ప్రభాతవార్త**



నర్సీపట్నం శాఖా గ్రంథలయంలో గ్రంధాలయాధికారి పీ.దమయంతి ఆధ్వర్యంలో చదవడం మాకిష్టం కార్యక్రమంను ఆదివారం నిర్వహించారు. వివిధ పాఠశాలలకు చెందిన పిల్లలు పాల్గన్నారు. కొంతసేపు నీతి కథలు చదివించారు. లాల్ బహుదూర్ శాస్త్రి వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి విశ్రాంత వ్యాయామ ఉపాధ్యాయులు పీ.ప్రభాకర్ పూలమాలవేసి నివాళులర్పించారు. దేశానికి రెండో ప్రధానమంత్రిగా విధులు నిర్వహించిన శాస్త్రి ఎంత నిస్వార్థంగా, నిరాడంబరముగా సేవలు అందించారో పిల్లలకు వివరించారు. చివర్లో ఇంగ్లీష్ మిస్సింగ్ లెటర్స్ తో విద్యార్థుల చేత పజిల్స్ నింపించారు. కార్యక్రమానికి వచ్చిన పిల్లలందరికీ బిస్కెట్స్ పంచారు. సెలవుల్లో కూడా కాలం వృధా చేయకుండా గ్రంధాలయానికి రావాలని గ్రంధాలయాధికారి దమయంతి సూచించారు.

## జనసేన పార్టీ ఆధ్వర్యంలో మహిళలకు చీరల పంపిణీ

**నర్సీపట్నం,జనవరి 11,ప్రభాతవార్త**



సంక్రాంతి పండుగను పురస్కరించుకుని జనసేన పార్టీ ఆధ్వర్యంలో మరో సేవా కార్యక్రమం చేపట్టారు. నర్సీపట్నం నియోజకవర్గ జనసేన ఇన్చార్జ్ రాజాన వీరసూర్యచంద్ర ఆధ్వర్యంలో ఆదివారం నర్సీపట్నం కేంద్రంగా మహిళలకు చీరల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రాజాన వీరసూర్యచంద్ర మాట్లాడుతూ తెలుగు వారికి సంక్రాంతి అతిపెద్ద పండుగ అని, ఈ పండుగ ప్రతి ఇంట్లో ఆనందం నింపాలనే ఉద్దేశంతో జనసేన పార్టీ అధ్యక్షులు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆశయాలకు అనుగుణంగా ఈ సేవా కార్యక్రమాన్ని చేపట్టామన్నారు. ముఖ్యంగా మహిళలకు గౌరవం కల్పించాలన్న లక్ష్యంతో చీరల పంపిణీ నిర్వహించామని తెలిపారు. అలాగే రానున్న రోజుల్లో కూడా జనసేన పార్టీ ఆధ్వర్యంలో పేదలు, మహిళలు, యువతకు ఉపయోగపడే మరిన్ని సేవా కార్యక్రమాలు నిరంతరం కొనసాగిస్తామని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా జనసేన కార్యదర్శి పంచాద హరినాథ్, నాయకులు మాకిరెడ్డి వెంకట రమణ, ఎస్సీ సెల్ అధ్యక్షుడు శేఖర్‌తో పాటు పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## సంగీత దర్శకులు ఇళయరాజా ఎదుట నక్కపల్లి గురుమూర్తి టీం మ్యూజికల్ ప్రదర్శన..!

**నక్కపల్లి, ప్రభాతవార్త**



సంగీత దర్శకులు ఇళయరాజా ఎదుట బెంగుళూరులో సివిల్ సర్వీస్ అసోసియేషన్ నిర్వహించిన సంగీత కార్యక్రమంలో నక్కపల్లి కి చెందిన గురుమూర్తి మ్యూజికల్ టీం సభ్యులు ప్రదర్శించిన ప్రదర్శన విశేషంగా ఆకట్టుకుంది.! వివిధ రాష్ట్రాల నుంచి వచ్చిన కళాకారుల సమక్షంలో సంగీత దర్శకులు, రాజ్యసభ సభ్యులు ఇళయరాజా ఎదుట ఉప్పలపు శివ, శ్రీనివాసరావు ల టీం సభ్యులు ప్రదర్శించిన మ్యూజికల్ కళారూపం విశేషంగా ఆకట్టుకుంది. మాండలిన్ ఉప్పలపు శ్రీనివాస్, శివకుమార్ లతోపాటు టీం సభ్యులు ప్రశంసలు అందుకున్నారు. వీరు ప్రదర్శన నేరుగా ఇళయరాజా చూసి నక్కపల్లి నుంచి వచ్చారా అంటూ సంతోషం వ్యక్తం చేస్తూ అభినందించారు. మీకు మంచి భవిష్యత్తు ఉందని ఆశీర్వదించారు. ఈ మేరకు 30 సంవత్సరాలుగా సంగీతంలో అలరిస్తున్న శ్రీనివాస్, శివ కుమారులు స్వర్గీయ గురుమూర్తి బ్యాండ్ పార్టీ విశేషాలను అక్కడ వేదిక మీద తెలియజేశారు. క్రీడారంగంతో పాటు అన్ని రంగాల్లో ముందుకు వెళుతున్న నక్కపల్లి సంగీత రంగంలో కూడా భారతదేశ నలుమూలలకు చాటిన శ్రీనివాస్ ,శివకుమార్ లతోపాటు టీం సభ్యులను రాష్ట్ర వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి వీసం రామకృష్ణ, మండల పరిషత్ ఉపాధ్యక్షులు వీసం నానాజీ, పాయకరావుపేట నియోజకవర్గం టిడిపి కన్వీనర్ కొప్పిశెట్టి వెంకటేష్, ఉప సర్పంచ్ వీసం రాజు, ప్రముఖ వైద్యులు పలివెల శ్రీనివాస్, మాజీ సర్పంచ్ ఎల్లేటి సత్యనారాయణ ,వార్డు సభ్యులు కొలనాటి దుర్గాప్రసాద్, గొడుగుల బంగారాజు, అల్లాడకొండబాబు, కొల్నాటి నానాజీ లతోపాటు పలువురు సంతోషం వ్యక్తం చేశారు.

## మాజీ ఎమ్మెల్యే కంబాల జోగులుకు కృతజ్ఞతలు తెలిపిన వైకాపా నాయకులు

**ఎస్ రాయవరం జనవరి 11 ప్రభాతవార్త**



అడ్డరోడ్డు క్యాంపు కార్యాలయంలో పాయకరావుపేట నియోజకవర్గ సమన్వయకర్త మాజీ శాసనసభ్యులు కంబాల జోగులును కలిసిన నియోజకవర్గ పంచాయితీ విభాగం అధ్యక్షులు కర్రి సత్యనారాయణ నియోజకవర్గ బి సి సెల్ అధ్యక్షులు వియ్యపు వరహాలు ఎస్ రాయవరం మండల యూత్ అధ్యక్షులు వియ్యపు సింహాద్రి. తమకు ఈ అవకాశం కల్పించినందుకు మాజీ ఎమ్మెల్యే కంబాల జోగులు ను మర్యాద పూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ రాయవరం మండల వైయస్సార్ పార్టీ పార్టీ అధ్యక్షులు మధువర్మ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# గౌరీయుల బావితరాలకు నిజాయితీ పరులు స్ఫూర్తి కావాలి

**తలవంచని రాజకీయాలు శాసించిన ఘనాపాటిఎస్ ఆర్ఏఎస్ మూడుసార్లు వరుసగా పార్లమెంటుకు వెల్లిన ఘనాపాటి శతజయంతోత్సవ వేడుకలలో ఎమ్మెల్యే కొణతాల కితాబు జీవిత చరిత్రపుస్తకావిష్కరణ**

**అనకాపల్లి, జనవరి 11, (ప్రభాతవార్త**





నీతి నిజాయితీలతో రాజకీయాలు సాగించిన నేతలను స్ఫూర్తిగా తీసుకొని భావితరాలకు గౌరీజాతీయులు బవిష్యత్ రాజకీయాలు సాగించాలని మాజీ మంత్రి, అనకాపల్లి ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ పిలుపునిచ్చారు. ఆంధ్రప్రదేశ్ గౌరీ సేవా సంఘం అధ్యక్షులు దాడి రమణ చిట్టి ఆధ్వర్యంలో ప్రజా హృదయ విజేత అజాతశత్రువు మాజీ రాష్ట్ర మంత్రి, మాజీ పార్లమెంట్ సభ్యులు, అనకాపల్లి పార్లమెంటరీ నియోజకవర్గ అభివృద్ధి ప్రదాత దివంగత సరగడం రామ ఆది సూరి అప్పలనాయుడు శత జయంతి ఉత్సవాలు ఆదివారం అనకాపల్లిలో ఘనంగా జరిగాయి. ముఖ్యఅతిథి మాజీ మంత్రి అనకాపల్లి శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ చిన్ననాటి నుంచి కాంగ్రెస్ పార్టీ మీద ముక్కువతో చురుకుగా ఉండటం వల్ల కాంగ్రెస్ పార్టీ ప్రముఖ స్థానం కల్పించింది. అనంతరం కొన్ని అనివార్య కారణాలు వల్ల పార్టీకి రాజీనామా చేసి కార్యకర్తగా ఉంటూ 1964 నుంచి 67వరకు పెందుర్తి పంచాయతీ అధ్యక్షులుగా పనిచేసే 1967లో ఎమ్మెల్యేగా ఎస్ ఆర్ ఏ ఎస్ ఎన్నికై ఒక సామాన్య కుటుంబం నుంచి గౌరీ కుల సభ్యుల నుంచి మొదటగా రాష్ట్ర రేవుల, మత్స్య శాఖ మంత్రిత్వ శాఖకు ప్రమాణ స్వీకారం చేశారు. ఈ మంత్రిత్వ శాఖలో అనేక సేవలు, మత్స్యకారులకు నైలాన్ వల మొదటిసారిగా ఇవ్వడం, విశాఖ పట్నం ఫిషింగ్ హార్బర్ ను ఏర్పాటు చేసి ఘనత, విశాఖ ఉక్కు కర్మాగారం శంకుస్థాపన చేయడంలో ప్రముఖ పాత్ర పోషించడం వంటి ఎన్నో కార్యక్రమాలు చేశారన్నారు. అనంతరం 1971లో అనకాపల్లి పార్లమెంట్ సభ్యుడిగా ఎన్నికై ఉడా చైర్మన్ చేశారని, 197780 ఎన్నికల్లో అనకాపల్లి పార్లమెంట్ సభ్యుడిగా ఎన్నికై ఆర్ ఇ సి ఎస్ సంస్థ ను అనకాపల్లి నియోజకవర్గం కసింకోటలో ఏర్పాటు చేసి రాష్ట్రంలోనే గొప్ప సంస్థగా తీర్చిదిద్దిన గొప్ప ఘనత తెచ్చిన నాయకుడుగా అప్పలనాయుడును కొనియాడారు. ఇలా శాశ్వతంగా నిలిచిపోయే పనులు ఎన్నో చేశారని, ఎవరికీ తలవంచని రాజకీయాలు చేశారని అన్నారు. రాజకీయాలలో ఎంత బిజీగా ఉన్నప్పటికీ మంచి కళాకారుడుగా గుర్తింపు పొందిన వ్యక్తిగా ఆల్ ఇండియా పోటీలు నిర్వహణలో పాల్గొని మహామంత్రి తిమ్మరసు పౌరాణిక నాటకంలో శ్రీకృష్ణదేవరాయలుగా నటించినందుకు గాను ఉత్తమ నటుడిగా ఎన్నికై అప్పటి ప్రధానమంత్రి ఇందిరాగాంధీ చేతుల మీదగా బహుమతి స్వీకరించి, ప్రశంసలు పొందిన పార్లమెంట్ సభ్యులు అని కొనియాడారు. అనేకమంది కళాకారుల్ని పార్లమెంటుకు తీసుకువెళ్లి కళా నైపుణ్యాన్ని వెలుగు తీసేనటువంటి మహా వ్యక్తిని శత జయంతి ఉత్సవాలు చేసుకోవడం ఎంతో అభినందనదాయకమని, ఆయన చేసిన సేవలు మర్చిపోలేనివని, ఇటువంటి వ్యక్తులు మన గౌరీయులలోఉన్నందుకు గర్వపడాలని భావితరాలకి వారి స్ఫూర్తిని తీసుకువెళ్లాలని, వారిని స్మరించుకొని వారికి స్థిర స్థాయిగా నిలిచే కార్యక్రమాలు చేయవలసిన అవసరం ఉందని, అందుకు అనకాపల్లి లో దివంగత ఎస్ ఆర్ ఏ ఎస్ స్మారకార్థం తగుకార్యక్రమం ఏర్పాటు చేస్తామని ప్రకటించారు. ఇలాంటి మహోన్నత వ్యక్తిని గౌరవింపబడే విధంగా అప్పలనాయుడు విగ్రహం అనకాపల్లిలో ఏర్పాటు చేయాలని కమిటీ సభ్యులకు సూచన చేశారు. అప్పలనాయుడు శతజయంతి 1925 2025 నివాళి సందర్భంగా నా జీవనయానం అనే పుస్తకాన్ని ఆవిష్కరించారు. అనంతరం అప్పలనాయుడు కుటుంబ సభ్యులను సత్కరించి గౌరవించారు. విశాఖ జీవీఎంసీ మేయర్ పీలా శ్రీనివాసరావు మాజీ ఎమ్మెల్యే పీలా గోవింద, మాజీ ఎమ్మెల్సీ బుద్ద నాగజగదీస్, గవరకార్పొరేషన్ చైర్మన్ సురేంద్ర, గవర కార్పోరేషన్ మాజీ చైర్మెన్ బొడ్డేడ ప్రసాద్, మాజీ మున్సిపల్ చైర్మన్ కొణతాల జగన్ తదితరులు ఎస్ ఆర్ ఏ ఎస్ సేవలను కొనియాడారు. విశ్రాంత వ్యాయామ ఉపాధ్యాయుల కె ఎన్ వి సత్యనారాయణ ( పైసా) అధ్యక్షతన ఈ కార్యక్రమం జరిగింది.

## బి పిచ్చమ్మకు గురుబ్రహ్మ జాతీయ అవార్డు

**చోడవరం, జనవరి 11, ప్రభాతవార్త**




చోడవరం డిగ్రీ కళాశాలలో కామర్స్ అధ్యాపకురాలు జాతీయ సేవా పథకం యూనిట్ 2 ప్రోగ్రామ్ ఆఫీసర్‌గా నాలుగు ఏళ్లుగా సేవలు అందిస్తున్న బి పిచ్చమ్మకు గురుబ్రహ్మ జాతీయ అవార్డు లభించింది. ఒకపక్క అధ్యాపకురాలుగా, మురపక్క ఎన్ఎస్ఎస్పిఒగా వివిధ మెడికల్ క్యాంపులు, పచ్చదనం పరిశుభ్రత కార్యక్రమాలు, వివిధ గ్రామాల్లో సేవా కార్యక్రమాలు నిర్వహించి, ఉత్తమ సేవలను అందిస్తున్నందుకుగాను ఆదివారం విశాఖ ప్రెస్ క్లబ్లో జరిగిన కార్యక్రమంలో ఈ పురస్కారం అందజేసినట్లు నిర్వాహకులు పి. కృష్ణ మూర్తి తెలిపారు. ఈ సందర్భంగా ఎన్. ఎస్ ఎస్ సేవలను గుర్తించి, విద్యా సేవలను గుర్తించి నందులకు ఎన్ ఎస్ ఎస్ ఆఫీసర్ బుల్లా. పిచ్చమ్మ ఆనందం వ్యక్త పరిచారు. ఈ కార్యక్రమంలో పట్టాసి చలపతిరావు, ప్రిన్సిపాల్, ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల అరకులోయ, ఎం.కృష్ణా రావు, ఇంగ్లీష్ అసిస్టెంట్, నాగ జ్యోతి, పొన్నాడ శ్రీరామ మూర్తి హెడ్ మాస్టర్, ఎం. పీ. పీ ఎస్, బింకిలి, వీరు ఈ కార్యక్రమంలో పాల్గొని పిచ్చమ్మ సేవలు కొనియాడారు.

## సాకేత్ జయంతి సందర్భంగా క్రీడ పోటీలు

**చోడవరం, జనవరి 11, ప్రభాతవార్త**




చోడవరం ప్రేమ సమాజం లో సాకేత్ ఫౌండేషన్, క్రీడా భారతి ఆధ్వర్యం లో సాకేత్ జయంతి కార్యక్రమంలో భాగంగా కనడ పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశానికి ఆర్క్ ప్రసాద్ అధ్యక్షత వహించగా చోడవరం సర్కిల్ ఇన్స్పెక్టర్ అప్పల రాజు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. అనేక మంది క్రీడాకారులు,సామాజికసంస్థల అధిపతులు పాల్గొన్న ఈ కార్యక్రమంలో విద్యార్థులు కబాడి ఆట లోపాల్గొన్నారు..జాతీయ అంతర్జాతీయ క్రీడల్లో పాల్గొన్న సీనియర్ అథల్ట్స్ పివిఎం నాగజ్యోతి పాల్గొని నేటి క్రీడాల్లో ఎంతో స్ఫూర్తి నింపారు..ముఖ్య అతిథిగా పాల్గొన్న సర్కిల్ ఇన్స్పెక్టర్ అప్పల రాజు మాట్లాడుతూ ఉత్తమ క్రీడాకారులకు వుండవలసిన క్రమ శిక్షణ,అంకిత భావం,ఇగో ను తొలగించుకోవడం లాంటి విషయాలు తెలిపారు.అలాగే మద్యానికి, డ్రగ్స్‌కు దూరంగా వుండాలనీ,సూర్యోదయం కి ముందే నిద్ర లేవడం లాంటి టిప్స్ తెలిపారు. ఈ సందర్భంగా సాకేత్ తల్లి తండ్రులను అభినందించి సన్మానించారు. ఈనెల 9,10 తేదీల్లో వివిధ పాఠశాల విద్యార్థులకు నిర్వహించిన కబాడి పోటీల్లో గెలుపొందిన విజేతలకు సిఐ అప్పలరాజు ప్రేమ సమాజం కార్యదర్శి ప్రసాద్ రాజు, మోహన్ వెటరన్ క్రీడాకారుల చేతుల మీదుగా బహుమతి ప్రదానం చేశారు. ఈ సంస్థ ప్రతినిధులు ప్రకాష్,గణేష్,నాగేశ్వర రావు తదితరులు పాల్గొన్నారు.

## అప్పలరాజు అరెస్టుపై అఖిలపక్షం ఆక్రోశం

**ఎస్ రాయవరం జనవరి 11 ప్రభాతవార్త**

న్యాయస్థానం ప్రభుత్వ బుట్టలో పడరాదు ప్రజాస్వామ్యవాదిపై పీడీ యాక్ట్ చట్టం చంద్రబాబుకి అప్పలరాజులకు ఒకటేగా ఒకరిని తొక్కేస్తే వందలాదిమంది అప్పలరాజులు వస్తారు సిపిఎం రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్ రావు వ్యాఖ్యనిచ్చారు.అడ్డురోడ్ జంక్షన్ వద్ద ఆదివారం అఖిలపక్షం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ.. ప్రజల పక్షాన నిలిచి పోరాడుతున్న సిపిఎం నేత అప్పలరాజును చూసి ప్రభుత్వం భయపడుతుందన్నారు. అక్రమార్కులు రోడ్డుపై తిరుగుతుంటే ప్రజల కోసం ప్రజల మధ్యన రాజ్యాంగబద్ధంగా పోరాడుతున్న వ్యక్తి పై పిడి యాక్ట్ ఎలా పెట్టారని ప్రశ్నించారు. అప్రజాస్వామ్యంగా పెట్టిన కేసును రద్దుచేసి అప్పలరాజును బేషరతుగా విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం అదాని, అంబానీ వంటి కార్పొరేటర్ శక్తులకు మోకరిల్లుతుందని ఆరోపించారు. రాజయ్యపేట, ధర్మపురం తదితర ప్రాంతాల్లో దళితులు, మత్స్యకారులు, రైతుల భూములను అన్యాయంగా లాక్కుంటుంటే అడ్డంకిగా ప్రజల తరఫున అప్పలరాజు నిలవడం నేరమా అని ప్రశ్నించారు. శ్రీకాకుళం నుంచి కోనసీమ వరకు వందలాది ఎకరాలను ప్రభుత్వం లాక్కుంటుందన్నారు. కార్పొరేట్ శక్తులకు సలామ్ చేస్తున్న పెద్దలను అరెస్టు చేయడం మానేసి పేదలు తరుపున నిలిచిన వ్యక్తిని ఇప్పుడు తన రాజకీయ సమాధిని తానే తవ్వుకుంటున్నారని జోష్యం చెప్పారు. ఒక్క అప్పలరాజును తొక్కేస్తే ప్రజా పోరాటాల ఆగిపోవని వందలాది మంది అప్పలరాజులు ఉద్భవిస్తారని పేర్కొన్నారు. సిపిఎం పార్టీ నేర్పింది పోరాటపటిమే తప్ప రాజీ పడే తత్వం కాదన్నారు. ప్రజల ఆందోళనలు పోరాటాల నుంచి పుట్టుకొచ్చిన నాయకులను నిర్బంధించలేరన్నారు. అఖిలపక్ష సమావేశం కోసం అనుమతి కోరితే ఇవ్వని ప్రభుత్వం ప్రజల పట్ల ప్రజల పై యుద్ధం ప్రకటించిన ప్రభుత్వంగా చెప్పుకొచ్చారు. సిపిఐ జిల్లా కార్యదర్శి రాజాన దొరబాబు మాట్లాడుతూ రాజయ్యపేట వ్యవహారంలో అప్పలరాజు తప్పేమీ లేదన్నారు. ప్రజలకు రావలసిన హక్కులపై ప్రజలను చైతన్యం చేశారు తప్ప నాయకులు అధికారుల పట్ల ఎప్పుడు మర్యాదపూర్వకంగా వ్యవహరించారు. న్యాయమైన డిమాండ్ లు అన్యాయం ఎలా అవుతుంది అన్నారు. గత ఎన్నికల్లో గెలిపించి అనితకు పాలాభిషేకం చేస్తే ఇప్పుడు ప్రజలపై పరిశ్రమల పేరిట విషం చిమ్ముతుందన్నారు. ఆమ్ ఆద్మీ పార్టీ జిల్లా కన్వీనర్ కొణతాల హరినాథ్ బాబు మాట్లాడుతూ ప్రజా సమస్యలపై పోరాడుతూ ప్రజల హృదయాన్ని గెలిచిన అప్పలరాజు పై కేసును వెనక్కి తీసుకోవాలని కలెక్టర్ ను కోరారు. జిల్లా ఉన్నతాధికారులు ప్రజలకు అండగా నిలవాలి కానీ ప్రభుత్వ పాలకులకు తొత్తులుగా ఉండకూడదని సూచించారు. సిపిఎం జిల్లా కార్యదర్శి జి. కోటేశ్వరరావు మాట్లాడుతూ అప్పలరాజు అరెస్టును ఖండించారు. జైల్లో కూడా అక్కడ ఖైదీలకు సరైన భోజనం పెట్టలేదని పోరాటం చేస్తున్న అతన్ని చూసి జైలు అధికారులు నివ్వెరపోతున్నారని పేర్కొన్నారు. ఉద్యోగాల వస్తాయని నమ్మబలికి ఊర్ల పై విషం చిమ్మే పరిశ్రమలు తెస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. క్యాన్సర్, గుండె జబ్బులు వంటివి అనేక మందికి వస్తున్నాయన్నారు. కార్యక్రమంలో సిపిఎం ఎస్ రాయవరం మండల కార్యదర్శి ఎం సత్యనారాయణ, నక్కపల్లి మండల కార్యదర్శి ఎం రాజేష్, ఐద్వా నాయకురాలు వరలక్ష్మి, రైతు ప్రజా సంఘ నాయకులు వెంకన్న, గంటా శ్రీరామ్, ఆర్ శంకర్రావు, కర్రీ అప్పారావు, చిరంజీవి, గనిశెట్టి సత్యనారాయణ, బి.ఎస్.పి నాయకులు ఎస్. రామచంద్రరావు, అప్పలరాజు భార్య లక్ష్మి, తల్లి నాయకులు తో పాటు స్థానిక ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## గ్రామాల్లో కోడిపందెం, పేకాట, గుండ్లాటలపై నిషేదం పండుగలకు స్టేజీ అనుమతులు తప్పనిసరి

- రూరల్ సీఐ అశోక్ కుమార్

**అనకాపల్లి జనవరి 11, ప్రభాతవార్త**



సకుంబ సపరివార సమేతంగా, ఉల్లాసంగా కుటుంబ సభ్యులతో ఈ సంక్రాంతి పండుగను అనకాపల్లి రూరల్ ప్రాంత ప్రజలు నిర్వహించుకోవాలని అనకాపల్లి రూరల్ సీఐ జీ.అశోక్ కుమార్ కోరారు. స్థానిక రూరల్ పోలీస్ స్టేషన్ పరిసరాల్లో ఆదివారం ఆయన మీడియాతో మాట్లాడారు. ఈ సంక్రాంతి పండుగ నేపథ్యంలో గ్రామాల్లో ఇప్పటికే సందడి వాతావరణం కన్పిస్తుందని, ఎక్కడెక్కడో స్థిరపడి సంక్రాంతి సందర్భంగా సొంత ఊరును, కుటుంబ సభ్యులను కలిసేందుకు సుదూర ప్రాంతాల నుంచి బంధువులు వస్తుంటారని అన్నారు. పండుగలను, సాంప్రదాయాలను దృష్టిలో ఉంచుకోని జిల్లా ఎస్పీ తుహీన్ సిన్హా, సబ్ డివిజనల్ డీఎస్పీ ఎం. శ్రావణి ఆదేశాల మేరకు గ్రామాల్లో గస్తీ ముమ్మరం చేశామన్నారు. ప్రజలందరూ పండుగను సుఖసంతోషాలతో చేసుకోవాలని, ఎటువంటి ప్రమాదాలు, అల్లర్లు లేకుండా జాగ్రత్తలు వహించాలన్నారు. ముందుగా కోడిపందాలు, పేకాట, గుండ్లాటలకు దూరంగా ఉండాలని, బహిరంగ మద్యం, తాగి వాహనాలు నడిపితే కేసులు నమోదు చేస్తామన్నారు. గ్రామాలలో స్టేజీ ప్రొగ్రాంలు నిర్వహించే నిర్వాహకులు సబ్ డివిజినల్ డీఎస్పీ కార్యాలయం నుంచి అనుమతులు పొందాలన్నారు. దూర ప్రాంతాలకు వెళ్లే ప్రజలు ఇరుగుపొరుగు, కుటుంబ సభ్యులతో పాటు పోలీసులకు సమాచారమిస్తే ఎల్ హెచ్ఎంఎస్( లాక్డ్ హౌస్ మోనటరింగ్ సిస్టమ్)ద్వారా గస్తీ ఏర్పాటు చేస్తామన్నారు. మీ విలువైన వస్తువులను జాగ్రత్త చేసుకోవాలని, పోలీసుల సేవలను వినియోగించుకోవాలని ఈ సందర్భంగా కోరారు. ఈ కార్యక్రమంలో రూరల్ ఎస్ఐ జి.రవికుమార్, అడిషనల్ ఎస్ఐ నాగేశ్వరరావు, స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఏపీ ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ స్టేట్ జాయింట్ సెక్రటరీగా బండారు సత్య బంగారు శెట్టి

**ఎలమంచిలి జనవరి 11, ప్రభాతవార్త**



పట్టణానికి చెందిన ప్రముఖ ఆడిటర్ బండారు సత్య బంగారు శెట్టి ఆంధ్రప్రదేశ్ ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ స్టేట్ జాయింట్ సెక్రటరీగా నియమితులైన సందర్భంగా బంగారు శెట్టి కి పలువురు అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా బండారు సత్య బంగారు శెట్టి మాట్లాడుతూ ఆర్యవైశ్య సంఘ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని తెలిపారు

## ఒడ్డే ఓబన్న త్యాగాలు యువతకు స్ఫూర్తిదాయకం కావాలి


**అనకాపల్లి, జనవరి 11, ప్రభాతవార్త**



స్వాతంత్ర్య ఉద్యమంలో వడ్డె ఓబన్న చేసిన త్యాగాలు, ఆయన జీవితం యువతకు ఒక స్ఫూర్తిగా మారుతుందని జిల్లా రెవిన్యూ అధికారి వై. సత్యనారాయణ రావు పేర్కొన్నారు. ఒడ్డే ఓబన్న 219వ జయంతి వేడుకలను ఆదివారం కలెక్టరేట్ కార్యాలయ సమావేశ మందిరంలో ఘనంగా నిర్వహించారు. ఒడ్డే ఓబన్న చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ వడ్డె ఓబన్న భారత స్వాతంత్ర్య ఉద్యమంలో ఒక గణనీయమైన పాత్రను పోషించిన ముఖ్యమైన వ్యక్తి అని, ఆయన స్వరాజ్యం కోసం చేసిన కృషి, బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా సాగించిన ఉద్యమం, సామాన్య ప్రజల కోసం చేసిన పోరాటం ఇప్పటి యువతకు స్ఫూర్తిదాయకమన్నారు. ప్రజలలో ఆయనపై బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా పోరాడిన వీరుడిగా, సామాన్యుల హక్కుల కోసం చేసిన పోరాటంలో నాయకుడిగా ప్రత్యేక గుర్తింపు ఉందన్నారు. ఆయన స్వాతంత్ర ఉద్యమంలో చేసిన త్యాగాలకు గౌరవంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ప్రతీ సంవత్సరం జనవరి 11న వడ్డె ఓబన్న జయంతి ని అధికారికంగా జరుపుకోవాలని నిర్ణయించిందని, ఈ ఆదేశం వడ్డె ఓబన్న వారసత్వాన్ని గౌరవించేలా, ఆయన త్యాగాలను, సమాజం కోసం చేసిన సేవలను గుర్తుచేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో గవర కార్పొరేషన్ చైర్మన్ మల్ల సురేంద్ర, సంఘసభ్యులు మాజీ మండల విద్యాశాఖాధికారి కింతా డమోహన్ రావు, జిల్లా బి.సి. సంక్షేమ అధికారి, ఎబిసిడబ్ల్యుఓలు, హెచ్‌డబ్ల్యుఓలు, ప్రజా ప్రతినిధులు, సంక్షేమ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

## కాలనీలు సందర్శించిన ఎమ్మెల్యే

**చోడవరం, జనవరి 11, ప్రభాతవార్త**



గత ప్రభుత్వంలో చీడికాడ రోడ్డులో నిర్మించిన కాలనీలను చోడవరం ఎమ్మెల్యే కేఎస్ఎన్ఎస్ రాజు కాలనీవాసుల అభ్యర్థన మేరకు ఆదివారం పరిశీలించారు. కాలనీలో ఎలాంటి మౌలిక వసతులు లేవని కాలనీవాసులందరూ ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాలువలు, రోడ్లు, మంచినీటి సదుపాయము, స్మశాన వాటిక వంటి వాటిని ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తామన్నారు. ఇందుకు సంక్రాంతి పండుగ వెళ్లిన వెంటనే అధికారులు తీసుకుని వచ్చి ఏర్పాటు చేస్తానన్నారు. అలాగే కాలనీ మీదుగా వెళ్లే హెచ్టి లైన్లను అధికారులతో మాట్లాడి క్రమబద్ధీకరిస్తానని చెప్పారు. అనంతరం కాలనీవాసులందరూ ఎమ్మెల్యేకు వినతిపత్రం అందజేశారు. ఈ కాలనీ లో అన్ని వీధిలో తిరిగి సమగ్ర ప్రణాళిక తయారు చేయిస్తానని అనంతరం సమస్యలను పరిష్కరిస్తానని గుర్తు చేశారు. ఈ కాలనీకి ఏ పేరు పెట్టారు అనే ప్రజలను అడగగా ఎలాంటి నామకరణం లేదని తెలుపగా మీరందరూ కాలనీకి మంచి పేరు సూచించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగు రైతు రాష్ట్ర ఉపాధ్యక్షుడు మల్లు నాయుడు, టిడిపి పట్టణ అధ్యక్షులు చిన్న, హాస్పటల్ కమిటీ చైర్మన్ దేవరపల్లి వెంకట అప్పారావు, ఎంపీటీసీ రూపా దేవి చిన్న, వంగలి దివ్య శేషు, నౌడు సుధాకర్, అనకాపల్లి ఎస్సీ సెల్ అధ్యక్షులు ఎలకా మల్లిబాబు, హాస్పిటల్ కమిటీ డైరెక్టర్ పార్వతి దేముడు, స్థానిక నాయకులు అయ్యప్ప, అధిక సంఖ్యలో మహిళలు కార్యకర్తలు పాల్గొన్నారు.

## కోడిపందాలు ఆడుతున్నముగ్గురిని అదుపులోకి తీసుకున్న రూరల్ పోలీసులు..

**ఎలమంచిలి, జనవరి 11, ప్రభాతవార్త**



మండలంలోని ఏటి కొప్పాక గ్రామ సమీపంలో కోడిపందాలు జరుగుతున్నాయి అని సమాచారం మేరకు రూరల్ ఎస్సై ఉపేంద్ర తన సిబ్బందితో దాడి చేయగా కోడిపందాలు ఆడుతున్న ముగ్గురిని అదుపులోకి తీసుకున్నట్లు రూరల్ ఎస్సై ఉపేంద్ర తెలిపారు. రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో కోడిపందాలు, జూదం, ఎక్కడైనా ఆడిన ఆడిపించిన కఠిన చర్యలు తీసుకుంటామని రూరల్ ఎస్సై ఉపేంద్ర తెలిపారు.

11-1P0g7exHMNWJQE.qxd:11-1P0g7exHMNWJQE.qxd 1/1/02 7:37 AM Page 1






## కదిరిలో వడ్డే ఓబన్న జయంతి వేడుకలు

కదిరి, జనవరి 11 ప్రభాతవార్త: స్వాతంత్ర్య సమరయోధుడు వడ్డే ఓబన్న 219 జయంతి వేడుకలను ఆదివారం కదిరి పట్టణంలో ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని వడ్డే ఓ బన్న విగ్రహానికి ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్, వడ్డెర సంఘం నాయకులు టిడిపి నాయకులు పాల్గొని పూల మాలలు వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ మాట్లాడుతూ.. సమాజంలో అన్ని వర్గాల ప్రజలను మంచి చేయాలన్న ఆలోచన ధోరణితో ఉన్న ప్రభుత్వం కూటమి ప్రభుత్వం అన్నారు. జగన్‌మోహన్‌రెడ్డికి ప్రతిపక్ష హోదా పోయినప్పటికి మత విద్వేశాలు, అరాచకాలు పాల్పడుతున్నారని విమర్శించారు. టిటిడిపై వైఎస్ జగన్ కుట్రలు పన్నుతున్నారని మత ప్రచారం ప్రోత్సహించి తోడ్పాటుకు పాల్పడి హిందూ దార్మిక సంస్థలపై దాడికి కుట్రలు చేస్తున్నాడని ఆరోపించారు. రాష్ట్రంలో కానీ దేశంలో కానీ హిందూ తత్వాన్ని అణగదొక్కాలని జగన్ కుట్ర చేస్తున్నారు. సరైన సమయం వచ్చింది కావున వడ్డే కులస్తులు ఎప్పుడూ కూటమి ప్రభుత్వాన్ని ఆదరించాలని, వచ్చే స్థానిక ఎన్నికల్లో కూటమి ప్రభుత్వానికి పట్టం కట్టాలని ఎమ్మెల్యే పిలుపు చేశారు. వడ్డే ఓబన్న జీవితం మనకు స్ఫూర్తి దాయకమని జీవితంలో ప్రతి ఒక్కరు వడ్డే ఓబన్నను ఆదర్శంగా తీసుకుని ముందుకు పోవాలన్నారు. వడ్డే ఓబన్న బ్రిటీష్ పాలకులపై పోరాటాలు చేసి ఆంగ్లేయుల సైన్యాన్ని గడగడలాడించి చివరకు ఆయన వీర మరణం పొందారని అన్నారు. అలాంటి మహనీయుల ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు పాటు పడాలన్నారు. మాజీ ఎమ్మెల్యే ఎమ్.ఎస్.పార్ధసారధి, బిజెపి నాయకులు తెలుగు గంగాధర్, మున్సిపల్ కౌన్సిలర్లు, జనసేన నియోజకవర్గ ఇన్‌చార్జ్ భైరవ ప్రసాద్, వడ్డెర సంఘం నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# స్వచ్ఛంద రక్తదానం 88.60 శాతమే

● యువత ఇంకా మరింత ముందుకు రావాలి ● వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్




విజయవాడ, జనవరి 11 ప్రభాతవార్త ప్రతినిధి: రాష్ట్రంలో స్వచ్ఛంద రక్తదానం 88.60శాతమే ఉందని, ఇది మరింత పెరగాలని వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ అన్నారు. 2025-26లో డిసెంబర్ వరకు 7.03 లక్షల యూనిట్ల రక్తం సేకరణ కిందటి ఆర్థిక సంవత్సరంలో 5.34 లక్షల యూనిట్ల రక్తం స్వీకరణ ఇందులో వాలంటీర్‌గా వచ్చిన బ్లడ్ 88.60శాతం. ఇది 100శాతం కావాలన్న మంత్రి, రక్తదానం చేసేందుకు యువత మరింత ముందుకు రావాలని రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ పిలుపు ఇచ్చారు. యువత శరీరారోగ్యంతో తీవ్ర అనారోగ్యంతో బాధపడే వారి ప్రాణాలకు భరోసా ఏర్పడుతుందని పేర్కొన్నారు. రాష్ట్రంలో ఏ యేడాదికేడాది రక్తదానందాతలు చేసే వారి సంఖ్య స్వల్పంగా పెరుగుతున్నా.. అవసరం అధికంగా ఉన్నందున యువత మరింత ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఏటా జనవరి 12న జాతీయ యువజన దినోత్సవం (నేషనల్ యూత్ డే) సందర్భంగా రక్తదాన కార్యక్రమాలు జరుగుతున్నాయని ఇందులో భాగంగా విజయవాడలోని ప్రభుత్వ సిద్ధార్థ వైద్య కళాశాలలో సోమవారం ఉదయం జరిగే రక్తదాన కార్యక్రమానికి మంత్రి ( సత్యకుమార్ హాజరుకాబోతున్నారు. నేషనల్ యూత్ డే సందర్భాన్ని పురస్కరించుకొని రాష్ట్ర వ్యాప్తంగా సుమారు 40 రక్తదాన శిబిరాలు జరగబోతున్నాయి. ఈ మేరకు మంత్రి ఆదివారం జారీచేసిన ప్రకటనలో రక్తదానం చేయడంవల్ల సామాజిక సేవలో పాల్గొన్నామన్న మానసిక సంతృప్తి కూడా కలుగుతుందని పేర్కొన్నారు.



ఒక యూనిట్ రక్తం ముగ్గురు ప్రాణాలు కాపాడుతుందని తెలిపారు. నూటికి నూరు శాతం రక్తదానం వాలంటరీగా జరగాలని పేర్కొన్నారు. రక్త దానం ప్రాధాన్యతపై యువతలో మరింత అవగాహన తీసుకురావాలని మంత్రి అధికారులను ఆదేశించారు. నేషనల్ యూత్ డే పురస్కరించుకుని స్టేట్ ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ ప్రాజెక్టు డైరెక్టర్ నీలకంఠారెడ్డి రాష్ట్రంలో రక్తదాన సేకరణ, ఇతర వివరాలను మంత్రి సత్యకుమార్ కు వివరించారు. 2024- 25 ఆర్థిక సంవత్సరంలో 5.34 లక్షల యూనిట్ల రక్తాన్ని సేకరించగా ఇందులో స్వచ్ఛందంగా 88.60 శాతం వచ్చింది. 2025-26లో గత నెలాఖరు నాటికి 7.03 లక్షల యూనిట్లు పొందగా ఇందులో 88.55శాతం సేవా భావంతో వచ్చింది. మిగిలిన రక్తం బాధిత బంధువుల నుంచి సేకరించారు. ప్రభుత్వ, రెడ్ క్రాస్ సొసైటీ, ఛారిటబుల్, ఇతర సంస్థల (394) ద్వారా రక్తాన్ని సేకరిస్తున్నాం 2025-26లో గత నెలాఖరు వరకు సేకరించిన రక్తంలో 94,262 యూనిట్లు తల్లి, శిశువుల, 73,048 యూనిట్లు క్యాన్సర్, 54,581 యూనిట్లు రోడ్డు ప్రమాదాల్లో గాయపడిన వారికి, 19,161 యూనిట్లు సికెల్‌సెల్, 17,274 యూనిట్లు తలసేమియా, మిగిలిన యూనిట్లను ఇతర బాధితులకు ఉచితంగా అందించినట్లు మంత్రి సత్యకుమార్‌కు నీలకంఠారెడ్డి వివరించారు. సర్జరీలు, క్షతగాత్రులు, క్యాన్సర్ బాధితులకు అందించే శస్త్రచికిత్సతోపాటు తలసేమియా, కిడ్నీ వంటి దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులకు రక్తం చాలా వరకు అవసరమవుతుందని పేర్కొన్నారు.

### బ్లడ్ దొరక్క ప్రాణాలు పోతున్నాయ్..

రక్తదానం అనంతరం కోల్పోయిన రక్తం 24-48 గంటల్లోపే శరీరంలోనికి తిరిగి చేరుకుంటుంది. ఎర్ర రక్త కణాలు వారంలోనే తిరిగి పుంజుకొంటాయి. రక్తదానం అనంతరం సమతుల ఆహారం తీసుకుంటే నీరసించిపోవడం అన్న సమస్య తలెత్తదు. దేశంలో రక్తం, రక్త ఉత్పత్తులు అందక 12వేల మంది ప్రతిరోజు ప్రాణాలు విడుస్తున్నారు. రక్తదాన్ని ఎర్ర రక్త కణాలు, ప్లేటులెట్స్, ప్లాస్మాలుగా విభజించి వినియోగించడం ద్వారా మంచి ఫలితాలు కనిపిస్తాయి. తరచూ రక్తదానంచేస్తే శరీరంలో ఐరన్ స్థాయిలు తగ్గి, గుండె సంబంధిత వ్యాధులు, గుండెపోట్లను నివారించవచ్చు. ప్రతి గ్రూపు రక్తము అవసరమే ముఖ్యంగా ఓ నెగెటివ్ వంటి గ్రూపుల రక్తం దొరకడం అరుదు. అత్యవసర సమయాల్లో అలాంటి వారికి రక్తదానం చేయడంవల్ల ఉపయోగం ఉంటుంది. ఆరోగ్యాన్ని నిత్యం పరీక్షించుకోవడానికి చేసుకోవడానికి రక్తదానం ఉపయోగపడుతుంది. దేశంలో రక్తదానం చేసేందుకు అర్హులైన వారు 45 కోట్ల మంది ఉండగా వివిధ అపోహలతో 85 మందిపైగా యువత ఇందుకు ముందుకు రావట్లేదు. దేశ వ్యాప్తంగా ఏడాదికి 1.50 కోట్ల యూనిట్ల రక్తం అవసరం ఉంది. ఏటా పది లక్షల నుంచి 40 లక్షల యూనిట్ల కొరత ఉంటోంది.

# పిఠాపురంలో ఉత్సాహంగా పీఠికాపుర సంక్రాంతి మహోత్సవాలు




- ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్సీ కొణిదెల నాగబాబు

పిఠాపురం, జనవరి 11 ప్రభాతవార్త బ్యూరో: సంక్రాంతి సందర్భంగా పిఠాపురం పట్టణం ఆర్ఆర్బీహెచ్ఆర్ కళాశాల మైదానంలో డిసెంబర్ 9న ప్రారంభమైన పీఠికాపుర సంక్రాంతి మహోత్సవాలు రెండో రోజు శనివారం ఉత్సాహంగా కొనసాగాయి. రాష్ట్ర పర్యాటక శాఖ ఆధ్వర్యంలో వివిధ జిల్లాలకు చెందిన ప్రసిద్ధ జానపద కళారూపాల ప్రదర్శన ప్రేక్షకులను ఆకట్టుకుంది. శ్రీకాకుళం జిల్లా నుంచి తప్పెటగుళ్ళు, ఆదివాసీల కొమ్ము కోయ నృత్యం, కర్నూలు నుంచి డప్పు కళాకారుల బృందం, సంప్రదాయ కూచిపూడి నాట్యం, పులి వేషాలు, ఉరుముల నృత్యం, అంభిక ఆర్కెస్ట్రా, జబర్దస్త్ సినీ కళాకారులతో పీఠికాపుర సంక్రాంతి మహోత్సవ రెండవ రోజు కన్నుల పండుగగా జరిగింది. రెండో రోజు శనివారం జరిగిన సంక్రాంతి సంబరాలకు ఎమ్మెల్సీ కొణిదెల నాగబాబు, జిల్లా రెవెన్యూ అధికారి జె.వెంకటరావు, డీసీసీబీ చైర్మన్ తుమ్మల రామస్వామి ,జెడ్పీ సీఈవో, ఇన్చార్జ్ జిల్లా పర్యటక అధికారి వీవీఎస్.లక్ష్మణరావు, కాకినాడ, పెద్దాపురం ఆర్డీవోలు ఎస్ మల్లి బాబు, కె.శ్రీరమణి, డ్వామా పిడి ఎ.వెంకటలక్ష్మి ౄ, తదితర అధికారులు హాజరై కళా ప్రదర్శనలు తిలకించారు. అనంతరం కళాకారులకు మెమొంటోలు అందజేసి అభినందనలు తెలియజేశారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్సీ కె .నాగబాబు మాట్లాడుతూ.. సంక్రాంతి సందర్భంగా అందరి జీవితాల్లో ఆనంద సంతోషాలు వెల్లివిరియాలని పిఠాపుర వాసులందరికీ సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు. రాష్ట్ర ప్రభుత్వం పర్యాటక శాఖ ఆధ్వర్యంలో పిఠాపురంలో మూడు రోజుల పాటు నిర్వహిస్తున్న పీఠికా పుర సంక్రాంతి సంబరాల్లో భాగం కావడం చాలా సంతోషంగా ఉందన్నారు. కూటమి ప్రభుత్వం అధికారం చెపట్టిన ఒకటిన్నర సంవత్సర కాలంలో పిఠాపురం నియోజకవర్గంలో గౌరవ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సుమారుగా రూ.500 కోట్లతో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం గొప్ప విశేషమన్నారు. పవన్ కళ్యాణ్ లాంటి బలమైన వ్యక్తిని నియోజకవర్గ శాసనసభ్యుడిగా గెలిపించి రాష్ట్ర ఉప ముఖ్యమంత్రిగా నిలిపిన మీ అభిమానం తన జీవితానికి నిజమైన ఆనందాన్నిచ్చిందని, పిఠాపురం ప్రజలందరికి జీవితాంతం రుణపడి ఉంటానని ఈ సందర్భంగా ఎమ్మెల్సీ నాగబాబు కృతజ్ఞతలు తెలిపారు.



కార్యక్రమంలో రాష్ట్ర సాంస్కృతిక శాఖ డైరెక్టర్ ఆర్ మల్లికార్జునరావు, అసిస్టెంట్ డైరెక్టర్ సిహెచ్ శ్రీనివాసరావు, రాజమండ్రి విజయ శంకర ప్రభుత్వ సంగీత, నృత్య కళాశాల ప్రిన్సిపాల్ శ్రీనివాస్ శర్మ; డీఆర్డీఏ పీడీ శ్రీనివాసరావు, సమాచార పౌర సంబంధాల శాఖ ఏఈఐఈ సీ.బాబురావు, డీసీవో బి.శ్రీనివాసరెడ్డి, సెట్రాజ్ సీఈవో కాశీవిశ్వేశ్వరరావు, అసిస్టెంట్ టూరిజం అధికారి వి.త్రిమూర్తులు, ఇతర శాఖల జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



కోడి పందాలు, జూదాలు కోసం పటిష్టంగా బరుల ఏర్పాట్లు

## అడ్రస్‌లేని పోలీస్ స్పెషల్ టీమ్

జగ్గయ్యపేట, జనవరి 11 ప్రభాతవార్త: ఉన్నత న్యాయస్థానాలు స్పష్టంగా ఆదేశాలు జారీచేసినా అసాంఘిక కార్యక్రమాలకు నిర్వాహకులు ఏమాత్రం తగ్గటంలేదు. ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట నియోజకవర్గ పరిధిలోని పలు గ్రామాల్లో భోడి పండుగతోపాటు కోడి పందాలు, కాయ్ రాజా కాయ్ జూదాలు జోరుగా నిర్వహించేందుకు బరులను సిద్ధంచేశారు. గ్రామాల శివార్లలో పొలాలు, మామిడి తోటల్లో ప్రత్యేక శిబిరాలను బెట్టింగ్స్ బృందాలు సిద్ధం చేశారు. కోడి పందాలు మరోపక్క పేకాటలు, మూడు ముక్కల జూదాలు, మద్యం అమ్మకాలకు ఎప్పటిలాగే దళారీలు సిద్ధమైనట్లు సమాచారం. జగ్గయ్యపేట పట్టణం, మండలం, వత్సవాయి, పెనుగంచిప్రోలు మండాల పరిధిల్లోని పలు గ్రామాల్లో పందాల శిబిరాలను గతంలో మాదిరిగానే ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిసింది. జగ్గయ్యపేట ప్రాంతంలో ప్రతి ఏడాది సంక్రాంతి పర్వదిన మూడు రోజులపాటు కోడి పందాలు, రకరకాల జూదాలు, అక్కడే లిక్కర్ అమ్మకాలు కూడా జోరుగా నిర్వహించటం నిర్విఘ్నంగా కొనసాగుతోంది. జగ్గయ్యపేట పట్టణంతోపాటు మండలం, వత్సవాయి, పెనుగంచిప్రోలు మండలాల పరిధుల్లో పలు రియల్ ఎస్టేట్ ప్లాట్లు, పొలాల్లో పందెం బరులు ఏర్పాట్లు జరుగుతున్న నేపథ్యంలో నిర్భయంగా అసాంఘిక క్రీడలు కొనసాగనున్నాయి. భోగి, సంక్రాంతి, కనుమ పండుగల మూడు రోజులపాటు ఇవి కొనసాగనున్నాయి. మరి! పాలకులు, అధికార యంత్రాంగం ఏ విధంగా స్పందిస్తారో వేచి చూడాల్సివుంది.

## అల్మాంట్ కిడ్ సిరప్ రాష్ట్రానికి సరఫరా జరగలేదు

విజయవాడ, జనవరి 11 ప్రభాతవార్త ప్రతినిధి: జలుబు తగ్గించేందుకు చిన్నారులకు వాడే అల్మాంట్‌కిడ్ సిరప్ రాష్ట్రానికి సరఫరా జరగలేదని రాష్ట్ర ఔషధ నియంత్రణ మండలి తెలిపింది. బీహార్కు చెందిన ట్రిడస్ రెమెడీస్ సంస్థ తయారుచేసిన ఏఎల్ 24002 బ్యాచ్ సిరప్‌లో మోతాదుకు మించి ఇథిలీన్ గ్లైకాల్ ఉన్నట్లు కలకత్తాలోని ల్యాబ్లో పరీక్షి ంచగా తేలింది. దీనిని అనుసరించి... రాష్ట్ర ఔషధ నియంత్రణ మండలి రాష్ట్ర వ్యాప్తంగా తనిఖీలు చేపట్టింది. ప్రైవేటు మందుల దుకాణాల్లో వీటి విక్రయాలు జరగడంలేదని, దిగుమతి కాలేదని ప్రాథమ్నికగా తేలింది. ఇంకా తనిఖీలు.. బిల్లుల పరిశీలన జరుగుతోంది. ప్రభుత్వాసుపత్రులకు మందులను సరఫరా చేసే రాష్ట్ర వైద్య, మౌలిక సదుపాయాల సంస్థ ద్వారా కూడా ఈ సిరప్ కొనుగోలు జరగలేదు. అప్రమత్తంగా ఉండాలని అధికారులను రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ ఆదేశించారని నేడొక ప్రకటనలో వైద్య ఆరోగ్య శాఖ తెలిపింది.

## నీరు-చెట్టు బిల్లులు క్లియర్

విజయవాడ, జనవరి 11 ప్రభాతవార్త ప్రతినిధి: 2014-19 మధ్య కాలానికి చెందిన నీరు-చెట్టు పథకానికి సంబంధించిన బిల్లుల చెల్లింపుల ప్రక్రియను రాష్ట్ర ఆర్థిక శాఖ దాదాపు పూర్తి చేసింది. ఆర్థిక శాఖ వద్దకు వచ్చిన బిల్లులన్నింటినీ ఇప్పటికే క్లియర్ చేసింది. నీరు-చెట్టు బిల్లుల చెల్లింపులపై సిఎం చంద్రబాబు సూచనలతో ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ ఎప్పటి కప్పుడు ఇరిగేషన్, ఫైనాన్స్ అధికారులతో వరుస సమీక్షలు జరుపుతున్నారు. దీంట్లో భాగంగా ఫైనాన్స్, ఇరిగేషన్, జీఎస్టీ విభాగాలకు చెందిన ఉన్నతా ధికారులతో ఆదివారం మంత్రి పయ్యావుల సమావేశమయ్యారు. ఈ వారం అప్ లోడ్ అయిన రూ. 40 కోట్ల నీరు-చెట్టు బిల్లుల చెల్లింపుల ప్రక్రియపై సమీక్షి ంచారు. వెంటనే బిల్లులను చెల్లింపుల ప్రక్రియను చేపట్టాలని ఆదేశిం చారు. కూటమి ప్రభుత్వం ఏర్పడినప్పటి నుంచి ఇప్పటి వరకు సుమారు రూ. 800 కోట్ల మేర బిల్లుల చెల్లింపులు జరిగాయని సమావేశంలో మంత్రి గుర్తు చేశారు. ప్రస్తుతం చెల్లింపుల ప్రక్రియలో ఉన్న రూ. 40 కోట్ల బిల్లులతో కలుపుకుని మొత్తంగా రూ. 840 కోట్లు చెల్లింపులు జరిపినట్టు అవుతుందని అధికారులు మంత్రికి వివరించారు. ఇంకా ఏమైనా పెండింగ్ బిల్లులు ఉంటే వాటిని కూడా త్వరితగతిన చెల్లింపుల ప్రక్రియలో పెట్టాలని మంత్రి ఇరిగేషన్ అధికారులకు సూచించారు. అయితే జీఎస్టీ రిజిస్ట్రేషన్ కాకపోవడం వల్ల సుమారు రూ.60 కోట్ల మేర బిల్లులు అప్ లోడ్ కావడం లేదని.. దీంతో ఇవి ఆర్థిక శాఖ వద్దకు రాలేదని అధికారులు మంత్రి దృష్టికి తెచ్చారు. దీనిపై జీఎస్టీ అధికారులతో మంత్రి చర్చించారు. ప్రతి ఈఈ కార్యాలయంలో ఇరిగేష న్, జీఎస్టీ అధికారులతో ఓ కౌంటర్ ఏర్పాటు చేయాలని మంత్రి ఆదేశించారు. సదురు కాంట్రాక్టర్లతో జీఎస్టీ రిజిస్ట్రేషన్ ప్రక్రియను దగ్గరుండి చేయించా లని... అలాగే త్వరితగతిన బిల్లులను అప్ లోడ్ అయ్యేలా చర్యలు తీసుకోవా లని మంత్రి పయ్యావుల ఆదేశించారు. ఎలాంటి జాప్యం లేకుండా జీఎస్టీ సమస్యను పరిష్కరించే దిశగా చర్యలు తీసుకోవాలని సూచించారు. జీఎస్టీ సమస్యతో పెండింగులో ఉన్న రూ.60 కోట్లకు బిల్లులను చెల్లించడానికి ఆర్థిక శాఖ సిద్దంగా ఉందని పయ్యావుల చెప్పారు. దీన్ని దృష్టిలో పెట్టుకుని బిల్లులను త్వరితగతిన అప్ లోడ్ చేయించి ఆర్థిక శాఖ వద్దకు చేరేలా చూడాలని ఇరిగేషన్, జీఎస్టీ అధికారులకు మంత్రి ఆదేశించారు. నీరుచెట్టు బిల్లుకు సంబంధించి ఇంకా ఏమైనా పెండింగ్ విషయాలు ఉంటే తన దృష్టికి తీసుకురావాలని ఎమ్మెల్సీ బీద రవిచంద్ర యాదవ్‌ను మంత్రి కేశవ్ కోరారు.

# భక్తుల సహకారంతో వేదపాఠశాల అభివృద్ధి

## దుర్గగుడి ఇఓ వికె శ్రీనానాయక్




ఇంద్రకీలాద్రి, జనవరి 11 ప్రభాతవార్త: శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పోరంకిలోని వేదపాఠశాలను దాతల సహకారంతో అబివృద్ధి చేసి, ఒక ఆదర్శవంతమైన కేంద్రంగా తీర్చిదిద్దుతామని ఇఓ వికె శీనా నాయక్ తెలిపారు. ఇఓ, చైర్మన్‌ల ఆదేశాల మేరకు పోరంకి వేదపాఠశాల నూతన హంగులను అద్దుకుంటోంది. అభివృద్ధి పనులు వేగంగా జరుగుతున్నాయి. పాఠశాల ఆవరణలో నూతన గోశాలపనులు ఇఓ పర్యవేక్షిస్తున్నారు. పనుల నాణ్యతను ఇఇ రాంబాబు పర్యవేక్షిస్తున్నారు. పాఠశాలలో ఆర్‌ఓ వాటర్ ప్లాంట్, విశ్రాంతి గదులు, స్లాబ్ మరమ్మత్తులు పూర్తయ్యాయి.

### దుర్గమ్మసేవలో విఐపిలు



హైకోర్టు న్యాయమూర్తికి దుర్గమ్మవారి చిత్రపటం అందిస్తున్న దృశ్యం

దుర్గమ్మవారిని ఏపి హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ టి.మల్లి ఖార్జునరావు ఆదివారం సతీ సమేతంగా దర్శించుకున్నారు. బాపట్ల ఎంపి తెన్నేటి కృష్ణప్రసాద్ కూడా దుర్గమ్మవారిని దర్శించుకున్నారు. వారికి దుర్గమ్మ వారి ప్రసాదం, శేషవస్త్రం, మెమొంటోలు అందించారు. వేదపండితులు వేదాశీర్వచనాలు పలికారు.



## శిరిడిలో మంత్రి లోకేష్ దంపతులు

- నేడు కాకడ హారతి సేవకు హాజరు

విజయవాడ, జనవరి 11 ప్రభాతవార్త ప్రతినిధి: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఐటీ, విద్యాశాఖల మంత్రి నారా లోకేశ్, తన అర్ధాంగి బ్రహ్మణితో కలిసి సుప్రసిద్ధ పుణ్యక్షేత్రం శిరిడీ చేరుకున్నారు. శిరిడీ సాయినాథుని దర్శించుకునేందుకు వచ్చిన లోకేశ్ దంపతులకు ఆలయ అధికారులు ఘనంగా స్వాగతం పలికారు. సోమవారం ఉదయం జరిగే కాకడ హారతి సేవలో లోకేశ్, బ్రహ్మణి దంపతులు పాల్గొని ప్రత్యేక పూజలు చేయనున్నారు. శిరిడీ విమానాశ్రయంలో మంత్రికి కోపర్‌గావ్ ఎమ్మెల్యే, సాయిబాబా సంస్థాన్ ట్రస్ట్ మాజీ ఛైర్మన్ అశుతోష్ ఆకాశరావు కాలే, ఇతర అధికారులు సాదరంగా స్వాగతం పలికారు. ఈ పర్యటనలో మంత్రి లోకేశ్ వెంట చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని కూడా ఉన్నారు.



## పారసాంలో పూర్వ విద్యార్థుల అపూర్వ కలయిక

నెల్లిమర్ల (విజయనగరం జిల్లా), జనవరి 11 ప్రభాతవార్త: వాళ్లంతా 27 సంవత్సరాల క్రితం ఆ పాఠశాలలో పదో తరగతి చదివారు. ఇన్నాళ్లకు మళ్లీ వాళ్లంతా కలుసుకున్నారు. ఒకరినొకరు చూడగానే ఒకటే ఆనందం. కేరింతలు కొట్టి నృత్యాలు చేశారు. పరస్పరం యోగక్షేమాలు తెలుసుకున్నారు. రోజంతా ఆనందంగా గడిపారు. అప్పటి గురువులను ఈ కార్యక్రమానికి ఘనంగా సత్కరించి రుణం తీర్చుకున్నారు. ఈ వేడుకలు విజయనగరం జిల్లా నెల్లిమర్ల మండలం పారసాం ఉన్నత పాఠశాలలో ఆదివారం జరిగాయి. ఆ పాఠశాలలో 1997 98 విద్యా సంవత్సరంలో పదవ తరగతి పూర్తి చేసిన ఆ బ్యాచ్ విద్యార్థులతో ఆదివారం ఆ పాఠశాల వేదికగా అపూర్వ కలయిక కార్యక్రమం జరిగింది. ఉద్యోగరీత్యా వేర్వేరు ప్రాంతాల్లో స్థిరపడిన వారంతా 27 సంవత్సరాల తర్వాత ఆదివారం పాఠశాలకు చేరుకుని ఆనందాన్ని పంచుకున్నారు. పాత సంఘటనలను నెమరు వేసుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రస్తుత ప్రధానోపాధ్యాయుడు, రాష్ట్ర ప్రభుత్వ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత సిద్ధాంతం త్రినాధరావు పాటు, అప్పటి గురువులను ఘనంగా సత్కరించి జ్ఞాపకాలు అందజేశారు. తమ బ్యాచ్ తరపున పాఠశాల అభివృద్ధికి తమ వంతుగా 30 వేల రూపాయలు విరాళాన్ని ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయునికి అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, గ్రామ పెద్దలు, గ్రామస్తులు, పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

# నాసిరక విత్తనాలు... పంట శూన్యం

విత్తన కంపెనీల మోసాలకు రైతే బలికావాలా?

పులివెందుల, జనవరి 11 ప్రభాతవార్త: కోటి ఆశలతో సాగుచేసిన కందిపంటపై ఆశలు పెట్టుకున్న రైతున్నకు నాసిరక విత్తనాలు శాపంగా మారాయి. పులివెందుల పట్టణంలోని శ్రీ బాలాజీ రైతు డిపోలో కొనుగోలు చేసిన లేపాక్షి కంపెనీకి చెందిన కంది విత్తనాలతో పంట సాగు చేసిన రైతుకు పంట రాబడి వచ్చే సమయానికి పంట దెబ్బతిని రాబడి శూన్యంగా మారిన సంఘటన పులివెందుల నియోజక వర్గంలోనీ సింహాద్రి పురం మండలం రావుల కొలను గ్రామంలో చోటు చేసుకుంది. రావుల కొలను గ్రామంలో కదిరి రవిశంకర్ రెడ్డి అనే రైతు పులివెందుల పట్టణంలోని శ్రీ బాలాజీ రైతు డిపో నందు 20 బ్యాగులను ఒక్కొకటి 280 రూపాయలు వెచ్చించి కొనుగోలు చేసి తనకు ఉన్న నాలుగు ఎకరాలలో సాగు చేశాడు. ఒక వైపు పంట పూర్తిగా మొలకెత్తకపోవడం మరో ప్రక్క మొలకెత్తిన పంట సరిఅయిన పెరుగుదల లేకపోవడం పెరిగిన మొక్కలు కూడా రాబడి వచ్చే సమయం లో ఎండిపోవడంతో రైతు లబోదిబో అంటున్నాడు. ఈ విషయాన్ని వ్యవసాయ అధికారులకు ఫిర్యాదు చేయగా, వారు పొలాన్ని పరిశీలించి వెళ్లినప్పటికీ పది రోజులు గడిచినా ఇప్పటివరకు ఎలాంటి నివేదిక గానీ, చర్యల గానీ లేకపోవడం అధికారుల



నిర్లక్ష్యాన్ని తేటతెల్లం చేస్తోందని రైతు వాపోయారు. నాసిరక విత్తనాల కారణంగానే పంట రాబడి రాలేదని స్పష్టంగా తెలుస్తున్నప్పటికీ, బాలాజీ రైతు డిపో యజమాని నుంచి గానీ, లేపాక్షి కంపెనీ నుంచి గానీ ఇప్పటివరకు స్పందన లేకపోవడం అన్యాయమని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతు జీవనాధారం అయిన పంటతో ప్రయోగాలు చేస్తూ, నాసిరక విత్తనాలను మార్కెట్ లోకి వదిలిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని, బాధిత రైతుకు తక్షణమే నష్టపరిహారం చెల్లించి న్యాయం చేయాలని రైతు కదిరి రవిశంకర్ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

ఈ ఘటనతో రైతుల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్న విత్తన కంపెనీలు, నిరక్ష ్యంగా వ్యవహరిస్తున్న వ్యవసాయ శాఖ తీరుపై తీవ్రమైన విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఈ మధ్యకాలంలో వివిధ కంపెనీలు పుట్టగొడుగు లా పుట్టుకొస్తున్నాయి.

కమీషన్ ల కోసం ఎరువుల దుకాణదా రులు విత్తన కొనుగోలు లోకి వచ్చిన రైతులకు మాయ మాటలు చెప్పి అమ్ముతున్నారు. పంట రాబడి రాలేదని రైతులు వచ్చి దుకాణం వద్ద మొరపెట్టుకున్న విత్తనాలు మంచి కంపెనీవే ఇచ్చాము తెగుళ్ల వచ్చాయి మేమేమి చేయాలంటూ మీరు సరైన సమయంలో మందులు పిచికారి చేయలేదని మీ భూమి లో పోషకాలు తక్కువయాయని తగిన పోషకాలు ఉండేలా మీరు చూసుకోవాలని రైతులపైనే నెపాన్ని మోపుతున్నారు. ఇలా ఎరువుల దుకాణదారులు మరియు పుట్టగొడుగులా పుట్టుకొస్తున్న నకిలీ కంపెనీలు సరైన నాణ్యమైన విత్తనాలు పంపిణీ చేయకుండా నాసిరక విత్తనాలు పంపిణీ చేసి జేబులు నింపుకుంటున్నాయి. అధికారుల పర్యవేక్షణ లేక కంపెనీల మోసాలకు రైతులు బలి అవ్వాల్సి వస్తోంది.



## రాష్ట్ర అభివృద్ధిలో ఎన్‌జిఓలు, ఎపి జెఎసి కీలక భాగస్వామ్యం

విజయవాడ, జనవరి 11 ప్రభాతవార్త ప్రతినిధి: రాష్ట్ర అభివృద్ధిలో ఎన్‌జీజీవోస్, ఏపీ జేఏసీ కీలకభాగస్వామ్యం అవుతుందని.. ఏపీ జెఎసి చైర్మన్ విద్యాసాగర్ అన్నారు. ఆయన మీడియాతో మాట్లాడుతూ ముఖ్యమంత్రి సారథ్యంలో రాష్ట్రం శరవేగంగా అభివృద్ధి చెందాలని ఆకాంక్షి స్తున్నామన్నారు. ఇటీవల సీఎం చంద్రబాబు కలిసినట్లు వివరించారు. ఈ సందర్భంగా ఉద్యోగులకు సంబంధించిన కొన్ని ముఖ్యమైన విషయాలను ముఖ్యమంత్రి దగ్గర ప్రస్తావించినట్లు ఏపీ జెఎసి చైర్మన్ విద్యాసాగర్ తెలిపారు. ఆయన తమ సమస్యల పరిష్కార దిశలో స్పందించారన్నారు. ఉద్యోగుల సమస్యలు, ఆకాంక్షలు కూడా నూతన సంవత్సరంలో నెరవేరు తాయని ఆశిస్తున్నట్లు పేర్కొన్నారు. సీఎంతో సమావేశంలో ఏపీ ఎన్‌జీజీవో జనరల్ సెక్రటరీ డీవీ రమణ, ఏపీ యూటీఎఫ్ ప్రెసిడెంట్ నక్కా వెంక టేశ్వర్లు, ఏపీ ఎస్‌టీయూ ప్రెసిడెంట్ ఎం.రఘునాథరెడ్డి, ఏపీ టీచర్స్ ఫెడ రేషన్ (257) ప్రెసిడెంట్ జి.హృదయరాజు, ఏపీ టీచర్స్ ఫెడరేషన్ (1938) ప్రెసిడెంట్ సీహెచ్ మంజుల, ఏపీపీటీడీ (ఎన్ఎంయూ అసోసియేషన్) ప్రెసి డెంట్ వై.శ్రీనివాస్, ఏపీ పెన్షనర్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ డి.వెంకటేశ్వర్లు, ఏపీ సీపీఎస్ ప్రెసిడెంట్ కె.సతీష్, ఏపీ గ్రామ వార్డు సచివాలయం ప్రెసిడెంట్ జానీ పాషా, ఏపీపీఏవో అసోసియేషన్ ప్రెసిడెంట్ ఆర్ఎస్ హరనాథ్, ఏపీ ఇరిగేషన్ ఎన్‌జీవోస్ అసోసియేషన్ ప్రెసిడెంట్ సీహెచ్ శ్రీనివాసరావు, ఏపీ క్లాస్ 4 అసోసియేషన్ ప్రెసిడెంట్ ఎన్.చంద్రశేఖర్, ఏపీ వెటర్నరీ ఫెడరేషన్ బి.సేవా నాయక్, ఏపీ ఏఈవోఎస్ ప్రెసిడెంట్ వేణుమాధవ్, ఏపీ ట్రెజరీ సర్వీసెస్ అసోసియేషన్ ప్రెసిడెంట్ పి.శ్రీనివాస్, ఏపీఆర్ఎస్‌వో ప్రెసిడెంట్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారని విద్యాసాగర్ తెలిపారు.

12-1P8exHMNWJQE.qxd:12-1P8exHMNWJQE.qxd 1/1/02 7:41 AM Page 1



## హైదరాబాద్‌లో అరైవ్ అలైవ్ కార్యక్రమం

### హాజరుకానున్న సిఎం రేవంత్‌రెడ్డి

**హైదరాబాద్, జనవరి 11, ప్రభాతవార్త:** రాష్ట్రంలో రోడ్డు ప్రమాదాల నివారణకు పోలీసు శాఖ చేపట్టిన అరైవ్ అలైవ్ కార్యక్రమం సోమవారం హైదరాబాద్‌లో జరగనుంది. యూసుఫ్ గూడలోని కోట్ల విజయ భాస్కర్ రెడ్డి ఇండోర్ స్టేడియంలో మధ్యాహ్నం జరగనున్న కార్యక్రమంలో సిఎం రేవంత్‌రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొననున్నారు. డీజీపి శివధర్‌రెడ్డితోపాటు సిటీ కొత్వాల్ సజ్జనార్ సహా పోలీసు ఉన్నతాధికారులు, అరైవ్, అలైవ్ కార్యక్రమంలో పాలు పంచుకుంటున్న స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు ఇందులో పాల్గొననున్నారు. రాష్ట్రంలో రోడ్డు ప్రమాదాలను కనిష్టస్థాయికి తెచ్చేందుకు పోలీసు శాఖ ఇటీవల ప్రారంభించిన అరైవ్ అలైవ్ కార్యక్రమం రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాల్లో జరుగుతుండడం తెలిసిందే. కమిషనరేట్లతోపాటు జిల్లా పోలీసు విభాగాల్లో ఈ కార్యక్రమాన్ని పోలీసులతో పాటు స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు నిర్వహిస్తుండగా ఇందులో విద్యార్థులతో పాటు యువతను పాలుపంచుకునేలా చేస్తున్నారు. రోడ్డు ప్రమాదాలకు ప్రధాన కారణమైన మానవ తప్పిదాలు జరగకుండా చూడడం, డ్రంకన్ డ్రైవ్‌ను పూర్తిగా నివారించడం వంటి అంశాలకు ప్రాధాన్యమిస్తున్నారు.

# తలసేమియా రహిత రాష్ట్రంగా తెలంగాణ

### 2035 నాటికి లక్ష్యాన్ని చేరుకోవాలి

### చికిత్స అందించేందుకు మరో 3 సెంటర్ల ఏర్పాటు

### తలసేమియా సమావేశంలో మంత్రి దామోదర రాజనర్సింహ



**హైదరాబాద్, జనవరి 11, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రాన్ని దేశంలోనే మొట్ట మొదటి తలసేమియా రహిత రాష్ట్రంగా తీర్చిదిద్దేందుకు అందరూ కలిసికట్టుగా పనిచేయాల్సిన అవసరం ఉందని ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ అన్నారు. తలసేమియా అండ్ సికిల్‌సెల్ సొసైటీ ఆధ్వర్యంలో హైదరాబాద్‌లోని ఒక హోటల్‌లో నిర్వహిస్తున్న ఏసియన్ తలసేమియా కాన్క్లేవ్‌లో మంత్రి ఆదివారం ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా పేషెంట్లు, దేశ, విదేశాల నుంచి వచ్చిన డాక్టర్లు, ఇతర నిపుణులను ఉద్దేశించి మంత్రి ప్రసంగించారు. తలసేమియా, సికిల్‌సెల్ ఎనీమియా, హీమోఫీలియా వంటి వ్యాధులు కేవలం వైద్యపరమైన నిర్ధారణలు మాత్రమే కావని, అవి బాధిత కుటుంబాలను, సమాజాన్ని జీవితకాలం వెంటాడే తీవ్రమైన సవాళ్లు అని మంత్రి ఆందోళన వ్యక్తం చేశారు. రక్తసంబంధీకుల మధ్య వివాహాలు (మేనరికం) చేసుకోవడం వల్ల తల్లిదండ్రుల నుంచి పిల్లలకు ఈ జన్యుపరమైన వ్యాధులు సంక్రమించే ప్రమాదం ఎక్కువగా ఉందన్నారు. దానిని నివారించడానికి ముందస్తు స్క్రీనింగ్, కౌన్సిలింగ్, సామాజిక అవగాహన కల్పించడమే సరైన మార్గమని, నివారణే అత్యుత్తమ చికిత్స అన్నారు. తెలంగాణ ప్రభుత్వం ఈ వ్యాధుల నియంత్రణకు, బాధితుల సంక్షేమానికి పటిష్టమైన చర్యలు తీసుకుంటోందని ఆరోగ్యశ్రీ కింద ఉచితంగా చికిత్స అందిస్తున్న విషయాన్ని మంత్రి గుర్తు చేశారు. తలసేమియా, సికిల్‌సెల్ సొసైటీ సహకారంతో మహబూబ్‌నగర్, మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లాల్లో విజయవంతంగా ప్రతి గర్భిణీకి పరీక్షలు చేసిన విషయాన్ని మంత్రి గుర్తు చేశారు. తలసేమియా బాధితులకు నిరంతర వైద్య సేవలు అందించేందుకు ఇప్పటికే ఆదిలాబాద్, నిజామాబాద్, వరంగల్, ఖమ్మం జిల్లాల్లో డే కేర్ సెంటర్లను నిర్వహిస్తున్నామని, త్వరలో ఆసిఫాబాద్, మంచిర్యాల, కరీంనగర్‌లలో అదనపు కేంద్రాలను ఏర్పాటు చేయబోతున్నామని మంత్రి వెల్లడించారు. రాష్ట్రంలో సికిల్‌సెల్ వ్యాధిని గుర్తించేందుకు ఇప్పటివరకు 11 లక్షల మందికి పైగా స్క్రీనింగ్ పూర్తి చేశామని, వ్యాధి నిర్ధారణ అయిన వారికి ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఉచిత చికిత్స అందిస్తున్నామని మంత్రి దామోదర తెలిపారు. నిమ్స్ హాస్పిటల్‌లో బోన్ మ్యారో ట్రాన్స్‌ప్లాంటేషన్ వంటి అత్యాధునిక చికిత్సలను అందుబాటులోకి తీసుకొచ్చామన్నారు. టెస్టులన్నీ ఫ్రీగా చేస్తామన్నారు. తెలంగాణ హెల్త్ విజన్ 2047లో భాగంగా అందరికీ అందుబాటులో మెరుగైన వైద్యాన్ని అందించడమే తమ ప్రభుత్వ ధ్యేయమని మంత్రి రాజనర్సింహ తెలిపారు. ఆరోగ్యశ్రీ పథకం ద్వారా రూ. 10 లక్షల వరకు నగదు రహిత చికిత్స అందిస్తూ పేదలకు ఆర్థిక భరోసా కల్పిస్తున్నామని గుర్తుచేశారు. టీ-డయాగ్నోస్టిక్స్ ద్వారా ఉచిత పరీక్షలు చేయిస్తున్నామన్నారు. తలసేమియా, సికిల్‌సెల్, హిమోఫీలియా పేషెంట్లకు అవసరమైన అన్ని రకాల పరీక్షలను డయాగ్నోస్టిక్స్ సెంటర్లలో ఉచితంగా చేయిస్తున్నామన్నారు. ప్రభుత్వం, వైద్య నిపుణులు, స్వచ్ఛంద సంస్థలు కలిసికట్టుగా పనిచేసే మిషన్ తలసేమియా ఫ్రీ తెలంగాణ లక్ష్యాన్ని సాకారం చేసుకుందామని మంత్రి పిలుపునిచ్చారు. దేశంలోనే తలసేమియా పేషెంట్లు లేని తొలి రాష్ట్రంగా తెలంగాణను తీర్చిదిద్దుదామన్నారు. తలసేమియా, సికిల్ సెల్ పేషెంట్లు అందరికీ పెన్షన్ అందేలా చర్యలు తీసుకుంటామని మంత్రి దామోదర్ రాజనర్సింహ హామీ ఇచ్చారు.

## మహిళా ఐఎఎస్ అధికారిపై అసత్య ప్రచారాలను తీవ్రంగా ఖండిస్తున్నాం

### టిజిఐఐ కేంద్ర సంఘం

**హైదరాబాద్, జనవరి 11, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలో బాధ్యతాయుతమైన విధుల్లో ఉన్న ఒక మహిళా ఐఎఎస్ అధికారిపై ఇటీవల కొన్ని మీడియా సంస్థలు, సామాజిక మాధ్యమాల్లో వస్తున్న కథనాలను తెలంగాణ గెజిటెడ్ అధికారుల కేంద్ర సంఘం (టిజిఏ) తీవ్రంగా ఖండించింది. సదరు అధికారిణి వ్యక్తిత్వాన్ని హననం చేసేలా, ఆమె గౌరవానికి, పరువుకు భంగం కలిగించేలా ఉన్న ఈ కథనాలు అత్యంత దురదృష్టకరమని సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఏలూరి శ్రీనివాసరావు, రాష్ట్ర ప్రధాన కారదర్శి బి శ్యామ్ పేర్కొన్నారు. నిజానిజాలు నిర్ధారించుకోకుండా, కేవలం సంచలనం కోసం ఒక మహిళా అధికారిపై ఇటువంటి అసత్య ప్రచారాలు చేయడం అప్రజాస్వామికమని ఆవేదన వ్యక్తంచేశారు. కథనాలు సదరు అధికారి మనోధైర్యాన్ని దెబ్బతీయడమే కాకుండా, విధి నిర్వహణలో ఉన్న అధికారులందరిపై ప్రతికూల ప్రభావాన్ని చూపుతా యన్నారు. ఇటువంటి తప్పుడు కథనాలను ప్రసారం చేసిన మీడియా సంస్థలు తక్షణమే బేషరతుగా బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.



మాట్లాడుతున్న ఆదిలాబాద్ ఎంపి గొడం నగేష్

## ఆదివాసీల ఆత్మబంధువులు హైమన్ డార్ఫ్‌జెట్టి ఎలిజిబెత్ దంపతులు

### ఆదిలాబాద్ ఎంపి గొడం నగేష్

**ఆసిఫాబాద్, జనవరి 11, ప్రభాతవార్త:** ఆదివాసీల ఆత్మబంధువులు ప్రొఫెసర్ హైమన్ డార్ఫ్ జెట్టి ఎలిజిబెత్ దంపతులని ఆదిలాబాద్ పార్లమెంటు సభ్యుడు గొడం నగేష్ అన్నారు. ఆదివారం ప్రొఫెసర్ హైమన్ డార్ఫ్ జెట్టి ఎలిజిబెత్ దంపతుల 39వ వర్ధంతి సందర్భంగా జిల్లాలోని జైనూర్ మండలం మార్లవాయి గ్రామంలో నిర్వహించిన కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే, ఎస్పి నితికా పంత్, సమగ్ర గిరిజన అభివృద్ధి సంస్థ ఉట్నూర్ ప్రాజెక్టు అధికారి యువరాజ్ మర్మాట్, ఖానాపూర్ నియోజకవర్గ శాసనసభ్యులు వెడ్మ బొజ్జు, గిరిజన సంఘాల నాయకులతో కలిసి ప్రొఫెసర్ హైమన్ డార్ఫ్ జెట్టి ఎలిజిబెత్, కొముురం భీం విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆదిలాబాద్ ఎంపీ మాట్లాడుతూ మార్లవాయి ఎంతో చారిత్రాత్మక ప్రాంతమన్నారు. ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకొని ఈ ప్రాంతం వారు విద్య, ఉద్యోగ రంగాలలో రాణించాలని, గిరిజనుల అభివృద్ధికి అందరం కలిసికట్టుగా కృషి చేస్తామని తెలిపారు. ఎలాంటి సౌకర్యాలు లేని రోజులలో ప్రొఫెసర్ హైమన్ డార్ఫ్ జెట్టి ఎలిజిబెత్ దంపతులు ఈ ప్రాంతంలో తిరిగి గిరిజనులు ఎదుర్కొంటున్న సమస్యలపై ఒకే నివేదిక తయారుచేసి ఈ ప్రాంత అభివృద్ధికి చర్యలు తీసుకున్నారని తెలిపారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రొఫెసర్ హైమన్ డార్ఫ్ జెట్టి ఎలిజిబెత్ దంపతులు స్వాతంత్రం రాకముందే ఈ ప్రాంతంలో పర్యటించి గిరిజనులతో మమేకమై ఆదివాసీల చైతన్యం కోసం కృషి చేశారని, హైమన్ మానవ పరిణామ పర్యావరణవేత్త, గొప్ప శాస్త్రవేత్త అని తెలిపారు. ఈ ప్రాంత సమస్యలను గిరిజనుల సంస్కృతి సాంప్రదాయాలను ప్రపంచానికి తెలియజేశారని, వీరి స్ఫూర్తితో గిరిజనుల అభివృద్ధికి కృషి చేద్దామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జైనూర్, ఆసిఫాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ లు విశ్వనాథ్, ఇరుకుల్ల మంగ, డిసిసి అధ్యక్షురాలు సుగుణ, ఆసిఫాబాద్ నియోజకవర్గ ఇన్చార్జ్ శ్యాం నాయక్, జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి రమాదేవి, మార్లవాయి సర్పంచ్ కనక ప్రభావతి, రాజ్ గోండ్ సేవా సమితి ప్రతినిధి సిడాం అర్జు, రాయి సెంటర్ జిల్లా మేడి కుర్సింగ మోతిరామ్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## నిజామాబాద్‌లో రూ.60 కోట్లతో 33 /11 కె.వి సబ్‌స్టేషన్ పనులకు శంకుస్థాపన

### పిసిసి అధ్యక్షుడు మహేశ్‌కుమార్‌గౌడ్, ప్రభుత్వ సలహాదారు షబ్బీర్‌అలీ

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి,హైదరాబాద్, జనవరి 11:** నిజామాబాద్ నగర అభివృద్ధిపై కాంగ్రెస్ ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారిస్తూ మరో కీలక ముందడుగు వేసింది. నిజామాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 60 డివిజన్ల సమగ్ర అభివృద్ధి లక్ష్యంగా రూ. 60 కోట్ల వ్యయంతో చేపట్టనున్న 33/11 కె.వి సబ్ స్టేషన్ పనులకు శంకు స్థాపన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఆదివారం జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా టీపీసీసీ అధ్యక్షులు ఎమ్మెల్సీ మహేష్‌కుమార్ గౌడ్, ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ హాజరై శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మహేష్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ..ప్రతి డివిజన్‌కు కోటి రూపాయల చొప్పున నిధులు కేటాయించి నిజామాబాద్ నగర రూపురేఖలను పూర్తిగా మార్చడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. పట్టణంలో మౌలిక వసతుల అభివృద్ధికి ప్రాధాన్యం ఇస్తూ విద్యుత్, రోడ్లు, డ్రైనేజీ వంటి సమస్యలను శాశ్వతంగా పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. 33/11 కె.వి సబ్‌స్టేషన్ ఏర్పాటు ద్వారా నిజామాబాద్ పట్టణంలో లో వోల్టేజ్ సమస్యలు పూర్తిగా తొలగి, నిరంతర నాణ్యమైన విద్యుత్ సరఫరా అందుబాటులోకి రానుందని పేర్కొన్నారు. ఇది వాణిజ్య, పారిశ్రామిక అభివృద్ధికి కూడా దోహద పడుతుందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత నిజామాబాద్ నగరానికి ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తూ అభివృద్ధి కార్యక్రమాలను వేగవంతం చేసిందని చెప్పారు. ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనలో ప్రభుత్వం వెనుకడుగు వేయదని టీపీసీసీ చీఫ్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, స్థానిక కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. నిజామాబాద్ పట్టణంలో సీఎం సహాయ నిధి (దిలీళినీ) చెక్కులను అర్హులైన లబ్ధిదారులకు టీపీసీసీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ మహేష్‌కుమార్‌గౌడ్ స్వయంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మహేష్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తోందని తెలిపారు. అనారోగ్యంతో బాధపడుతున్న పేదలకు సీఎం సహాయ నిధి ఎంతో అండగా నిలుస్తోందని పేర్కొన్నారు. అవసరంలో ఉన్న ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సహాయం అందేలా కృషి చేస్తున్నామని అన్నారు సీఎం రేవంత్‌రెడ్డి నాయకత్వంలో ప్రజల సమస్యలను ప్రాధాన్యతగా తీసుకుని పరిష్కరిస్తున్నామని తెలిపారు.



నిజామాబాద్‌లో ఆదివారం నిర్వహించిన శంకుస్థాపన కార్యక్రమంలో పిసిసి చీఫ్ మహేశ్

# సెప్టెంబరు 4 నుంచి 32వ జాతీయ ఐఎస్‌ఓఐ కాన్ఫరెన్స్

### కాన్ఫరెన్స్ బ్రోచర్‌ను ఆవిష్కరించిన సిఎం రేవంత్‌రెడ్డి

**హైదరాబాద్, జనవరి 11, ప్రభాతవార్త:** రాష్ట్రంలో సెప్టెంబర్ 4 నుంచి 6 వరకు 32వ జాతీయ స్థాయి ఇండియన్ సొసైటీ ఆఫ్ ఓరల్ ఇంప్లాంటాలజిస్ట్స్ (ఐఎస్‌వోఐ-2026) కాన్ఫరెన్స్ జరగనుంది. ఇందుకు సంబంధించిన బ్రోచర్‌ను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదివారం ఆవిష్కరించారు. త సందర్భంగా ముఖ్య మంత్రి మాట్లాడుతూ.. హైదరాబాద్‌లో జాతీయ, అంతర్జాతీయ స్థాయి వైద్య, దంత వైద్య సదస్సులు నిర్వహించబడటం రాష్ట్రానికి గర్వకారణ మన్నారు. డిజిటల్ యుగానికి అనుగుణంగా రెజినరేట్, రీస్టోర్, రీహాబిలిటేట్ థీమ్‌తో నిర్వహించనున్న ఈ కాన్ఫరెన్స్, ఓరల్ ఇంప్లాంటాలజీ రంగంలో నూతన సాంకేతిక పరిజ్ఞానం, పరిశోధనలు, ఆధునిక చికిత్సా విధానాలను దేశ వ్యాప్తంగా దంత వైద్యులకు చేరువ చేస్తుందని పేర్కొన్నారు. సీనియర్ డెంటల్ సర్జన్ డాక్టర్ సి.శరత్‌బాబు, కాన్ఫరెన్స్ అఫిషియల్ స్పోక్స్ పర్సన్ మాట్లాడుతూ ఐఎస్ వోఐ-2026 కాన్ఫరెన్స్ ద్వారా డిజిటల్ ఇంప్లాంటాలజీ, అడ్వాన్స్‌డ్ రీజనరేటివ్ టెక్నిక్స్, ప్రిసిషన్‌బేస్డ్ రిస్టోరేటివ్ సొల్యూషన్స్‌పై లోతైన అవగాహన కల్పించడమే కాన్ఫరెన్స్ ప్రధాన లక్ష్యమన్నారు. దేశ, విదేశాల నుంచి వచ్చే ప్రముఖ నిపుణులతో జ్ఞాన మార్పిడి జరగడం వల్ల యువ దంత వైద్యులకు ఇది అరుదైన అవకాశంగా నిలవనుందన్నారు. ఐఎస్‌వోఐ-2026 ఆర్గనైజింగ్ ఛైర్మన్ డాక్టర్ విజయ శ్రీనివాస్, ఆర్గనైజింగ్ సెక్రటరీ డాక్టర్ పద్మరాయలు మాట్లాడుతూ.. దేశవ్యాప్తంగా ఓరల్ ఇంప్లాంటాలజీ రంగంలో ఉన్న తాజా పరిజ్ఞానం, క్లినికల్ నైపుణ్యాలు, పరిశోధన ఫలితాలను ఒకే వేదికపైకి తీసుకురావడమే ఈ కాన్ఫరెన్స్ ముఖ్య ఉద్దేశమన్నారు. హైదరాబాద్‌లో ఈ స్థాయి జాతీయ సదస్సు నిర్వహించబడటం దంత వైద్య అకడమిక్ రంగానికి మరింత బలాన్నిస్తుందన్నారు. సెప్టెంబర్ 4 నుంచి 6 వరకు హైదరాబాద్‌లోని హెచ్ఐసీసీ వేదికగా జరగనున్న ఈ జాతీయ సదస్సుకు దేశ, విదేశాల నుంచి ప్రముఖ ఓరల్ ఇంప్లాంటాలజిస్టులు, అకడమిషియన్లు, పరిశోధకులు హాజరుకానున్నట్టు తెలిపారు. ఈ కాన్ఫరెన్స్ ద్వారా హైదరాబాద్ నగరం మరోసారి దేశంలోని ప్రముఖ దంత వైద్య అకడమిక్ హబ్‌గా తన స్థానాన్ని మరింత బలోపేతం చేసుకుంటుందని నిర్వాహకులు స్పష్టం చేశారు.

# స్వాతంత్ర్య సమరయోధుడు ఓబన్న విగ్రహాన్ని ప్రతిష్ఠించాలి: జాజుల



ఓబన్న చిత్రపటానికి నివాళులు అర్పిస్తున్న జాజుల శ్రీనివాస్‌గౌడ్, పిట్ల శ్రీధర్, గుజ్జ కృష్ణ, ఏడుకొండలు, వేముల భరత్, వల్లపు శివకుమార్ తదితరులు

**హైదరాబాద్ (సైఫాబాద్), జనవరి 11, ప్రభాతవార్త:** ప్రముఖ స్వాతంత్ర్య సమర యోధుడు, అణగారిన ప్రజల సంక్షేమం కోసం ఎంతో కృషి చేసిన వడ్డె ఓబన్న విగ్రహాన్ని రాష్ట్ర రాజధాని నగరంలో ప్రతిష్ఠించాలని బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్‌గౌడ్, జాతీయ వడ్డెర సంఘం అధ్యక్షుడు పిట్ల శ్రీధర్ ప్రభుత్వాన్ని కోరారు.

ఈ మేరకు జాతీయ వడ్డెర సంఘం ఆధ్వర్యంలో ఆదివారం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో జరిగిన ఓబన్న 219 జయంతి ఉత్సవంలో వారు ముఖ్యఅతిథులుగా పాల్గొని మాట్లాడారు. వడ్డెరులకు జనాభా ప్రాతిపదిక రాజకీయాల్లో తగిన ప్రాతినిధ్యం కల్పించాలని, నామినేటెడ్ పదవుల్లో, రాజ్యాధికారంలో వాటా ఇవ్వాలని, ఆర్థికంగా ఎదగటానికి ఫైనాన్స్ కార్పోరేషన్ ఏర్పాటు చేసి 1000 కోట్లు నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. అలాగే మైనింగ్, కాంట్రాక్ట్ పనుల్లో ఖచ్చితంగా 20 శాతం రిజర్వేషన్‌లు అమలు చేయాలని, వడ్డెర బంధు పథకాన్ని ప్రారంభించాలని, సంచార జాతుల్లో ఉన్న వడ్డెరులను ఎస్టీ జాబితాలో చేర్చాలని వారు కోరారు.ల ఈ జయంతి సభలో సంఘం గౌరవ అధ్యక్షుడు రూపని లోక్‌నాథం, యువజన సంఘం జాతీయ అధ్యక్షుడు వేముల భరత్, సంఘం రాష్ట్ర అధ్యక్షుడు వల్లపు శివకుమార్, గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షుడు బోదాస్ రవి, మహిళా విభాగం అధ్యక్షురాలు మక్కల ధనలక్ష్మి తదితరులు పాల్గొన్నారు. అంతకు ముందు వారి ఓబన్న చిత్రపటానికి పూల మాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు.

## నైవేలి లిగ్నైట్‌కు స్కోచ్ గోల్డ్ అవార్డు

**హైదరాబాద్, జనవరి 11, ప్రభాతవార్త:** అత్యుత్తమ ఆర్థిక పనితీరుకు కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థ అయిన నైవేలీ లిగ్నైట్ కార్పొరేషన్ ఇండియా లిమిటెడ్ (ఎన్ఎల్‌సి ఇండియా లిమిటెడ్) ప్రతిష్టాత్మక స్కోచ్ గోల్డ్ అవార్డుకు ఎంపికైంది. న్యూఢిల్లీలోని ఇండియా హాబిటాట్ సెంటర్‌లో వికసిత్ భారత్ అనే థీమ్‌తో జరిగిన 105వ స్కోచ్ సమ్మిట్‌లో ఈ స్కోచ్ గోల్డ్ అవార్డును ప్రదానం చేసింది. ఎన్ఎల్‌సిఐఎల్ బలమైన ఆర్థిక ప్రాథమికాలు, వివేకవంతమైన ఆర్థిక నిర్వహణ, కార్యాచరణ సామర్థ్యం, వాటాదారుల కోసం స్థిరమైన విలువ సృష్టిని గుర్తిస్తూ ఈ అవార్డుకు ఎంపిక చేసింది. క్రమశిక్షణతో కూడిన మూలధన కేటాయింపు, వ్యయ ఆప్టిమైజేషన్, బలమైన పాలన విధానాలు, స్థిరమైన కార్యాచరణ శ్రేష్ఠత ద్వారా ఆర్థిక స్థితిస్థాపకతను ప్రదర్శించింది. ఈ అవార్డు ఎన్ఎల్‌సి సంస్థ పారదర్శకత, జవాబుదారీతనం మరియు దీర్ఘకాలిక స్థిరమైన వృద్ధికి నిబద్ధతను నొక్కి చెబుతుంది. ఈ సందర్భంగా ఎన్ఎల్‌సిఐఎల్ సిఎండి మోటుపల్లి ప్రసన్న కుమార్ మాట్లా డుతూ ప్రతిష్టాత్మక గుర్తింపు మొత్తం ఎన్ఎల్‌సి ఇండియా లిమి టెడ్ కుటుంబం సమష్టి కృషికి నిదర్శనమన్నారు. ఈ అవార్డును నేను మా ఉద్యోగులకు అంకితం చేస్తున్నాని ప్రకటించారు. వారి అచం చలమైన నిబద్ధత, వృత్తి నైపుణ్యం, సమగ్రత సంస్థకు ఆర్థిక బలం తోపాటు, కార్యాచరణ పనితీరుకు వెన్నెముకగా నిలుస్తాయన్నారు. పున రుత్పాదక ఇంధనం, పర్యావరణపరంగా స్థిరమైన కార్యకలాపాల వైపు దాని వ్యూహాత్మక పరివర్తనను ముందుకు తీసుకువెళుతుందని పేర్కొన్నారు.

## రూ.2,273 కోట్లతో వ్యవసాయ ప్రతిపాదనలు

### కేంద్రానికి రాష్ట్ర సర్కార్ నివేదిక

**హైదరాబాద్, జనవరి 11, ప్రభాతవార్త:** కేంద్రం అమలు చేస్తున్న వ్యవసాయ, సంక్షేమ పథకాల ద్వారా తెలంగాణకు రూ.2,273 కోట్ల మేర నిధులు రాబట్టాలని రాష్ట్ర సర్కార్ నిర్ణయించింది. తద్వారా కేంద్రం నుండి వీలైనన్ని ఎక్కువ నిధులు రాబట్టడంపై రాష్ట్ర సర్కార్ ప్రత్యేక దృష్టి కేంద్రీకరించింది. రాష్ట్రీయ కృషి వికాస్ యోజన పథకంపై ప్రత్యేక శ్రద్ధపెట్టిన వ్యవసాయ శాఖ ఇందుకు 2,273 కోట్ల రూపాయలతో రూపొందించిన ప్రతిపాదనలను కేంద్రానికి సమర్పించింది.

కాగా రాష్ట్రాలు తమ స్థానిక అవసరాలకు అనుగుణంగా వ్యవసాయ ప్రణాళికలు రూపొందించటానికి కేంద్ర ప్రభుత్వం సౌలభ్యం కల్పిస్తోంది. రాష్ట్రాలు తయారు చేసిన సంబంధిత ప్రాజెక్టులకు ఆమోదముద్ర వేసి 60:40 నిష్పత్తిలో నిధులు మంజూరు చేస్తోంది.

గత ప్రభుత్వ హయాంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మధ్య సంబంధాలు అతంత మాత్రంగా ఉండటంతో తెలంగాణలో ఈ పథకం అమలు నిలిచిపోయింది.

2015-16 నుండి ఈ పథకం యొక్క నిధుల సరళిని కేంద్రం మరియు రాష్ట్రాల మధ్య 60:40 నిష్పత్తిలో మార్చారు. ఈశాన్య రాష్ట్రాలు, హిమాలయ రాష్ట్రాలకు 90:10 నిష్పత్తిలో నిధులు కేటాయిస్తారు.

# పెన్షనర్ల సమస్యలను తక్షణమే పరిష్కరించాలి

### రాష్ట్ర విశ్రాంత ఉద్యోగుల జెఎసి ప్రధాన సలహాదారు ప్రొ. కె.కోదండరాం

**హైదరాబాద్ (నాంపల్లి), జనవరి 11, ప్రభాతవార్త:** పెన్షనర్ల సమస్యలను ప్రతీసారి ప్రభుత్వానికి విన్నవించుకోవాల్సి వస్తుందని, ఉద్యోగులంతా ఐక్యంగా ఉంటూ సమస్యలను పరిష్కరించుకోవాల్సిన సమయం ఆసన్నమైందని తెలంగాణ రాష్ట్ర విశ్రాంత ఉద్యోగుల జెఏసి ప్రధాన సలహాదారు ప్రొఫెసర్ కె.కోదండరాం తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగులకు, పెన్షనర్లకు ఇవ్వాల్సిన డి.ఎ/డి.ఆర్ 6 వాయిదాలను విడుదల చేయాల్సిన, పిఆర్‌సి కూడా ప్రకటించాల్సిన అవసరముందని ఆయన అన్నారు. ఇంటర్మీడియట్ బోర్డు విశ్రాంత ఉద్యోగుల సంక్షేమ సంఘం 18వ సర్వసభ్య సమావేశం సి.మనోహర్‌రెడ్డి అధ్యక్షతన జరుగగా ప్రత్యేక అతిథులుగా ప్రొఫెసర్ కె.కోదండరాం, జెఏసి ఛైర్మన్ కె.లక్ష్మయ్య, కోఛైర్మన్ ఎ.పుల్లయ్య, ప్రధాన కార్యదర్శి టి.సత్యనారాయణలు పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా కోదండరాం మాట్లాడుతూ ముఖ్యంగా పెన్షనర్లకు ఆరోగ్య పథకం ఈహెచ్ఎస్ అమలు చేయకపోవడం వల్ల ఆస్పత్రి బిల్లులు, ఇతరత్రా కారణాల వల్ల చనిపోతున్నారని, ఇప్పటికైనా ప్రభుత్వం మార్చి 2024 తర్వాత రిటైరైన వారందరికీ వెంటనే రావాల్సిన పెన్షనరీ బెనిఫిట్స్ చెల్లించాలని కోరారు. ఇంటర్ బోర్డు విశ్రాంత ఉద్యోగుల సమస్యలను పరిష్కరించేందుకు జెఏసి పోరాడుతుందని ఆయన స్పష్టం చేశారు. ఛైర్మన్ లక్ష్మయ్య పెన్షనర్లకు రావాల్సిన 6 బకాయిల డి.ఆర్.లు, ఈహెచ్ఎస్‌ను తప్పనిసరిగా త్వరలో ప్రకటిస్తుందన్న ఆశాభావాన్ని వ్యక్తపరుస్తూ సమస్యల సాధనకై అనేక పోరాటాలు చేస్తున్నామని తెలిపారు. ప్రధాన కార్యదర్శి టి.సత్య నారా యణ మాట్లాడుతూ రాష్ట్ర, జాతీయ స్థాయిలో పెన్షనర్ల సమస్యలను వివరించారు.

ఈ సమావేశంలో 70 సంవత్సరాలు పూర్తి చేసుకున్న 18మంది పెన్షనర్లను, 80 సంవత్సరాలు పూర్తి చేసుకున్న ముగ్గురు పెన్షనర్లను ఘనంగా సన్మానించారు.





సమావేశంలో మాట్లాడుతున్న కోదండరాం, లక్ష్మయ్య, పుల్లయ్య, సత్యనారాయణ తదితరులు

## రాష్ట్రంలో జాతీయ విద్యావిధానం అమలు చేయాలి

### పెండింగ్‌లో ఉన్న డిఎలను వెంటనే ప్రకటించాలి

### తపస్ నూతన రాష్ట్ర కార్యవర్గం తీర్మానం

**హైదరాబాద్, జనవరి 11, ప్రభాతవార్త:** రాష్ట్రంలో జాతీయ విద్యా విధానం (ఎన్ఈపి)ని అమలు చేయాలని తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం(తపస్) డిమాండ్ చేసింది. రాష్ట్రంలో పెండింగ్‌లో ఉన్న డిఏలను వెంటనే ప్రకటించాలని నూతన కార్యవర్గం డిమాండ్ చేసింది. 2025-28 సంవత్సరాలకు సంబంధించిన నూతన కార్యవర్గాన్ని ఆదివారం ఎన్నుకున్నారు.

సంఘం రాష్ట్ర కార్యనిర్వాహక సమావేశం ఆదివారం అబిడ్స్‌లోని ఒక ప్రైవేటు ఇంజనీరింగ్ కాలేజీలో జరిగింది. ఈ సమావేశంలో 2025-28 సంవత్సరాల కాల పరిధికి తపస్ నూతన రాష్ట్ర అధ్యక్షులుగా వోడ్నాల రాజశేఖర్ (జగిత్యాల), రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా తెల్కల పల్లి పెంటయ్య (యాదాద్రి)లు ఏకగ్రీవంగా ఎన్నిక కావడం జరిగింది. ఈ సందర్భంగా రాష్ట్ర సమావేశంలో పలు తీర్మానాలు ఆమోదించినట్టు కొత్తగా ఎన్నికైన అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో జాతీయ విద్యా విధానం అమలుపరచాలని, పెండింగ్లో ఉన్న పిఆర్సి డిఏలను వెంటనే ప్రకటించాలని, పిఆర్సి కమిటీ నివేదికను తెప్పించుకొని వెంటనే అమలు పరచాలని తీర్మానం చేసినట్టు తెలిపారు. అలాగే. విద్యారంగంలోని ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యలను వెంటనే పరిష్కారం చేయాలని సమావేశం తీర్మానించిందని తెలిపారు. సమావేశంలో ఏబిఆర్ఎస్‌యం జాతీయ సంఘటన మంత్రి మహేంద్ర కపూర్, ఆర్ఎస్ఎస్ ప్రాంత కార్యవాహ కాచం రమేష్, పూర్వ తపస్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు హనుమంత్ రావు, నవాత్ సురేషపాల్గొనగా..ఎన్నికల అధికారులుగా పాలేటి వెంకట్ రావు, అయిలినేనినరేందర్ రావు వ్యవహారించారని తెలిపారు.



ఆదివారం బాలంరాయి లీ ప్యాలెస్‌లో ప్రసంగిస్తున్న ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్‌యాదవ్ తదితరులు

## సికిందరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్‌ను ఏర్పాటు చేసే వరకు ఉద్యమిస్తాం

### ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్‌యాదవ్

**హైదరాబాద్ (కంటోన్మెంట్), జనవరి 11, ప్రభాతవార్త:** 220 సంవత్సరాల చరిత్ర కలిగిన సికిందరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్‌ను ఏర్పాటు చేసే వరకు పోరాటం ఆపేది లేదని, అవసరమైతే ఆమరణ నిరాహారదీక్ష కూడా చేపడతామని మాజీమంత్రి, సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్‌యాదవ్ హెచ్చరించారు. సికిందరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ ఆదివారం బాలంరాయిలోని లీ ప్యాలెస్‌లో లష్కర్ జిల్లా సాధన సమితి అధ్యక్షుడు గుర్రం పవన్‌కుమార్‌గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. ఎంతో ఘన చరిత్ర కలిగిన సికిందరాబాద్ పేరును అస్తిత్వాన్ని దెబ్బతీయాలని సిఎం రేవంత్‌రెడ్డి కుట్రలు చేస్తున్నారని మండిపడ్డారు. ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చేందుకు ఈ నెల 17న 10 వేల మందితో సికిందరాబాద్ స్టేషన్ నుంచి ప్యారడైజ్ ఎంజీ రోడ్డులోని గాంధీ విగ్రహం వరకు నల్ల బ్యాడ్జీలు ధరించి జెండాలతో శాంతి ర్యాలీ నిర్వహిస్తామన్నారు. ప్రభుత్వం స్పందించకపోతే అమరణ నిరాహారదీక్ష చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్, ఎమ్మెల్సీ దాసోజు శ్రవన్, బేరెజెస్ కార్పోరేషన్ మాజీ చైర్మన్ గజ్జెల నాగేశ్, తలసాని సాయికిరణ్‌యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## నాటకరంగమే ఊపిరిగా జీవించిన గొప్ప రంగస్థలనటుడు ముట్నూరి కామేశ్వరరావు

### ప్రభుత్వ మాజీ సలహాదారు డా. కె.వి.రమణాచారి

**హైదరాబాద్ (రవీంద్రభారతి), జనవరి 11, ప్రభాతవార్త :** వృత్తిరీత్యా కెనరా బ్యాంకులో ఎజిఎంగా పనిచేసి ఉద్యోగవిరమణ చేసినా ఎంతో ఆసక్తితో ప్రవృత్తిగా 33 యేళ్లుగా నాటకరంగమే ఊపిరిగా, నాటకరంగ సర్వతోముఖాభివృద్ధే ధ్యేయంగా జీవించి మహోన్నత రంగస్థల నటుడు ముట్నూరి కామేశ్వరరావు అని ప్రభుత్వ మాజీ సలహాదారు డా. కె.వి. రమణాచారి అన్నారు. బ్యాంకులో సేవలందిస్తూ కూడా తోటి ఉద్యోగులను ప్రోత్సహిస్తూ ఎన్నో నాటకాలు వేయడం, వేయించడంలో పాటుపడ్డారని వివరించారు. మూడు దశాబ్దాలుగా సుప్రసిద్ధ రంగస్థల సంస్థ రస రంజని మాజీ ప్రధానకార్యదర్శిగా, ప్రస్తుత ఉపాధ్యక్షుడుగా తెలుగు నాటకరంగం అభివృద్ధికి అవిశ్రాంతంగా అహర్నిశలు పాటుపడుతున్న కామేశ్వరరావు ఆదివారం మధ్యాహ్నం నగరంలోని పద్మారావునగర్‌లో సహోదరుడి గృహంలో కాలధర్మం చేయడం చాలా బాధా కరమని వాపోయారు. కామేశ్వరరావు మృతికి యావత్ రసరంజని కార్యదర్శి కె.నటరాజ్ తదితర కార్యవర్గం అశృతప్త నయనాలతో ప్రగాఢ సంతాపాన్ని, కుటుంబ సభ్యులకు సానుభూతిని తెలిపారు. 1948లో కృష్ణాజిల్లాలో జన్మించిన కామేశ్వరరావు వరంగల్‌లో ఎంఎ పట్టాపొందారు. ఆయన వయస్సు 77 సంవత్సరాలు. కొంతకాలంగా కిడ్నీ సంబంధిత వ్యాధితో చికిత్స పొందుతున్నారు. ఆయనకు కుమార్తె, ఇద్దరు కుమార్తెలు ముగ్గురు మనువలు, మనవరాళ్లు అంతా ప్రస్తుతం అమె రికాలో ఉన్నారు. ముట్నూరి కామేశ్వరరావు మృతికి పలువురు ప్రముఖులు, రంగస్థల నటులు, సాంకేతిక వర్గం, సాంస్కృతిక సంస్థల అధిపతులు తీవ్రసంతాపం తెలియజేశారు.



ముట్నూరి కామేశ్వరరావు

విజయనగరం
పార్వతీపురం మన్యం
వార్త 25

## అపురూపం బక్స్ క్రికెట్ సభ్యులు ఆత్మీయ కలయిక



గరివిడి జనవరి,11 ప్రభాత వార్త

ఎక్కడెక్కడో ఉన్న వారంతా కలసి తమ ఆత్మీయతను పంచు కున్నారు. ఎన్నో ఏళ్ళు కలసి ఆడి, పాడిన వారంతా ఒకే వేదిక పై కలసి గత మధురానుభూతులను పొందారు. గరివిడికి చెం దిన బక్స్ క్రికెట్ జట్టు సభ్యులు ఐదవ ఆత్మీయ కలయిక స్థానికం గా ఒక తోటలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఒక్కో రంగం లో నిష్ణాతులైన గరివిడి పుర ప్రముఖులైన ముదునూరు జగన్నాధరాజు,జి ఏ ఎన్ రాజు,కుప్పిలి చంద్రమౌళి పట్నాయక్, సుబోధ్ కుమార్ రకేచ్, బలివాడ రమేష్,మురళి లకు బక్స్ సభ్యులుదుస్సాలు వతో ఘనంగా సత్కరించారు. వారు సేవలను కీర్తిం చారు. బక్స్ సభ్యులు కంబాల శివ,లండా ప్రసాద్, సాగి భాస్కర రాజు ఆధ్వర్యంలో జరిగిన ఆత్మీయ కలయి కలో పెద్ద సంఖ్యలో స్థానికులు పాల్గొని తమ అనుభూతులను పంచుకున్నారు. పాత జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. కంబాల శివ,ప్రసాద్,బాసి రాజు, కొండపాలెం సర్పంచ్ పి.కుమార్, ఉప్పు శ్రీను,ఏ వి రావు, అల్లం కనకేశ్వర రావు,బొడ్డేపల్లి ప్రసన్న కుమార్ ,హరి గంగాధర రావు, కానూరు గోవింద్ పాల్గొన్నారు.

## అవినీతిపై బహిరంగ చర్చకు సిద్ధమా.. కూటమి పాలకులకు వైసీపీ నాయకుల సవాల్..



చీపురుపల్లి జనవరి 11 ప్రభాతవార్త..

చీపురుపల్లి పట్టణంలోని రైల్వే వంతెన నిర్మాణం పనులకు సంబంధించి డి ఆర్ పి లు మార్పులు చేసి అవినీతికి పాల్పడ్డారంటూ కూటమి నాయకులు సీనియర్ తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే కిమిడి కళా వెంకట్రావు వంటి వ్యక్తులు ఆరోపణ చేయడం సబబు కాదని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇప్పిలి అనంతం వలి రెడ్డి శ్రీనివాస నాయుడు మీసాల వరహాల నాయుడు బెల్లాన త్రినాథ బెల్లాన వంశీ తదితరులు సవాల్ విసిరారు. ఆదివారం నాడు చీపురుపల్లి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో వారు విలేకరులతో మాట్లాడుతూ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉండగా స్థానిక శాసనసభ్యులుగా మంత్రిగా బొత్స సత్యనారాయణ, పార్లమెంటు సభ్యునిగా బెల్లాన చంద్రశేఖర్ జరిపిన కృషి కారణంగా సుమారు 12 కోట్ల రూపాయలు పైబడి నిధులు రైల్వే బ్రిడ్జి నిర్మాణం కొరకు మంజూరు చేయించిన ఘనత వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి దక్కడంతో పాటు 80 శాతం పనులను వైసీపీ పాలనలోనే పూర్తి చేయడం జరిగిందని వారు వివరించారు. కూటమి పాలకులు 18 నెలలు హడావిడిగా బ్రిడ్జి నిర్మాణం పూర్తి చేసి వారి పాలనలోనే బ్రిడ్జి పూర్తయినట్లు క్రెడిట్ చోరీ చేశారని వారు అన్నారు. కనీసం ఒక్క రూపాయి కూడా బ్రిడ్జి నిర్మాణం కొరకు మంజూరు చేయించలేని కూటమి పాలకులు హడావిడిగా ప్రారంభాలు చేసుకుని కనీసం ప్రోటోకాల్ పాటించలేదని వారు విమర్శించారు. స్థానిక సర్పంచ్ నుంచి జిల్లా పరిషత్తు చైర్మన్ వరకు కనీస ఆహ్వానం లేకుండా హడావిడిగా ప్రారంభం చేయడం, ప్రారంభానికి సంబంధించిన శిలాఫలకం కూడా ఏర్పాటు చేయలేకపోవడం దురదృష్టకరమన్నారు. బ్రిడ్జి నిర్మాణమునకు డిపిఆర్లను పలుమార్లు మార్పులు జరిపి అవినీతికి పాల్పడ్డారంటూ కూటమి పాలకులు చేస్తున్న ఆరోపణను తీవ్రంగా ఖండించారు. అవినీతికి ఎవరు పాల్పడింది ఎంతెంత ఎవరి దగ్గర దోచుకున్నది బహిరంగ సభకు సిద్ధంగా ఉన్నారని సవారు విసిరారు. వైసీపీ పాలనలో ప్రవేశపెట్టిన పథకాలను కాపీ కొట్టి కూటమి పాలకులు గొప్పలు చెప్పుకుంటున్నారని వారన్నారు. సీనియర్ నేతగా తెలుగుదేశం పార్టీలో గుర్తింపు కలిగిన స్థానిక శాసనసభ్యులు కిమిడి కళా వెంకట్రావు దిగజారుడు ప్రకటనలు చేయడం మానుకోవాలని హెచ్చరించారు. గతంలో ఆయన ఎమ్మెల్యేగా పనిచేసిన నియోజకవర్గాలు ప్రజలు ఇటువంటి అభివృద్ధి కానరాకపోవడంతో చీపురుపల్లికి తోసిపుచ్చారని, చీపురుపల్లి ను కూడా అదే కోవలో ఎటువంటి అభివృద్ధి పనులు జరపకుండా గొప్పలు చెప్పుకుంటున్నారని వారన్నారు. మంత్రి బొత్స సత్యనారాయణ సారధ్యంలోని చీపురుపల్లి నియోజక వర్గం పూర్తిస్థాయిలో అభివృద్ధి చెందిందని ఈ సందర్భంగా వివరించారు. ఈ గ్రామంలోనైనా త్రాగునీరు రహదారులు పూర్తిస్థాయి వసతులు కల్పించిన ఘనత వైసిపి కే దక్కుతుందన్నారు. అవినీతి కార్యక్రమాలకు ఎవరు పాల్పడుతున్నారు అనేది బహిరంగ చర్చకు సిద్ధం కావాలని ఈ సందర్భంగా వారు వివరించారు. కూటమి పాలకులకు నిజంగా చిత్తశుద్ధి ఉంటే గరివిడి మండలం కే ఎల్ పురం సంబంధించి రైల్వే బ్రిడ్జి నిర్మాణాన్ని త్వరితగతిన పూర్తి చేసి ప్రజల కష్టాలను తొలగించాలని సూచించారు. ఇప్పటికైనా కూటమి పాలకులు చౌకబారు ప్రసంగాలు మానుకొని అభివృద్ధి పైన దృష్టి సారించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎంపీటీసీ గెరిడి రామదాసు, గవిడి సురేష్, తదితరులు పాల్గొన్నారు.

## గాయత్రిలో ఘనంగా సంక్రాంతి సంబరాలు..





చీపురుపల్లి జనవరి 11 ప్రభాతవార్త

చీపరుపల్లి పట్టణంలోని గాయత్రిజూ నియర్ కళాశాలలో సంక్రాంతి సంబరాలు గాయత్రి విద్యా సంస్థ చైర్మన్ దాసరి శివ ప్రసాదరావు ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా జరి గాయి ఆదివారం జరిగాయి. కళాశాల ప్రాంగణంలో నిర్వహించిన ముందస్తు సంక్రాంతి వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. అనంతరం భోగి మంటలు వేసి వేడుకలను ప్రారంభించారు. విద్యార్థులు వేసిన రంగురంగుల ముగ్గులను ఆయన ఆసక్తిగా తెలకించి వారి ప్రతిభకు అభినందించారు.ఈ సందర్భంగా కళాశాల ప్రాంగణం హరిదాసుల కీర్తనలు, భోగి మంట, విద్యార్థుల ముగ్గులు పోటీలతో సందడిగా మారింది. ఈ సందర్భంగా శివప్రసాద్ మాట్లాడుతూ.. మన సంస్కృతి, సంప్రదాయాలను కాపాడుకోవాల్సిన బాధ్యత నేటి యువతపై ఉందన్నారు. చదువుతో పాటు ఇలాంటి పండుగలు జరుపుకోవడం వల్ల విద్యార్థుల్లో ఐకమత్యం, మన సంప్రదాయాల పట్ల అవగాహన పెరుగుతుందని పేర్కొన్నారు. ఈ వేడుకల్లో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ కర్రోతు అప్పలరాజు, అధ్యాపక బృందం, సిబ్బంది, పెద్ద సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు. విద్యార్థుల కేరింతలు, నృత్యాలతో శ్రీ గాయత్రి కళాశాల ప్రాంగణంలో పండుగ వాతావరణం నెలకొంది..

## బిజెపి నాయకుడు ఆల్తి నల్లి బాబు ఉదారత

### క్రికెట్ క్రీడాకారులకు రూ.పదివేలు విరాళం

నెల్లిమర్ల, జనవరి 11 ప్రభాతవార్త



మండలంలోని సతివాడ గ్రామానికి చెందిన క్రికెట్ క్రీడాకారులకు క్రికెట్ కిట్ కొనుగోలుకు అదే గ్రామానికి చెందిన బిజెపి మండల కమిటీ ప్రధాన కార్యదర్శి ఆల్తి నల్లిబాబు పదివేల రూపాయలను వితరణగా అందజేశారు. గ్రామంలో ఆదివారం జరిగిన కార్యక్రమంలో క్రీడాకారులకు ఈ మొత్తాన్ని నల్లి బాబు నేరుగా అందజేశారు. ఆయన మాట్లాడుతూ యువత విద్యతోపాటు క్రీడలకు ప్రాధాన్యం ఇవ్వాలని అన్నారు. క్రీడల్లో నైపుణ్యం సాధించిన యువతకు ప్రభుత్వం ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్నదని ఈ విషయాన్ని ప్రతి యువకుడు తెలుసుకోవాలని అన్నారు. యువకులు చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని, క్రీడా నైపుణ్యాన్ని పెంపొందించుకోవడం ద్వారా గ్రామానికి, జిల్లాకు కీర్తి ప్రతిష్టలు పెంచాలని నల్లి బాబు సూచించారు. ఈ కార్యక్రమంలో పలువురు గ్రామ పెద్దలు క్రీడాకారులు పాల్గొన్నారు.

## చదువుతో పాటు క్రీడల్లో కూడా రాణించాలి.. ఎమ్మెల్సీ రఘురాజు



శృంగవరపుకోట,జనవరి11,ప్రభాతవార్త

యువత చదువుతో పాటు క్రీడల్లో కూడా రాణించాలని ఎమ్మెల్సీ ఇందుకూరి రఘురాజు తెలిపారు.ఆదివారం ఎస్.కోట పట్టణంలో ప్రీమియర్ లీగ్ క్రికెట్ పోటీలను ఎమ్మెల్సీ ప్రారంభించారు. కార్యక్రమంలో ఎంపీపీ సోమేశ్వర, పలువురు క్రీడాకారులు పాల్గొన్నారు.

## రామభద్రపురంలో 20 లక్షలతో నూతన ఆయుష్ భవనానికి శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే బేబీనాయన

రామభద్రపురం, జనవరి11,ప్రభాతవార్త



రామభద్రపురం మండల హెడ్ క్వార్టర్ లో ఉన్న పిహెచ్సీ యందు నూతన ఆయుష్ భవన నిర్మాణానికి బొబ్బిలినియోజకవర్గ శాసనసభ్యులు ఆర్.వీ.ఎస్.కె.కె. రంగారావు (బేబీ నాయన) శంఖుస్థాపన చేశారు. ఈయన మాట్లాడుతూ ప్రజలందరికి సంతృప్తి కరమైన ఆరోగ్యం ప్రసాదించాడమే కూటమి ప్రభుత్వ ఉద్దేశం అన్నారు ఈ భవన నిర్మాణానికి 20 లక్షల రూపాయిలు మంజూరు చేసినట్టు బేబీ నాయన తెలిపారు మండలంలో ప్రజలు అందరు ఈ కేంద్రంను ఉపయోగించుకొని ఆరోగ్యం పొందాలి అన్నారు ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి చింతల రామకృష్ణ, టిడిపి మండల అధ్యక్షుడు కర్ణం విజయభాస్కర్ రావు, టిడిపి జిల్లా కన్వీనర్ మడక తిరుపతి రావు, పిహెచ్సి వైద్యధికారి దిలీప్ కుమార్, డాక్టర్ అశ్రీత ఆయుష్ వైద్యరాలు, మరియు వైద్య సిబ్బంది టిడిపి మండల స్థాయి నాయకులు, అభిమానులు పాల్గొన్నారు.

## క్రీడాకారులు సేవ బావముతో పని చేయాలి:మండల టిడిపిఅధ్యక్షులు యుగంధర్



పాచిపెంట,జనవరి 11 ప్రభాతవార్త

క్రీడాకారులు స్నేహ సంబంధాలతో మరియు సేవాభావంతో మెలగాలని, మండల టిడిపి అధ్యక్షులు గూడేపు యుగంధర్ క్రీడాకారులకు హితవుపలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూక్రీడలతో ఆరోగ్యం చేకూరుతుందని అన్నారు. పాచిపెంట గ్రామంలో మెగా క్రికెట్ టోర్నమెంటు దుగ్గివలస ప్రదీప్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నారు. స్థానిక పోలీస్ స్టేషన్ సమీపంలో క్రికెట్ టోర్నమెంట్ను యూత్ లీడర్ పాచిపెంట సంతోష్ కుమార్, డి ప్రదీప్ కుమార్, కొండంగి చిరంజీవి రావు సమక్షంలో జరుగుతోంది. ఈ క్రికెట్ టోర్నమెంటులో 30 టీములు పాల్గొన్నాయి. రోజుకి ఆరు టీంలో ఆటలు ఆడుతున్నాయి.పదు నాలుగు తేదీ వరకు టోర్నమెంట్ నిర్వహించడం జరుగుతుందని నిర్వాహకులు ప్రదీప్ కుమార్ తెలిపారు. తెలుగు దేశం పార్టీ అధ్యక్షులు యుగంధర్ మాట్లాడుతూ క్రీడాకారులు ఐక్యమత్యంగా ఉండాలని ప్రస్తుతం యువత అన్ని రంగాల్లో నైపుణ్యం సాధిస్తున్నారని పేర్కొన్నారు. ఆటలతో ఐక్యమత్యం ఏర్పడుతుందని,సమాజ సేవ చేయడానికి మంచి మనసు ఏర్పడుతుందన్నారు. అంతేకాకుండా మానసిక ఉల్లాసం శరీర దారూఢ్యం ఏర్పడ తాయని ఆశాభావం వ్యక్తం చేశారు. చుట్టుపక్కల గ్రామాల నుంచి వచ్చిన యువత సందడి నెలకొంది. యువకుల కేరింతల మధ్య క్రికెట్ టోర్నమెంటు సందడిగా సాగింది. మండల తెలుగుదేశం పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షులు కొండశీగి చిరంజీవి రావు యువత ప్రోత్సాహం నిమిత్తం సుమారుగా 40,000 రూపాయలు వరకు ఖర్చు చేసినట్లు తెలిసింది.రాజకీయాలకతీతంగా ఈ టోర్నమెంట్ సాగడము గమనార్హం. ఈక్రీడా కార్యక్రమానికి మండల తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి మతల బలరాం, పార్టీ వైస్ ప్రెసిడెంట్ పోలి నాయుడు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ పి నర్సింగరావు, పాచిపెంట ఎంపీటీసీ ఉమామహేశ్వరరావు తదితరులు హాజరయ్యారు. క్రీడాకారుల ప్రోత్సాహం నిమిత్తం 10వేల పార్టీ అధ్యక్షులు యుగంధర్ అందజేశారు.

## ఇందు మూలంగా పట్టణ ప్రజలకు పోలీస్ హెచ్చరిక : టౌన్ సీఐ




సాలూరు జనవరి 11 ప్రభాతవార్త

సాలూరు పట్టణ ప్రజలు సంక్రాంతి పండగ సందర్భంగా ఇతర ప్రాంతాలకు వెళ్తే తగు జాగ్రత్తలు తీసుకోవాలని టౌన్ సీఐ అప్పల నాయుడు పలు సూచనలు చేశారు. అందులో భాగంగా జిల్లా ఎస్పీ ఆదేశాలు మేరకు పోలీస్ హెచ్చరిక ఆటో అనౌన్స్మెంట్ చేసారు. ఆదివారం ఆయన వివరాలు తెలియజేస్తూ సంక్రాతి పండగకు మీ ఊర్లకు వెళ్లే వారు ఇంటికి తాళంవేసి ప్రక్కఇంటివారికి తెలియ పరిచి అలాగే పోలీస్ స్టేషన్ కు సమాచారం ఇవ్వాలన్నా రు.అంతేకాకుండా ఒంటరి మహిళలు ఇంకా వృద్ధులు అలాగే ఊరి చివర్లే ఉండే ఇల్లను దొంగలు టార్గెట్ చేస్తారని అందుకే అప్రమత్తంగా ఉండాలని కోరారు. ఇంకా మార్కెట్ చేస్తూ అధిక సంఖ్యలో జనాలు ఉంటారని కావున దొంగతనం, చైన్ స్నాచింగ్ దొంగలు నుండి అలర్ట్ గా ఉండాన్నారు.పేకాట,జూదం,కోళ్ల పందాలు నిషేధమని అలాగే అసంఘిక కార్యక్రమాలు జరిగితే వెంటనే 9121109471 నెంరుకు ఫోన్ చేసి పోలీస్ వారికి తెలియ జేయాలని క్లారిటీ ఇచ్చారు.టౌన్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఎంఈఓ ఆఫీస్ నూతన భవణ నిర్మాణానికి శంకుస్థాపన : మంత్రి

సాలూరు జనవరి 11 ప్రభాతవార్త

సాలూరు పట్టణ పలు వార్డుల్లో ఆదివారం ఉదయం నూతనంగా నిర్మించిన కొత్త వాటర్ పైలెట్ స్కీం ట్యాంకు లను మంత్రి సంధ్యారాణి చేతుల మీదుగా ప్రారంభించా రు.అంతేకాకుండా 23వ వార్డులో 53 లక్షల వ్యయంతో మండల విద్యాశాఖ అధికారి (ఎంఈఓ) కార్యాలయం నిర్మించే నూతన భవనానికి మంత్రి భూమిపూజ నిర్వహించి శంకుస్థాపన చేసారు. అనంతరం ఆమె మాట్లాడు తూ చంద్రబాబు ప్రభుత్వంలో ఎన్నో అభివృద్ధి కార్యక్ర మాలు అలాగే ప్రజలకు సంక్షేమ ఫలాలు అందుతున్నా యని స్పష్టం చేశారు.ఎంఈఓ రాజకుమార్, వెంకట్రావ్ (2), టీడీపీ టౌన్ ప్రెసిడెంట్ చిట్టి,టీచర్స్, విద్యాశాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## సూర్యపీఠం వార్షికోత్సవ ఆహ్వాన పత్రికను ఆవిష్కరణ



పార్వతిపురం, డిసెంబర్11, ప్రభాతవార్త:

ప్రముఖ ఆధ్యాత్మిక కేంద్రం సూర్యపీఠంలో ఈనెల 23,24,25 తేదీలలో జరగనున్న వార్షికోత్సవానికి ఆహ్వాన పత్రికను ఎమ్మెల్యే బోనెల విజయ్ చంద్ర ఆదివారం ఆవిష్కరించారు. ముందుగా పీఠాధిపతి అశేషశేముషీనిధి బ్రహ్మశ్రీ వేమకోటి నరహరి శాస్త్రి ఆశీర్వాదం తీసుకుని పూజలు నిర్వహించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ పార్వతీపురం పట్టణాన్ని ఇతర ప్రాంతాలకు ఉన్నతంగా పరిచయం చేయడం తన జీవిత లక్ష్యం అని అన్నారు. సూర్యపీఠంలో జరుగుతున్న ఆధ్యాత్మిక కార్యక్రమాలు పట్టణానికి మంచి పేరు ప్రతిష్టలు తీసుకొస్తున్నాయని అన్నారు. ఇప్పటివరకు సూర్య దేవుని దర్శనానికి అటు కోణార్క్, ఇటు శ్రీకాకుళం వెళ్లాల్సి వచ్చేదని ఇప్పుడు పార్వతీపురం లోనే సూర్యపీఠం అందుబాటులో ఉండటం ప్రశంసనీయమని అన్నారు. మతాలకు కులాలకు అతీతమైన దేవుడు ఒక్క సూర్యభగవానుడు మాత్రమేనని, ఆధ్యాత్మికంగానూ సైన్స్ పరంగాను సూర్యునికి ప్రత్యేక స్థానం ఉందని అన్నారు. సూర్యపీఠం అభివృద్ధికి తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని, ఈ విషయంలో ఎప్పుడైనా తనను కలవవచ్చునని ఎమ్మెల్యే విజయ్ చంద్ర నిర్వాహకులకు సూచించారు.

## వేడుకగా వాలీబాల్ పూర్వ క్రీడాకారుల అపూర్వ కలయిక

విజయనగరం, జనవరి 11, ప్రభాతవార్త

క్రీడలు జాతీయ సమైక్యతను పెంపొందిస్తాయని వక్తలు పేర్కొన్నారు. నగరంలోని సిటీ క్లబ్లో జిల్లా వాలీబాల్ అసోసియేషన్ పూర్వ క్రీడా కారుల అపూర్వ కలయిక వేడుకలు ఆదివారం జరిగాయి. వాలీబాల్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి టీవీ భగవాన్ దాస్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో తొలుత అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు, ఇటీవల విశాఖపట్నం పోర్ట్ ట్రస్ట్లో ఉద్యోగ విరమణ చేసిన గవర సూరి బాబును జిల్లా క్రీడాభివృద్ధి శాఖ అధికారి వెంకటేశ్వరరావు, సిటీ క్లబ్ ప్రతినిధి రంగారావు దొర ఘనంగా సత్కరించారు. సూరిబాబుకు జ్ఞాపికను, సన్మాన పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో వక్తలు మాట్లాడుతూ జిల్లాలో వాలీబాల్ అసోసియేషన్ క్రమశిక్షణతో ముందుకు వెల్తూ క్రీడాభివృద్ధికి కృషి చేస్తున్నదని అన్నారు. వాలీబాల్ క్రీడ అభివృద్ధికి భగవాన్ దాస్ నాలుగు దశాబ్దాలుగా చేస్తున్న కృషి అభినందనీయమని అన్నారు. కార్యక్రమంలో జిల్లా క్రీడాభివృద్ధి అధికారి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ జిల్లాకు చెందిన వాలీబాల్ క్రీడాకారులు రాష్ట్ర జాతీయ స్థాయిలో రాణించి జిల్లాకు కీర్తి ప్రతిష్టలు పెంచుతున్నారని, ఆ ఒరవడి కొనసాగించేందుకు కృషి చేయాలని అన్నారు. విజయనగరంలో క్రీడాభివృద్ధికి అవసరమైన అన్ని మౌలిక సదుపాయాలు ఉన్నాయని, తన సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని సదుపాయాలను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. నైపుణ్యం గల క్రీడాకారులకు, జాతీయ అంతర్జాతీయ స్థాయిలో రాణిస్తున్న వారికి పరీక్షలతో సంబంధం లేకుండా నేరుగా ప్రభుత్వ ఉద్యోగాలు ఇచ్చేందుకు ప్రభుత్వం నిర్ణయించిందని ఇది శుభ పరిణామం అని అన్నారు. అసోసియేషన్ అపూర్వ కలయికకు అధిక సంఖ్యలో క్రీడాకారులు రావడం ఆనందకరమని అన్నారు. కార్యక్రమంలో భగవాన్ దాస్ మాట్లాడుతూ ఏటా ఈ అపూర్వ కలయిక నిర్వహించేందుకు అసోసియేషన్ తీర్మానించిందని అన్నారు. సమావేశానికి ముందు మున్సిపల్ స్టేడియంలో పూర్వ క్రీడాకారుల ఫ్రెండ్లీ మ్యాచ్లు జరిగాయి. క్రీడాకారులు అందరికీ పూర్వ క్రీడాకారులు ఎస్ వి ఎల్ జగన్నాధరావు, సంధ్య సమకూర్చిన టీ షర్టులను, ట్రాక్ షూట్ లను వితరణగా అందజేశారు. భగవాన్ దాస్ తో పాటు అసోసియేషన్ ప్రతినిధులు గవర సూరిబాబు, టి ఏ వి ఎన్ రాజు (చిన్నారి), కృష్ణంరాజు, కొంచాడ సన్యాసినాయుడు, ఎస్. వి. ఎల్ జగన్నాధ రావు, సోమశేఖర్, మహ్మద్ అబ్దుల్ సలీం తదితరులు పాల్గొన్నారు.

## పండగ సందర్బంగా ప్రజలు అప్రమత్తంగా వుండాలి : సిసి కెమెరాలు డ్రోన్‌లతో నిఘా ఎస్ఐ



లక్క వరపు కోట జనవరి 11 ప్రభాత వార్త)

భోగి, సంక్రాంతి మరియు గ్రామ దేవతల తీర్థముల సందర్భంగా తమ యొక్క సొంత గ్రామాలకు వచ్చే టటువంటి ప్రజలం దరు ప్రతి నిమిషం అప్రమత్తంగా ఉండాలి అని ఎల్ కోట ఎస్ ఐ నవీన్ పడాల్ సూచించారు పండగల సందర్భంగా మీరు మీ బంధువులు ఎవరైనా సరే ద్విచక్ర వాహనాల మీద గాని కుటుంబంతో పాటుగా, ఒక్కరుగా బైక్ మీద వెళుతున్నట్లయితే తప్పనిసరిగా హెల్మెట్ ఉపయోగించాలి అలాగే మీ దగ్గర ఉన్నటువంటి బంగారం మరియు ఇతర విలువైన వస్తువులు, డబ్బులు మొదలైన వాటిని సురక్షితంగా మీరు భద్రపరుచుకోవాలి అని అలాగే గ్రామ ప్రజలు గ్రామాలలో పండుగ సందర్భంగా ఎటువంటి అసాంఘిక కార్యక్రమాలు నిర్వహించి నట్లు తెలిస్తే పోలీస్ వారికి తెలియ చేయాలి అని అన్నారు మండలంలోని గేదెలవానిపాలెం, మల్లి వీడు, దాసుల్లపాలెం , గొలజాం, కళ్లేపల్లి, మొదలైన గ్రామస్తుల సహకారంతో ఆయా గ్రామాల్లో 30 జజ కెమెరాలు పెట్టడం జరిగిందని. దీని ద్వారా ఆయా గ్రామాల్లో ఎటువంటి అసాంఘిక కార్యక్రమాలు మరియు ఇతర ప్రాంతాలకు చెందిన అపరిచిత వ్యక్తులు అయినా ఆయా గ్రామాలకు వచ్చినట్లయితే సిసి కెమెరాల ద్వారా సులభంగా వారిని గుర్తించడం జరుగుతుందిని. వీరిని ఆదర్శంగా తీసుకొని మిగతా గ్రామా లలో సీసీ కెమెరాలు గ్రామ పెద్దలు మరియు దాత సహకారంతో ఏర్పాటు చేసుకొని గ్రామములో ఏటువంటి దొంగతనాలు గాని మరియు అసాంఘిక కార్యక్రమాలు గాని జరగకుండా ముందస్తు చర్యలలో భాగంగా పోలీస్ వారికీ సహకరించాలి అని విజ్ఞప్తి చేశారు సీసీ కెమెరాలు ఎంతగానో ఉపయోగపడతాయి అన్నారు డ్రోన్ కెమెరాలు కూడా ఉపయోగించి నిఘాను పెంచుతున్నట్లు ఎస్ ఐ తెలిపారు ఆదివారం దాసులు పాలెం తదితరు గ్రామాలలో ఎస్ ఐ పర్యటించి ప్రజలకు అవగాహన కల్పించారు.

## సెంచూరియన్ లో ముగిసిన అంతర్ విశ్వవిద్యాలయాల క్రీడా పోటీలు

నెల్లిమర్ల, జనవరి 11, ప్రభాతవార్త



సెంచూరియన్ విశ్వవిద్యాలయంలో జరుగుతున్న అంతర్ విశ్వవిద్యాలయాల క్రీడా పోటీలు ఆదివారం ముగిసాయి. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన వైస్ ప్రెసిడెంట్ ప్రొఫెసర్ డి.ఎన్. రావు మాట్లాడుతూ ప్రతి విద్యార్థి క్రీడలలో పాల్గొని క్రీడా స్ఫూర్తిని పొందాలని కోరారు. క్రీడాకారులఅబశ్రీశ్రీకు కావాల్సిన సౌకర్యాలు సమకూర్చుతున్నామఅబశ్రీశ్రీన్నారు. వాటిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్రతి విద్యార్థి చదువు కంటే ఆరోగ్యానికి ఎక్కువ ప్రాధాన్యత ఇవ్వాలని ముఖ్య అతిథిగా పాల్గొన్న అంతర్జాతీయ క్రీడాకారులు బూర శ్యాంసుందర్ కోరారు. మరో అతిథి, ధ్యాన్ చంద్ అవార్డు గ్రఅబశ్రీశ్రీహీత నాగిశెట్టి ఉష మాట్లాడుతూ విద్యార్థుల్లో నూతన ఉత్తేజం పెంపొందించేందుకు ఇటువంటి పోటీలు దోహదపడతాయన్నారు. భవిష్యత్తులో ఇదే స్ఫూర్తిని కొనసాగించాలని వారు కోరారు. సెంచూరియన్ విశ్వవిద్యాలయాలు విజయరం, పర్లాకిమిడి, బాలాసోర్, చత్రఅబపూర్, భువనేశ్వర్ మఅబశ్రీశ్రీధ్య జఅబశ్రీశ్రీరిగిన ఈ క్రీడా పోటీల్లో బాస్కెట్ బాల్, వాలీబాల్, త్రో బాల్, ఫుట్ బాల్, ఖోఖో, కఅబశ్రీశ్రీబాడ్డి వంటి వివిధఅబశ్రీశ్రీ క్రీడా అంశాలలో 600 మందికి పైగా క్రీడాకారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా విజేతలకు ముఖ్య అతిథుల చేతుల మీదుగా బహుమతులను ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రెసిడెంట్ ప్రొఫెసర్ డి.ఎన్.రావు, పద్మ దంపతులు, భువనేశ్వర్ స్పోర్ట్స్ డైరెక్టఅబశ్రీశ్రీర్ ప్రొఫెసర్ ఆర్.ఎన్ . రౌత్రే , పఅబశ్రీశ్రీర్లాకిమిడి స్పోర్ట్స్ అధికారి సయ్యద్ రిజి, విజయనగరం డిప్యూటీ రిజిస్ట్రార్ అండ్ స్పోర్ట్స్ అధికారి ఆసిఫ్, డీన్ డాక్టర్ ఆర్.ఎస్.వర్మ, గ్రామ్ తరంగ్ టెక్ మేనేజింగ్ డైరెక్టర్ బాబు శంకర్, తఅబశ్రీశ్రీదితరులు పాల్గొన్నారు.

## 44రహదారి భద్రతపై వాహనదారులకు అవగాహన



సీతంపేట, జనవరి 11 ప్రభాతవార్త

రహదారి భద్రతపై వాహనదారులకు అవగాహన కల్పించినట్లు సీతంపేట ఎస్సై వై.అమ్మన్నారావు ఆదివారం తెలిపారు. ద్విచక్ర వాహనాలు నడిపేటప్పుడు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, మద్యం సేవించి వాహనాలు నడపవద్దని స్పష్టం చేశారు. మితిమీరిన వేగంతో వాహనాలు నడిపినట్లయితే అలాంటి వారిపై కేసులు నమోదు చేయడం జరుగుతుందన్నారు. సుదూర ప్రాంతాల నుంచి పండక్కి వాహనాలు మీద వచ్చినవారు ఈ ప్రాంతాల నుంచి వెళ్ళినవారు జాగ్రత్తలు పాటించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎఎస్ఐ సంజీవ్ పాల్గొన్నారు.

## క్రీడాకారులకు టీ షర్టులు పంపిణీ

కంచిలి, జనవరి 11 ప్రభాతవార్త:



క్రికెట్ పోటీల్లో పాల్గొనే క్రీడాకారులకు కంచిలి జడ్పిటిసి ప్రతినిధి ఇప్పిలి లోలాక్షి కృష్ణారావు టీ షర్ట్‌లను పంపిణీ చేశారు. క్రీడల్లో పాల్గొనే క్రీడాకారులకు ఇలా ప్రోత్సహిస్తే వారికి మరింత ఉత్సాహం ఏర్పడి క్రీడల్లో బాగా రాణిస్తారని అన్నారు. ఈ సందర్భంగా తన వంతు సహాయంగా కంచిలిలో గల 15 మంది క్రికెట్ క్రీడాకారులకు టీ షర్టులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ పిఏసీఎస్ అధ్యక్షులు గుమ్మడి రామదాసు, మాజీ ఎంపీటీసీ కొత్తగూడ చంద్రశేఖరం, నాయకులు, క్రీడాకారులు పాల్గొన్నారు.



## దశాబ్దాల జ్ఞాపకాల దొంతరలో...

కవిటి, జనవరి11 ప్రభాతవార్త :

వారంతా దశాబ్దాల తరువాత కలుసుకున్నారు. ఒకరినొకరు ఆత్మీయంగా పలకరించుకున్నారు. అలింగనాలు చేసుకున్నారు. ఆడారు, పాడారు. తమకు విద్యా బుద్ధులు నేర్పించి తమ భవిష్యత్తుకు దిశానిర్దేశం చేసిన గురువులను సన్మానించుకుని సాష్టాంగ ప్రణామాలు చేశారు. అలనాటి తమ చిలిపి చేష్టలు, మధుర జ్ఞాపకాలను తలచుకుని ఆనంద సాగరంలో తేలియాడారు. కవిటి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 2000-01లో పదో తరగతి, కవిటి కొత్తూరు బిఎస్ఆర్‌లో 2008-2010లో ఇంటర్మీడియట్ చదివిన విద్యార్థుల ఈ అపురూప కలయికతో ఆ వాతావరణం ఆహ్లాదకరంగా మారింది. తాము చదివిన పాఠశాల, తమతో చదివి ఎక్కడెక్కడో స్థిరపడిన స్నేహితుల సందర్శనతో అపూర్వమైన అనుభవాలతో వెనుదిరిగారు ఆ విద్యార్థులు.

## రోడ్డు నాణ్యతలో లోపం : జడ్పిటిసి ప్రతినిధి కృష్ణారావు

కంచిలి, జనవరి 11 ప్రభాతవార్త:



కంచిలి మండలం కేసరపాడు, అర్జునపురం, బొగాబెని గ్రామం వద్ద వేసిన తారురోడ్డులో నాణ్యత లోపం కళ్ళకు కట్టినట్లుగా కనిపిస్తుందని జడ్పిటిసి ప్రతినిధి ఇప్పిలి లోలాక్షి కృష్ణారావు అన్నారు. ఆదివారం ఆయన తమ గ్రామం కేసరపడ మీదుగా వెళ్తూ ఇటీవల వేసిన తారు రోడ్డును పరిశీలించారు. రాష్ట్ర ప్రభుత్వం కోట్లాది రూపాయల వ్యయంతో వేసిన తారు రోడ్‌లో నాణ్యత పూర్తిగా లోపమని అన్నారు. నిబంధనలకు విరుద్ధంగా ఒక దగ్గర రెండు ఇంచులు మందం మరో వద్ద ఒక ఇంచి మందం ఉండేటట్టు రోడ్డు వేశారని, ఇలా అయితే కొద్ది రోజుల్లోనే రోడ్డు పూర్తిగా పాడైపోతుందని అన్నారు. బొగాబెని గ్రామం వద్ద వేసిన రోడ్డు పగుళ్ల బాగా ఉన్నాయని, రోడ్డుకు ఇరువైపులా విరములు కూడా వేయలేదని పరిశీలనకు వచ్చిన ఉన్నత స్థాయి అధికారులు తూతూ మంత్రంగా పరిశీలన చేసి వెళ్లిపోయారే తప్ప ఇప్పటి వరకు ఎటువంటి చర్యలు చేపట్టలేదని అన్నారు. ఉన్నత స్థాయి అధికారులు తారు రోడ్డులో నాణ్యత పరిశీలించి చర్యలు తీసుకోవాలని చెప్పారు.

## భారతరత్న లాల్ బహదూర్ శాస్త్రి విగ్రహావిష్కరణ



పాతపట్నం, జనవరి 11 ప్రభాతవార్త:

భారతరత్న లాల్ బహుదూర్ శాస్త్రి 60వ వర్ధంతి సందర్బంగా పాతపట్నంలోని కోర్టు కూడలి వద్ద రామరాజు ఛారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షులు, జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత పారశెల్లి రామరాజు మాష్టారు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన లాల్ బహదూర్ శాస్త్రి విగ్రహాన్ని ఎమ్మెల్యే మామిడి గోవిందరావు ఆదివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మామిడి గోవిందరావు మాట్లాడుతూ ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధునిగా, హోం మంత్రిగా, రైల్వే మంత్రిగా, భారత దేశ రెండవ ప్రధానమంత్రిగా లాల్ బహదూర్ శాస్త్రి దేశానికి ఎంతో సేవ చేశారని అన్నారు. అత్యంత నిజాయితీ పరునిగా, ఎందరికో ఆదర్శప్రాయుడని కొనియాడారు. ఆహార సంక్షోభంలో గ్రీన్ రెవల్యూషన్ ప్రారంభించారని, 1965 భారతపాక్ యుద్ధంలో జై జవాన్, జై కిసాన్ నినాదాన్ని శాస్త్రి ఇచ్చారన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా ముందుగా ఏర్పాటు చేసిన గాంధీ పార్క్‌ను ఎమ్మెల్యే మామిడి గోవిందరావు ప్రారంభించి, జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం ఛారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షులు పారశెల్లి రామరాజుని ఎమ్మెల్యే సన్మానించారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, తెదేపా నాయకులు, కార్యకర్తలు, స్థానికులు పాల్గొన్నారు.

## పార్టీ సంస్థాగత కమిటీల నిర్మాణం మరియు బలోపేతంపై దృష్టి సారించాలి :మాజీ ఎమ్మెల్యే రెడ్డి శాంతి

పాతపట్నం, జనవరి 11 ప్రభాతవార్త:



వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు పార్టీ సంస్థాగత నిర్మాణాన్ని మరింత పటిష్టం చేయడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నామని వైఎస్సార్సీపీ రాష్ట్ర క్రమశిక్షణ కమిటీ సభ్యులు, మాజీ ఎమ్మెల్యే రెడ్డి శాంతి పేర్కొన్నారు. స్థానిక వైకాపా కార్యాలయంలో పార్టీ ముఖ్య నాయకులతో కలిసి ఆదివారం నిర్వహించిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ ఈ విధంగా అన్నారు. ప్రతి గ్రామంలోనూ పార్టీ కమిటీల నిర్మాణాన్ని యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని, క్షేత్రస్థాయిలో పార్టీ వాయిస్‌ను బలంగా వినిపించేలా కమిటీల ఎంపిక ఉండాలన్నారు. మహిళా విభాగం, యువజన విభాగం, కార్మిక, విద్యార్థి మరియు ఇతర అనుబంధ విభాగాల కమిటీల నియామకంపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. పార్టీ కోసం నిరంతరం శ్రమించే కార్యకర్తలకు, నాయకులకు ఈ కమిటీల్లో ప్రాధాన్యత కల్పించబడుతుందన్నారు. గ్రామస్థాయి నుంచి నియోజకవర్గ స్థాయి వరకు అన్ని విభాగాలు సమన్వయంతో పనిచేస్తూ ప్రజల పక్షాన నిలబడాలని ఆమె పిలుపునిచ్చారు. జగనన్న ఆశయాలకు అనుగుణంగా, పార్టీ సిద్ధాంతాలను ప్రతి ఇంటికీ తీసుకెళ్లేలా కమిటీల నిర్మాణం జరగాలన్నారు. క్రమశిక్షణతో కూడిన పనితీరుతో పార్టీని క్షేత్రస్థాయిలో తిరుగులేని శక్తిగా తీర్చిదిద్దేందుకు పార్టీ శ్రేణులందరూ సహకరించాలని కోరారు.

## సీనియర్ కళాకారులు బీవీఏ నాయుడు సంతాప సభ



పాతపట్నం, జనవరి 11 ప్రభాతవార్త:

స్థానిక షిరిడి సాయిబాబా ఆలయ ప్రాంగణంలో స్వర్గీయ డివి సుబ్బారావు కళావేదిక ఆధ్వర్యంలో సీనియర్ కళాకారులు బీవీఏ నాయుడు సంతాప సభను ఆదివారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వ్యవస్థాపక అధ్యక్షులు మెట్ట ఆంజనేయులు, అధ్యక్షులు అరటికట్ల హరిబాబు, ఉపాధ్యక్షులు ఆర్.కృష్ణస్వామి, ప్రధాన కార్యదర్శి పెద్దింటి మోహన్ దాస్, సహాయ కార్యదర్శి బాడాన షణ్ముఖరావు, కోశాధికారి దుర్గాప్రసాద్ మరియు కార్యవర్గ సభ్యులు పాల్గొని రెండు నిమిషాలు మౌనం పాటిస్తూ శ్రద్ధాంజలి ఘటించారు. నాయుడు లేని లోటు పౌరాణిక నాటక రంగానికి తీరని లోటని కళావేదిక సభ్యులు తెలిపారు.

## యువతలో క్రీడాస్ఫూర్తిని పెంపొందించడమే లక్ష్యం -ఎమ్మెల్యే, పియుసి చైర్మన్ కూన

ఆమదాలవలస, జనవరి 11 ప్రభాతవార్త:



పట్టణంలో స్థానిక జూనియర్ కళాశాల గ్రౌండ్‌లో నిర్వహిస్తున్న నియోజకవర్గస్థాయి క్రికెట్ పోటీలను ఆముదాలవలస శాసనసభ్యులు, రాష్ట్ర పియుసి చైర్మన్ కూన రవికుమార్ ఆదివారం ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా బ్యాట్ పట్టి తొలి బంతిని కొట్టి పోటీలను ప్రారంభించిన ఎమ్మెల్యే కూన రవికుమార్ మాట్లాడుతూ యువతను క్రీడల వైపు మళ్లించడం ద్వారా శారీరక దృఢత్వంతో పాటు మానసిక ఉత్సాహం పెరుగుతుందన్నారు. క్రీడలు క్రమశిక్షణ, ఐక్యత, నాయకత్వ లక్షణాలను పెంపొందిస్తాయని తెలిపారు.గ్రామీణ ప్రాంతాల్లోని యువతకు క్రీడా వేదికలు కల్పించడమే లక్ష్యంగా ఈ పోటీలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. భవిష్యత్తులో మరిన్ని క్రీడా కార్యక్రమాలు, టోర్నమెంట్లు నిర్వహించి యువత ప్రతిభను ప్రోత్సహిస్తామని హామీ ఇచ్చారు. మున్సిపల్ మాజీ చైర్మన్ తమ్మినేని గీత, నిర్వాహకులు తమ్మినేని విద్యాసాగర్, రాష్ట్ర కాలింగా కార్పొరేషన్ డైరెక్టర్ తమ్మినేని చంద్రశేఖర్, నూకరాజు, కూన ఆంజనేయులు, బోనెల అప్పారావు, శిమ్మా రవి, తోట రాము పాల్గొన్నారు.

## విద్యార్థినికి సైకిల్ బహుకరణ

కోటబొమ్మాళి, జనవరి 11 (ప్రభాతవార్త):



అకడమిక్ ప్రతిభ కనబర్చి తల్లి లేదా తండ్రిని కోల్పోయి క్రమం తప్పకుండా చదువులకు హాజరు అవుతున్న పేద విద్యార్థినులకు శ్రీకాకుళంకు చెందిన వికే యూనివర్సల్ ఫ్యామిలీ ఫౌండేషన్ సభ్యులు సైకిల్స్ మరియు ఉపకార వేతనాలు ఇస్తూ ఆదుకుంటున్నారు. ప్రకటన ప్రాప్తికి అర్హత గల మండలం కొత్తపల్లి జిల్లా పరిషత్ పాఠశాలకు చెందిన బొమ్మాళి దివ్యశ్రీకు ఆదివారం పాఠశాల ఉపాధ్యాయురాలు కె.శాంత కుమారి లబ్దిదారునికి అందజేశారు. కార్యక్రమంలో తదితర ఉపాధ్యాయ, ఉపాధ్యాయేతర సిబ్బంది పాల్గొన్నారు. మార్చిలో మరో ముగ్గరికి కూడా అందజేస్తామని ఈ అవకాశం పేదవారైన ప్రతిభ కనబరుస్తున్న విద్యార్థినులు వినియోగించుకోవాలని ఫౌండేషన్ సభ్యులు తెలిపారు.

## పారిశుద్ధ్య కార్మికులే పట్టణానికి నిజమైన శ్రామికులు : ఎమ్మెల్యే కూన



ఆముదాలవలస, జనవరి 11 (ప్రభాతవార్త)

మున్సిపల్ కార్యాలయంలో పారిశుద్ధ్య కార్మికులకు గౌరవం చాటి చెప్పే కార్యక్రమం ఆదివారం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే, రాష్ట్ర పియుసి చైర్మన్ కూన రవికుమార్ మాట్లాడుతూ పారిశుద్ధ్య కార్మికులే పట్టణానికి నిజమైన శ్రామికులని అన్నారు. పట్టణ పరిశుభ్రతను కాపాడటంలో పారిశుద్ధ్య కార్మికుల పాత్ర అమూల్యమని, వారి సేవల వల్లనే ప్రజలు ఆరోగ్యంగా జీవించగలుగుతున్నారని తెలిపారు. శ్రామికులు ఎండా, వానా, కాలం చూడకుండా ప్రజల ఆరోగ్యం కోసం శ్రమిస్తున్న కార్మికులను ప్రభుత్వం ఎల్లప్పుడూ ఆదుకుంటుందని స్పష్టం చేశారు. పారిశుద్ధ్య కార్మికుల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని, భవిష్యత్తులో మరిన్ని సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తామని ఎమ్మెల్యే రవికుమార్ హామీ ఇచ్చారు. అనంతరం పారిశుద్ధ్య కార్మికులకు బట్టలు, సబ్బులు, నూనెతో పాటు అవసరమైన కిట్లను పంపిణీ చేశారు. మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ తమ్మినేని గీత, రాష్ట్ర కాలింగా కార్పొరేషన్ డైరెక్టర్ తమ్మినేని చంద్రశేఖర్, నూక రాజు, కూన ఆంజనేయులు, తోట రాము, బోనెల అప్పారావు, పారిశుద్ధ్య కార్మికులు పాల్గొన్నారు.



## బోటు బోల్తా మత్స్యకారుడు మృతి

సంతబొమ్మాళి, జనవరి 11 ప్రభాతవార్త:

సంతబొమ్మాళి మండలం మరువాడ పంచాయతీ దిబ్బలు మరవాడ గ్రామానికి చెందిన బైపిల్లి రామారావు(55) అనే మత్స్యకారుడు సముద్రం వేటకు వెళ్లి ఆదివారం మృతి చెందాడు. మృతుడితో పాటు మరో ఇద్దరు మత్స్యకారులు కలిసి సముద్రపు వేటకు వెళ్లి తిరిగి వస్తుండగా అలలు ఉధృతకు బోటు బోల్తా పడింది. ఈ సంఘటనలో ప్రమాదమస్తు బైపిల్లి రామారావు మృతి చెందగా మిగిలిన ఇద్దరు మత్స్యకారులు గంట లోకేష్, సురాడ కొర్లయ్య సురక్షితంగా తీరానికి చేరుకున్నారు. మృతుడికి భార్య, ఇద్దరు కుమార్తెలు, ఒక కుమారుడు ఉన్నారు.

## ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

సంతబొమ్మాళి, జనవరి 11 ప్రభాతవార్త



సంతబొమ్మాళి మండలం నౌపడ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 2006-2007 విద్యా సంవత్సరంలో పదో తరగతి చదివిన పూర్వ విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనం ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తమ విద్యార్థి జీవితంలో కీలక పాత్ర పోషించిన అప్పటి ఉపాధ్యాయులను స్మరించుకుంటూ ఘనంగా సన్మానించారు. ఉపాధ్యాయులకు జ్ఞాపికాలు అందజేశారు. తాము చదువుకున్న పాఠశాల అభివృద్ధికి చేయూత అందిస్తామని పేర్కొన్నారు. గురువుల బోధన, మార్గనిర్దేశం వల్లే ఈ స్థాయికి చేరుకున్నామని పూర్వ విద్యార్థులు పేర్కొన్నారు. ఈ సమావేశం ద్వారా పాత జ్ఞాపకాలను నెమరువేసుకుంటూ, స్నేహ బంధాలను మరింత బలోపేతం చేసుకున్నారు. కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## నేడు ప్రజా ఫిర్యాదుల నమోదు, పరిష్కార వేదిక..జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ వెల్లడి



శ్రీకాకుళం, జనవరి 11 ప్రభాతవార్త:

నేడు సోమవారం ప్రజా ఫిర్యాదుల నమోదు మరియు పరిష్కార వేదిక జిల్లా పరిషత్‌లో నిర్వహించబడుతుందని జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ ఒక ప్రకటనలో ఆదివారం వెల్లడించారు. అర్జీదారులు వారి యొక్క అర్జీలు నేరుగా పై కార్యక్రమములో లేదా ఆన్లైన్‌లో మీకోసం డాట్ ఏపీ డాట్ జీవో వి డాట్ ఇన్ వెబ్సైట్‌లో వారి యొక్క అర్జీలు నమోదు చేసుకోవచ్చునని ఆ ప్రకటనలో పేర్కొన్నారు. అర్జీదారుల అర్జీల నమోదు మరియు నమోదైన అర్జీల గురించి వాటి యొక్క స్థితి దానికి సంబంధించి సమాచారం గూర్చి తెలుసుకోవాలంటే 1100కి నేరుగా కాల్ చేయవచ్చని వివరించారు. అర్జీదారులు గమనించి నేడు నిర్వహించే ప్రజా ఫిర్యాదుల నమోదు మరియు పరిష్కార వేదికను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## అభివృద్ధిలో దూసుకుపోతున్న వీరఘట్టం మండలం

### -ప్రగతి పదం వైపు పరుగులు పెట్టిస్తోన్న ఎమ్మెల్యే జయకృష్ణ





వీరఘట్టం, జనవరి 11 ప్రభాతవార్త

ఎమ్మెల్యే నిమ్మక జయకృష్ణ ... ఈ పేరు వినగానే ముందుగా ప్రజలకు గుర్తుకొచ్చేది అభివృద్ధే. అతి కొద్దికాలంలోనే మండలంలో అభివృద్ధి అంటే ఏమిటో చూపించారు ఎమ్మెల్యే జయకృష్ణ. ఎంతో అధ్వానంగా ఉన్న వీరఘట్టం మండలంలోని ప్రధానమైన రహదారులు కొట్టుగుమ్మడ గడగమ్మ కంబర, ఎం.రాజపురం, చిదిమి, చే బియ్యంవలస, డెప్పివలస, పివిఆర్ పురం బీటీ రహదారులు నిర్మాణంతో పాటు రింగ్ రోడ్డు పాలకొండ రహదారిని మెరుగుపరిచి ప్రజా మన్ననలను అందు కున్నారు. అదేవిధంగా కంబర నుండి కాగితాడ, దశుమంతపురం, జె.గోపాలపురం, పెద గదబవలస, కుంబిడి ఇచ్ఛాపురం గ్రామాలకు కొత్తగా బీటీ రహదారులను నిర్మించేందుకు ప్రతిపాదనలు చేశారు. అలాగే మండల కేంద్రం వీరఘట్టంలో సెంట్రల్ లైటింగ్‌ను ఏర్పాటు చేసి వీరఘట్టం పట్టణం దగదగా మెరిసిపోయేలా ఏర్పాటు చేశారు. ఎం రాజపురం, కె ఇచ్ఛాపురం, బిటివాడ తూడి, కుమ్మరిగుంట, వీరఘట్టం, నడిమికెల్ల, అచ్చెపువలస గ్రామాల పాఠశాలకు 70 లక్షల రూపాయలు వ్యయంతో ప్రహరీ గోడలను నిర్మించి విద్యార్థులకు రక్షణ కల్పించారు. అలాగే 41 క్యాటిల్ సెంటర్స్ నిర్మాణానికి నిధులు కూడా మంజూరు చేయగా ఇవి వివిధ దశల్లో ఉన్నాయి. మరో 60 నిర్మించేందుకు రంగం సిద్ధం చేశారు. ముఖ్యంగా చెరువులను ఆధునీకరించి ఆహ్లాదకరమైన వాతావరణంలో తీర్చిదిద్దడమేకాకుండా, పార్కులు ఏర్పాటు చేసి పర్యాటక రంగాన్ని అభివృద్ధి చేయాలన్నది ఆయన ముందున్న ముఖ్య ఉద్దేశం. పలు గ్రామాల్లో వివిధ గ్రాంట్లు నుండి సిసి రోడ్లు, డ్రైనేజీల నిర్మాణాలు జరుగుతూనే ఉన్నాయి. ముఖ్యంగా గిరిజన గ్రామాలు పైన ఎక్కువగా దృష్టి సారించారు. ఈ గ్రామాల్లో రహదారుల నిర్మాణం, డ్రైనేజీలు, తాగునీరు వంటి మౌలిక సదుపాయాలను కల్పించేందుకు వీలుగా ఇప్పటికే భారీ కార్యాచరణ ప్రణాళికతో ముందుకు వెళ్తున్నారు. మైదాన ప్రాంతాలకు పోటీపడే విధంగా గిరిజన గ్రామాలను తయారు చేయాలన్నది ఆయన దృఢ సంకల్పం. అందుకు ఇప్పటికే వ్యూహరచన చేశారు. అదేవిధంగా 21. 15 కిలోమీటర్ల దూరంతో 3 కోట్ల 78 లక్షల రూపాయలతో ఎన్ఆర్ఈజీఎస్ నిధులతో 16 గ్రామాల్లో సిసి రోడ్ల నిర్మాణానికి ప్రతిపాదనలు కూడా చేశారు. మండలంలో ప్రతి గ్రామానికి మెరుగైన రహదారి, సాగునీరు, తాగునీరు, విద్య, వైద్యానికి అత్యధిక ప్రాధాన్యత ఇవ్వాలని ఎమ్మెల్యే ముఖ్య ఉద్దేశం. అదేవిధంగా రైతులకు ఎటువంటి లోటు రాకుండా వారికి అవసరమయ్యే విత్తనాల నుండి ఎరువులు, పనిముట్లు దాన్యం కొనుగోలు బ్యాంకుల్లో సకాలంలో డబ్బులు జమ వంటివి కూడా ఆయన ప్రత్యేక దృష్టి సారించి రైతులకు అండగా నిలుస్తున్నారు. కోట్లాది రూపాయలతో పలు పనులను చేసి తక్కువ టైంలో ఎక్కువ అభివృద్ధి చేసి చూపించడంలో ఆయనకు ఆయనే చాటి అని ప్రజలు బహిరంగంగా చెప్పుకుంటున్నారు. భవిష్యత్తులో కూడా మండలాన్ని అన్ని రంగాల్లో మరింతగా అభివృద్ధి చేసి ప్రజల కళ్ళల్లో ఆనందాన్ని చూడాలన్నదే ఎమ్మెల్యే జయకృష్ణ ప్రగాఢ విశ్వాసం. మరి ఇందుకు ప్రజల సహకారం కూడా ఎంతో అవసరం. అయితే ఆయనకు తోడుగా అభివృద్ధికి మనం కూడా సహకరిద్దామా మరి.

## మండల కేంద్రంలో సిమ్మనమ్మ కోనేరులో యధేచ్చగా అక్రమ నిర్మాణాలు అడ్డుకునేది ఎవరు?



సరుబుజ్జిలి, జనవరి 11 ప్రభాతవార్త:

మండల కేంద్రంలో గల సిమ్మన్నమ్మ చెరువుకు రక్షణ కరువాయే. సిమ్మన్నమ్మ చెరువుకు నీటిని నిల్వ చేయుటకు, వినియోగించుటకు ఎలాంటి మార్గాలు లేకుండా నీటి పారుదల మార్గాలను కూడా ఆక్రమించుకుంటున్న భూ బకాసురులు. దానికి అనుగుణంగా దొరికినంత దోచుకుంటున్న భూ దళారులు, పెత్తనం దారులు. చూసి చూడనట్టు నటిస్తున్న రెవెన్యూ సిబ్బంది. ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమ కట్టడాలు నిర్మిస్తున్న పట్టించుకోని అధికారులు మరియు సిబ్బంది. ఈ నిర్మాణాలకు డి పట్టాలు ఎక్కడ నుండి పుట్టుకొస్తున్నాయన్న ఆందోళనలు వ్యక్తం చేస్తున్న స్థానికులు. దీనికి మూల కారకులు రెవెన్యూ సిబ్బందా లేక ప్రభుత్వ అధికారులా అని స్థానికులు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. పలువురు రెవెన్యూ సిబ్బందికి ఫిర్యాదులు చేస్తున్న పట్టించుకోవడం లేదని ఆందోళన వ్యక్తం చేస్తున్న స్థానికులు. సంబంధిత అధికారులు తక్షణమే స్పందించి అక్రమ నిర్మాణాలను అడ్డుకోకపోతే క్రమేణా చెరువులు కనుమరుగై వ్యవసాయ సాగుబడికి అంతరాయం కలుగుతుందని, చెరువును వినియోగించుకునే మార్గం కూడా ఆక్రమించుకొని నిర్మాణాలు చేపడుతున్న రెవెన్యూ సిబ్బంది కళ్ళు మూసుకొని పట్టించుకోవడంలేదని పలువురు స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

## ఎర్ర చెరువుకు మోక్షం ఎప్పుడు?

రాజాం, జనవరి 11 ప్రభాతవార్త



రాజాం మున్సిపాలిటీ చీపురపల్లి రోడ్డు ఉన్న ఎర్ర చెరువు ఎంతో మందికి దాహం తీర్చింది. ప్రస్తుతం ఆ చెరువు పరిస్థితి పూర్తిగా కలుషితమై దేనికి పనికి రాకుండా నిరుపయోగంగా మారింది. గత వైసిపి ప్రభుత్వంలో చెరువును అభివృద్ధి చేయడం కోసం నిధులు కేటాయించారు. ఆ నిధులతో చెరువు చుట్టూ పార్క్ మాదిరిగా అభివృద్ధి చేస్తూ, స్థానికుల కోసం ఆహ్లాదకరంగా ఉండేటందుకు నడక మార్గాన్ని కూడా ఏర్పాటు చేశారు. కానీ ఆ పరిస్థితులు ఇప్పుడు కనిపించడం లేదు. ప్రస్తుతం ఈ చెరువును గాలికి వదిలేయడంతో, పూర్తిగా పాడయ్యే పరిస్థితులు నెలకొన్నాయి. ఈ చెరువు అభివృద్ధి విషయంలో మున్సిపాలిటీ అధికారులు ఎటువంటి చొరవ చూపడం లేదు.ప్రభుత్వ నిధులతో లక్షలు ఖర్చుపెట్టి అభివృద్ధి చేసిన చెరువును సరైన నిర్వహణ చేయకపోవడంతో పూర్తిగా కలుషితమై చెడి పోయిందని స్థానికులు అధికారుల తీరుపై మండిపడుతున్నారు. అలాగే ప్రభుత్వ నిధులను దుర్వినియోగం చేశారని దుయ్యబట్టారు. ఈ చెరువు విషయంలో స్థానిక ఎమ్మెల్యే చొరవ చేసుకుని అభివృద్ధి చేసే విధంగా చర్యలు చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు.

# శ్రీకాకుళం వార్త



## కుక్కల బెడదతో బెంబేలెత్తుతున్న పల్లెలు

### -మూగజీవులు, చిన్నారులపై రెచ్చిపోతున్న శునకాలు -పట్టించుకోని అధికారులు



కోటబొమ్మాళి, జనవరి 11 (ప్రభాతవార్త):

మండలం వ్యాప్తంగా పల్లె వాసులు కుక్కల బెడదతో బెంబేలెత్తి పోతున్నారు. ఏ సందులో నుంచి కుక్కలు వచ్చి దాడి చేస్తాయోనని అనుక్షణం భయపడుతున్నారు. ఇంట్లో నుంచి బయటలకు రావాలంటేనే జంకే పరిస్థితి నెలకొంది. అయినా సంబంధిత అధికారులు పట్టించుకోవడం లేదని పలువురు ఆరోపిస్తున్నారు. మండల కేంద్రంలో గల మంగళవీధి, రెడ్డికవీధి, పెద్దపొందరవీధిలలో ఇటీవల వీధి కుక్కలు గుంపులు, గుంపులుగా తిరుగుతూ నడిచి, వాహనాలపై వెళ్లే వారిని వెంటాడి మరీ దాడి చేస్తున్నాయి. చిన్న పిల్లలు బయటకు పంపాలన్నా తల్లిదండ్రులు ఆందోళనకు గురవుతున్నారు. మండల, గ్రామీణ ప్రాంతాల్లో ప్రతి రోజు ఏదో ఒక గ్రామంలో కుక్కకాటు బారిన మనుషులుతో పాటు పశువులు పడుతున్నాయి. రాత్రి వేళల్లో ఇంటికి పోవాలంటే ప్రాణాలను అరిచేతిలో పెట్టుకోవాల్సిందే. సంబంధించిన అధికారులకు కుక్కల దాడి గురించి మొర పెట్టుకున్నా నిమ్మకు నిరేత్తినట్లు వ్యవహస్తున్నారని బాదితులు వాపోతున్నారు. వారం రోజుల నుంచి మండలలో కుక్కల దాడిలో బాదితుల సంఖ్య పెరిగిపోయిందని వైద్యులు చెబుతున్నారు. సీతన్నపేట నుంచి కోటబొమ్మాళి వచ్చే దారిలో రోడ్డు పక్క చికెన్ సెటర్ నుండి తెచ్చిన వ్యర్థ పదార్థాలు ఇక్కడ వేయటంతో ఇక్కడ కుక్కలు వీపరీతంగా ఉన్నాయి. గతంలో స్కూల్‌కు వెళ్లిన చిన్నారులపై కుక్కలు అనేక సార్లు దాడులు చేసిన సంఘటనలు చాల ఉన్నాయి. ఈ విషయంపై ప్రజలు అధికారులకు తెలిసిందే అయినా అధికారుల్లో చలనం లేదని ప్రజలు ఆరోపిస్తున్నారు. అలాగే హోటల్స్, ఫాస్ట్‌ఫుడ్ సెంటర్లు, ఇళ్లల్లోని వ్యర్థాలను ఎక్కడ పడితే అక్కడ వేయటం వల్ల కుక్కలు గుంపులు, గుంపులుగా తిరుగుతున్నాయి. గ్రామ పంచాయతీ అధికారలు డస్ట్‌బిన్‌లను ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందని ఇక్కడ ప్రజలు వాపోతున్నారు.

## మృతుని కుటుంబానికి రూ.19వేలు ఆర్థిక సహాయం

కవిటి, జనవరి 11 ప్రభాతవార్త:



కపాసుకుద్ది గ్రామానికి చెందిన పిరియా సంతోష్ కొన్ని రోజులు క్రితం దీర్ఘకాలిక వ్యాధితో బాధపడుతూ మానసిక ఒత్తిడికి గురై చనిపోయారు. ఇంటి దిక్కుని కోల్పోవడంతో అతని భార్య, ఇద్దరు పిల్లలతో కుటుంబం దిక్కు తోచని స్థితిలో ఉందని యువత ఎస్‌జీఎఫ్ సంస్థకు సమాచారం ఇవ్వడంతో ఆదివారం బిఎస్ఆర్ కాలేజీ 2008-2010 విద్యా సంవత్సరం పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో ఎస్‌జిఎఫ్ సంస్థ తరుపున 10వేల రూపాయలు మరియు బిఎస్ఆర్ పూర్వ విద్యార్థులు 9వేల రూపాయలు, మొత్తంగా 19వేల రూపాయలు ఆర్థిక సహకారం అందించడం జరిగింది.

మత్స్యకారుడి మృతిపై దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన రాష్ట్ర మంత్రి అచ్చెన్నాయుడు

## మృతుడి కుటుంబానికి ప్రభుత్వం అండగా ఉంటుందని హామీ

కోటబొమ్మాళి, జనవరి 11 (ప్రభాతవార్త):



శ్రీకాకుళం జిల్లా సంతబొమ్మాళి మండలం డి.మరువాడ గ్రామానికి చెందిన మత్స్యకారుడు రామారావు సముద్రంలో వేటకు వెళ్లి ప్రమాదవశాత్తు మృతి చెందిన ఘటనపై రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ ఘటనకు సంబంధించిన వివరాలను మత్స్యశాఖ అధికారుల ద్వారా తెలుసుకున్న మంత్రి, మృతుడి కుటుంబానికి ప్రభుత్వం అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. భవిష్యత్తులో ఇలాంటి ప్రమాదాలు పునరావృతం కాకుండా మత్స్యకారులకు తగిన అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.



## రవికుమార్ పుట్టినరోజుకు కేక్ కటింగ్

జలుమూరు, జనవరి 11 ప్రభాతవార్త

శ్రీకాకుళం జిల్లా జనసేన పార్టీ రథసారథి, జిల్లా అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ (సుడా చైర్మన్) కొరికాన రవికుమార్ పుట్టినరోజు సందర్భబిగా నరసన్నపేట జనసేన నియోజకవర్గం, జిల్లా నాయకులు కేకును కట్ చేసి పుట్టినరోజు వేడుకలు జరిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా తూర్పు కాపు సంక్షేమ సంఘం అధ్యక్షులు కోబగాపు గౌతం మాట్లాడుతూ రవికుమార్ అష్టైశ్వర్యాలతో ఆరోగ్యంగా ఉండాలని ఆయన నాయకత్వంతో జనసేన పార్టీ శ్రీకాకుళం జిల్లా నలుమూలలో మరింత అభివృద్ధి చెందాలని మనస్ఫూర్తిగా కోరుతున్నాము. అతనికి హృదయపూర్వకంగా జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతున్నాము. ఈ కార్యక్రమంలో నరసన్నపేట నియోజకవర్గ నాయకులు చంద్రశేఖర్, తంగి కృష్ణ, రుక్కు శ్రీరామ్ మూర్తి, కడగల చంద్రశేఖరరావు, పైడి సునీల్, బసవ శ్యామ్, జన సైనికులు పాల్గొన్నారు.

## డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో ముగ్గురు నిందితులకి జరిమానా విధించిన సోంపేట సెకండ్ క్లాస్ కోర్టు

సోంపేట, జనవరి 11 ప్రభాతవార్త

సోంపేట మండలం బారువ పోలీస్ స్టేషన్ పరిధిలో డిసెంబర్ 31-2025 న మద్యం తాగి వాహనాల నడిపి పట్టుబడిన డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో ముగ్గురు నిందితులు భారణికోట, మెలియాపుట్టి మండలానికి చెందిన సవర బాలరాజు సన్నాఫ్ దండాసి, ఉమ్మగిరి గ్రామం మందస మండలానికి చెందిన పొందర ప్రసాదరావు సన్నాఫ్ భువిని మరియు కొర్లాం గ్రామం చెందిన దేవాది వాసు సన్నాఫ్ కృష్ణారావు అనువారికి జుడిషియల్ సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ సోంపేట కోర్టు వారు ఎదుట బుధవారం అనగా తేదీ09/01/2026 నాడు హాజరపరచగా మెజిస్ట్రేట్ కంచి. శ్రీనివాస్ గారు విచారణ జరిపి పదివేల రూపాయలు చొప్పున జరిమానా విధించినట్లు సోంపేట పోలీస్ సర్కిల్ ఇన్స్పెక్టర్ బి. మంగరాజు సబ్-స్టేషన్ ఇన్స్పెక్టర్ ఎస్. హరిబాబు నాయుడు తెలియజేశారు. రోడ్డు ప్రమాదాల నివారణకు బారువా పోలీస్ స్టేషన్ పరిధిలో నిత్యం డ్రంక్ అండ్ డ్రైవ్ పరీక్షలు చేపడుతున్నట్లు అలాగే తరచుగా డ్రంక్ అండ్ డ్రైవ్ లో పట్టి బడిన వారికి జరిమానా లేదా జైలు శిక్ష తప్పదని తెలియజేశారు.

## ప్రజల భద్రత, రోడ్డు సేఫ్టీ దృష్ట్యా విజిబుల్ పోలీసింగ్‌లో భాగంగా జిల్లా వ్యాప్తంగా విస్తృత వాహనాల తనిఖీలు

శ్రీకాకుళం, జనవరి 11, ప్రభాతవార్త



ప్రజల భద్రతను మరింత బలోపేతం చేయడం,రోడ్డు ప్రమాదాలను నివారించడం,చట్ట వ్యతిరేక కార్యకలాపాలను అరికట్టడం లక్ష్యంగా విజిబుల్ పోలీసింగ్ కార్యక్రమంలో భాగంగా శ్రీకాకుళం జిల్లా వ్యాప్తంగా విస్తృత స్థాయిలో వాహనాల తనిఖీలు నిర్వహించడం జరుగుతోంది. శ్రీకాకుళం జిల్లా ఎస్పీ కె.వి. మహేశ్వర రెడ్డి, ఆదేశాల మేరకు, ఆదివారం సాయంత్రం శ్రీకాకుళం పట్టణ కేంద్రంతో పాటు జిల్లా వ్యాప్తంగా ప్రధాన రహదారులు,జంక్షన్లు, రద్దీ ప్రాంతాల్లో జిల్లా పోలీసులు వాహన తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా పోలీసులు ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేస్తూ, ట్రాఫిక్ నియమాలు, రోడ్డు భద్రతా నిబంధనలపై వాహనదారులకు అవగాహన కల్పించారు. ముఖ్యంగా గంజాయి, మాదకద్రవ్యాలు, అక్రమ మద్యం రవాణాను అరికట్టే దిశగా ప్రత్యేక దృష్టి సారించి వాహనాల తనిఖీలు నిర్వహించారు. అదేవిధంగా మద్యం సేవించి వాహనాలు నడిపే వారిపై (డ్రంక్ అండ్ డ్రైవ్) ప్రత్యేక తనిఖీలు చేపట్టి నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కేసులు నమోదు చేశారు.

**పోలీసులు ఈ సందర్భంగా వాహనదారులకు పలు సూచనలు చేశారు**

ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలి.. కార్ డ్రైవర్లు తప్పనిసరిగా సీటు బెల్ట్ వాడాలి.. డ్రైవింగ్ సమయంలో సెల్ ఫోన్ వినియోగం నిషేధం..మైనర్ డ్రైవింగ్ చేయరాదు..పరిమితికి మించి అతివేగంగా వాహనాలు నడపరాదు..సరైన వాహన పత్రాలు తప్పనిసరిగా కలిగి ఉండాలి..రోడ్డు భద్రతా నియమాలు ఉల్లంఘించిన వారు, సరైన వాహన పత్రాలు లేని వారిపై పోలీసు శాఖ నిబంధనల ప్రకారం జరిమానాలు విధించారు. అలాగే రోడ్డు ప్రమాదాల నివారణ, ప్రాణభద్రత, ట్రాఫిక్ నియమాల ప్రాముఖ్యతపై ప్రజలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించి, ప్రజలు పోలీసు శాఖకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఇలాంటి విజిబుల్ పోలీసింగ్ కార్యక్రమాలు జిల్లా వ్యాప్తంగా నిరంతరం కొనసాగుతాయని, ప్రజల భద్రతే లక్ష్యంగా పోలీసు శాఖ పటిష్ట చర్యలు తీసుకోవడం జరుగుతుంది అని జిల్లా ఎస్పీ కెవి మహేశ్వర రెడ్డి తెలిపారు.



సంక్రాంతి పండగ సందర్భంగా మహిళా పోలీసులు తమ ప్రతిభతో రంగవల్లికలతో ముగ్గులు వేస్తోన్న మహిళా పోలీసులు (రాజాం- ప్రభాతవార్త)

# సంకల్ప బలంతో లక్ష్య సాధన..



సంకల్ప బలం ఉంటే లక్ష్య సాధనలో ఎన్ని అవాంతరాలు ఎదురైనా వాటిని అధిగమించవచ్చు. ఇందుకు ఎల్. కీర్తన ప్రయాణమే నిదర్శనం. ఇటీవల మాల్దీవుల్లో జరిగిన క్యారమ్స్ ప్రపంచ కప్ పోటీల్లో గెలిచి, మరోసారి మనదేశ ఖ్యాతిని ప్రపంచానికి చాటిచెప్పింది. ఈమె గురించి తెలియాలంటే.. కీర్తనది చెన్నైలోని పుదువన్నర పెట్టైలోని సెరియన్ నగర్, నాన్న లోకనాథన్. అమ్మ ఇంద్రాణి. నిరుపేద కుటుంబం. తండ్రి చనిపోయాక కీర్తన చదువు ఆగిపోయింది. పొట్టకూటి కోసం ఓ వర్క్ షాప్‌లో పనిచేస్తుంది. నాన్నకు క్యారమ్స్ అంటే చాలా ఇష్టం. పని అయ్యాక కాస్త ఖాళీ దొరికినా ఆడేవారు. నాకూ నేర్పించేవారు. అలా ఆరేళ్ల వయసు నుంచే క్యారమ్స్ ఆడుతున్నా.. ఎప్పటికైనా ఈ ఆటలో నేను చాంపియన్ కావాలన్నది ఆయన ఆశ కానీ నాకు పన్నెండేళ్లు ఉన్నప్పుడు అనారోగ్య కారణాల వల్ల నాన్న చనిపోయారు. ఎన్నో సవాళ్లు. కానీ దాతల సహాయంతో అవన్నీ ఎన్ని కష్టాలు వచ్చినా ఆయన కల నెరవేర్చాలి అనుకున్నా. షాప్‌లో పనిచేస్తూనే వీలున్నప్పుడల్లా టోర్నమెంట్స్‌కు వెళుతుండగా అలా వచ్చిన మనీ అమ్మకు ఇచ్చేదాన్ని అనే కీర్తన ఆడుతూనే మెలకువలను నేర్చుకుంది.

**ఆ మలుపుతో....** ఇలానే ఒక టోర్నమెంట్ ఆడుతున్నప్పుడు స్థానిక క్యారమ్స్ క్లబ్ వాళ్లు కీర్తనను చూశారు. క్లబ్ కోసం ఆడే అవకాశం కల్పించారట. ఖాళీ దొరికినప్పుడల్లా క్లబ్‌కు వెళ్లేదాన్ని. నేను నేర్చుకుంటూనే జూనియర్స్‌కూ ఆట నేర్పేదాన్ని. అలా జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయుల్లో ఆడే వసతి సంపాదించుకున్నా. ఈ మధ్య మాల్దీవుల్లో జరిగిన క్యారమ్ వరల్డ్ కప్ భారతదేశానికి నాయకత్వం వహించే అవకాశం వచ్చింది. అక్కడకు వెళ్లడానికి ఆర్థికంగా అధిగమించా. ఈ చాంపియన్‌షిప్‌లో మూడు బంగారు పతకాలు గెలుచు కున్నా. ప్రపంచ కప్పు కైవసం చేసుకున్నా. నాన్న కల నెరవేర్చినందుకు చాలా సంతోషంగా ఉంది. చెన్నైలో నాలాంటి క్రీడాకా రులు చాలామంది ఉన్నారు. కానీ ఆర్థిక కష్టాల వల్ల వెనకడుగు వేస్తున్నారు. ప్రభుత్వం మాకు ఆర్థికంగా సహాయం చేస్తే ఆటలో మరింత రాణిస్తాం. అని చెప్పే కీర్తన... తనకు అవకాశం కల్పించిన క్లబ్‌లోనే 35 మందికి పైగా ఔత్సాహికులకు శిక్షణనిస్తోంది. □

# నడకతో డిప్రెషన్ దూరం

డిప్రెషన్... చాపకింద నీరులా విస్తరిస్తోన్న మానసిక సమస్య డబ్ల్యూహెచ్‌టీవో నివేదికల ప్రకారం... ప్రపంచవ్యాప్తంగా 28కోట్ల మందితో బాధపడుతున్నారట. వీరిలో సగానికి పైగా మహిళల పరిష్కారానికి చాలామార్గాలను అనుసరిస్తున్నాం. కానీ ఈ నడక మంచి ఉపశమనం అంటోంది. ఇటీవల విడుదలైన ఓ పరిశోధన... ఈ సమస్యతో బాధపడుతున్న కొందరిని ఎంపిక చేసుకున్నారు. వీరంతా 18 ఏళ్ల పైబడిన వాళ్లే వీళ్లని ఉదయాన్నే నడవమన్నారు. క్రమంగా రోజుకు ఎన్ని అడుగులు వేయాలో సూచించారు. స్మార్ట్‌వట్లు, ట్రాకర్ల ద్వారా మానిటర్ చేశారు. నడవలేని వారితో ప్రస్తుతం వేల అడుగులు వేసిన వాళ్లలో నిరాశ, ఒత్తిడి, ఆందోళన తగ్గుతూ వచ్చాయట. నడిచేవారిలో ఎండార్ఫిన్లు ఎక్కువగా విడుదల అయ్యాయట. దాంతో ఒత్తిడి, ఆందోళన దూరమయ్యాయి. అంతేకాదు, రక్తప్రసరణ మెరుగుపడి, నాడీవ్యవస్థ బలోపేత మైంది. పైగా ఉదయాన్నే నడవడం వల్ల శరీరం సూర్యరశ్మిని గ్రహిస్తుంది. కాలాను గుణంగా వచ్చే మానసిక సమస్యలకు ఇది చక్కటి పరిష్కారం కూడా. వీళ్లలో చాలా మంది నిద్ర సమస్యలనూ అధిగమించారట. □



# తిరుప్పావై

## 28వ పాశురము



కఱవైగళ్ పిన్ షెన్ఱు కానమ్
శేరుండోమ్,
అఱ్ఱివొంజుమిల్లాత ఆయ్కులత్తు,
ఉన్దన్నై,
ప్పిఱ పెఱున్దనై పుణ్ణియమ్
యాముడై యోమ్,
కుఱైవొన్ఱు మిల్లాద గోవిందా!
ఉన్దన్నోడు
ఉఱవేల్ నమక్కు ఇంగు ఒళిక్క
ఒళియాదు,
అఱియాద పిళ్ళైగళోం
అన్బినాల్, ఉన్దన్నై
శిఱు పేరళైత్తనవుమ్ శీఱి
యరుళాదే,
ఇఱైవా నీ తారాయ్ పఱై యేలో
రెమ్బావాయ్

పశువులను అడవిలోనికి తీసుకెళ్ళి వాటిని మేపి మా పోషణ చేసుకొను గోపకులములో పుట్టినవారము. కృష్ణుడు మాతో పెరగటమే మేము చేసుకొన్న పుణ్యము నీతో సంబంధము పోగొట్టుకో జాలము. ఓ గోవిందా అని స్వామియని ప్రేమతో నిన్ను చిన్నచిన్న పేర్లతో పిలుస్తున్నందుకు మాపై కోపగించుకోకు, లోక మర్యాద తెలియని పిల్లలము. 'పర' యను వాయిద్యమును మాకు ఇమ్ము అనుచు గోపికలు కృష్ణుణ్ణి అడుగుతున్నారు. ఫలం: అరిషడ్ వర్గాలను నాశనం చేయడం"

# సమస్యను పెద్దది చేసుకోరాదు..

వివాహబంధాన్ని పదికాలాలపాటు కాపాడుకునే బాధ్యత దంపతులిద్దరిదీ, కానీ కొందరు చిన్నచిన్న విభేదాలనూ పెద్ద సమస్యలుగా చేసుకుంటారు. వాటిని పరిష్కరించుకోవాలిగానీ పెద్దది చేసుకోకూడదు అంటున్నారు నిపుణులు. దంపతుల మధ్య ఏర్పడే చిలిపి తగాదాలు కొన్నిసార్లు పెద్దవవుతాయి. అటువంటి సంభాషణలో వచ్చే మార్పును ఇరువురిలో ఏ ఒక్కరు గుర్తించినా దాన్ని అక్కడితో ఆపేయాలి. ఎదుటివారు కొనసాగిస్తున్నా కూడా నిశ్శబ్దంగా ఉంటే చాలు. లేదంటే ఆ చిలిపి తగాదా చివరకు చిలికి చిలికి గాలివానలా మారే ప్రమాదం ఉంది. ఇది భార్యాభర్తల మధ్య తాత్కాలికంగా దూరాన్ని పెంచుతుంది. ఏ మాట మాట్లాడితే భాగస్వామి ట్రిగ్గర్ అవుతున్నారో గుర్తిం చాలి. మరో సారి వాటిని మాట్లాడకుండా ఉండటానికి ఎదుటివారు ప్రయత్నిస్తే చాలు. దంపతుల మధ్య సంభాషణ నిత్యం సంతోషంగా సాగుతుంది.

**ఫిర్యా దులకు స్పందించొద్దు...** వైవాహికబంధంలో భార్యాభర్తల మధ్య వచ్చే కొన్ని సమస్యలకు చుట్టుపక్కల వాళ్లు కారణమవుతుంటారు. ఎదుటివారు చెప్పే ఫిర్యాదు లను పరిగణలోకి తీసుకొని భాగస్వామితో కొందరు విభేదాలు పెంచు కుంటారు. ఇరువురిమధ్య మూడో వ్యక్తికి స్థానమివ్వ కుండా ప్రతి విషయాన్ని దంపతులు మాత్రమే చర్చించుకుంటే సమస్య ఉండదు. అలాగే ఒకరిపై మరొకరికి భరోసా ఉండాలి. □



# అప్పాలు



**కావలసినవి :** బియ్యం పిండి 250. నువ్వులు టేబుల్ స్పూన్.1 కరివేపాకు (సన్నగా తరిగినవి) 1 టేబుల్ స్పూన్., ఎర్ర మిరప పొడి 1 టీ స్పూన్. ఉప్పు రుచికి. తగినంత, వెన్న 1 టీ స్పూన్, పసుపు పొడి 1 చిటికెడు. నూనె వేయించడానికి.

**తయారీ:** బాణలిలో కొన్ని నీళ్లు మరిగించి అందులో నానబెట్టిన శెనగపప్పు, దంచిన శెనగపప్పు, నువ్వులు, కరివేపాకు, ఎర్ర కారం, ఉప్పు, వెన్న, పసుపు వేసి బాగా కలపాలి. దానికి బియ్యప్పిండి వేసి మెత్తగా కలపండి, మరొక గిన్నెలోకి మార్చండి మరియు గోరు వెచ్చని నీటిని జోడించడం ద్వారా గట్టి పిండిని తయారు చేయండి. పిండిని చిన్న భాగాలుగా చేసి, నూనె రాసుకున్న పాలిథిన్ షీట్‌పై చేతితో నొక్కండి. మధ్యలో ఒక చిన్న రంధ్రం చేసి, వేడి నూనెలో డీప్ ఫ్రై చేసి, తరువాత పేపర్ టవల్ లోకి మార్చండి. □

# డబ్బా కడిగారా?



తినుబండారాలు ఆర్డర్ చేసుకోవడం ఇప్పుడెంత సహజమో కదా! వండటానికి సమయం లేకో... పిల్లలు అడిగారనో... బయట తినాలనిపించో చాలాసార్లు తెప్పించుకుంటూనే ఉంటాం. ఆడపాదడపా అలా చేయడం పర్లేదు కానీ, ఇంతకీ ఆహారం వచ్చిన ఆ డబ్బా లను ఏం చేస్తున్నారు? ఏం చేస్తాం... ఒక్కసారి ఉపయోగించి పడేసేవి కదా! పడేస్తున్నా' మంటారా? అది మంచిదే కానీ ఇంతకీ వాటిని కడిగారా? పడేసేవాటిని ప్రత్యేకంగా కడగడ మెందుకు అన్న సందేహమా! దాదాపుగా ఇప్పుడు ఈ యూజ్ అండ్ త్రో రకాలను రీసైకిల్ చేసేలానే తెస్తున్నారు. అయితే మనం ఆ డబ్బాల్లో మిగిల్చిన చట్నీ, కూరలు, వాటికి అంటిన నూనెలు కుళ్లి వాసన రావడమే కాదు... రీసైక్లింగ్‌కి పనికిరావట. అంటే తిరిగి ఉపయో గించగలిగిన వాటినీ వృథా చేస్తున్నట్టేగా! ఇదంతా భూమ్మీద పేరుకుపోయి పర్యావరణానికి హాని, ఇదంతా జరగొద్దంటే... ఈసారి నుంచి ఆ డబ్బాని కాస్త ఓపిక చేసుకుని కడగండి. తరువాతే చెత్తబుట్టలో పడేయండి. పర్యావర ణానికి కారణం... మనకి మనం మేలు చేసుకున్న వాళ్లమవుతాం... సరేనా. □

# రంగవల్లి



- ఎన్. స్వాతి
మణికొండ, హైద్రాబాద్



23 చుక్కలు, 3 వరుసలు, ఇటు అటు వదిలి 2 వరకు



- సంతోషి
తెల్లాపూర్, హైద్రాబాద్



15 చుక్కలు, 5 వరుసలు, ఇటు అటు వదిలి 5 వరకు


# 'భర్త మహాశయులకు విజ్ఞప్తి' ప్రేక్షకులను అలరిస్తుంది: రవితేజ

మాస్ మహారాజా రవితేజ, కిషోర్ తిరుమల దర్శకత్వంలో, సుధాకర్ చెరుకూరి ఎస్ఎల్‌వి సినిమాస్ బ్యానర్‌పై నిర్మిస్తున్న ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ 'భర్త మహాశయులకు విజ్ఞప్తి'. డింపుల్ హయతి, ఆషిక రంగనాథ్ కథానాయికలుగా నటించిన ఈ చిత్రం, ఇప్పటికే టీజర్, ట్రైలర్, పాటలతో హ్యూజ్ బజ్‌ను సృష్టించింది. ఈ సినిమా జనవరి 13న గ్రాండ్‌గా విడుదల కానుంది. ఈ సందర్భంగా మేకర్స్ గ్రాండ్‌గా ప్రీరిలీజ్ ఈవెంట్ నిర్వహించారు. ప్రీ రిలీజ్ ఈవెంట్లో మాస్ మహారాజా రవితేజ మాట్లాడుతూ, అందరికి నమస్కారం. మా ఆర్ట్ డైరెక్టర్ ప్రకాష్, నేను కలిసి 13 సినిమాలు చేశాం. మా సినిమాలన్నీ దాదాపు హిట్ అయ్యాయి. ఈ సినిమాలో మా హీరోయిన్స్ చాలా అందంగా కనిపిస్తారు. హీరోయిన్ ఆశిక రంగనాథ్ మాట్లాడుతూ, అందరికీ నమస్కారం. ఇది అద్భుతమైన జర్నీ. మా నిర్మాత సుధాకర్‌కి థాంక్యూ సినిమాని చాలా అద్భుతంగా నిర్మించారు. ప్రొడ్యూసర్ సుధాకర్ చెరుకూరి మాట్లాడుతూ, జనవరి 13న మా బీఎండబ్ల్యూ (భర్త మహాశయులకు విజ్ఞప్తి) రైట్‌కి వెళ్ళండి. కచ్చితంగా అదిరిపోతుంది. డైరెక్టర్ కిషోర్ తిరుమల మాట్లాడుతూ, అందరికి నమస్కారం. అందరికీ ధన్యవాదాలని అన్నారు.




# సూపర్ స్టార్ కృష్ణ కాంస్య విగ్రహావిష్కరణ

## తాతయ్య గర్వపడేలా చేయడమే నా జీవితాశయం: హీరో జయకృష్ణ



భారతీయ సినీ పరిశ్రమకి అపూర్వమైన సేవలు అందించిన పద్మభూషణ్ సూపర్ స్టార్ కృష్ణ కాంస్య విగ్రహావిష్కరణ కార్యక్రమం విజయవాడలోని లెనిన్ సెంటర్‌లో అత్యంత ఘనంగా జరిగింది. కృష్ణ మనవడు ఘట్టమనేని జయకృష్ణ విగ్రహాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కృష్ణ సోదరుడు ఘట్టమనేని ఆదిశేషగిరిరావు, అగ్ర నిర్మాత అశ్వినిదత్, సినీ రాజకీయ ప్రముఖులు, సూపర్ స్టార్ అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని కృష్ణ కి ఘన నివాళులు అర్పించారు. విగ్రహాఆవిష్కరణ కార్యక్రమంలో హీరో జయకృష్ణ మాట్లాడుతూ, అందరికీ నమస్కారం. ఫస్ట్ టైం మీ అందరినీ కలవడం చాలా సంతోషంగా ఉంది. కృష్ణ ని సెలబ్రేట్ చేసుకుంటూ కలవడం ఇంకా సంతోషంగా ఉంది. నేను ఏం చేసినా ఆయన నా పక్కనే ఉంటూ నడిపిస్తుంటారని పిస్తోంది, ఈరోజు కూడా ఆయన నా పక్కనే ఉన్నారు అనిపిస్తుంది. ఘట్టమనేని ఆదిశేషగిరిరావు మాట్లాడుతూ, ఈ కార్యక్రమానికి విచ్చేసిన ప్రముఖులకు, కృష్ణ అభిమానులకు అందరికీ ధన్యవాదాలు. సుధాస్వామి బుజ్జి జితేంద్ర ముగ్గురు రెండు సంవత్సరాలుగా చాలాకష్టపడి అనుమతులు తీసుకుని ఈ విగ్రహాన్ని కట్టించడం అహర్నిశలూ కష్టపడి ఈ ఆవిష్కరణ కార్యక్రమం చేయడం అభినందనీయం. ఎంపీ కేశినేని చిన్ని మాట్లాడుతూ, కృష్ణకి విజయవాడతో ఎంతో అనుబంధం ఉంది. విజయవాడ ప్రజలకు కూడా కృష్ణ అంటే అపారమైన అభిమానం. ఆ కుటుంబంతో నాకు కూడా మంచి అనుబంధం ఉంది. జయకృష్ణ మహేష్ బాబులాగా చక్కని అందమైన హీరోలాగా మీ ముందుకు వస్తున్నాడు. డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణరాజు మాట్లాడుతూ, అందరికీ హృదయపూర్వక నమస్కారాలు. మంచికి మారుపేరు కృష్ణ. సూపర్ స్టార్ అంటే కృష్ణ. కృష్ణ మనవడు జయకృష్ణ హీరోగా పరిచయం అవుతున్నారు. కృష్ణని మహేష్ బాబుని ఆశీర్వదించిన అందరూ జయకృష్ణని ఆశీర్వదించాలని కోరుకుంటున్నాను.

# తెర



ఈ సంక్రాంతికి వినోదాల విందుని అందించడానికి 'అనగనగా ఒక రాజు' చిత్రం ప్రేక్షకుల ముందుకు వస్తోంది. స్టార్ ఎంటర్‌టైనర్ నవీన్ పొలిశెట్టి


**కథానాయిక మీనాక్షి చౌదరి**

## వినోదాన్ని అందించే చిత్రం 'అనగనగా ఒక రాజు'

కథానాయకుడిగా నటిస్తున్న ఈ చిత్రంలో మీనాక్షి చౌదరి కథానాయిక. ఈ చిత్రాన్ని సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ పతాకాలపై సూర్యదేవర నాగ వంశీ, సాయి సౌజన్య నిర్మిస్తుండగా, శ్రీకర స్టూడియోస్ సమర్పిస్తోంది. నూతన దర్శకుడు మారి దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రానికి మిక్కీ జె మేయర్ సంగీతం అందిస్తున్నారు. మొదటి నుంచి ప్రచార చిత్రాలలో వైవిధ్యం చూపిస్తూ ప్రేక్షకుల దృష్టిని ఆకర్షించిన ఈ చిత్రం.. అసలుసిసలైన పండగ సినిమాగా 2026, జనవరి 14న థియేటర్లలో అడుగు పెట్టనుంది. మూడు వరుస ఘన విజయాల తర్వాత నవీన్ పొలిశెట్టి నుంచి వస్తున్న సినిమా కావడంతో 'అనగనగా ఒక రాజు'పై ప్రేక్షకుల్లో ఆసక్తి నెలకొంది. ఇటీవల విడుదలైన ట్రైలర్, ఆ ఆసక్తిని రెట్టింపు చేసింది. భారీ అంచనాల నడుమ విడుదలకు సిద్ధమైన నేపథ్యంలో తాజాగా కథానాయిక మీనాక్షి చౌదరి, మీడియాతో ముచ్చటించి సినిమాకి సంబంధించిన పలు ఆసక్తికర విషయాలను పంచుకున్నారు. గుంటూరు కారం, సంక్రాంతికి వస్తున్నాం, **అనగనగా ఒక రాజు ఇలా వరుసగా సంక్రాంతికి ప్రేక్షకుల ముందుకు రావడం ఎలా ఉంది?** చాలా చాలా సంతోషంగా ఉంది. గతేడాది సంక్రాంతికి వస్తున్నాం'తో మరిచిపోలేని సంక్రాంతి విజయాన్ని అందుకున్నాను. ఇప్పుడు 'అనగనగా ఒక రాజు'తో మరోసారి ప్రేక్షకుల మనసు దోచుకుంటాననే నమ్మకం ఉంది. **మీ పాత్ర ఎలా ఉండబోతుంది?** అమాయకంగా, సున్నితమైన మనసు కలిగి ఉంటుంది. క్యూట్ గా బిహేవ్ చేస్తుంది.

# 'శ్రీనివాస మంగాపురం' పవర్ ఫుల్ ఫస్ట్‌లుక్

ఘట్టమనేని కుటుంబం నుంచి సరికొత్త స్టార్ తనదైన ముద్ర వేయడానికి సిద్ధంగా ఉన్నారు. సూపర్ స్టార్ కృష్ణ మనవడు జయకృష్ణ ఘట్టమనేని సినిమాల్లోకి అడుగుపెడుతున్నారు. అతని మొదటి చిత్రం 'శ్రీనివాస మంగాపురం'కు.. 100, మంగళవారం లాంటి మరపురాని సినిమాని అందించిన అజయ్ భూపతి దర్శకత్వం వహిస్తున్నారు. ఈ చిత్రాన్ని వైజయంతి మూవీస్ అశ్విని దత్ సమర్పిస్తున్నారు. చందమామ కథలు బ్యానర్ పై పి. కిరణ్ నిర్మించారు. ఈ చిత్రం టైటిల్, ప్రీలుక్ పోస్టర్ కు మంచి రెస్పాన్స్ వచ్చింది. ఈరోజు సూపర్ స్టార్ మహేష్ బాబు తన అన్న కొడుకైన జయ కృష్ణ తొలి చిత్రం పవర్‌ఫుల్ ఫస్ట్ లుక్‌ను లాంచ్ చేశారు. ఫస్ట్‌లుక్‌లో జయ కృష్ణ దుమ్ము దూళి ఎగసే రగ్గడ్ బ్యాక్ డ్రాప్‌లో హై స్పీడ్‌లో బైక్ నడుపుతూ కనిపించారు. ఒక చేత్తో బైక్‌ను గట్టిగా పట్టుకుని, మరో చేత్తో గన్ టార్గెట్ గా పెట్టిన విధానం హైస్టేక్స్ చేజ్‌ను సూచిస్తోంది. చుట్టూ మోషన్ బ్లర్, అతని కళ్లలో కనిపించే ఫోకస్..మొత్తం లుక్‌కు పవర్, ఇంటెన్సిటీని యాడ్ చేస్తోంది. ఈ సినిమాను టీమ్ "డెబ్యూ ఆఫ్ ది ఇయర్ 2026"గా బ్రాండ్ చేస్తోంది. మొత్తంమీద ఫస్ట్ లుక్ ఒక గ్రిప్పింగ్, హైఆక్టేన్ యాక్షన్ డ్రామాని ప్రామిస్ చేస్తోంది. షూటింగ్ ప్రారంభానికి ముందు జయ కృష్ణ తన పాత్ర కోసం ఇంటెన్స్ ప్రిపరేషన్ చేశారు. ఈచిత్రంలో బాలీవుడ్ నటి రాషా తడాని టాలీవుడ్ అరంగేట్రం చేస్తున్నారు. టాలీవుడ్‌లో అద్భుతమైన స్టార్ లాంచ్‌లకు చిరునామాగా నిలిచిన అశ్వినీ దత్, ఈసారి జయకృష్ణ ఘట్టమనేని రూపంలో మరో కొత్త స్టార్‌ను పరిచయం చేస్తున్నారు. ఈ చిత్రానికి టాప్ టెక్నికల్ టీం పని చేస్తోంది. జివి ప్రకాష్ కుమార్ సంగీతం సమకూరుస్తుండగా, జయకృష్ణ కెమెరామెన్‌గా వ్యవహరిస్తున్నారు. మాధవ్‌కుమార్ గుల్లపాటి ఎడిటర్. సాహి సురేష్ ప్రొడక్షన్ డిజైనర్. రియల్ సతీష్ ఫైట్ మాస్టర్.



# అరుదైన ఘనత సాధించిన పవన్ కల్యాణ్

**జపనీస్ కత్తిసాము కళ 'కెంజుట్సు'లో ప్రవేశం**
**జపనీస్‌మార్షల్ ఆర్ట్స్‌లో చారిత్రాత్మక ప్రపంచ గుర్తింపు పొందిన పవన్ కల్యాణ్**



పవన్ కల్యాణ్ బహుముఖ ప్రజ్ఞాశాలి. సినీ రంగంలో నటుడిగా చెరగని ముద్ర వేశారు. నటుడిగా మాత్రమే కాకుండా రచయితగా, దర్శకుడిగా, స్టంట్ కోఆర్డినేటర్‌గా, కొరియోగ్రాఫర్‌గా, గాయకుడిగా ఇలా పలు విభాగాల్లో తన ప్రతిభను చాటుకున్నారు. అలాగే రాజకీయాల్లోనూ తనదైన ముద్ర వేస్తున్నారు. ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రిగా బాధ్యతలు నిర్వహిస్తూ, ప్రజా నాయకుడిగా మన్ననలు పొందుతున్నారు. మార్షల్ ఆర్ట్స్ లోనూ ప్రావీణ్యులైన పవన్ కళ్యాణ్, ఓ అరుదైన ఘనతను ఖాతాలో వేసుకున్నారు. ప్రాచీన జపనీస్ కత్తిసాము కళ అయిన 'కెంజుట్సు'లో అధికారికంగా ప్రవేశం పొందడం ద్వారా ఒక గొప్పఅంతర్జాతీయ గౌరవాన్ని సాధించారు. మూడు దశాబ్దాలకు పైగా ఆయన క్రమశిక్షణతో సాగించిన సాధన, పరిశోధన, మార్షల్ ఆర్ట్స్ పట్ల ఉన్న అంకితభావానికి నిదర్శనంగా ఈ అరుదైన ప్రపంచ స్థాయి గుర్తింపులభించింది. కాలక్రమేణా, శారీరక సాధనకే పరిమితం కాకుండా, జపనీస్ సమురాయ్ మార్షల్ సంప్రదాయాలపై లోతైన అధ్యయనం చేసి, పరిశోధించి, అత్యంత నిబద్ధతతో వాటిని అనుసరించారు. అంతేకాకుండా, గోల్డెన్ డ్రాగన్స్ సంస్థ ద్వారా ఆయనకు 'టైగర్ ఆఫ్ మార్షల్ ఆర్ట్స్" అనే విశిష్ట బిరుదుతో సత్కారం కూడా జరిగింది. ఆయన మార్గదర్శకత్వంలో పవన్ కల్యాణ్ 'కెండో'లో సమగ్ర శిక్షణ పొంది, ఉన్నత స్థాయి సాంకేతిక నైపుణ్యం, లోతైన తాత్విక అవగాహనను సంపాదించారు. యుద్ధకళ సాధకులు, అభిమానుల దృష్టిలో కెంజుట్సులో పవన్ కళ్యాణ్ ప్రవేశం అనేది కేవలం ఒక గౌరవం మాత్రమే కాదు.. క్రమశిక్షణ, వినయం, నిరంతర అభ్యాసం వంటి విలువలతో నిండిన జీవితకాల ప్రయాణానికి ప్రతిబింబం. ఈ విలువలు మార్షల్ ఆర్ట్స్‌కు మాత్రమే కాకుండా పవన్ కళ్యాణ్ వ్యక్తిగత సిద్ధాంతాలకు కూడా లోతుగా అనుసంధానమై ఉన్నాయి.

# ఫ్యామిలీ ఎంటర్‌టైనర్

**హీరోయిన్ సంయుక్త**



చార్మింగ్ స్టార్ శర్వా, రామ్ అబ్బరాజు దర్శకత్వంలో నటిస్తున్న హోల్సమ్ ఫ్యామిలీ ఎంటర్టైనర్ 'నారి నారి నడుమ మురారి'. ఏకే ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌పై అడ్వెంచర్స్ ఇంటర్నేషనల్ ప్రై. లిమిటెడ్‌తో కలిసి అనిల్ సుంకర, రామబ్రహ్మం సుంకర నిర్మించిన ఈ చిత్రంలో సంయుక్త, సాక్షి వైద్య కథానాయికలుగా నటిస్తున్నారు. ఇప్పటికే ప్రమోషనల్ కంటెంట్ మంచి బజ్ క్రియేట్ చేసింది. జనవరి 14న ఈ చిత్రం థియేటర్లలోకి రానుంది. ఈ సందర్భంగా సంయుక్త విలేకరుల సమావేశంలో సినిమా విశేషాలు పంచుకున్నారు.


**సంక్రాంతికి రావడం ఎలా అనిపిస్తుంది?**
సంక్రాంతికి రావడం చాలా ఆనందంగా ఉంది. సంక్రాంతి చాలా పెద్ద పండుగ. సంక్రాంతికి వచ్చే ప్రతి సినిమాకి మంచి ఆదరణ ఉంటుంది. చాలా క్లీన్ కామెడీ ఎంటర్టైనర్. పండుగకి పర్ఫెక్ట్ మూవీ.

**డైరెక్టర్ రామ్ అబ్బరాజు గురించి?**
ఎప్పుడు చాలా కాన్ఫిడెంట్‌గా ఉంటారు. చాలా క్లారిటీ వున్న డైరెక్టర్.

**అనిల్ నిర్మాణంలో పని చేయడం ఎలా అనిపించింది?**
అనిల్‌కి సినిమా అంటే చాలా పాషన్. సినిమాకి ఆయనే మెయిన్ పిల్లర్. అందర్నీ సపోర్ట్ చేస్తారు.

**సాక్షి వైద్య గురించి?** మా మధ్య మంచి కాంబినేషన్ సీన్లు ఉన్నాయి. తను ప్రతి సీన్‌కి ప్రిపేర్ అయ్యే విధానం చాలా బాగుంటుంది. చాలా హార్డ్ వర్క్ చేస్తుంది. బ్లాక్ గోల్డ్ ఎప్పుడు వస్తుంది?
ఫిబ్రవరిలో షూటింగ్ పూర్తి కావచ్చు. సినిమా చాలా బాగా వస్తోంది,

### మహిళల హాకీ ఇండియా లీగ్‌లో
# ఛాంపియన్‌గా ఎస్‌జి పైపర్స్
### ఫైనల్లో బెంగాల్ టైగర్స్ ఓటమి




**న్యూఢిల్లీ:** మహిళల హాకీ ఇండియా లీగ్, 2025-26 ఫైనల్లో ఎస్‌జి పైపర్స్ ఛాంపియన్‌గా నిలిచింది. మ్యాచ్ 1-1తో డ్రాగా ముగిసిన తర్వాత షూటౌట్‌లో 3-2 తేడాతో శ్రాచి బెంగాల్ టైగర్స్‌ను ఓడించి పైపర్స్ మహిళల హీరో హాకీ ఇండియా లీగ్ టైటిల్‌ను దక్కించుకుంది. హోరాహోరీగా జరిగిన ఫైనల్లో రెండు జట్లు 1-1 గోల్స్ తో సరిపెట్టుకున్నాయి ఆ తర్వాత నిర్ణయాత్మక షూటౌట్‌లో పైపర్స్ పైచేయి సాధించింది. 16వ నిమిషంలో శ్రాచి బెంగాల్ టైగర్స్ మొదటి గోల్ చేసింది. టైగర్స్ హాఫ్ టైమ్ వరకు స్వల్ప ఆధిక్యాన్ని కొనసాగించింది, పెనాల్టీ కార్నర్‌ల ద్వారా స్కోరును పెంచకుండా మరిన్ని అవకాశాలను సృష్టించింది. 53వ నిమిషంలో ప్రీతి దూబే బ్యాక్‌హ్యాండ్ ప్రయత్నం గోల్ కీపర్ స్టిక్ నుండి తప్పించుకుని నెట్‌లోకి దూసుకెళ్లి సమానత్వాన్ని పునరుద్ధరించడంతో వారి పట్టుదల ఫలించి స్కోరు సమం చేసింది. నిర్ణీత సమయంలో ఏ జట్టు విజేతను కనుగొనలేక పోవడంతో, ఛాంపియన్‌షిప్‌ను షూటౌట్‌లో నిర్ణయించారు. పైపర్స్ టైటిల్‌ను దక్కించుకోవడంలో సోలంకి మెరిశాడు. షూటౌట్‌లో పైపర్స్ కెప్టెన్ నవనీత్ కౌర్, జువానా కాస్టెల్లారో, లోలా రియరా తమ ప్రయత్నాలను గోల్‌గా మార్చగా, గోల్ కీపర్ బన్సారీ సోలంకి పెనాల్టీ స్ట్రోక్‌తో సహా మూడు కీలకమైన సేవ్‌లతో అద్భుతమైన ప్రదర్శన ఇచ్చింది. ఫలితంగా 3-2 షూటౌట్ విజయంతో పైపర్స్ ప్రతిష్టాత్మక లీగ్ టైటిల్‌ను కైవసం చేసుకుంది.

### జాతీయ బాక్సింగ్ ఛాంపియన్‌షిప్‌లో
# జాదుమణికి కిరీటం



**న్యూఢిల్లీ:** బాక్సింగ్ ప్రపంచ కప్ ఫైనల్స్ రజత పతక విజేత జాదుమణి సింగ్ దూకుడుతో అంతర్జాతీయ, ఎస్ఎస్‌సిబి సహచరుడు పవన్ బర్త్వాల్‌ను ఓడించి పురుషుల 50-55 కిలోల విభాగంలో తన తొలి సీనియర్ జాతీయ కిరీటాన్ని గెలుచుకున్నాడు. పోటీల చివరి రోజున జదుమణి, పవన్ మధ్య పోరు ఉత్కంఠంగా సాగింది. చివరకు జదుమణి చేతిలో పవన్ ఓటమి చెందడంతో 5:0 తేడాతో బంగారు పతకాన్ని సాధించాడు. ఇక కొన్ని నిమిషాల తర్వాత ఎస్ఎస్‌సిబికి చెందిన ఆదిత్య ప్రతాప్ (పురుషుల 60-65 కిలోలు) హిమాచల్‌కు చెందిన అభినాష్ జామ్వాల్‌పై 3:2 తేడాతో విజయం సాధించగా, అంకుష్ (పురుషుల 75-80 కిలోలు) మల్సామ్‌త్లుంగాను ఓడించి తమ తొలి సీనియర్ జాతీయ టైటిళ్లను కైవసం చేసుకున్నాడు. మహిళల విభాగంలో, ఎస్ఎస్‌సిబి కి చెందిన ప్రీతి (51-54), ప్రాంజల్ యాదవ్ (60-65), రైల్వేస్‌కు చెందిన ప్రియా (57-60), అల్ఫియాన్ ఖాన్ (80+) తమ తొలి సీనియర్ జాతీయ బంగారు పతకాలను సాధించారు. అలాగే ప్రపంచ ఛాంపియన్ మీనాక్షి మహిళల 4548 కిలోల బరువు విభాగంలో ఆర్ఎస్‌పిబికి చెందిన మంజు రాణిపై 5:0 తేడాతో విజయం సాధించి తన ఆధిపత్యాన్ని చాటుకుంది.

# న్యూజిలాండ్ వన్డేల్లో రన్నింగ్ బ్యాటర్స్
### 150 పైన రన్స్ చేసిన భారత్ ప్లేయర్స్



**న్యూఢిల్లీ:** భారత్, న్యూజిలాండ్ మధ్య జరిగే వన్డే సిరీస్‌లో చాలా రికార్డులు బద్దలవుతాయి. కానీ ఏ భారతీయ బ్యాట్స్‌మన్ అయినా అత్యధిక స్కోరు రికార్డు చేస్తాడా లేదా అనే దానిపై అందరి దృష్టి ఉంటుంది. భారత్, న్యూజిలాండ్ మధ్య వన్డేల్లో తలపడినప్పుడల్లా ఇప్పటి వరకూ అత్యధిక స్కోర్లు నమోదయ్యాయి. ముఖ్యంగా భారత గడ్డపై జరిగిన మ్యాచ్‌లలో పరుగులు పుష్కలంగా ఉన్నాయి. న్యూజిలాండ్‌తో జరిగిన స్వదేశీ వన్డేల్లో కూడా భారత బ్యాట్స్‌మెన్ ఐదుగురు 150, అంతకంటే ఎక్కువ పరుగుల స్కోర్లు సాధించారు. ఇందులో ఒక డబుల్ సెంచరీ కూడా నమోదైంది.

భారత వన్డే కెప్టెన్ శుభ్‌మాన్ గిల్ న్యూజిలాండ్‌తో జరిగిన స్వదేశీ వన్డే మ్యాచ్‌లో డబుల్ సెంచరీ చేసిన జాబితాలో చేరాడు. జనవరి 2023లో న్యూజిలాండ్‌తో హైదరాబాద్ జరిగిన వన్డేలో గిల్ 149 బంతుల్లో 19 ఫోర్లు, 9 సిక్సర్లతో 208 పరుగులు చేశాడు. ఇది ఇప్పటివరకు కివీస్ జట్టుపై భారత బ్యాట్స్‌మన్ చేసిన అత్యధిక వన్డే స్కోరు. టీమ్ ఇండియా 9 వికెట్లకు 349 పరుగులు చేయగా, న్యూజిలాండ్ కూడా 337 పరుగులు చేసింది. అలాగే న్యూజిలాండ్‌పై భారత్ బ్యాట్స్‌మెన్ సచిన్ టెండూల్కర్ అత్యధిక వన్డే స్కోరు రికార్డును కలిగి ఉన్నాడు. 1999లో హైదరాబాద్ వన్డేలో న్యూజిలాండ్‌పై సచిన్ టెండూల్కర్ 186 పరుగులతో నాటౌట్‌గా నిలిచాడు. కేవలం 150 బంతుల్లోనే మాస్టర్ బ్లాస్టర్ 20 ఫోర్లు, 3 సిక్సర్లు బాదాడు. ఇక వన్డే రికార్డుల గురించి విరాట్ కోహ్లీ గురించి ప్రస్తావించకుండా మాట్లాడటం అసాధ్యం. 2016 అక్టోబర్‌లో జరిగిన సిరీస్‌లోని మూడవ వన్డేలో న్యూజిలాండ్‌తో జరిగిన మ్యాచ్‌లో కోహ్లీ అజేయంగా 154 పరుగులు చేశాడు. మొహాలీలో జరిగిన ఈ మ్యాచ్‌లో న్యూజిలాండ్ 285 పరుగులు చేసింది. లక్ష్యాన్ని ఛేజ్ చేసిన కోహ్లీ 134 బంతుల్లో 16 ఫోర్లు, ఒక సిక్సర్‌తో 154 పరుగులు చేశాడు. భారత్ మాజీ కెప్టెన్, మాజీ ప్రధాన కోచ్ రాహుల్ ద్రవిడ్ 1999 నంబరులో హైదరాబాద్‌లో న్యూజిలాండ్‌తో జరిగిన మ్యాచ్‌లో 153 పరుగులు చేశాడు. ఈ మ్యాచ్‌లో టాస్ గెలిచి మొదట బ్యాటింగ్ చేసిన భారత్ 50 ఓవర్లలో 376/2 పరుగుల భారీ స్కోరు నమోదు చేసింది. హైదరాబాద్‌లో 3వ స్థానంలో బ్యాటింగ్‌కు వచ్చిన ద్రవిడ్ 196 నిముషాల ఆటలో 15 ఫోర్లు, 2 సిక్సులు ఉన్నాయి. అగే 1999 నవంబరులో గ్వాలియర్‌లో న్యూజిలాండ్‌తో జరిగిన ఐదు మ్యాచ్‌ల సిరీస్‌లోని మూడవ వన్డేలో భారత్ మాజీ కెప్టెన్ సౌరవ్ గంగూలీ అజేయంగా 153 పరుగులు చేశాడు. క్రీజులో 225 నిముషాల్లో 18 ఫోర్లు, 3 సిక్సర్లు బాదాడు.

# బ్రిస్బేన్ ఇంటర్నేషనల్ రాణిగా సబలెంకా




**న్యూఢిల్లీ:** వరల్డ్ నంబర్ 1 అరినా సబలెంకా బ్రిస్బేన్ ఇంటర్నేషనల్ రాణిగా నిలిచింది. తన కెరీర్‌లో 22వ డబ్ల్యూటిఎ టైటిల్‌ను కైవసం చేసుకుంది. ఆదివారం పాట్ రాఫ్టర్ అరీనాలో జరిగిన పోటీలో 1 గంటా 18 నిమిషాల్లో మార్తా కోస్ట్యుక్‌ను 6-4, 6-3 తేడాతో ఓడించిన సబలెంకా తన బ్రిస్బేన్ ఇంటర్నేషనల్ కిరీటాన్ని విజయవంతంగా తిరిగి పొందింది. సబలెంకా తొలి సెట్‌లో 3-0 ఆధిక్యంలోకి దూసుకెళ్లడంతో ఆమె ప్రారంభంలోనే ఒత్తిడిని పెంచింది. కానీ కోస్ట్యుక్ వరుసగా మూడు గేమ్‌లను గెలిచి సెట్‌ను 3-ఆల్‌తో సమం చేసింది. కానీ 23 ఏళ్ల సబలెంకా స్వల్ప సమయంలో కోలుకుని తీవ్రతను పెంచి ఐదు బ్రేక్ పాయింట్లలో రెండవదాన్ని 40 నిమిషాల మొదటి సెట్‌ను కైవసం చేసుకుంది. సబలెంకా వరుసగా ఆరు గేమ్‌లతో రెండో సెట్‌ను తన ఆధిక్యంలోకి తెచ్చుకుని 3-0తో దూసుకువెళ్లింది. కాంబినేషన్ డ్రాప్ షాట్ ప్లస్ క్రాస్‌కోర్ట్ ఫోర్‌హ్యాండ్ విన్నర్‌తో ఆమె 4-1తో తన హోల్డ్‌ను కొనసాగించింది, తదుపరి కొన్ని గేమ్‌ల తర్వాత మ్యాచ్‌ను సునాయాసంగా ముగించింది. కాగా ఈ వారం అంతా ఒక్క సెట్ కూడా కోల్పోకుండానే బెలారసియన్ క్రీడాకారిణి ట్రోఫీని గెలుచుకుంది. ఆస్ట్రేలియాలో సబలెంకాకు ఇది ఐదవ టైటిల్ మరియు ఆమె కెరీర్‌లో మొత్తం 22వ టైటిల్. వీనస్ విలియమ్స్ మరియుఇగా స్వియాటెక్ తర్వాత,క్రియాశీల క్రీడాకారిణులలో మూడవ అత్యధిక డబ్ల్యూటిఎ టూర్‌టైటిళ్లకోసం విక్టోరియా అజరెంకాను అధిగమించింది.సీజన్‌ఓపెనింగ్ డబ్ల్యూటిఎ 500 టైటిల్‌ను నిలబెట్టుకున్న ముగ్గురు మహిళలలో సబలెంకా ఒకరిగా నిలిచింది.

# యుపి కబడ్డీ లీగ్‌లో ఛాంపియన్‌గా కాశీ కింగ్స్
### లక్నో లయన్స్ ఓటమి



**న్యూఢిల్లీ:** ఉత్తరప్రదేశ్ కబడ్డీ లీగ్ హైప్రెజర్ ఫైనల్లో అత్యుత్తమ ప్రదర్శన కనబరిచిన తర్వాత లక్నో లయన్స్‌ను 38-32 తేడాతో ఓడించిన కాశీ కింగ్స్ సీజన్ 2 ఛాంపియన్‌గా నిలిచింది. ఆదివారం జరిగిన ఈ ఫైనల్ భారీ అంచనాలతో రెండు జట్లు సీజన్‌లో ప్రవేశించాయి. కాశీ కింగ్స్ తన ప్రత్యర్థి లక్నో లయన్స్ రక్షణాత్మక లోపాలను తమకు అనుకూలంగా మార్చుకుంది. ముఖ్యంగా లక్నో లయన్స్ రక్షణాత్మకంగా స్థిరపడటంలో ఎదుర్కొన్న అనిశ్చితిని కాశీ కింగ్స్ ఉపయోగించుకుంది. లక్నో డిఫెన్స్ నుంచి పదే పదే తప్పులు చేస్తూ మొదటి అర్ధభాగం అంతా ఒక్క టాకిల్ పాయింట్ కూడా నమోదు చేయకపోవడంతో ఈ ప్రభావం స్కోరు బోర్డుపై స్పష్టంగా కనిపించింది. కింగ్స్ నియంత్రిత దాడులు, తెలివైన ఆట నిర్వహణ ద్వారా నిరంతర ఒత్తిడిని ప్రయోగించడంతో లక్నో మొదటి అర్ధభాగంలో ఆలౌట్ అయింది. దీని వలన కాశీ విరామ సమయానికి 6 పాయింట్ల ఆధిక్యంలోకి వెళ్ళింది. రెండవ అర్ధభాగంలో కూడా కింగ్స్ తమ జోరును కొనసాగించింది. పునఃప్రారంభమైన మూడు నిమిషాల్లోనే, వారు లక్నో లయన్స్‌పై మరో ఆలౌట్ చేసి, వారి ఆధిక్యాన్ని 11 పాయింట్లకు పెంచి పట్టును మరింత పెంచుకున్నారు. లక్నో లయన్స్ దూకుడుగా రైడింగ్ చేయడం, వేగవంతమైన పరివర్తనల ద్వారా తిరిగి రావడానికి ప్రయత్నించింది, మార్జిన్‌ను క్లుప్తంగా తగ్గించి పోటీని సజీవంగా ఉంచింది. అయితే చివరి క్షణాల్లో నిర్ణయాత్మక సూపర్ టాకిల్ లక్నో యొక్క చివరి పుష్‌ను నిలిపివేసి, ఛాంపియన్‌షిప్‌ను సమర్థవంతంగా ముగించింది. కాశీ కింగ్స్ 38-32 విజయంతో ఫైనల్‌ను ముగించింది.



# త్రైమాసిక రాబడులు, ద్రవ్యోల్బణ గణాంకాలే కీలకం

**ముంబయి, జనవరి 11:** స్టాక్ మార్కెట్లకు ఈవారం మూడో త్రైమాసిక కార్పొరేట్ లాభాలు, అనేక బ్లూచిప్ కంపెనీల ఆదాయ వ్యయాల వివరాలు కీలకం కానున్నాయి. అలాగే ప్రపంచ మార్కెట్లధోరణులు, ద్రవ్యోల్బణ గణాంకాలు వంటివికూడా ఇన్వెస్టర్లకు దిక్సూచిగా ఉంటాయని తెలుస్తోంది. విదేశీ ఇన్వెస్టర్ల ట్రేడింగ్ కార్యకలాపాలుకూడా సెన్సెక్స్ నిఫ్టీకు కీలకం అవుతాయి. ఇన్వెస్టర్లు ఈవారంలో రిటైల్ ద్రవ్యోల్బణ గణాంకాలపై ఫోకస్‌పెంచుతారు. అలాగే టోకుదరలసూచీ ద్రవ్యోల్బణం, ఐటి, బ్యాంకింగ్, ఆర్థికసేవలు, ఇంధన రంగాల కంపెనీల త్రైమాసిక ఫలితాలు కూడా కీలకం అవుతాయని రెలిగేర్ బ్రోకింగ్ ఎస్వీపీ అజిత్‌మిశ్రా పేర్కొన్నారు. ఇక అంతర్జాతీయ మార్కెట్ల ధోరణులు, ట్రంప్ సుంకాలపై అమెరికా సుప్రీంకోర్టు ఇవ్వబోయే తీర్పులు కూడా కీలకం అవుతాయని అంచనా. వీటికితోడు ప్రపంచ దేశాల్లో కొనసాగుతున్న భౌగోళిక ఉద్రిక్తతలు ఒకింత ప్రభావం పడే అవకాశం ఉంది. ఇక డాలరుతో రూపాయి మారకం విలువలు, అమెరికా ముడి చమురుధరలు, ఎంసిఎక్స్‌లో పసిడిధరలు వంటివి ఈ వారం మార్కెట్లకు దిశానిర్దేశం చేస్తాయని అంచనా.

# ఏడు కంపెనీల్లో రూ.3.64లక్షల కోట్లు క్షీణించిన మార్కెట్ క్యాప్

**న్యూఢిల్లీ, జనవరి 11:** దేశంలోని టాప్ పది భారీ కంపెనీల్లో ఏడు కంపెనీల మార్కెట్ విలువలు 3.64 లక్షలకోట్లు క్షీణించాయి. వీటిలో రిలయన్స్‌ఎ క్కువ నష్టపోయింది. గత వారంలో బిఎస్‌ఇ బెంచ్‌మార్క్ సూచీ 2185.77పాయింట్లు క్షీణించింది. భారతీయ ఈక్విటీ మార్కెట్లు గత వారం మొత్తంప్రతికూలంగానేనడిచాయి. అమెరికా సుంకాల హెచ్చరికలు, భౌగోళిక ఉద్రిక్తతలు మార్కెట్లకు ప్రతికూలం అయినట్లు ఎన్‌రిచ్ మనీ సిఇఒ పోన్ముడి ఆర్ వెల్లడించారు. రిలయన్స్, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు, టిసిఎస్, భారతి ఎయిర్‌టెల్, ఇన్ఫోసిస్, బజాజ్‌ఫైనాన్స్, ఎల్‌అండ్‌టి కంపెనీలు మార్కెట్ విలువలు భారీగా క్షీణించాయి. ఐసిఐసిఐబ్యాంకు, భారతీయ స్టేట్‌బ్యాంకు, హిందూస్థాన్‌యూనిలీవర్లు మాత్రమే లాభపడ్డాయి. రిలయన్స్ మారెనకట్ విలువలు 1,58,532.91 కోట్లు క్షీణించి రూ.19,96, 445.69 కోట్లకు చేరింది. హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు విలువలు కూడా 96,153.61




కోట్లు క్షీణించి రూ.14,44,150.26 కోట్లకు చేరింది. భారతి ఎయిర్‌టెల్ 45,274.72 కోట్లు క్షీణించి రూ.11,55,987.81 కోట్లకు చేరింది. బజాజ్‌ఫైనాన్స్‌కూడా 18,729.68 కోట్లు క్షీణించి 5,97,700.75 కోట్లకు చేరినట్లు డేటా చెపుతోంది. ఇక ఎల్‌అండ్‌టి మార్కెట్ విలువలు 18,728.53 కోట్లు క్షీణించి రూ.5,53,912.03 కోట్లకు చేరింది. టిసిఎస్ రూ.15,232.14 కోట్లు క్షీణించి రూ.11,60,682.48 కోట్లుగా ఉందని తేలింది. ఇక ఇన్ఫోసిస్ మారెనకట్ విలువలుకూడా 10,760.59 కోట్లు క్షీణించి రూ.6,70,875 కోట్లకు చేరింది. ఇక ఐసిఐసిఐబానయంకు మార్కెట్‌క్యాప్ మాత్రంరూ.34,901.81 కోట్లు పెరిగి రూ.10,03,674.95 కోట్లుగా ఉంది. ఇక హిందూస్థాన్ యూనిలీవర్ ఎంకాప్ 6097.19 కోట్లు క్షీణించి రూ.5,57,734.23కోట్లకు చేరింది ఎస్‌బిఐ కూడా రూ.599.99 కోట్లు పెరిగి 9,23,061.76 కోట్లకు చేరింది. నష్టాలు ఎదురయినా టాప్ పదిలో రిలయన్స్ ఇప్పటికీ టాప్‌స్థాయిలోనే ఉంది. హెచ్‌డిఫ్‌సి, టిసిఎస్, భారతి ఎయిర్‌టెల్,ఐసిఐసిఐబ్యాంకు, ఎస్‌బిఐ, ఇన్ఫోసిస్, బజాజ్ ఫైనాన్స్, హిందూస్తాన్ యూనిలీవర్, ఎల్‌అండ్‌టిలు తర్వాతి స్థానాల్లో నిలిచాయి.

# ప్రాధాన్యేతర పిఎస్‌ఇలను ప్రైవేటీకరించడమే మేలు



### కేంద్రానికి సిఐఐ ప్రతిపాదనలు

**ముంబయి, జనవరి 19:** లాభదాయకత లేని ప్రభుత్వరంగ సంస్థలను ప్రైవేటీకరణ చేయడంద్వారా పారిశ్రామిక ప్రగతికి బాటలు వేయాలని, దీనివల్లస్థిరమైన మూలధన వ్యయం కూడా అందుతుందని పారిశ్రామిక సంఘాల సమాఖ్య సిఐఐ కేంద్రానికి విజ్ఞప్తిచేసింది. ప్రభుత్వరంగ సంస్థలప్రైవేటీకకరణ అనేది ఫాస్ట్‌ట్రాక్‌లో జరగాలని సూచించింది. కేంద్ర బడ్జెట్‌కు సంబంధించి ముందస్తుప్రతిపాదనలను సిఐఐ అందించింది. ప్రైవేటీకరణ వ్యూహం వల్ల ప్రభుత్వం నిధులు సమీకరిస్తుందని, అభివృద్ధి ప్రాధాన్యతలు పెరుగుతాయని సూచించింది. సామర్థ్యం పెరిగి, టెక్నాలజీ వర్తింపు కూడా సాధ్యం అవుతుందని, ప్రపంచస్థాయి పోటీతత్వం అలవడుతుందని సూచించింది. అంతేకాకుండా విదేశీ ఇన్వెస్టర్ల రాకతో ప్రైవేటు భాగస్వామ్యం కూడా పెరుగుతుందని సిఐఐ సూచించింది. సిఐఐ డైరెక్టర్‌జనరల్ చంద్రజీత్ బె.ర్జీ మాట్లాడుతూ ప్రైవేటు సంస్థల భాగస్వామ్యం, కొత్తకొత్త సృజనాత్మక ఒరవడులతోనే భారత్ వృద్ధి ఆధారపడి ఉందని, ప్రైవేటీకరణ పాలసీ ఇపుడు కీలకంగామారుతోందని, వికసిత్‌భారత్ లక్ష్యసాధనలో పారిశ్రామి కరంగ వృద్ధికూడా అవసరమని సూచించింది. ప్రభుత్వ వ్యూహాత్మక పెట్టుబడుల ఉపసంహరణను వేగవంతంచేయాలని, ప్రస్తుతం ఉన్న అన్ని పిఎస్‌ఇల్లో లాభదాయకత లేని ప్రధానం కాని రంగాలనుప్రైవేటీకరించాలని లేదా పెట్టుబడులను ఉపసంహరించడంశ్రేయస్కరమని సూచించింది. ఇందుకు నాలుగంచెల వ్యూహం అవసరమని డిమాండ్ ఆధారిత వైఖరి అవసరమిన,ఎంపికచేసిన ప్రభుత్వరంగసంస్థలనే ముందు పెట్టుబడులు విత్‌డ్రా చేయాలని, ఇన్వెస్టర్ల ఆసక్తిని కూడా గమనించాలని, డిమాండ్ తగ్గితే వేచిచూసే ధోరణి అవసరమని బెనర్జీ సూచించారు. ప్రైవేటీకరణ పైప్‌లైన్‌కు మూడేళ్ల కాలవ్యవధి ఉండాలని,దఈనివల్ల వాటి లావాదేవీలు కూడాప ఎరుగుతాయన్నారు. ఈ ప్రైవేటీకరణ పర్యవేక్షించేందుకు ఒక స్పష్టమైన సంస్థాగత వ్యవస్థను ఏర్పాటుచేయాలనిసూచించింది.ఈ బోర్డులో పారిశ్రామికరంగం, లీగల్ నిపుణులు కూడా ఉండాలన్నారు. ఇకకీలకంగా లేని ప్రభుత్వరంగసంస్థలను పూర్తిస్థాయిలో ప్రైవేటీకరించడమే మేలని లేనిపక్షంలో ముందు ప్రభుత్వం తన వాటాను 51శాతానికి తగ్గించుకోవాలనిసూచించింది. ఆ తర్వాత క్రమేపీ 33శాతం, 26శాతానికికూడా తగ్గించాలని సిఐఐ సూచించింది. మొత్తం 78 పిఎస్‌ఇల్లో ప్రభుత్వ వాటాను 51శాతానికి తగ్గించుకుంటే రూ.10 లక్షలకోట్లు రాబడులు వస్తాయని అంచనావేసింది. మొదటి రెండేళ్లలో 55 పిఎస్‌ఇల్లో ప్రభుత్వ వాటా 75శాతం లేదా అంతకుమించి తగ్గిస్తే 4.6 లక్షల కోట్లు వస్తాయని, దశలవారీగా తగ్గించుకుంటే మరో 5.4లక్షలకోట్లు రాగలవని సిఐఐ వెల్లడించింది.



### మైక్రో ఫర్టిలైజర్స్‌పై 5% జిఎస్టీని అమలు చేయాలి

**న్యూఢిల్లీ, జనవరి 11:** భారతీయ సూక్ష్మ ఎరువుల ఉత్పత్తి సంఘం జిఎస్టీని అన్ని ఎరువులపైనా ఐదుశాతానికి తగ్గించాలని సూచించింది. ఎరువుల నియంత్రణ ఉత్తర్వుల కింద ఈ మినహాయింపు ఇవ్వాలని, అలాగే అదనంగా వసూలుచేసిన జిఎస్టీని రీఫండ్ చేయాలని సూచించింది. అంతేకాకుండా మైక్రో ఫర్టిలైజర్ కంపెనీలకోసం ఏకీకృత లైసెన్సింగ్ వ్యవస్థ అను నసరించాలని కోరింది. జిఎస్టీ 2.0ఒక చరిత్రాత్మక సంస్కరణ అని జిఎస్టీని 12నుంచి ఐదుశాతానికి తగ్గించడంవల్ల ఒకటో షెడ్యూలులోని ఉత్పత్తులు అన్నీ కూడా ఈ ప్రయోజనం పొందుతాయని వెల్లడించింది. అయితే ఈ మైక్రో ఫర్టిలైజర్ ఉత్పత్తిదారులు ఇన్వర్టడ్ సుంకాల వ్యవస్థను ఎదుర్కొనాల్సి వస్తోందని, ముడిసురుకులు, సేవలపై అత్యధిక జిఎస్టీ పడుతోందని ఆందోళన వ్యక్తంచేసారు. దీనివల్ల ఉత్పత్తిదారులకు వర్కింగ్ క్యాపిటల్ లాక్‌అవుతోందని సంఘ అధ్యక్షుడు రాహుల్ మిర్చందాని చెప్పారు. ఇందుకోసంముందు ఒకేవిధమైన ఐదుశాతం జిఎస్టీని అన్ని ఎరువులపైనా అమలు చేయాలని కోరారు.






Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 1 -187, Kushalpuram, Srikakulam Dist. PIN: 532005 Ph. 270684, 271144, 9848387562 Fax : 08942-271146, RNI No. AP TEL/2004/13708 Editor :*Damerla Sai Baba *Responsible for selection of News under the PRB Act. Regd.: No.J/RNP/VM111 Air Surcharge: Delhi : 40 Ps.